అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

గురువారం 01-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 213

Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar

16 పేజీలు వెల : 6.50

# నేడు మంత్రివర్గ సమావేశం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం 2.30 గంటలకు మంత్రివర్గ సమావేశం నిర్వహించనున్నారు. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఈ మీటింగ్ జరుగుతుంది. సాయంత్రం నాలుగు గంటలకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వద్ద యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి ముఖ్యమంత్రి భూమిపూజ చేస్తారు.

# జస్టిస్ సాంబశివరావునాయుడుకి హైకోర్టు వీడ్కోలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణ హైకోర్టు జడ్జి జస్టిస్ సాంబశివరావునాయుడు బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఫస్ట్ కోర్టు హాల్లో వీడ్కోలు సమావేశం జరిగింది. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే అధ్యక్షతన జడ్జీలందరూ సమావేశమయ్యారు. సీనియర్ లాయర్లు, కోర్టు ఆఫీసర్లు, స్టాఫ్, జస్టిస్ నాయుడు కుటుంబసభ్యులు హాజరయ్యారు. ఆ తర్వాత హైకోర్టు బార్ అసోసియేషన్ చైర్మెన్ అయ్యప్ప రవీందర్‌రెడ్డి అధ్యక్షతన బార్ అసోసియేషన్ జస్టిస్ సాంబశివరావు నాయుడు దంపతుల్ని సత్కరించింది.

# చిన్నారిపై లైంగికదాడి, హత్య కేసులో దోషికి ఉరిశిక్ష

- కిందికోర్టు తీర్పును ఆమోదించిన హైకోర్టు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

హైదరాబాద్ సిటీలో సంచలనం రేకెత్తించిన నాలుగున్నరేండ్ల చిన్నారిపై లైంగికదాడి, హత్య కేసులో నిందితుడికి హైకోర్టు ఉరి శిక్ష విధించింది. నిందితుడికి 2021లో రంగారెడ్డి జిల్లా కోర్టు విధించిన ఉరి శిక్షను హైకోర్టు ఆమోదించింది. 2017లో హైదరాబాద్ నార్సింగిలో నాలుగున్నర ఏండ్ల బాలికపై సెంట్రింగ్ పనులు చేసే కార్మికుడు దినేష్ కుమార్ లైంగికదాడి చేసి, కిరాతకంగా ఆ చిన్నారిని హత్య చేశాడు. ఈ కేసులో పోలీసుల వాదనలను రంగారెడ్డి జిల్లా కోర్టు ఆమోదిస్తూ 2021లో నిందితుడికి ఉరిశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. ఈ తీర్పును ముద్దాయి దినేష్‌కుమార్ హైకోర్టులో సవాలు చేశారు. కింది కోర్టు ఇచ్చిన తీర్పులో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరిస్తూ జస్టిస్ శ్యామ్‌కోషి, జస్టిస్ సాంబశివనాయుడులతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం సంచలన తీర్పు వెలువరించింది.

అభం శుభం తెలియని చిన్నారిపై అత్యాచారం చేయడం, ఆపై హత్య చేయడం హేయమైన చర్యగా పరిగణిస్తున్నట్టు ప్రకటించింది. ఇలాంటి కేసుల్లో ముద్దాయిల పట్ల కనికరం అవసరం లేదని తేల్చి చెప్పింది. కింది కోర్టు తీర్పును సమర్థిస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. అత్యంత పాశవికంగా చిన్నారిపై దారుణానికి ఒడిగట్టిన ముద్దాయికి ఉరి శిక్ష విధించడం కరెక్టేనని తేల్చింది.

# విద్యుత్ ఉద్యోగుల సీనియార్టీపై నిర్ణయం తీసుకోండి

- విద్యుత్ సంస్థలకు హైకోర్టు ఉత్తర్వులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో (ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్) నేరుగా నియమితులైన ఎంప్లాయిస్ మెరిట్ ఆధారిత సీనియార్టీ లిస్ట్ తయారీపై చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆ సంస్థలను హైకోర్టు ఆదేశించింది. పిటిషనర్ల అప్లికేషన్లు స్వీకరించి వాటిపై మూడు మాసాల్లోగా నిర్ణయం తీసుకోవాలని తీర్పు చెప్పింది. సర్వీసు నిబంధనలు మెరిట్ కమ్ సీనియారిటీని నిర్దేస్తున్నాయనీ, అయితే నియామక తేదీకి సంబంధించి కొంత సందిగ్ధత ఉన్న నేపథ్యంలో సీనియార్టీ నిర్ణయానికి నియామక తేదీని పరిగణించాలని, ఈ పరిస్థితులపై 2008లో సుప్రీంకోర్టు ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను పరిశీలించాలని చెప్పింది. 1986 నుంచి సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలని పిటీషనర్లు కోరుతున్నారనీ, వాళ్ల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, వాటిపై మూడు నెలల్లోగా విద్యుత్ సంస్థలు తగిన నిర్ణయం తీసుకోవాలని విద్యుత్ సంస్థలకు ఆదేశిస్తూ జస్టిస్ పి.మాధవీదేవి తీర్పు చెప్పారు. 2009 నుంచి ప్రతిభ ఆధారిత మెరిట్ లిస్ట్ తీయాలన్న విద్యుత్ సంస్థల నిర్ణయాన్ని సవాల్ చేసిన కేసులో ఈ తీర్పును వెలువరించారు.

## ADROIT INFOTECH LIMITED

(CIN:L72300TG1990PLC011129)

REGISTERED OFFICE: Plot No.7A, Road No.12, MLA Colony, Banjara Hills, Hyderabad -500034, Tel:+91-40-2355 2284/85/86 ,Fax:+91-40-2355 2283, E-Mail: cs@adroitinfotech.com, website: www.adroitinfotech.com

### ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సవరించిన సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47తో చదువగల రెగ్యులేషన్ 29ను అనుసరించి 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు కంపెనీ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలను పరిగణించుటకు, రికార్డుపైకి తీసుకొనుటకు మరియు ఆమోదించుటకు సంబంధించి కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు వద్ద బుధవారం, 7 ఆగస్టు, 2024న సా.4.00గం.లకు కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశం నిర్వహించబడును.

ఈ సమాచారం కంపెనీ వెబ్‌సైట్: www.adroitinfotech.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల యొక్క వెబ్‌సైట్ నందు కూడా అందుబాటులో ఉంటుంది.

బోర్డు ఉత్తర్వుల మేరకు
for Adroit Infotech Limited
సం/-
పియూష్ ప్రజాపతి
కంపెనీ సెక్రటరీ & కంప్లియన్స్ ఆఫీసర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-07-2024

## SBI భారతీయ స్టేట్ బ్యాంక్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 1వ అంతస్థు, ప్రకాశం రోడ్డు, సూర్యారావు పేట, పుష్ప హోటల్ దగ్గర, విజయవాడ-520002

శ్రీ / శ్రీమతి / కుమారి నవ్య రెడ్డి తియ్యగుర, పిఎఫ్ నెం: 6507654, అసిస్టెంట్ మేనేజర్ (S), కేరాఫ్ టి.వి.రెడ్డి, డి.నెం.6-3-1100/1-బి, పాజిటివ్ అర్కేడ్-202, మత్రిక హాస్పిటల్ ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్-500082.

**అనుమతి లేకుండా విధుల గైర్హాజరు విషయమై మొదటి నోటీసు**

మీరు ది.20-04-2024 నుండి విధులకు హాజరు కావడం లేదు. పై విషయమై మీకు ది.20-07-2024 న మొదటి నోటీసు పంపియున్నాము. సదరు మొదటి నోటీసు తేదీ నుండి 30 రోజుల లోపు సరియైన కారణాలు తెలుపుతూ విధులకు హాజరు కావలసినదిగా కోరుచున్నాము.

డిప్యూటీ జనరల్ మేనేజర్ (B & O), AO, విజయవాడ

## VISHNU CHEMICALS LTD

CIN: L85200TG1993PLC046359

Regd. Office: Plot No. C-23, Road No. 8, Film Nagar, Jubilee Hills,Hyderabad - 500096.
Tel: 040-23396817, 23327723/ 29; Fax: 040-23314158
Website: www.vishnuchemicals.com; Email id: investors@vishnuchemicals.com

### 31వ వార్షిక సర్వసభ్య సమావేశానికి సంబంధించి వాటాదారులకు ప్రకటన

[illegible] ... www.vishnuchemicals.com ... www.bseindia.com ... www.nseindia.com ... investors@vishnuchemicals.com ... bsshyd1@bigshareonline.com ... https://www.bigshareonline.com/InvestorRegistration.aspx ... https://www.vishnuchemicals.com/investors/ ...

... దీని కోసం సభ్యులకు సర్క్యులేట్ చేయబడు 31వ ఏజీఎం నోటీసులో పొందుపర్చిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. దీనికి సంబంధించిన వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ వద్ద కూడా అందుబాటులో ఉన్నవి.

విష్ణు కెమికల్స్ లిమిటెడ్ కొరకు
సం/-
విభా షిండే
కంపెనీ సెక్రటరీ& కాంప్లియన్స్ ఆఫీసర్
M.No. FCS 8466

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31-07-2024

## IL&FS Engineering Services

**IL&FS Engineering and Construction Company Limited**

CIN: L45201TG1988PLC008624

Regd. Office: D.No.8-2-120/113, B-Block,1st Floor, Sanali Info Park, Road No. 2, Banjara Hills, Hyderabad - 500033
Ph: 040-40409333; Fax: 040-40409444; Email: cs@ilfsengg.com; Web: www.ilfsengg.com

### 35వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

[illegible] ... www.ilfsengg.com ... www.bseindia.com ... www.nseindia.com ... evoting@nsdl.co.in ... www.evoting.nsdl.com ...

... చేసుకోవాలి లేదా 022-4886 7000 టోల్‌ఫ్రీ నెంబర్‌పై సంప్రదించాలి లేదా evoting@nsdl.co.in కు మెయిల్ పంపించాలి.

For IL&FS Engineering and Construction Company Limited
సం/-
రాజీవ్ కుమార్ రాత్రే
కంపెనీ సెక్రటరీ
FCS: 4016

ప్రదేశం: గుర్‌గ్రామ్
తేది: 31,జూలై,2024

## IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE MACHILIPATNAM
## O.S. NO. 1/2023

Between:
సిద్ధినేని ధనలక్ష్మి మరియు ఒకరు ...వాదులు
And
బొమ్మదేవర విజయ భాస్కర రావు మరియు ఒకరు ....ప్రతివాదులు

To,
డి2: సిద్ధినేని వినయ్ కుమార్, తండ్రి : (లేటు) వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 36 సం॥లు, ఉద్యోగం, డోరు నంబరు 3-5-12/1, NH-163, Matrix Hospital వెనుక, ప్రగతి నగర్, రామాంతపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

పై నంబరు దావాలో 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిప్పివేయుచున్నారు. ఇందుమూలముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై నంబరు దావాలో వాయిదా ది. 07-08-2024న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10.30 గం.లకు మీరు స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ అభ్యంతరాలు ఏమైనా ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియజేసుకోగలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

( శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-08-2024

మచిలీపట్నం
తేది: 31-07-24

సిహెచ్. గోపీ క్రిష్ణ
వాదుల తరఫున అడ్వకేట్

## IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE MACHILIPATNAM
## I.A. NO. 7/2023 IN O.S. NO. 1/2023

Between:
సిద్ధినేని ధనలక్ష్మి మరియు ఒకరు ...పిటీషనర్స్/వాదులు
And
బొమ్మదేవర విజయ భాస్కర రావు మరియు ఒకరు ....రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To,
ఆర్2: సిద్ధినేని వినయ్ కుమార్, తండ్రి: (లేటు) వెంకటేశ్వరరావు, హిందూ, వయస్సు 36 సం॥లు, ఉద్యోగం, డోరు నంబరు 3-5-12/1, NH-163, Matrix Hospital వెనుక, ప్రగతి నగర్, రామాంతపూర్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

పై నంబరు పిటీషనులో 2వ రెస్పాండెంట్ అయిన మీ హాజరు నిమిత్తమై శ్రీ కోర్టు వారు ఎన్ని సార్లు సమన్లు పంపినను మీరు తీసుకోకుండా మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిప్పివేయుచున్నారు. ఇందుమూలముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వులపై తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటీషనులో వాయిదా ది. 07-08-2024న ఉన్నందున సదరు తేదీన పై కోర్టువారి ఎదుట ఉదయం 10.30 గం.లకు మీరు స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ పై శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ అభ్యంతరాలు ఏమైనా ఉన్నయెడల శ్రీ కోర్టువారి ఎదుట తెలియజేసుకోగలరు లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

( శ్రీ కోర్టు వారి వుత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 07-08-2024

మచిలీపట్నం
తేది: 31-07-24

సిహెచ్. గోపీ క్రిష్ణ
వాదుల తరఫున అడ్వకేట్

## SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, అరుం క్యూ పార్క్స్, జెన్ 4/1, టిటిసి, థాణే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవి ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"గా పేరుగలది) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌తో విలీనమై మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్పుచెందిన దాని యొక్క అధీకృత అధికారిగా క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా (ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది.13.11.2022) పేరు పొందినది, ఇండియన్ కంపెనీస్ చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్ అయిన & కార్పొరేట్ బాడీ రిజిస్టరై మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా చేయుటకు ఆర్‌బిఐతో ... రిజిస్టర్డు ఆఫీసు శ్రీటవర్స్, ప్లాట్‌నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరుం క్యూపార్క్స్, జనరల్ 4/1,టిటిసి, థానెబేలాపూర్ రోడ్డు, ఘన్సోలి, నవీ ముంబయి - 400710 వద్దకలిగి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002(సదరు రూల్స్)లోని రూల్ 3తో చదువబడే సదరుచట్టంలోని సెక్షన్13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏవైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించవలసిందిగా కోరబడినది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియు న్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరించిన ఆస్తిని **30 జూలై, 2024** తేదీన లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **బెన్నాబత్తుల నాగమణి,** భర్త సిద్ధార్థ బి, వయస్సు: 60 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, చిరునామా-1: నివాసం: ఇ.నెం.3-1-162/1, కాకతీయ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, చిరునామా-2: 3-1-643, బహదురగూడ, నవోదయ కాలనీ, కాకతీయ కాలనీ, సలాహ్, 3-1-72/20 నుండి 3-1-702 & 3-2-1 నుండి 3-2-97/7, సరూర్‌నగర్, హైదరాబాద్-500074, వి/కే."శ్రీచంద్రిక టిఫిన్ సెంటర్" ప్రొప్రైటర్, 1-1-213, చిక్కడపల్లి, హైదరాబాద్, 9849062638, 2) **బెన్నాబత్తుల సిద్ధార్థ** తండ్రి ధర్మాలింగ చారీ, వయస్సు: 69, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.3-1-162/1, కాకతీయ కాలనీ, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500074, వి/కే: "శ్రీ చంద్రిక టిఫిన్ సెంటర్, యజమాని, 1-1-213, చిక్కడపల్లి, హైదరాబాద్, 9640386565. 3) **రంగప్ప అగరి మహేందర్,** తండ్రి ఎల్లయ్య రంగప్ప అగరి, వయస్సు: 54 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.3-51, దేవరయాంజాల్, శామీర్‌పేట్, రంగారెడ్డి, 4) **బోగా వినోద్ కుమార్,** తండ్రి గణేష్ బోగ, వయస్సు: 35 సం॥లు, వృత్తి: స్వయం ఉపాధి, నివాసం: ఇ.నెం.1-93, బోగారం (గ్రా), రామన్నపేట్, నల్గొండ, వి/కే: ధరణి మిల్క్ సెంటర్ యజమాని, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వెనుకవైపు. ......రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టపరమైన వారసులు | రూ. 1,80,59,259/- (రూపాయలు ఒకకోటి ఎనభైలక్షల యాభైతొమ్మిది వేల రెండువందల యాభై మాత్రమే) |

**LKDPLTF1206290002-** స్థిరాస్తి యొక్క వివరణ: సబ్-రిజిస్ట్రార్ చిక్కడపల్లి వారిఆఫీసులో ఫైల్‌లో పత్రంనెం.1920/2012గా జిస్టరైన ఆస్తి యజమాని పేరు: (శ్రీమతి బి.నాగమణి, మోర్ట్‌గేజ్ డీడ్ తేది.07.04.2012): చిక్కడపల్లి, హైదరాబాద్, ఎస్ఆర్‌ఓ. చిక్కడపల్లి పరిధిలోని 102చ.గ.ల విస్తీర్ణంతో మున్సిపల్ నెం.1-1-213 కలిగిన ఇంటి యొక్క ఉత్తర భాగం మొత్తం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులుగా ఉన్నాయి: తూర్పు వైపు: ఇ.నెం. 1-1-213 పార్ట్, పడమర వైపు: ఇంటి నెం.1-1-213 పార్ట్ మరియు ఉమ్మడి దారి, ఉత్తరం వైపు: పొరుగువారి ఆస్తి, వైపు దక్షిణం: ఇంటి నెం.1-1-213 పార్ట్.


ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధంగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

ప్రదేశం: చిక్కడపల్లి
తేది: 31-07-2024

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

## Vijay TEXTILES LIMITED

www.vijaytextiles.in




Registered Office: Surya Towers, Ground Floor, 104, Sardar Patel Road, Secunderabad - 500 003.
Tel: 27848479 / 27844086. Facsimile: +91 40 2784 6849
E-Mail: info@vijaytextiles.in
CIN: L18100TG1990PLC010973

### 31మార్చ్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

| వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంబంధిత 3 నెలలు 31.03.2023 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి | ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|
| ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం | 308.15 | 427.35 | 1398.96 | 2626.53 |
| పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) | (838.96) | (12.10) | (1344.56) | (905.99) |
| పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత) | (1917.90) | 44.51 | (2352.24) | (652.52) |
| కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) | (1895.06) | 54.68 | (2329.40) | (642.35) |
| ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున) | 1830.05 | 1830.05 | 1830.05 | 1830.05 |
| రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వు మినహాయించి) | - | - | - | - |
| వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/- చొప్పున) బేసిక్: | (10.48) | 0.24 | (12.85) | (3.56) |
| డైల్యూటెడ్: | (10.48) | 0.24 | (12.85) | (3.56) |
| వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/- చొప్పున) బేసిక్: | (10.48) | 0.24 | (12.85) | (3.56) |
| డైల్యూటెడ్: | (10.48) | 0.24 | (12.85) | (3.56) |

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు దీని సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31 జూలై, 2024తో ముగిసిన త్రైమాసికం & సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల నివేదిక పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.vijyatextiles.com) నందు మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్: (www.bseindia.com) నందు అందుబాటులో ఉన్నాయి. 2) గత కాలవ్యవధిలోని అంకెలు అనువది ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణను అనుగుణంగా అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 31-07-2024

సం/-
విజయ్ కుమార్ గుప్త
చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్

## బాలాక్సీ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ కార్యాలయం: 3వ అంతస్తు, మ్యాక్స్ టవర్స్, ప్లాట్ నెం.409, రోడ్ నెం.81, జూబ్లీహిల్స్, ఫేజ్-3, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500096.
CIN: L25191TG1942PLC121598
Phone: +91 40 23555300 | Email: info@balaxi.in | Website: www.balaxipharma.in

### 81వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా బాలాక్సీ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ (" ది కంపెనీ") యొక్క సభ్యులకు తెలియజేయునది ఏమనగా 81వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) తేది:23,ఆగస్టు,2024, శుక్రవారం ఉదయం గం.11-30 (ఐఎస్‌టి) వద్ద వాణిజ్య నిర్వహణలో భాగంగా ఏజిఎంలో పొందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా వీడియో కాన్ఫరెన్సింగ్ ("విసి")/ఇతర దృశ్య శ్రవణ మార్గముల ("ఓఎవిఎం") ద్వారా నిర్వహించబడును. కంపెనీల చట్టం,2013లోని ("ది యాక్ట్")లోని మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలు మరియు ఇతర నిబంధనలు మరియు జనరల్ సర్క్యులర్ నెంబర్లు కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలో పేర్కొన్న రూల్స్ మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) జారీచేయబడిన జనరల్ సర్క్యులర్ నెంబర్లు 14/2020 మరియు తేది.08 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020, తేది.13 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది.05 మే, 2020, సర్క్యులర్ 02/21, తేది:13,జనవరి,2021, 19/2021, తేది:8,డిసెంబర్,2021, 21/2021, తేది:14,డిసెంబర్,2021, 2/2022, తేది:5,మే,2022 మరియు 10/2022,తేది:28,డిసెంబర్,2022 (వీటన్నింటిని కలుపుకొని 'ఎంసిఎ సర్క్యులర్స్'గా రిఫర్ చేసుకోవాలి) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా ద్వారా జారీ చేసిన సర్క్యులర్స్ నెం.SEBI/HO/CFD/PoD-2/P/CIR/2023/4 తేది: 5,జనవరి,2023 మరియు 7,అక్టోబర్,2023 తేదీల్లో జారీ చేసిన సర్క్యులర్స్‌కు అనుగుణంగా ఏజిఎం నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు అనుగుణంగా, ఏజిఎం నోటీసు మరియు 2023-24 వార్షిక నివేదికను సమాచారాన్ని కంపెనీ వారు ఎలక్ట్రానిక్ మార్గమును ద్వారా తమ సభ్యులకు కంపెనీ/రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్/డిపాజిటరీ పార్టిసిపెంట్స్/ డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న ఇ-మెయిల్ ఐడీలకు 31, జూలై,2024 తేదీన పంపించడం జరిగింది. సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే నోటీసుతో పాటుగా 2023-24 వార్షిక నివేదికను సమాచారాన్ని కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://balaxipharma.in వద్ద మరియు దీనితో పాటు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ అనగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ htpps://www.nseindia.com వద్ద మరియు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ వారి యొక్క వెబ్‌సైట్ www.evoting.nsdl.com వద్ద కూడా అందుబాటులో ఉండును. కంపెనీ వారు 2023-24 వార్షిక సంవత్సరం యొక్క నివేదిక యొక్క భౌతిక కాపీని సభ్యులందరికీ అనగా ఎవరైతే ప్రత్యేకంగా పొందాలని ... secretarial@balaxi.in ...

[illegible] ... www.evoting.nsdl.com ... evoting@nsdl.com ... info@aarthiconsultants.com ... 022-4886 7000 ...

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31, జూలై,2024

బాలాక్సీ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ కొరకు
మహేష్ జైనాని
(కంపెనీ సెక్రెటరీ మరియు కాంప్లియన్స్ ఆఫీసర్)
మెంబర్‌షిప్ నెం.:37577

## BHAGYANAGAR INDIA LIMITED

SURANA GROUP

(CIN: L27201TG1985PLC012449)
Regd. Office: Plot No.P-9/13/1 & P-9/14, IDA, Nacharam, Hyderabad-500076.
Tel: 040-27175861, 27151278, Website: www.bhagyanagarindia.com

### 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

| క్ర. సం. | వివరాలు | స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి | స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేయనివి | స్టాండ్‌అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి | స్టాండ్‌అలోన్ ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేయనివి | కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి | కన్సాలిడేటెడ్ ముగిసిన సం॥నికి 31.03.2024 ఆడిట్‌చేసినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర) | 141.19 | 108.36 | 27,293.17 | 72,469.79 | 36,920.66 | 40,967.93 | 34,597.33 | 1,42,931.12 |
| 2. | కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు) | 15.03 | 26.82 | 4309.22 | 4657.66 | 238.31 | 482.10 | 4424.96 | 5587.40 |
| 3. | పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | 15.03 | 26.82 | 4309.22 | 4657.66 | 238.31 | 482.10 | 4424.96 | 5587.40 |
| 4. | పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత) | 2.01 | 4.46 | 3723.89 | 3934.03 | 172.51 | 244.33 | 3800.94 | 4572.37 |
| 5. | కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 2.01 | 4.46 | 3723.89 | 3934.03 | 172.51 | 244.33 | 3800.94 | 4572.37 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.2/- చొప్పున) | 639.90 | 639.90 | 639.90 | 639.90 | 639.90 | 639.90 | 639.90 | 639.90 |
| 7. | ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి) | | | | 16769.94 | | | | 18696.79 |
| 8. | వాటా ఒక్కింటికి రాబడి (రూ.1/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) | | | | | | | | |
| | బేసిక్: | 0.01 | 0.01 | 11.64 | 12.30 | 0.54 | 0.76 | 11.88 | 14.29 |
| | డైల్యూటెడ్: | 0.01 | 0.01 | 11.64 | 12.30 | 0.54 | 0.76 | 11.88 | 14.29 |

గమనికలు:

1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం ఆర్థిక ఫలితాలు మరియు పరిమిత సమీక్ష రిపోర్టుతోసహా సెగ్మెంట్ ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా www.bseindia.com & www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhagyanagarindia.com పై అందుబాటులో ఉంటాయి.
2) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 31 జూలై, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For BHAGYANAGAR INDIA LIMITED
సం/-
దేవేంద్ర సూరన
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 31-07-2024
ప్రదేశం: సికింద్రాబాద్

## భౌతిక స్వాధీనతా ప్రకటన

**ICICI Bank** బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, ప్రెస్టీజ్ టవర్స్, బొమ్మనహళ్లి, హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే, దిగువ సంతకందారు ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు) యొక్క పేరు/ లోన్ అకౌంట్ నెంబర్ | ఆస్తి వివరణ/ భౌతిక స్వాధీనతా తేది | డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.) | బ్రాంచ్ పేరు |
|---|---|---|---|---|
| 1. | త్రిలు ఐఎన్‌సి, ప్రదీప్ కుమార్ గుప్తా వెలిషాల, జయంతి వెలిషాల& ప్రవంతి టి/ ఇంటి నెం.1-3-20/50, ప్లాట్ నెం.81, ఫేజ్-2,సర్వే నెంబర్లు 649భాగం& 652, బ్లాక్ నెం.3, రాజీవ్ ఎన్‌క్లేవ్, ఎల్లారెడ్డిగూడ, కాప్రా, కాప్రా సర్కిల్ మండలం, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్-500062/ 018305008276/ 018355000048. | (లోన్ డాక్యుమెంట్‌లో పొందుపర్చిన వివరాల ప్రకారం/ ఆస్తి యొక్క డాక్యుమెంట్‌లో కవర్ చేయబడిన వివరాల ప్రకారం ఆస్తికి సంబంధించి ఇంటి నెం.1-3-20/50,(పిటిఐ నెం.1010111643) (పాత నెం.3-20/810, ప్లాట్ నెం.81, (ఫేజ్-3), సర్వే నెంబర్లు 649భాగం& 652, విస్తీర్ణం 220చ.గ. లేదా 183.92చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా1100 చ.అ. (గ్రౌండ్ ఫ్లోర్ 640చ.అ.+మొదటి అంతస్తు విస్తీర్ణం 460చ.అ.) బ్లాక్ నెం.3, రాజీవ్ ఎన్‌క్లేవ్,ఎల్లారెడ్డిగూడ, కాప్రా, జిహెచ్ఎంసి పరిధి, కాప్రా సర్కిల్& మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లా (ఇంతకుముందు కీసర మండలం, రంగారెడ్డి జిల్లా 500062) (విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్ 640చ.అ. +మొదటి అంతస్తు460 చ.అ., ఉత్తరం: 30-00" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.65లోని పొరుగువారి నివాసం, తూర్పు: పొరుగువారి స్థలం, పడమర: ప్లాట్ నెం.80లోని పొరుగువారి నివాసం / భౌతిక స్వాధీనతా తేది:26,జులై,2024 | 13,అక్టోబర్,2023 రూ. 64,80,805.00/- | మల్కాజ్‌గిరి |

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేది: 31,జూలై, 2024
ప్రదేశం: సికింద్రాబాద్ & వరంగల్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్



పాలకుల, వారి 'యజమానుల' ప్రాపకం కోసం ఏనాడూ వెంపర్లాడలేదు నవతెలంగాణ. కష్టజీవుల పోరాటాలకవసరమైన 'గ్రాస' మందించడం నవతెలంగాణ లక్ష్యం. తిరిగి ఆ పోరును పత్రిక సంపాదకీయాలు మొదలు, వ్యాసాలు, వార్తలు, విశ్లేషణల్లో ప్రతిఫలిస్తూంటుందీ పత్రిక. అందుకే ఇది కేవలం న్యూస్ పేపరే కాదు... కష్టజీవుల దృష్టికోణం నుండి చూసే 'వ్యూస్ పేపర్' కూడా.

# నవోత్తేజం

సంపాదకీయం

నేటికి నవతెలంగాణకు నవ వసంతాలు నిండాయి. పాలకుల రంగులతో సంబంధం లేకుండా ప్రజా కోణమే పరమావధిగా, దశాబ్దాల 'ప్రజాశక్తి' వారసురాలిగా గోదాలోకి దిగింది 'నవతెలంగాణ'. ప్రభుత్వాల తప్పొప్పులను నిర్మొహమాటంగా ఎత్తిచూపగల చేవ దానిది. అటువంటి అక్షర మాలిక ఆక్సిజన్ పైప్‌పై అధికారం ఇనుపబూట్లు నర్తించడం సహజమే. ఆ స్థితిలో జార్జిఫ్లాయిడ్‌లా ఊపిరొదిలేయలేదు. పెనుగులాడింది. నిటారుగా నిలబడటమేగాక ఒకింత నిలదొక్కుకోగలగడం 'నవతెలంగాణ' అన్ని స్థాయిల్లోని సిబ్బంది నిబద్ధతకు నిలువెత్తు నిదర్శనం.

ఇది సోవియట్ విప్లవ కాలంలో లెనిన్ స్థాపించిన 'ఇస్క్రా' రోజులు కాకపోవచ్చు. జారు చక్రవర్తి పోలీసు జాగిలాలు వేటాడే దశ కాకపోనూవచ్చు. కాని 'పెట్టుబడి' సహస్రపాదిగా నడుస్తున్న కాలం. అందునా, మోడీ సామ్రాజ్యంలో పెన్నులకు సంకెళ్ళు పడుతున్న కాలం. నయానో, భయానో పత్రికలను లొంగదీసుకుంటున్న కాలం. మోడీ ప్రభుత్వ విధానాలనేగాక, వాటికి కారణభూతమైన సరళీకృత ఆర్థిక విధానాల ఆనుపానులను ఆమూలాగ్రంగా విశ్లేషించి పాఠకలోకానికి చేరవేసేందుకు శతథా ప్రయత్నిస్తున్నది నవతెలంగాణ.

మనుషుల్ని మనుషులుగా కాక మార్కెట్‌గా పరిగణిస్తుంది పెట్టుబడి. మనుషుల్ని వారి మతాలుగా, కులాలుగా విడగొట్టి చూస్తుంది మతోన్మాదం. ఈ కార్పొరేట్ - మతోన్మాద శక్తులు మన దేశంలో పెనవేసుకున్నంత స్పష్టంగా మరెక్కడా చూడం నేడు. ఈ దుస్థితిని పాఠకులకు విడమరిచి చెప్పడం నవతెలంగాణ దినచర్యల్లో ఒకటి.

పాలకుల, వారి 'యజమానుల' ప్రాపకం కోసం ఏనాడూ వెంపర్లాడలేదు నవతెలంగాణ. కష్టజీవుల పోరాటాలకవసరమైన 'గ్రాస'మందించడం నవతెలంగాణ లక్ష్యం. తిరిగి ఆ పోరును పత్రిక సంపాదకీయాలు మొదలు, వ్యాసాలు, వార్తలు, విశ్లేషణల్లో ప్రతిఫలిస్తూంటుందీ పత్రిక. అందుకే ఇది కేవలం న్యూస్ పేపరే కాదు... కష్టజీవుల దృష్టికోణం నుండి చూసే 'వ్యూస్ పేపర్' కూడా.

ఆ కష్టజీవుల్లో అంతర్భాగమైన దళితులు, గిరిపుత్రులపై నిత్యం సాగే కులదురహంకార దాడులు, కార్పొరేట్ దౌర్జన్యాలను కేవలం ఎండగట్టడంతో ఆగిపోదు. దానికి మూలకారణమైన అగ్రకుల ఆధిపత్య సంస్కృతిని, భూస్వామ్య భావజాల మూలాలను శక్తిమేరకు పాఠకుల్లో బహిర్గతమొనరుస్తుంది. అందుకు ఎడిట్ పేజీ ప్రధాన సాధనం. నవకవుల ప్రస్థానానికి బహుశా నవతెలంగాణ 'దర్వాజా' అంతిమ మజిలీ అనడం అతిశయోక్తి కాదేమో!

సిబ్బంది నిబద్ధత, వారి త్యాగాల ముందు 'మహమ్మారి' తలదించుకు వెళ్ళిపోయింది. అయినా ప్రస్తుత మీడియా రంగంలోని పోటీలో నవతెలంగాణ వంటి పత్రికలు నిలదొక్కుకోగలగడం ఎంత కష్టమో పాఠకలోకానికి తెలియందికాదు. మా బలహీనతలు, లోటుపాట్లు మా దృష్టిలో ఉన్నాయని చెప్పకోవడం నమ్రత కోసమే కాదు, అది మా బాధ్యత కూడా.

ఈ వార్షికోత్సవ సందర్భాన పెద్ద ఎత్తున చందాదారులుగా చేరడం, చేర్పించడం ద్వారా నవ నవోన్మేషంగా నవతెలంగాణ మీ చేతులకందించడంలో మీరు సహకరిస్తారని ఆశిస్తూ...

ఆర్. సుధాభాస్కర్



## అక్షర యజ్ఞం

నవ తెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా శుభాకాంక్షలు... పత్రికా రంగంలో పోటీని తట్టుకుంటూ తమ వంతు సేవలు అందిస్తూ అక్షర లక్ష్యం విస్మరించకుండా ముందుకు సాగటం సాహసంతో కూడుకున్న పని. ఇందుకు పూనుకున్న మీకు అభినందనలు. ఈ అక్షర యజ్ఞం సమర్థవంతంగా కొనసాగాలని మనసారా ఆశిస్తున్నాను. మీకు మీ సిబ్బందికి మరిన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటున్నాను.

మీ
ఎనుముల రేవంత్‌రెడ్డి

9వ వార్షికోత్సవం

## ప్రజల కోసం..

అధికార రాజకీయాలు, ప్రధాన స్రవంతి పరిణామాలతో పాటు ప్రత్యామ్నాయాలకు, జనస్వరాలకు వేదికను కల్పిస్తున్న పత్రిక 'నవతెలంగాణ'. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను అర్థం చేసుకోవడానికి, ప్రభుత్వ విధానాల అంతర్యాలను కనిపెట్టడానికి, ప్రజాశక్తుల పురోగతి తెలుసుకోవడానికి 'నవతెలంగాణ' ఒక విశ్వసనీయమైన వేదిక. రకరకాల సమాచారం వెల్లువై కమ్ముకుంటూ, గందరగోళ పరుస్తున్నప్పుడు, ప్రగతి వైపు మాత్రమే దృష్టి పెట్టిన పత్రిక ఒకటి ఉండడం, ఉద్యమాలకు పదివేల సైన్యం సమకూరినంత బలం. తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ' ప్రయాణం నవనవోన్మేషంగా, బాధ్యతాయుతంగా కొనసాగాలని కోరుకుంటున్నాను.

కె. శ్రీనివాస్, సంపాదకులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక.




అనుదినం... జనస్వరం

www.navatelangana.com

# నవతెలంగాణ

గురువారం 1-08-2024 | సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 213 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50





# సింగరేణి పరిరక్షణకు ఏకమవుదాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే ఈ దారుణానికి సారథి

- ప్రయివేటీకరణ చేస్తలేమంటూ పచ్చి అబద్ధాలు
- బీజేపీ తోవలోనే రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారం
- వేలం వద్దంటూ లేఖ ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు
- గోదావరిఖనిలో సింగరేణి పరిరక్షణ యాత్ర బహిరంగసభ

వేలం పేరుతో ప్రయివేటీకరణ దిశగా బొగ్గుబ్లాక్‌లు

కార్పొరేట్ల చేతుల్లోకి కోల్‌మైన్స్ పోతే ప్రజల జీవితాల్లో చీకట్లే

తెలంగాణ బొగ్గు.. సింగరేణి హక్కు
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / గోదావరిఖని

"కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇక్కడి బొగ్గు గనులను ప్రయివేటీకరిస్తోంది. దీనివల్ల భవిష్యత్‌లో రాష్ట్ర ప్రజల ఆర్థిక, ఉద్యోగ, ఉపాధిని దెబ్బతీసే ప్రమాదం పొంచి వున్నది. ఈ ప్రమా దానికి దారులు వేస్తున్నది సాక్షాత్తు ఇక్కడి నుంచి ఎంపీగా గెలిచి బీజేపీ సర్కారులో బొగ్గు గనుల మంత్రిగా వ్యవ హరిస్తున్న కిషన్‌రెడ్డియే సారథి. ఈ దారుణాన్ని అడ్డు కోవాల్సిన రాష్ట్ర కాంగ్రెస్ ...5లో

### ప్రజాగొంతుక నవతెలంగాణ : రాఘవులు



నవతెలంగాణ 9వ వార్షికోత్సవం జరుపుకుంటున్నది. అనేక అవరోధాలను తట్టుకొని ప్రజల పక్షాన నిలబడుతున్నది. ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తూ చైతన్య పరుస్తున్నది. ఈ రోజు మీడియాలో పాలక వర్గాలు చేసే అక్రమాలు, అన్యాయాలు, అవినీతిని 5లో..

### నిజాలకోసం నిలబడే పత్రిక : తమ్మినేని



నవతెలంగాణ దినపత్రిక వార్షికోత్సవం సందర్భంగా నా శుభాకాంక్షలు. ఈ పత్రిక మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. ప్రజలకు సంబంధించిన సమస్యలను ప్రతిబింబించడంలో, నిజాలు అందించడంలో, పాలక వర్గాల వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండ గట్టడంలో

# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

### ప్రమాణం చేయించిన హైకోర్ట్ సీజే అలోక్ అరాధే

### హాజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయనతో హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే రాజ్ భవన్‌లో ప్రమాణం చేయించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హైకోర్ట్ సీజే పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు హాజరయ్యారు. ఆ తర్వాత రాష్ట్ర మంత్రులు, ...15లో

# ప్రజాశక్తి ప్రస్థానం... 'నవ' తెలంగాణ పురోగమనం



తెలకపల్లి రవి

'నవతెలంగాణ'కు తొమ్మిదేండ్లు నిండాయి. దశాబ్దాల ప్రజాశక్తి వారసత్వం పుణికిపుచ్చుకుంది నవతెలంగాణ. ప్రజాశక్తి దినపత్రిక నాలుగున్నర దశాబ్దాలు పూర్తి చేసుకుని 45వ వార్షికోత్సవ ఘట్టంలో ప్రవేశిస్తున్నది. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచివచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కండ్లముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర,పెరుగుదల కండ్ల ముందు కదలాడతాయి. తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి.1942లో ప్రజాశక్తి వారపత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభయ్యవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడంలోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలకపాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొడవటిగంటి కుటుంబరావు, ఉప్పల లక్ష్మణరావు వంటి సుప్రసిద్దుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంధికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు వరవడి, భావాలకు వరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు పెద్ద బాలశిక్ష ఫెయిల్ - ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణా రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో విజయవాడలోని ప్రజాశక్తి నగర్‌పై దాడిచేసి, విధ్వంసానికి పాల్పడింది. నిజాం నవాబు కూడా హైదరాబాద్ సంస్థానంలో నిషేధించాడు. నూతన స్వాతంత్ర్యం,రాష్ట్రాల ఏర్పాటు,ఎన్నికలు తదితర పరిణామాల మధ్య మళ్లీ 1951లో వారపత్రికగా పునఃప్రారంభమైంది. కొన్నాళ్ల తర్వాత దినపత్రికగా మారి విశాలాంధ్ర పేరుతో పున:ప్రారంభమైంది. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్దులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సీపీఐ(ఎం) కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కండ్ల ముందు కదలాడుతున్నట్టేవుంది. చాలామంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకితభావం గల నాయకత్వం సంపాదకులు, కార్మికులు, ఉద్యోగ సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోభిలాషుల అందదండలు దాన్ని నిలబెట్టాయి..




### అన్ని దశల్లోనూ కీలకపాత్ర

1991లో సోవియట్ యూనియన్ కూడా విచ్ఛిన్నమైంది. దేశంలో సరికొత్త ఆర్థిక విధానాలు, వాటిని వెన్నంటి రాజకీయాలలో మితవాద, మతవాద దాడి మొదలయ్యాయి. చివరకు 1998లో బీజేపీ అధికారం చేపట్టింది. రాష్ట్రంలో తెలుగుదేశం దానితో జతకట్టి మరోసారి అధికారంలోకి వచ్చి ప్రపంచబ్యాంకు విధానాలను అమలు చేయడంలో ప్రథమ పీఠిన నిలిచింది. పత్రికల మైండ్‌సెట్ మారాలని అప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతుండేవారు. ఆ సమయంలో సాగిన విద్యుచ్ఛక్తి ఉద్యమానికి ప్రజాశక్తి ప్రాణవాయువులా పనిచేసింది.ఆ ప్రభుత్వం మారి 2004లో వైఎస్ ప్రభుత్వం వచ్చాక భూపోరాటం వంటివి జరిగాయి. తర్వాత తెలంగాణ ఏర్పాటుకు ఉద్యమం మొదలైంది.

2014ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి.. ప్రజాశక్తి ఒరవడిలో, ఉద్యమాల స్ఫూర్తితో 'నవతెలంగాణ' ఆవిర్భవించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ పత్రికలు తమ తమ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలకూ అండగా వుంటూ ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్నాయి. రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళ్లు వచ్చినా కర్తవ్య నిర్వహణకు చైతన్య ప్రేరణకూ అంకితం కావడంలోనే ప్రజాశక్తి విశిష్టత వుంది. కేంద్రంలోనేమో కరుడుగట్టిన మతతత్వం, కార్పొరేట్ తత్వం, సామ్రాజ్యవాద అనుకూలతల కలయికగా మోడీ ప్రభుత్వం కొలువుతీరింది. ఈ దశలన్నిటా ప్రజాశక్తి ప్రజలకోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. నిలుస్తోంది. ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతిరూపమైంది.

సోవియట్ విచ్ఛిన్నంతో చరిత్రాంతాన్ని గురించిన సిద్ధాంతాలు చెలరేగుతున్నప్పుడు ప్రజాశక్తి సోషలిజం భావన అజేయమని చెప్పగలిగింది. ప్రపంచీకరణ వేదమంత్రంలా మార్మోగుతున్నప్పుడు ప్రత్యామ్నాయ పోరాటాలను ముందుకు తెచ్చింది.1990ల నుంచి మతోన్మాదం మంటలు పెడుతున్నప్పుడు లౌకిక పతాకం ఎగరేయడంలో నిర్భయంగా నిలబడింది, ఇవి చిన్న విషయాలు కాదు. ఆశయ బలమే ప్రజాశక్తి, నవతెలంగాణకు ఆ శక్తి నిచ్చింది.మోయలేని భారంగా మారిన పత్రికా నిర్వహణలో కొన్ని ప్రముఖ పత్రికలే ఆగిపోయాయి. ఆగినవాటిలో ఒక పత్రిక తప్ప వాటిలో మళ్లీ గట్టిగా బతికి బట్టకట్టినవి లేవు. నిన్నటి పెద్ద పత్రికలు కొన్ని ఇప్పుడు నామమాత్రంగా నడుస్తున్నాయి. ఇప్పుడు ప్రజాశక్తి



ఎనిమిది ఎడిషన్లతో విస్తృతమైన యంత్రాంగంతో,రంగుల యంత్రాలతో ముందుకుపోవడం ఫలప్రదమైన ప్రయోగం. కొత్త రాష్ట్రంలో కొత్త రూపంలో పుట్టిన నవతెలంగాణ కూడా నాలుగు ఎడిషన్లతో విస్తరణ పథంలో పురోగమిస్తున్నది. సమస్యలు లేవని కావు, వనరుల కొరత లేదనీ కాదు. తీవ్రమైన కరోనా తాకిడితో సహా చాలా సంక్లిష్ట సమస్యలే ఎదురయ్యాయి. అంకితభావం గల సిబ్బంది రాజకీయ నైశిత్యం, ఉద్యమాల ఆలంబన, శ్రేయోభిలాషుల అండదండలు ఉంటే సంక్లిష్టమైన సవాళ్లను అధిగమించడం సాధ్యమని ఈ పత్రికల పురోగమనం నిరూపిస్తుంది.

### మార్పులకు అన్వయించుకుంటూ...

సామాజిక మార్పులను సాంకేతిక ప్రగతిని పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం వుంది. రష్యన్ సోషలిజం ప్లస్ అమెరికన్ మేనేజ్‌మెంటు అని స్టాలిన్ అన్న మాటలు సుప్రసిద్ధం. సంస్కరణలు వాటికవే చెడ్డవి కావు. చెడ్డ సంస్కరణలే ప్రమాదకరమైనవి.సామాజిక మార్పులను సాంకేతిక ప్రగతి పరిగణనలోకి తీసుకుని ముందుకు పోవడంలోనే ఈ పురోగమన రహస్యం వుంది. ప్రజాశక్తి, నవతెలంగాణ ఆ సూత్రాన్ని అన్వయించుకోవడం వల్లనే ప్రగతిశీల వాదులకు వేదిక కాగలిగింది. తమ మౌలిక అభిప్రాయాలకు కట్టుబడి ఉంటూనే లోగోతో సహా అనేక మార్పులు చేసుకుంది. నవతెలంగాణ కూడా ఈ చారిత్రక నేపథ్యంలోనిదే.

ఈ నలభయ్యేండ్లలో మీడియా ముఖచిత్రం ఎంతగానో మారింది. ఆధిపత్యశక్తులకు అంగీకార సృష్టి నేటి ప్రపంచాధిపత్య వ్యూహంలో ప్రధానాంశం. ఇందులో పెద్ద పాత్ర మీడియాది. అందుకే ప్రజానుకూల శక్తులు ప్రత్యామ్నాయ మీడియా కోసం పెద్ద కృషి చేస్తున్నారు. అమెరికా వంటి చోట్ల కూడా ప్రత్యామ్నాయ భావజాల కృషి ఉధృతమవుతున్నది. తెలుగు మీడియా ముఖ్యులలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రగతిశీల భావాల ప్రేరణ లేనివారు చాలా తక్కువ.కానీ ఇప్పుడు భారతీయ మీడియాలో ఇంగ్లీషులోనూ, తెలుగులోనూ సోషల్ మీడియాలోనూ కార్పొరేట్ శాసనం ప్రబలిపోయింది. ఆంక్షల అంకుశాలు, నిరంకుశ పాలకుల శాసనాలు మీడియాను వేటాడుతుంటే ఆ విలువలు వెలవెలబోతున్నాయి. మరీ ముఖ్యంగా తెలుగునాట ప్రధాన పత్రికలు ఛానళ్లు రెండు ప్రాంతీయ పాలక పార్టీల మధ్య విభజింపబడి వివాదాలలో మునిగితేలుతున్నాయి.దేశం నెత్తిన కూచున్న మోడీ అప్రజాస్వామిక పోకడలను బహిర్గతం చేయడం వీటి ఎజెండాలోనే వుండదు. అంతర్జాతీయంగా అమెరికా ఆధిపత్యాన్ని ప్రతిఘటించడమూ వుండదు. పెగాసస్,కాశ్మీర్, రైతాంగ ఆందోళన, యూరప్‌లో మితవాద విజృంభణ,లాటిన్ అమెరికాలో విజయాలు ఏదైనా సరే వీటికి అవసరం లేని పని, స్థానిక పాలక పార్టీల ప్రయోజనాలకూ, ఢిల్లీపెద్దల దృక్పథానికి విరుద్ధమైన విశ్లేషణలూ, పరిశీలనలూ వీటిలో అరుదుగా గానీ కనిపించవు. ఈసోషల్ మీడియా యుగంలో ఇందుకు సంబంధించిన విస్తారమైన సమచారం ప్రజాస్వామిక మేధావులు, పాత్రికేయులు, రచయితలు తవ్వితీస్తున్నా వీరికి అక్కర్లేదు.

### ప్రత్యామ్నాయ మార్గంలో...

ఒకప్పుడు మిగిలిన వాటినిమెయిన్‌స్ట్రీమ్ పత్రికలనీ,ప్రజాశక్తి,విశాలాంధ్ర, నవతెలంగాణ వంటివాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి, నవతెలంగాణ వంటివి మెయిన్ స్ట్రీమ్‌కాగా చాలా పత్రికలు ఆయాపాలక పార్టీల స్ట్రీమ్‌లుగా స్టీమ్‌లుగా మారాయి విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ఇవే.. అందుకే ప్రజలు వాటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంటుంది. ఉదాహరణకు మోడీ అధికారంలోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించు కుంటే అపరాధమైపోతున్నది. సుప్రీంకోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులెన్ని వున్నాయో చెప్పడం కష్టం.ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తి, నవతెలంగాణ వంటి పత్రికలను పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఇటీవలి ఎన్నికలలో లౌకిక శక్తుల బలం పెరగడం, కేంద్రంలో మోడీ దూకుడుకు ప్రజలు పగ్గాలు వేయడం ప్రజాశక్తి, నవతెలంగాణ వంటి పత్రికల కృషికి ఉత్సాహమిచ్చే పరిణామం.అయితే మతతత్వ శక్తుల ప్రమాదాన్ని గానీ,కార్పొరేట్ ఆధిపత్య వ్యూహాలను గానీ ఏ మాత్రం తక్కువ అంచనా వేయడానికి లేదు. మీడియాపై ఇవే ప్రత్యేకంగా పిడికిలి బిగిస్తున్నాయి.అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గూగుల్ ట్రంప్‌ను బలపరుస్తున్నట్టు ఉపాధ్యక్షురాలు కమలాహారిస్ ఆరోపించడం చూస్తున్నాం. ఇక అభ్యుదయ ఉద్యమాలు, సామాజిక న్యాయం కోరే శక్తుల సవాళ్లు మరెంత తీవ్రంగా ఉంటాయో వేరే చెప్పాలా?అందులోనూ తెలుగునాట ప్రాంతీయ పార్టీలు కేంద్రంలోని మతతత్వ బీజేపీతో ప్రత్యక్ష, పరోక్ష స్నేహానికి అర్రులు చాస్తున్న దృష్ట్యా ప్రజాస్వామ్య హక్కులను, స్వేచ్ఛను కాపాడుకోవడం మరింత కీలక మవుతుంది. ఇలాంటి తరుణంలో నవతెలంగాణ మార్గం ప్రజాస్వామ్య ఉద్యమాలకు, ప్రజల శ్రేయస్సుకు మరింత ఆలంబనం అవశ్యం అవుతాయి.

2014ఎన్నికల తర్వాత రెండు రాష్ట్రాలు ఏర్పడ్డాయి.. ప్రజాశక్తి ఒరవడిలో, ఉద్యమాల స్ఫూర్తితో 'నవతెలంగాణ' ఆవిర్భవించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ పత్రికలు తమ తమ పరిస్థితులకు అనుగుణంగా ప్రజా ఉద్యమాలకూ అండగా వుంటూ ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడుతున్నాయి. రాజకీయ పరిస్థితులు ఎన్ని విధాలుగా మారి ఎన్ని సవాళ్లు వచ్చినా కర్తవ్య నిర్వహణకు చైతన్య ప్రేరణకూ అంకితం కావడంలోనే ప్రజాశక్తి విశిష్టత వుంది. కేంద్రంలోనేమో కరుడుగట్టిన మతతత్వం, కార్పొరేట్ తత్వం, సామ్రాజ్యవాద అనుకూలతల కలయికగా మోడీ ప్రభుత్వం కొలువుతీరింది. ఈ దశలన్నిటా ప్రజాశక్తి ప్రజలకోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వేదికగా నిలిచింది. నిలుస్తోంది. ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతిరూపమైంది.

# తెలంగాణా రాష్ట్ర బడ్జెట్ 2024-25 : పది సూచనలు




దొంతి నర్సింహారెడ్డి
9010205742

కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటి తెలంగాణా బడ్జెట్ ప్రవేశపెట్టింది. మొదటనే చెప్పాలంటే ఇది పర్యావరణ అనుకూల బడ్జెట్ కాదు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా ఉన్న బడ్జెట్ అని ఆర్థిక మంత్రి చెప్పినా 'అభివృద్ధి'కి బలి అయిన సమాజ సంక్షేమానికి ఈ బడ్జెట్‌లో ఎట్లాంటి నిధులు లేవు.ఆ 'అభివృద్ధి' మార్గంలో పయనిస్తున్న ఈనాటి సర్కార్లు దానికి సమిధలు అవుతున్న బడుగు, బలహీన వర్గాల గురించి, వారికీ జరిగిన, జరుగుతున్న, జరగబోతున్న నష్టాల గురించి, కష్టాల గురించి పట్టించుకోవడం లేదు.

అటవీ పర్యావరణ శాఖకు కేటాయింపులు ఇదివరకంటే తగ్గాయి. హరిత హారం వన మహోత్సవంగా నామకరణమైంది. దీనికి కేటాయిం పులు ఏనాడో అటకెక్కినాయి. అడవులు పెంచడానికి, చెట్ల పెంపకానికి, మొక్కల నాటడానికి, పచ్చదనం విస్తృతం చేయడానికి వంటి కార్యక్రమాలకు తగిన నిధులు ఇవ్వాల్సి ఉంది. ఇటీవల ఎండలకు, వేడికి, పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు విరుగుడు మార్గాలలో ఒకటి అటవీ విస్తీర్ణం పెరగడం. వన్యప్రాణులు, ఎక్కువగా కోతులు, జింకలు, చిరుతలు, పులులు, ఇంకా ఇతర జంతువులు, తరుచుగా వ్యవసాయ క్షేత్రాలలో తిరగడం వల్ల రైతులు ఆహార పంటలను మానుకోవడమే కాకుండా కొందరు వ్యవసాయమే మానేయాల్సి వస్తుంది. తెలంగాణా అడవుల కింద భూమి విస్తీర్ణం తగ్గిపోతున్న దరిమిలా, ఉన్న అడవులలో ఆహారం, నీళ్ల దొరక్క వన్యప్రాణులు బయటకు వస్తున్నాయి. బడ్జెట్‌లో అడవుల పునరుద్ధరణకు కేటాయింపులు పెరిగితే వివిధ గ్రామీణ ఉపాధి, ఆహార ఉత్పత్తి మీద సానుకూల ప్రభావం ఉంటుంది. అడవుల్లో చెంచులను, కోయలను, ఇంకా ఇతర ఆదివాసి గ్రామాలను ఖాళీ చేయించడానికి వెనుకాడని అటవీ శాఖ అటవీ భూమి పరిరక్షణకు తగిన నిధులు లేవు అంటున్నది. సిబ్బంది సరిపోతలేరు అంటున్నది. అడవుల్లో జీవ వైవిధ్యం తగ్గిపోవడానికి కారణాల మీద అధ్యయనాలు లేవు. పట్టణ ప్రాంతాలలో ఉన్న అటవీ భూములకు కబ్జాల నుంచి రక్షణ లేదు. అడవి ఒక వనరు. దాని నుంచి వచ్చే సహజ ఉత్పత్తులు జి.డి.పికి దోహదపడవచ్చు. తెలంగాణా ఆర్థిక రంగానికి, సర్కారు ఆదాయానికి అడవులను సుస్థిరంగా ఉపయోగించుకునే ఆలోచనలు రావాలి.

తెలంగాణా ఏర్పడక ముందు, ఏర్పడిన తరువాత అనేక ప్రాజెక్టుల కోసం గ్రామాల్లో వ్యవసాయ భూమి సేకరణ జరిగింది. ఈ భూసేకరణ సరైన పద్ధతుల్లో జరగలేదు. భూములు కోల్పోయిన రైతులు, స్వచ్ఛందంగా భూములిచ్చిన రైతుల పట్ల గతంలో అమానవీయ స్పందన సర్కార్ నుంచి వచ్చింది.త్యాగమూర్తులు అని ఓవైపు పొగుడుతూ వారి జీవనాన్ని స్థానభ్రంశం చేసి తగిన విధంగా పునరావాసం కల్పించలేదు. వీళ్లే కాదు గ్రామాలు మొత్తం ఖాళీ చేసి వెళ్లినా భూమి లేని కుటుంబాలకు కూడా న్యాయం జరగలేదు. అసలు తెలంగాణా రాష్ట్రంలో పునరావాసం మీద ఒక విధానమే లేదు. తెలంగాణా బడ్జెట్‌లో గత పదేండ్లుగా ప్రాజెక్టుల ఏర్పాటుకిచ్చిన ప్రాముఖ్యత ఈ ప్రాజెక్టులకు భూములిచ్చి, ఊర్లు ఇచ్చి, ఇండ్లు వాకిలి వదిలిపెట్టిన కుటుంబాల పునరావాసానికి ఏమీ ఇవ్వలేదు. కొత్త ప్రభుత్వ బడ్జెట్‌లో కూడా నిర్వాసితులు అయిన కుటుంబాలకు, నిర్వాసితులు కాబోతున్న కుటుంబాలకు తగిన నష్ట పరిహారం, పునరావాసానికి నిధులు కేటాయించలేదు. ప్రస్తావన అసలే లేదు.

గ్రామీణ ఉపాధికి, సుస్థిర అభివృద్ధికి నిధులు లేవు. గ్రామీణ ఉపాధిలో కీలక పాత్ర పోషించే చేనేత, పశుపోషక, మత్స్య, వస్తు ఉత్పత్తి వర్గాలకు ప్రత్యక్ష కేటాయింపులు అవసరం. కులాల వారీగా కార్పోరేషన్లు ఏర్పాటు చేసి, అసలు గ్రామీణులకు బడ్జెట్ కేటాయింపులు ఎగ్గొట్టిన ఘనత గత ప్రభుత్వానిది. వ్యవసాయ కూలీల పరిస్థితి ఘోరంగా ఉన్నది. ఉపాధి హామీ పథకం డొల్ల అవుతున్నది. వాణిజ్య పంటలు విస్తఅతం అయినందుకు రైతు కుటుంబాలకు, ఇతర భూమి లేని కుటుంబాలకు ఆహారం దొరకడం లేదు. గ్రామాలలో పంటలు మినహా ఆహారం దొరకని పరిస్థితి ఏర్పడింది. వైవిధ్యం గల ఆహారం అందుబాటుకు ప్రభుత్వం కృషి చేయాల్సిన అవసరం ఉన్నది. ఈ విషయాలలో ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, ఇంకా ఇతరులు కొంత పరిణతి చూపించి గ్రామీణ ప్రాంతాలలో సంతోషంగా జీవించగలిగే వాతావరణ అభివఅద్ధికి నిధులు ఇస్తూ, క్రమంగా పెంచాలి.




ఈ ఏడాది బడ్జెట్ గత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఉన్నట్టు కనపడ్డా సర్కారుకు వస్తున్న ఆదాయం పైన భారం కొనసాగుతున్నది. గత అప్పులు, అప్పుల కోసం తాజా రుణాలు, ఆరు గ్యారెంటీలు (హామీల), ఆరు హామీల వ్యవధి గురించి అనిశ్చితి, చేస్తున్న రాజీలు, 'చెడు' మార్గాల నుండి నిరంతర ఆదాయాన్ని పొందడం వంటి కనపడని విషయాల పట్ల ఆందోళనలైతే ఉన్నది. మద్యం, మైనింగ్ వంటి ఆదాయ మార్గాలు సమాజాన్ని, పర్యావరణాన్ని గుల్ల చేస్తాయి.ఈ మార్గాల ఆదాయం గురించి సమీక్ష చేయాలి. ఎల్లకాలం ఇటువంటి పద్ధతుల ద్వారా వచ్చే ఆదాయం మీద ప్రభుత్వం ఆధారపడటం భావ్యం కాదు. పర్యావరణం, వాతావరణ మార్పుల (క్లైమేట్ చేంజ్) గురించి ప్రస్తావన లేదు. వాటి వినాశనం వల్ల, అధిక వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల కోల్పోయిన ప్రాణాలు, ప్రాప్తిస్తున్న అనారోగ్యం పట్ల ప్రభుత్వ దృష్టి లేదు. ఇది దార్శనిక బడ్జెట్ కాదు. నిరంతరంగా ఆహారం, నీరు, జీవనోపాధికి సహాయపడే సహజ వనరుల మూలధన నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడింది.

ఈ బడ్జెట్‌లో ఆందోళన కలిగించే విషయాలు అనేకం ఉన్నాయి. **ఒకటి:** రైతాంగానికి అవసరమైన రైతు రుణ మాఫీ, రైతు భరోసా పథకాలు. ఈ నగదు పథకాలు ఎన్నాళ్లిస్తారు?వ్యవసాయ కూలీలకు కూడా రైతు భరోసా కింద రూ.906 కోట్లు కేటాయించారు. భరోసా అంటూ కేవలం నగదు ఇవ్వడంతో సరిపోదు. తగిన ప్రోత్సాహక విధానాలు రావాలి. **రెండు:** ప్రభుత్వ నిధులు, పెట్టుబడులు అసమానతలను పెంచే అభివృద్ధికి దారితీయడం. **మూడు:** అప్పుల భారం తీర్చే మార్గం గురించి ప్రస్తావన కాని ఆలోచనలు కాని ఆర్థిక మంత్రి ప్రసంగంలో చెప్పలేదు. ఇప్పటికే చేసిన అప్పులు, ఆ అప్పులు, వాటి వడ్డీలు తీర్చటానికి చేస్తున్న, చేయబోతున్న అప్పులు, వెరసి అప్పుల మీద ఒక ప్రత్యేక బడ్జెట్ పుస్తకం ప్రచురించి, అవి తీర్చే మార్గం గురించి ఆలోచించాలి. శాసనసభ్యుల సలహాలు తీసుకోవాలి. **నాలుగు:** ప్రభుత్వ ఆదాయ మార్గాల మీద సమీక్ష చేయలేదు. గత పదేండ్లలో ప్రభుత్వం సమాజానికి, వనరులకు చెడు చేసే ఆదాయ మార్గాల మీద దృష్టి పెట్టింది. ప్రధానంగా మద్యం, భూములు, మైనింగ్, జీఎస్టీ, ఇంధనాల, వాహనాల మీద పన్నుల ద్వార ఆదాయం పెంచుకున్నది. ఈ మార్గాలు అన్నింటికీ పరిమితులు ఉన్నాయి. 'ఎంత పిండుకుంటే అంత' అన్న చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ఉపయోగం ఉండదు. మద్యం వల్ల ఇప్పటికే అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వ భూములు అమ్మడం అంటే భవిష్యత్తులో ప్రజల అవసరాలను విస్మరించడం. విచ్చలవిడి మైనింగ్ వల్ల తెలంగాణా సుస్థిరత్వానికి, ఆర్థిక రంగానికి దీర్ఘకాలికంగా తీవ్ర నష్టం. జీఎస్టీ, ఇంకా ఇతర పరోక్ష పన్నులు కూడా సమాజంలో అట్టడుగు వర్గాల మీద భారం అవుతున్నాయి. కాబట్టి, ఈ మార్గాల ద్వార ఆదాయం ఎంత వరకు సమంజసం? ఎన్నాళ్లు తీసు కుంటాం వంటి ప్రశ్నలకు ప్రభుత్వం జవాబు చెప్పాలి. **ఐదు:** భారీ ప్రాజెక్టుల మీద పెట్టుబడులు. ప్రజల కష్టాలు తీర్చే సులువైన పరిష్కారాలు వదిలిపెట్టి భారీ ప్రాజెక్టుల మీద పెట్టుబడులు పెడితే వాటి నిర్మాణానికి, నిర్వహణకు నిధులు లేక పెట్టిన నిధులు మృగ్యం అయిపోయి వ్రతం చెడినా ఫలితం దక్కని చందంగా రాష్ట్రంలో కనీసం పది ప్రాజెక్టులు ఉన్నాయి. వాటిని అట్లే వదిలివేయక, ఉన్న పరిస్థితులలో మంచి పరిష్కారం వెతకాల్సిన అవసరం ఏర్పడింది.

**ఆరు:** కాలుష్యం చేసే పరిశ్రమలకు ప్రోత్సాహం. తెలంగాణాలో నీటిని, గాలిని, భూమిని కలుషితం చేసే పరిశ్రమలు అనేక ఉన్నాయి. ఇవి ఉద్యోగాలు ఇవ్వవు. కాని ఉన్న ఉపాధిని చెడగొడుతున్నాయి. వీటిని తగ్గించే మార్గం మీద దృష్టి పెట్టాలి. ఎవడు సూటు వేసుకు వచ్చినా వానికి రెడ్ కార్పెట్ పరవడం మంచిది కాదు.వనరులను బట్టి, ఉద్యోగార్థులను బట్టి పరిశ్రమల స్థాపనకు విధానం అవసరం ఉన్నది. **ఏడు:** ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే జీతభత్యాల భారం పెరుగుతున్నది. బడ్జెట్‌లో సింహభాగం వీటికే. ఇంకొక వైపు, తగినంత సిబ్బంది లేక పని చెయ్యని శాఖలు, సంస్థలు ఉన్నాయి. మొత్తం మీద ప్రభుత్వ ఉద్యోగాల మీద ఒక సమీక్ష అవసరం ఉన్నది. ఎక్కడ అవసరం ఉన్నది, ఎక్కడ తగ్గించాలి వంటి విషయాలు గురించి సంప్రదింపుల ప్రక్రియ మొదలు పెట్టాలి. **ఎనిమిది:** విద్య, వైద్య రంగాల్లో కూడా నిధులు లక్ష్యం మేరకు, సమస్య మేరకు కాకుండా కాంట్రాక్టులకు ఎక్కువ పోతున్నది. ఈ రంగాల్లో ప్రభుత్వ నిధులు ఎక్కడ అవసరం ఉన్నవి గుర్తించి, ప్రభుత్వ నిధులు ప్రాధాన్యత మేరకు కేటాయించాలి. **తొమ్మిది:** విద్యుత్, రవాణా రంగాలు చాల ముఖ్యమైనవి. విద్యుత్ రంగంలో అప్పులు, రెండు గుదిబండ ప్రాజెక్టులు ఉండడం వల్ల వెసులుబాటుకు అవకాశం తక్కువగా ఉన్నది. డిస్కంలకు రూ.16 వేల కోట్లు రాయితీ ఉపయోగకరమే. అయితే, దీర్ఘకాలిక ప్రణాళిక కూడా అవసరమే. తాత్కాలిక నిర్ణయాలతోఎక్కువ రోజులు కాలం నెట్టుకురాలేము. రవాణాలో రోడ్లు వేయడం మీద ఉన్న శ్రద్ధ వీటి ఉపయోగం గురించి, ప్రయోజనాల గురించి లేదు. **పది:** హైదరాబాద్, ఇతర పట్టణాల విస్తృతి మీద తెలంగాణా ప్రభుత్వం ఆలోచనలు సరిగా లేవు. పట్టణీకరణ అంటే రియల్ ఎస్టేట్ అనే విధంగా భూమి వినియోగ ఉత్తర్వులు, ప్రాజెక్టులు తెస్తున్నారు. పట్టణాల పెరుగుదల తీరుని మార్చే ప్రక్రియల గురించి ఆలోచించడం లేదు. అస్తవ్యస్త, అవినీతిమయ పెరుగుదల వల్ల వేల కోట్ల రూపాయల ప్రభుత్వ పెట్టుబడులు కూడా ఎవరిని సంతోషపెట్టడం లేదు. పైగా, పట్టణ జీవనం దుర్భరమవుతున్నది. హైదరాబాద్ కోసం ఇచ్చిన కేటాయింపులు ఈసారి కొంత మెరుగ్గా ఉన్నా ఇంకా లోతుగా ఆలోచించి నగరాలలో మౌలిక వసతుల మీద పెట్టుబడి పెడుతూ, నగరీకరణ కేంద్రీకృతం కాకుండా పెట్టుబడులు పెట్టాలి.

**కార్యాచరణ, అంకితభావానికి ఆయన నిలువెత్తు నిదర్శనం..**
**ఆచరించడం, చైతన్యపరచడం ఆయన నేర్చుకున్న పాఠం...**
**ధిక్కరించడం, ఉద్యమించడం ఆయన ఎంచుకున్న మార్గం...**
**కష్టాల కొలిమిలో మండిన అగ్గిరవ్వలా...సాయుధ పోరాటానికి వేగుచుక్కలా.. విప్లవాల ఆశయ సాధనలో**
**అలుపెరుగని పోరు సల్పిన నేత..**
**ఉద్యమాల గడ్డ, ఉమ్మడి నల్లగొండ బిడ్డ..**
**ఆయనే కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి.**



ములకలపల్లి రాములు
9490098338

# కార్యదీక్షాపరుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి

నాడు తెలంగాణలో రాచరిక పాలన కొనసాగుతున్న రోజుల్లో, నల్లగొండ జిల్లాలో అంతర్భాగంగా ఉన్నటువంటి జనగాం తాలూకా దేవరుప్పల మండలం నీర్మాల గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తే కాచం కృష్ణమూర్తి. బాల్యం నుంచే పోరుబాటను ఎంచుకున్న ఆయన ఎన్నడూ వెనుతిరిగి చూడలేదు. ఐలమ్మ భూపోరాటం, ఆ తదుపరి సాగిన ఊరేగింపుపై దేశముఖ్ గుండాలు సాగించిన కాల్పులకు నేలకొరిగిన దొడ్డి కొమురయ్య ఉదంతం ఆయన జీవితంపై ఎంతో ప్రభావం చూపింది. పేదల పట్ల భూస్వాములు సాగిస్తున్న దౌర్జన్యకాండపై తిరగబడేలా చేసింది. అప్పటినుంచి అమరుడయ్యే వరకు నమ్ముకున్న సిద్ధాంతాన్ని వీడని నిఖార్సయిన కమ్యూనిస్టు. నిజాంకు వ్యతిరేకంగా గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చడం, అడవుల్లో దళాలు నడపడం, భూ పోరాటం నిర్వహించడం, సంఘాన్ని విస్తరించడం, మిలటరీ క్యాంపులపై దాడి, ఆయుధాల సేకరణ ఆయన రోజువారీ కార్యక్రమంలో ఓ భాగం. అజ్ఞాతంలో ఆయన "రాగన్న"గా పిలువబడినా ఆయనొక పోరాట దిక్సూచిగా పేరుపొందిన నాయకుడు.



సుదీర్ఘకాలం పాటు విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాట యోధుడిగా, ఆయన జీవితంలో ఎన్ని కష్టనష్టాలొచ్చినా ఫ్యూడల్ దురాగతాలకు ఎదురొడ్డి పోరాడిన ఉక్కుమనిషి కృష్ణమూర్తి. నాడు తెలంగాణ ప్రాంతంలో భూ సమస్య అత్యంత ప్రధానమైనది ముందుకొచ్చిన సమయంలో వ్యూహాత్మకంగా ఉద్యమాలు నిర్మించిన వ్యక్తి. 1945లో కృష్ణమూర్తి విజయవాడలో పొందిన కర్రసాము శిక్షణను ఉపయోగించుకుని ఐలమ్మ భూపోరాటంలో కర్రసాము శిక్షణతో దానికి నాయకత్వం వహించాడు.ఈ పోరాటంలో కృష్ణమూర్తితో పాటు ముఖ్య నాయకత్వాన్ని అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో నిర్బంధించి చిత్రహింసలకు గురిచేసినా పోరాటంలో వెనుకడుగు వేయలేదు. దేశ్‌ముఖ్‌లు ఐలమ్మ భూమిని స్వాధీనం చేసుకునేందుకు ఎంత ప్రయత్నించినా ఫలించలేదు. చుట్టూ నలభై గ్రామాల్లో పేరుమోసిన విసునూరు రామచంద్రారెడ్డిపై సాధించిన విజయమిది.ఈ పోరాటం అప్పటి తెలంగాణ ప్రజలను ఎంతగానో ఉత్తేజపరిచింది, ఎంతో ధైర్యాన్ని అందించింది. దీనికి నాయకత్వం వహించిన నేతల్లో ఒకరిగా కృష్ణమూర్తి చరిత్రలో నిలిచాడు.

### అరెస్టులు, నిర్బంధం

ఉద్యమం ఉవ్వెత్తున సాగుతున్న క్రమంలో హైదరాబాద్ తన అత్తగారి ఇంటికి చేరుకొని ఉదయం టిఫిన్ చేస్తున్న కృష్ణమూర్తిని పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఇంటిని చుట్టుముట్టారు. కృష్ణమూర్తి కూడా పోలీసులతో ప్రతిఘటించడానికి తల్వార్ పట్టుకున్నాడు. ఎస్ఐ గన్ చూపిస్తూ కదిలితే చంపేస్తానని ఆయన చేతిలో ఉన్న తల్వార్‌ను లాక్కున్నాడు. నిరాయుధుడైన కృష్ణమూర్తి తప్పని పరిస్థితుల్లో అరెస్టు కావల్సి వచ్చింది.ముందుగా ముషిరాబాద్ ఠాణాకు, అక్కడినుంచి జనగాం స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఆ తర్వాత సింగరాజుపల్లి పోలీసు క్యాంప్‌లో చెట్టుకు కట్టేసి కాళ్లు, చేతులు బంధించి రాత్రిపూట భూస్వాములు,దేశ్‌ముఖ్‌లు మారువేశాల్లో పోలీసు దుస్తులతో వచ్చి కర్రలతో తీవ్రంగా దాడి చేయడంతో ఆయన స్పృహ కోల్పోయాడు.శరీరంలో తీవ్రగాయాలైన కృష్ణమూర్తిని తర్వాత లాకప్‌లో బంధించారు.అక్కడి నుండి ఒక లారీ నిండా పోలీసులతో చేతులకు బేడీలు వేసి తాళ్ళు కట్టి అచ్చం క్రూరమృగాన్ని బంధించినట్టుగా మోత్కూర్ క్యాంప్‌కు ఈడ్చుకెళ్లారు. ఇంత నిర్బంధానికి గురైన కృష్ణమూర్తిలో ధైర్యం సడలేదు కదా మరింత ఉద్యమించాడు. జైల్లో వేసినా అక్కడినుంచే రాజకీయ కార్యకలాపాలు సాగించాడు. జైల్లో ఉన్న ఖైదీలతో సమావేశమై అక్కడ సరైన వసతులు కల్పించాలని జైలు అధికారులపైనా తిరుగుబావుటా ఎగురవేశాడు. నిజాం సర్కార్ ఆగడాలను ఎదురించినందుకుగాను కృష్ణమూర్తిపై 30 కేసులు బనాయించారు. వీటిలో 15 కేసులను నిరూపించలేక వారే ఉపహసంరించుకున్నారు. కృష్ణమూర్తిపై మోపబడ్డ కేసలన్నీ గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వ పాలనను సాగకుండా చేశాడనే నెపమే ఎక్కువ. అయన్ను ఎంత నిర్బంధించినా, ఎన్ని కేసులు పెట్టినా తన జీవితంలో పోరాటాన్నే అంతర్భాగం చేసుకుని ముందుకు సాగిన వ్యక్తి కామ్రేడ్ కృష్ణమూర్తి.

### గెరిల్లా పోరాటం

సాయుధ పోరాటం ఆరంభంలో భాగంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని తెలంగాణ పల్లెల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని పిలుపునివ్వడంతో కృష్ణమూర్తి అనేక గ్రామాల్లో ప్రజల్ని చైతన్యపరిచాడు. వారిని ఉద్యమాలకు సన్నద్ధం చేసి లెవీ ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం, పటేల్, పట్వారీల వద్ద గల రికార్డులను లాక్కోవడం, పన్ను వసూళ్లు నిరాకరించడం, పన్నులు చెల్లించకుండా ఉండటం పెద్ద ఎత్తున చేశాడు. ఒక వెల్లువలా ప్రజలు కదలడంతో నిజాం సర్కార్ గడగడలాడి పోయింది.ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయాలని పోలీసులు, రజాకారులను ఊర్ల మీదకు పంపింది.ఈ ముష్కరులు ఊర్ల మీద పడి దాడులకు ఉపక్రమించారు.ప్రభుత్వం సాయుధ దాడికి దిగేసరికి దానిని ప్రతిఘటించేందుకు తప్పనిపరిస్థితుల్లో సాయుధపోరును చేపట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆయుధాల సేకరణకు పార్టీ పిలుపునివ్వగా జాగీరుదార్లు, దేశ్‌ముఖ్‌ల గడీల మీద పడి ఆయుధాలు లాక్కోవడంతో సాయుధ గెరిల్లా పోరాటం ప్రారంభమైంది.ఇందులో కీలకపాత్ర పోషించింది కామ్రేడ్ కృష్ణమూర్తి. ఈ క్రమంలోనే మిలటరీ యాక్షన్ పూర్వం,గ్రామరాజ్యాలు వాటి పరిరక్షణకు గ్రామ దళాలు ఏర్పడ్డాయి.భూ పంపిణీ విస్తారంగా జరుగుతున్న కాలంలోనే ప్రతిఘటనా శక్తి అనేక రెట్లు పెరిగింది.నిజాం రజాకారుల క్యాంపులను తుడిచి పెట్టే ట్రెండ్ బయలుదేరింది.దళం వేసే ప్రతి అడుగు వెనుక జనం అండదండలు మెండుగా ఉన్నాయి.క్యాంపులనే లక్ష్యం చేసుకొని దాడులు మొదలయ్యాయి.మోత్కూరు, మొండ్రాయి, గుండ్రాంపల్లి,భైరాన్‌పల్లి రాజాకారుల,పోలీసుల క్యాంపులపై దళాలు చుట్టుముట్టి దాడి చేసి ఆయుధాలను సేకరించింది.దళాలన్ని ఒక పకడ్బంది వ్యూహంలో నడిచే విధంగా వ్యూహాలు రచించాడు కృష్ణమూర్తి.

మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్ ఆగడాలు పెట్రేగిపోయాయి.గ్రామాల్లో రజాకారులతో కలిసి దాడి చేశారు.కృష్ణమూర్తి దళం అమ్మనబోలుకు చేరుకొని అక్కడ ధాన్యాన్ని బండ్లపై పోలీసులు తీసుకుని వెళ్తుంటే ప్రతిఘటించి ఆ ధాన్యాన్ని తిరిగి ప్రజలకు పంపిణీ చేసింది. దళాలన్ని చురుగ్గా కదిలి పనిచేస్తున్న సమయంలో మోత్కూరు సమీపంలో బొడ్డుగూడెం గ్రామంలోకి ఆర్మీ వచ్చింది.కృష్ణమూర్తిపై నిఘా పెట్టడంతో నిర్బంధం పెరిగింది. రెండు,మూడు రోజులపాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి దళ సభ్యులకు ఆయన క్షుణ్ణంగా వివరించాడు. ఆయుధాలను జాగ్రత్తగా డంప్ చేసి ఆత్మరక్షణ కోసం కావల్సిన ఆయుధాలను దగ్గర ఉంచుకొని వ్యక్తులుగా తమను తాము ఎలా కాపాడుకోవాలో దళ సభ్యులకు చెప్పాడు. అక్కడ నుండి బయలుదేరి సెంటర్‌లో ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డితో చర్చల్లో పాల్గొన్నాడు. తూర్పు బోనగిరి,మోత్కూర్ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు, మిలటరీ దాడులు ప్రత్యేకంగా తమ ప్రాంతం మీద కేంద్రీకృతమైన పద్ధతిని సవివరంగా సుందరయ్యకు కృష్ణమూర్తి వివరించగా దళాలను రక్షించుకోవడంపై సుందరయ్య కొన్ని సూచనలు చేశాడు. ఇలా అనేక వ్యూహాలతో గెరిల్లా ఉద్యమాన్ని నడిపాడు కృష్ణమూర్తి.

### అజ్ఞాతం అనంతరం..ప్రజాఉద్యమాల్లో

కామ్రేడ్ కృష్ణమూర్తి 1955 ఆగష్టు 16న అజ్ఞాతం నుంచి బయటకొచ్చి ప్రజా సమస్యలపై నిరంతరం కార్యాచరణతో ముందుకు సాగాడు.1962లో ఆరుట్ల భూపోరాటం,పాలేర్ల వేతన పోరాటం చేశాడు. చిన్నతూళ్ల గ్రామంలో పాలేర్ల సమ్మె పెద్ద ఎత్తున జరిగింది.ఆ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి భూస్వాములు తీవ్ర ప్రయత్నం చేసినా పాలేర్లు తమ డిమాండ్లను సాధించారు.ఆ గ్రామంలో 400 ఎకరాల భూమిని ఆక్రమణ చేసి ప్రజలకు పంచారు. ముఖ్యంగా ఆరుట్ల, చిన్నతూళ్ళ, లోయపల్లి పోరాటాలు చారిత్రాత్మకమైనవి. 1967-68 కాంలో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నాయకునిగా ఆ తరువాత ఆయన నల్లగొండ జిల్లాలోని రామన్నపేట ప్రాంతంలో పనిచేశారు. నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు అనేక పోరాటాల్లో ముఖ్యమైన పాత్ర పోషించారు.

సుదీర్ఘ కాలంపాటు వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేసి రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించారు. ఈ విప్లవోద్యమంలో ఆయన నిర్మాణ దక్షత, పట్టుదల, ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ప్రజల వెన్నంటే ఉండి ప్రజా ఉద్యమాలను జీవితంలో అంతర్భాగం చేసుకున్న గొప్ప పోరాటయోధుడు కృష్ణమూర్తి.అయన జీవితం స్ఫూర్తిదాయకం. ఆయన చూపిన ఉద్యమబాటలోనే తెలంగాణలో నేడు గుడిసెల పోరాటం జరుగుతున్నది. ఆయన పోరాట స్ఫూర్తితోనే రాష్ట్ర వ్యాప్తంగా సాగుభూమి, ఇండ్ల స్థలాల పోరాటాలకు నాంది పలికింది. ఈ ఉద్యమాల రూపకల్పనలో ప్రజలు అశేషంగా పాల్గొనడం ఆయన చూపిన మార్గంలో పయనించడమే. తెలంగాణలో పేదల మౌలిక సమస్యలైన భూమి కోసం, గూడు కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి.

**(నేడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి)**

## ముందే హెచ్చరించాం

- కేంద్రహోంమంత్రి అమిత్‌షా
- అబద్ధం : సీఎం పినరయి

**వయనాడ్:** " కేరళలోని వాయనాడ్‌లో విపత్తుపై కేంద్రం ముందుగా రెడ్ అలర్ట్ ప్రకటించలేదు. అధికారులు హెచ్చరిక జారీ చేయడానికి ముందే కొండచరియలు విరిగిపడ్డాయి. ఒకరిపై ఒకరు నిందలు వేసుకునేందుకు ఇది సమయం కాదు. ప్రజలు కష్టాల్లో ఉన్నారు. సమస్యను పరిష్కరించడంపై దృష్టి పెట్టండి" అని కేరళ సీఎం పినరయి విజయన్ పేర్కొన్నారు. ప్రకృతి విపత్తుపై జులై 23నే తెలియజేసి రాష్ట్రాన్ని అప్రమత్తం చేశామని.. అయినా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించలేదని రాజ్య సభలో అమిత్ షా ప్రకటించారు. తక్షణమే అప్రమత్తమై ఉంటే ప్రాణనష్టం తగ్గి ఉండేదన్నారు. ఆయన చేసిన ప్రకటనపై స్పందించిన సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు.

## కేంద్రం దిగజారుడు రాజకీయాలు

- కేరళకు ప్రకటించని సహాయం
- కేంద్రం వైఖరిపై ప్రతిపక్షాల విస్మయం
- మానవత్వం లేదు...విధానం శోచనీయం
- జాతీయ విపత్తుగా ప్రకటించాలి : జాన్ బ్రిట్టాస్

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

వాయనాడ్ విపత్తుతో అల్లాడుతున్న కేరళకు ఎలాంటి సహాయ ప్రకటన చేయకుండా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో దిగజారుడు రాజకీయాలు చేసింది. బుధవారం పార్లమెంట్ ఉభయ సభల్లో వాయనాడ్ విపత్తుపై జరిగిన ప్రత్యేక చర్చలో విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించి కేరళకు ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయితే ఉభయ సభల్లో జరిగిన చర్చపై స్పందించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. ఈ రెండు డిమాండ్లపై స్పందించలేదు. అమిత్ షా తన సమాధానంలో కేరళను ముందుగానే హెచ్చరించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఖాళీ చేయించలేదని తప్పుడు రాజకీయ ప్రకటన చేయడానికి ప్రయత్నించారు. జులై 23 నుంచి 26 వరకు కేరళను హెచ్చరించినట్లు పేర్కొన్నారు. " జులై 23న తొమ్మిది ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను కేరళకు పంపాం. ప్రజలను తరలించేందుకు కేరళ ప్రభుత్వం ఏమీ చేయలేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ వాతావరణ హెచ్చరిక వ్యవస్థ భారత్‌లో ఉంది' అని షా అన్నారు. జులై 27, 28, 29 తేదీల్లో కేరళకు ఎలాంటి వార్నింగ్ ఇచ్చారో హోంమంత్రి వివరించలేదు. ఉభయ సభల్లో చర్చలో పాల్గొన్న బీజేపీ సభ్యులు కేరళకు సంఘీభావం తెలిపే బదులు రాజకీయం చేసేందుకు యత్నించారు. దీన్ని అమిత్ షా ప్రోత్సహించారు.

### జాతీయ విపత్తుగా ప్రకటించాలి: జాన్ బ్రిట్టాస్

వాయనాడ్ విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీపీఐ(ఎం) ఉపనేత జాన్ బ్రిట్టాస్ రాజ్యసభలో జరిగిన చర్చలో డిమాండ్ చేశారు. "కేరళకు ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అనుమతించేందుకు సిద్ధంగా ఉండండి. కేరళలో కొండచరియలు విరిగిపడ్డాయి. 2018లో వరదలు వచ్చినప్పుడు కేంద్రం అనుసరించిన విధానాన్ని పునరావృతం చేయొద్దు. ఆ రోజు సైనికులు చేసిన సేవకు కేరళ నుంచి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉచిత బియ్యం తరువాత వసూలు చేశారు" అని బ్రిట్టాస్ అన్నారు. కొందరు సభ్యులు ఈ అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి విధానం శోచనీయమని, వారికి సరైన రాజకీయాలు తెలియవని విమర్శించారు. కనీసం మానవత్వం లేదని, ప్రత్యేక సహాయానికి కేంద్రం సిద్ధంగా ఉండాలని శివదాసన్ సూచించారు. వాతావరణ హెచ్చరికల కోసం ఆధునిక రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) ఏఏ రహీమ్ కోరారు. వాయనాడ్‌తో సహా మలబార్‌లో రాడార్ వ్యవస్థ లేదు. కొచ్చి, తిరువనంతపురం పాత వ్యవస్థను కలిగి ఉన్నాయని తెలిపారు. దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ఆర్థిక సహాయాన్ని అనుమతించాలని రహీమ్ కోరారు.

## ఊరూరా రచ్చబండ పెడ్తాం

- రుణమాఫీ కాని రైతులకు అండగా ఉంటాం : బీజేపీ హెల్ప్‌లైన్ ప్రారంభోత్సవంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

రాష్ట్రంలో ఊరూరా రచ్చబండ పెడ్తామనీ, రుణమాఫీ కాని రైతులకు అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.2 లక్షల లోపు రుణాల మాఫీ అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆంక్షల పేరుతో మోసం చేస్తున్నదని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రుణాలు మాఫీ కాని బాధిత రైతులకు అండగా నిలిచేలా, రైతుల పక్షాన 'కాంగ్రెస్ సర్కారును ప్రశ్నిస్తున్న తెలంగాణ' పేరుతో పోస్టర్‌ను ఆయన రిలీజ్ చేశారు. అనంతరం హెల్ప్ లైన్ నంబర్ - 8886 100 097ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రుణమాఫీ కాని రైతుల వివరాలు సేకరించి వారికి సాయం అందించేలా కార్యాచరణ చేపట్టబోతున్నామన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలవుతున్నా ఎందుకు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. ఏ రైతులకు, ఏ ప్రాతిపాదికన రుణాలు మాఫీ చేస్తున్నారనే దానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో అనేక మంది రైతులకు రుణమాఫీ జరగకపోవడంతో బ్యాంకుల్లో డీఫాల్టర్‌గా మారే ప్రమాదం ఉందని వాపోయారు. రైతులకు పెట్టుబడి సాయం, కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సహాయం ఏమైందని నిలదీశారు. గ్యారంటీల పేరుతో గారడీలు చేయడం, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ నైజమని విమర్శించారు. విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని ఇప్పుడు 7.6 శాతమే ఇవ్వడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన డిక్లరేషన్లను, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ తరఫున క్షేత్రస్థాయిలో ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

## ప్రజాగొంతుక నవతెలంగాణ : రాఘవులు

(మొదటిపేజీ తరువాయి)

కప్పిపెట్టే వాటికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. పాలకవర్గాల అంతర్గత విషయాలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, ప్రజల సమస్యలకు తక్కువ ప్రాధాన్యతనిస్తున్నారు. కౌలురైతులు, రైతుల వంటి వారి అంశాలు మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కనిపించవు. అటువంటి వారి గురించి నవతెలంగాణ ప్రత్యేకంగా ప్రస్తావిస్తోంది. ఆ పత్రికను అందరూ సహకరించి పోషించుకోవాల్సిన అవసరం ఉంది. నవతెలంగాణ మరింత వర్ధిల్లాలని నేను కోరుకుంటున్నాను. దానిలో పని చేస్తున్న సిబ్బంది, యాజమాన్యానికి శుభాకాంక్షలు. దానికి ఆర్థికంగా తోడ్పడుతున్న అనేక మందికి అభినందనలు. పత్రిక మరింత అభివృద్ధి కావాలని కోరుకుంటున్నాను.

## నిజాలకోసం నిలబడే పత్రిక : తమ్మినేని

(మొదటిపేజీ తరువాయి)

ఈ పత్రిక చాలా ముందుంది. భవిష్యత్తులో ఇలాగే ముందుకు సాగాలనీ, మరిన్ని మంచి వార్తలతో ప్రజలకు దగ్గర కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను

## రైతు రుణమాఫీ పట్ల తెలంగాణ రైతులకు అభినందనలు

- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ట్వీట్
- బీజేపీ రైతులను అప్పుల ఊబిలో బంధిస్తుందని విమర్శ

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రుణమాఫీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు బుధవారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన స్పందించారు. 'మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ప్రభుత్వం రెండో విడత రైతు రుణమాఫీని విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణమాఫీ ఉపశమనం కల్పిస్తుంది.' అని పేర్కొన్నారు. అయితే దేశంలోని రైతులను బీజేపీ అప్పుల ఊబిలో బంధించిందని తీవ్ర విమర్శలు చేశారు. రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టపరమైన హామీని కేంద్రం తిరస్కరించిందని గుర్తు చేశారు. అయితే సాధ్యమైన ప్రతిచోటా వ్యవసాయ కుటుంబాలకు సహాయం అందించేందుకు కాంగ్రెస్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులకు భద్రత కల్పించాలి

**రెండో పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి ● న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి**

**నవతెలంగాణ - ముషీరాబాద్**



ఇందిరాపార్కు వద్ద కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్ర రెండో పీఆర్సీని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ, తెలంగాణ మోడల్ స్కూల్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జె.వెంకటేష్ హాజరై మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు 20 ఏండ్లకు పైగా వివిధ శాఖల్లో అతి తక్కువ వేతనాలతో తీవ్ర పని భారంతో వెట్టిచాకిరీ చేస్తున్నారని తెలి పారు. ఆర్థిక భారం, అధికారుల వేధింపులు తదితర సమస్యలతో అనేకమంది ఉద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల న్యాయ మైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అలాగే, రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. ఉద్యోగులకు అమలు చేసే తేదీ నుంచే.. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా పీఆర్సీ అమలయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. యూనివర్సిటీస్‌లో నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ గుర్తింపు కార్డులు, బస్సు పాస్ సౌకర్యం కల్పించి, హెల్త్ కార్డులు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో సుమారు 40,000 మంది ఉద్యోగులు కాంట్రాక్ట్ పద్ధతిన, 90 వేల మంది ఔట్‌సోర్సింగ్ విధానంలో పని చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కార్మికులందరినీ రెగ్యులర్ చేసి.. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. ప్రతి ఆరు నెలలకు ఓసారి రెన్యువల్ కోసం తిప్పలు పడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమకు భద్రత కల్పిస్తుందన్న ఆశతో ఉద్యోగులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు కోటి కుటుంబాలకు సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్, ఎస్‌ఎమ్ఆర్, టైం స్కేల్ తదితర ఉద్యోగులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు జె.వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ మీసేవ ఉద్యోగులకు వేతనాలు పెంచి పని భారం తగ్గించి సెంటర్‌లను బలోపేతం చేయాలన్నారు. కార్మికులకు రూ.10 లక్షల ప్రమాద బీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించి, ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని కోరారు. మహిళలకు ఆరు నెలల వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉద్యోగ నియామకాల్లో ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్,ఎస్ఎంఆర్ కంటింజెంట్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.సర్వీసు ఆధారంగా దశలవారీగా రెగ్యులర్ చేయాలన్నారు. కార్మికులకు ప్రతినెలా 5వ తేదీలోగా వేతనం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, ఉపాధ్యక్షులు పద్మశ్రీ, తెలంగాణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ యూనియన్ అధ్యక్షులు మెట్టురవి, ప్రధాన కార్యదర్శి వి.నారాయణ, హైదరాబాద్ నాయకులు పి.మహేందర్, మీసేవ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు సురేష్, కార్యదర్శులు జెనీమ, మోడల్ స్కూల్స్ నాయకులు సంజీవ్, ఎడ్ల రమేష్ పాల్గొన్నారు.

# సింగరేణి పరిరక్షణకు ఏకమవుదాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వం కూడా బీజేపీ మంత్రి నిర్వహించిన బొగ్గుగనుల వేలంలో పాల్గొంది. బొగ్గు గనులను సింగరేణికి అప్పగించాలని ఓ లేఖ ఇచ్చి చేతులు దులుపుకుంది. చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి దక్కాల్సిన బొగ్గు గనుల వేలాన్ని ఆపాలి. అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయకుండా ద్వంద్వ వైఖరి అవలంబిస్తోంది. ఈ రెండు పార్టీల ప్రమాదపు చర్యలను గుర్తించకపోతే తెలంగాణ చీకటిమయం అవుతుంది. రాష్ట్ర ప్రజానీకానికి ఉపద్రవం లాంటిది. సింగరేణి పరిరక్షణకు తెలంగాణ సమాజమంతా పోరాడాల్సిన తరుణం వచ్చింది.." అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు అన్నారు.

ఏండ్లుగా ప్రభుత్వరంగ సంస్థ అయిన సింగరేణి ఆధ్వర్యంలో తవ్వకాలు సాగుతున్నా.. బొగ్గు గనులను వేలం పేరుతో కేంద్రంలోని బీజేపీ సర్కారు ప్రయివేటీకరిస్తున్న నేపథ్యంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర బుధవారం గోదావరిఖనిలో సాగింది. ప్రధాన చౌరస్తాలో సాయంత్రం బహిరంగసభ జరిగింది. ఈ సందర్భంగా బివి.రాఘవులు.. సింగరేణి పరిరక్షణ ప్రాధాన్యతపై ప్రసంగించారు. నిజాం కాలంనాటి నుంచి నేటి వరకు బొగ్గు తవ్వకాలు చేస్తున్న సింగరేణి రాష్ట్ర ఖజానాకు సుమారుగా రూ.50వేల కోట్లు చెల్లించిందని, ఆ నిధులు ఏదో ఒక రకంగా ప్రజల అవసరాలకు సమకూరాయని వివరించారు. ఇప్పటివరకు లక్షల్లో ఉద్యోగాలిచ్చిన సింగరేణిలో ప్రస్తుతం 75వేల మంది ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని, పరోక్షంగా సింగరేణి పరీవాహక ప్రాంతాల్లో ఉపాధి పొందుతున్న వ్యాపారులు, అందులో పని చేసే జనమూ లక్షల్లో ఉన్నారని తెలిపారు. సింగరేణిలో వచ్చే లాభాల్లో కార్మికులకే వాటాలిస్తూ.. విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న జెన్‌కో రూ.30వేల కోట్ల బాకీ పడినా బొగ్గు ఉత్పత్తిని ఏనాడూ ఆపకుండా సాగిస్తోందన్నారు. చవకగా బొగ్గును ఇస్తూ తక్కువ ధరలో కరెంటు అందించేందుకు కారణమవుతూ తెలంగాణలో వెలుగులు నింపుతున్న సింగరేణి ఇప్పుడు నిర్వీర్యమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ స్థానంలోకి ప్రయివేటు శక్తులు వస్తున్నాయని, భవిష్యత్‌లో ఇక్కడి ఉద్యోగాలు కోల్పోతామని, విద్యుత్ ఖరీదు అవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన నిధులనూ ఎగ్గొడుతారని తెలిపారు. ఇప్పటి వరకు ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు సింగరేణి పరిహారం చెల్లిస్తోందని, భవిష్యత్‌లో ఆ భరోసా కూడా కోల్పోతామని హెచ్చరించారు. లాభాల్లో సాగిన ప్రభుత్వరంగ సంస్థలు టెలికాం, ఎయిర్‌లైన్స్, రైల్వే వంటి ప్రధాన పబ్లిక్ సెక్టార్లను కేంద్రంలోని బీజేపీ సర్కారు ఇప్పటికే ప్రయివేటుపరం చేసి ప్రజల కనీస అవసరాలను ఖరీదు చేసిన పరిస్థితులు కండ్ల ఎదుటే ఉన్నాయని చెప్పారు. ఇప్పుడు బంగారు గుడ్డు పెట్టే బాతులాంటి బొగ్గు గనులను దక్కించుకునే ప్రయివేటు సంస్థలు మనిషి రక్తం మరిగిన పులిలా.. మన సం పదనంతా దోచుకు పోయేం దుకు సిద్ధంగా ఉన్నా యని, వాటికి దారులు వేసే పనిలో కేంద్ర సర్కారు వ్యవహరి స్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇక్కడితో ఆగకుండా ఇదివరకే తవ్వకాలు సాగుతున్న ఓసీపీలు, అండర్ గ్రౌండ్ మైన్స్‌నూ మింగేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే అత్యవసరంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఈ సింగరేణి పరిరక్షణ యాత్ర చేపట్టామని తెలిపారు.

తెలంగాణలో బొగ్గు తవ్వడానికే సింగరేణి పుట్టింది.



### సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య

తెలంగాణలో బొగ్గు తవ్వడానికే సింగరేణి ప్రభుత్వ సంస్థ పుట్టిందని, అలాంటి సంస్థను కాదని కేంద్ర బీజేపీ సర్కారు ప్రయివేటు సంస్థలకు బొగ్గు తవ్వకాలు అప్పగిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. తెలంగాణ బొగ్గు సింగరేణి హక్కు అని అన్నారు. ప్రయివేటు సంస్థలు కోల్‌మైన్స్‌లోకి వచ్చేందుకు కేంద్ర బీజేపీ సర్కారు దారులు సుగమం చేస్తోందని వివరించారు. ఇప్పటికే వేలం పేరుతో 2021లో ప్రయివేటు వాళ్లకు కొత్తగూడెం, సత్తుపల్లి బొగ్గు బ్లాక్‌లను అప్పగించినా అక్కడ తవ్వకాలు మొదలు కాలేదని తెలిపారు. అందుకు అక్కడి ప్రాంతమంతా షెడ్యూల్ ఏరియా కావడం, సింగరేణి స్థలాలు ఉండటమేనన్నారు. బొగ్గు తవ్వాలంటే మట్టి, బూడిద పోసేందుకు ఆ స్థలాలు లీజు తీసుకునేలా ల్యాండ్ యుటిలైజేషన్ రూల్స్‌లో రెండ్రోజుల కిందట బీజేపీ సర్కారు సవరణలు చేసిందన్నారు. ఇదంతా జరగకూడదని, తెలంగాణ సంపదను రక్షిస్తారని ఈ రాష్ట్ర ప్రజలు బీజేపీ, కాంగ్రెస్‌కు చేరో 8 మంది ఎంపీలను గెలిపించారని, కానీ వాళ్లంతా చేష్టలుడిగి చూస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ కేంద్రంగా మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం వేసేందుకు సమావేశం కూడా నిర్వహించారని గుర్తు చేశారు. దీనికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా వెళ్లారని, ఈ రెండు పార్టీల వైఖరి ఏంటో స్పష్టం అవుతోందన్నారు. బొగ్గుగనుల వేలం విషయంలో అప్పుడప్పుడు మాట్లాడుతున్న బీఆర్ఎస్ కూడా తమ సర్కారులో రెండు బ్లాకులను వేలం వేసిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా తెలంగాణపై చిత్తశుద్ధి ఉంటే అధికార, ప్రతిపక్షాలన్నీ కలిసికట్టుగా ఢిల్లీ కేంద్రంగా బీజేపీ సర్కారును నిలదీయాలని డిమాండ్ చేశారు.

సింగరేణి పరిరక్షణ యాత్ర సభ్యులు పి.ఆశయ్య, భూపాల్ మాట్లాడుతూ.. సింగరేణి పరిరక్షణకు అన్ని కార్మిక సంఘాలూ, రాజకీయ పార్టీలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ బహిరంగ సభలో సీనియర్ నాయకుడు రాజారావు సహా పెద్దసంఖ్యలో శ్రేణులు, ప్రజలు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు. యాత్ర పొడవునా కళాకారుల చైతన్యపాటలు అలరించాయి. బుధవారం సాగిన యాత్రలో భాగంగా ఆర్‌జీ-1లోని వర్క్‌షాప్, 11ఇన్‌క్లయిన్ గేట్‌మీటింగ్‌లలో కార్మికులకు బొగ్గుగనుల వేలం, ప్రయివేటీకరణ ప్రమాదాలను నాయకులు వివరించారు.

## హమాస్ అగ్రనేత హనియా మృతి

### టెహ్రాన్ నివాసంపై ఇజ్రాయిల్ దాడి...?

**టెహ్రాన్ :** ఇజ్రాయిల్‌తో పోరాటం చేస్తున్న హమాస్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో బుధవారం జరిగిన దాడిలో హమాస్ అగ్ర నేత ఇస్మాయిల్ హనియా చని పోయారు. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన మరునాడే టెహ్రాన్‌లోని హనియా నివాసంపై దాడి జరిగింది. ఈ దాడిలో హనియా(62)తో పాటు అయన అంతరక్షకుడు కూడా చనిపోయాడని హమాస్ ధృవీకరించింది. ఇది ఇజ్రాయిల్ పనేనని ఆరోపించింది. యూదుల రాజ్య స్థాపన కోరుకుంటున్న వ్యక్తే ఈ దాడి చేశాడని తెలిపింది. హనియా ముగ్గురు కుమారులు ఏప్రిల్‌లో గాజాలో ఇజ్రాయిల్ జరిపిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. హనియా 1963లో గాజాలోని ఓ శరణార్థి శిబిరంలో జన్మించారు. 1987లో హమాస్‌లో చేరారు. అందులో అంచెలంచెలుగా ఎదిగి 2017లో అగ్రస్థానానికి చేరారు. హమాస్ వ్యవస్థాపకుడు షేక్ అహ్మద్ యాసిన్‌కు ఆయన అత్యంత సన్నిహితుడు. గాజా నగరంలోని ఇస్లామిక్ యూనివర్సిటీలో హనియా విద్యాభ్యాసం చేశారు. 1980, 1990 దశకాలలో పలు సందర్భాలలో ఇజ్రాయిల్‌లో జైలు జీవితం గడిపారు. 1992లో వందలాది మందితో సహా ఆయనను అరెస్ట్ చేసి గాజా నుండి లెబనాన్‌కు పంపారు. ఆ మరుసటి సంవత్సరమే ఆయన గాజాకు తిరిగి వచ్చారు.

సున్నీ ముస్లిం అయిన హనియా హమాస్‌లో పోరాట శక్తిని పెంచేందుకు తీవ్ర కృషి చేశారు. ఇరాన్‌తో సంబంధాలు నెలకొల్పుకున్నారు. అత్యున్నత స్థాయి ప్రతినిధి బృందానికి నేతృత్వం వహించి ఇరాన్ వెళ్లి ఖమేనీతో సమావేశమయ్యారు. 2006 ఎన్నికల్లో హమాస్ విజయం సాధించడంతో పాలస్తీనా అథారిటీకి ప్రధాని అయ్యారు. అయితే 2007లో అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్ ఆయనను పదవీచ్యుతుడిని చేశారు. ప్రయాణ ఆంక్షల నుంచి తప్పించుకునేందుకు ఇస్మాయిల్ హనియా టర్కీ, ఖతార్ రాజధాని దోహా మధ్య తిరిగేవారు. హనియా కుమారులు హజమ్, అమిర్, మహమ్మద్ ప్రయాణిస్తున్న కారుపై ఏప్రిల్ 10న ఇజ్రాయిల్ వైమానిక దాడి జరిపింది. ఆ దాడిలో వారు ముగ్గురు చనిపోయారు. మధ్య గాజాలో ఉగ్రవాద కార్యకలాపాల కోసం వీరు వెళుతున్నారని ఇజ్రాయిల్ రక్షణ దళాలు అప్పట్లో ఆరోపించాయి.

## యూపీఎస్సీ చైర్‌పర్సన్‌గా ప్రీతి సుదన్

**న్యూఢిల్లీ :** జాతీయస్థాయి పరీక్షల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిన తరుణంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) కొత్త చైర్‌పర్సన్ ప్రీతి సుదన్ నియమితులయ్యారు. నేడు ఆమె బాధ్యతలను స్వీకరించనున్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం మేరకు ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఆమె యూపీఎస్సీ సభ్యురాలిగా ఉన్నారు. చివరగా కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిన ప్రీతి సుదన్.. 2020 జులైలో పదవీ విరమణ చేశారు. ఈమె 1983 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఈ నెల ప్రారంభంలో వ్యక్తిగత కారణాలతో యూపీఎస్సీ చైర్మెన్ పదవికి మనోజ్ సోనీ రాజీనామా చేసిన విషయం విదితమే. పదవీకాలం ముగియటానికి ముందే.. మనోజ్ సోనీ తన బాధ్యతల నుంచి తప్పుకోవటంతో యూపీఎస్సీ చైర్మెన్ పదవీ నియామకం అనివార్యమైంది.

# అసెంబ్లీ రసాభాస

## పార్టీ ఫిరాయింపులపై అధికార, ప్రతిపక్షాల మధ్య రగడ





- వెల్‌లోకి బీఆర్‌ఎస్ సభ్యులు, నిరసన
- సబితక్క నన్ను మోసం చేశారు :సీఎం
- పార్టీలోకి ఆహ్వానించడమే మోసమా : సబిత
- సభలో బైటాయించిన సబిత, సునీత, కోవా లక్ష్మి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి–హైదరాబాద్

అధికార, ప్రతిపక్షాల రభస మధ్య ద్రవ్యవినిమయ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. అలాగే శాసనమండలి సైతం ఆమోదిస్తూ తీర్మానం చేసింది. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ సభ్యులు పరస్పర ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ వాడీవేడిగా జరిగింది. ఇరుపక్షాలు తీవ్రమైన వాగ్బాణాలతో సభను వేడెక్కించాయి. రెండుపక్షాలూ వ్యక్తిగత రాజకీయ దాడులకు దిగాయి. ప్రధానంగా సీఎం రేవంత్, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మధ్య చోటుచేసుకున్న పార్టీ ఫిరాయింపుల వ్యవహారం తెలంగాణ అసెంబ్లీని కుదిపేసింది. ఆనక నిరసనలు, బైటాయింపుల దాకా వెళ్లింది. అనంతరం అసెంబ్లీ గురువారానికి వాయిదా పడింది. శాసనసభ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిల్లుపై చర్చకు శ్రీకారం చుట్టారు.

ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ మాట్లాడటం పట్ల మంత్రులు అభ్యంతరం తెలిపారు. ఒకా నొక సమయంలో మంత్రులు, కేటీఆర్ మధ్య గొడవలా సభ సాగిం ది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చర్చలో జోక్యం చేసుకుని కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. కాగా, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని ఉద్దేశించి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో సభలో దుమారం రేగింది. గందరగోళం నెలకొనడంతో కొద్దిసేపు సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు. వాయిదా అనంతరం సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్

సభ్యులు పట్టుబట్టగా అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో సభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. మహిళా ఎమ్మెల్యేలు స్పీకల్ వెల్‌కు ఎదురుగా బైటాయించారు. అయితే సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లు శాసనసభ ఆమోదం పొందడం గమనార్హం.

**సబిత లక్ష్యంగా**

అసెంబ్లీలో పార్టీ ఫిరాయింపుల అంశంపైనా వాడీవేడి చర్చ జరిగింది. సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ విమర్శలు గుప్పించారు. ఒకానొక సమయంలో సబిత కంటతడి పెట్టారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేశారంటూ ఆమె ప్రశ్నించారు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. ఆమె పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్‌ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండి నన్ను నిలబెట్టాల్సిందిపోయి పదవి కోసం సబిత పార్టీ మారారు" అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. అంతకుముందు రేవంత్ మాట్లాడుతూ..."నువ్వు కాంగ్రెస్‌లోకి వస్తే ముఖ్యమంత్రివి అవుతావని సబితక్క నాకు చెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని చెప్పి ఆమె మాత్రం టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని నేను కేటీఆర్‌కు చెప్పాను. నేను చెప్పే మాట నిజమా..? కాదా..? సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి" అని రేవంత్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో సభ వేడెక్కి గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

**ద్రవ్య వినిమయ బిల్లుకు ఉభయ సభల్లో ఆమోదం నేటికి వాయిదా**

ఈనేపథ్యంలో సభను స్పీకర్ ప్రసాద్‌కుమార్ పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నానంటూ ప్రకటించి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 3:30 గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది.

**బీఆర్‌ఎస్ సభ్యుల ఆందోళన...**

సభ తిరిగి ప్రారంభమైన తరువాత మాజీ మంత్రి సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ బీఆర్‌ఎస్ సభ్యులు స్పీకర్‌ను కోరుతూ ఆందోళనకు దిగారు. స్పీకర్ వెల్ వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. బీఆర్‌ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి సీతక్క, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా గవర్నర్‌పై పాడి కౌశిక్‌రెడ్డి బూతులు మాట్లాడాడు. నన్ను కూడా మొన్న నాలెడ్జ్ లేదని అన్నాడు. నాకు క్షమాపణ చెప్పాడా? వాళ్ళకి ఒక రూల్, మాకు ఒక రూలా ? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సార్లు మమ్మల్ని అవమానించారు. మా మైక్ కట్ చేసినా వెల్‌లోకి వెళ్ళలేదంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. బీఆర్‌ఎస్ పదేండ్ల పాలన రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందనీ, ఇప్పుడు సభా మర్యాదలు మంటగలుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి తీరు విచారకరమని భట్టి వ్యాఖ్యానించారు. కాగా బీఆర్‌ఎస్ సభ్యుల నిరసనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లును సభలో ఓటింగ్‌కు పెట్టి కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాల మధ్య ఆమోదం తీసుకున్నారు.

**ఇరుపక్షాల మధ్య రభస**

అంతకుముందు ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో భాగంగా బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు అన్నట్టుగా పరిస్థితులు మారాయి. "బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏది" అని కేటీఆర్ ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజనీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందన్నారని అన్నారు. ఏపీ – తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారనీ, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావనీ, ఉన్నవి పోతాయని చెప్పారని గుర్తు చేశారు. "బీఆర్‌ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదు" అని ప్రశ్నించారు.

అయితే కేటీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు అడ్డుకోవడంతో సభలో సీన్ ఒక్కసారిగా మారిపోయింది. ఇచ్చిన హామీలు ఒక్కోటి నెరవేరుస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారనీ, మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారనీ, కొంచెం ఓపికగా ఉండాలని మంత్రి తెలిపారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని, తాము కాదని కేటీఆర్ చెప్పారు. కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారనీ, బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదనీ, కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యమనే నమ్మకంతో ప్రజలు మమ్మల్ని గెలిపించారనీ, మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారంటూ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు కేటీఆర్ స్పందించి మాట్లాడుతూ మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాం. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగానే సమాధానమిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కూడా రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు కేసీఆర్ రాకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామన్నారనీ, నేను బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు వేసుకుని వచ్చానని చెప్పారు. మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మొన్న తొమ్మిదిన్నరకే వచ్చి సభలో కూర్చున్నారని చెప్పారు. రాజకీయ విషం చిమ్మడం మినహా బీఆర్‌ఎస్‌కు అసెంబ్లీ చర్చలపై ఆసక్తిలేదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌ను కేటీఆర్.. రేవంత్ అంటూ ఏకవచనంతో పిలవడంతో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు. అప్పుడు కూడా రభస జరిగింది. దీంతో కేటీఆర్ సీఎంకు లేని బాధ మీకేందుకు అంటూ ప్రశ్నించారు. అయినా నేను ఆ పదాలను ఉపసంహరించుకుంటున్నానని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం రేవంత్, సబిత మధ్య రాజకీయ వివాదం తలెత్తడం గమనార్హం.

**సబితమ్మ ఏడుపెందుకమ్మా**

**సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్**

చేవెళ్ల చెల్లెమ్మా సబితమ్మా ఏడుపెందుకమ్మా? అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇదే అంశంపై బుధవారం ఈమేరకు ఆయన ట్వీట్ చేశారు. 'కాంగ్రెస్ పార్టీ ఆదరించినందుకా? కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోం మంత్రిని చేసినందుకా? కష్ట కాలంలో కాంగ్రెస్‌ను మోసం చేసి పదవి కోసం బీఆర్‌ఎస్‌లో చేరినందుకా? బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ, లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పని చేసినందుకా? నువ్వు ఏడిస్తే సానుభూతి రాదు సబితమ్మా' అని సీఎం పేర్కొన్నారు.

## ప్రజల గుండె చప్పుడు నవతెలంగాణ : అయోధ్యరెడ్డి, ముఖ్యమంత్రి సీపీఆర్ఓ



హైదరాబాద్ : ప్రజల గుండె చప్పుడు నవతెలంగాణ దినపత్రిక అని ముఖ్యమంత్రి సీపీఆర్‌ఓ బి అయోధ్యరెడ్డి అన్నారు. నవతెలంగాణ దినపత్రిక 9వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన ఒక ప్రకటనలో యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. లాభాపేక్ష లేకుండా పత్రికను నడపడం ఈ రోజుల్లో సాధ్యమయ్యే పని కాదని, అలాంటి పరిస్థితుల్లోనూ ప్రజల పక్షంగా పత్రికను నడిపిస్తుండటం మామూలు విషయం కాదన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పత్రిక మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజల భావాలను ప్రతిబింబించే గొంతుక

- కూనంనేని, ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి



హైదరాబాద్ : నవతెలంగాణ ప్రజల పత్రిక అని కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రజల భావాలను ప్రతిబింబించే గొంతుకని తెలిపారు. చక్కటి వ్యాసాలు, దేశ పరిస్థితులను ప్రజలకు అర్థయమ్యే రీతిలో కొత్త పంథాలో వివరిస్తోందన్నారు. విద్యార్థి, యువజన, మహిళా, ఉద్యోగ, కార్మిక, కర్షక, బడుగు బలహీన వర్గాలకు దిక్సూచిగా ఉందని, ఈ పత్రికను మరింత ఆదరించాలని కోరారు.

## మతోన్మాద ప్రమాదం తగ్గలేదు

- మరింత ప్రమాదకరంగా సోషల్ ఫాసిజం
- మతసామరస్యం కోసం మరింత ఐక్యంగా పని చేయాలి : ఆంధ్రజ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్
- మతశక్తులను సైద్ధాంతికంగా ఎదుర్కోవాలి : ప్రొఫెసర్ కె.నాగేశ్వర్
- వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు




నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ప్రజల్లో మతసామరస్యాన్ని పెంచే, ద్వేషభావాన్ని తగ్గించే కార్యక్రమాలను నిర్వహించాలని ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్ సూచించారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అధ్యక్షతన బుధవారం హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మతోన్మాదం–సెక్యులరిజం అనే అంశంపై రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల్లో ఓట్లు, సీట్లపరంగా బీజేపీ బలహీనపడ్డట్టు కనిపిస్తున్నా దేశంలో మతోన్మాద ప్రభావం ఇంకా ఉందని తెలిపారు. అది నాటిన విష బీజాలు కొన్ని దశాబ్దాల పాటు ఉంటాయని హెచ్చరించారు. చరిత్రను పునర్ వ్యాఖ్యానిస్తూ మత విభజన, తీవ్ర జాతీయవాదంతో కార్పొరేట్ ఆధిపత్య దిశగా సాగుతున్నదని వివరించారు. మతతత్వం, జాతీయవాదం కలిసి మత జాతీయవాదంగా మారే ప్రమాదం పెరిగిందన్నారు. సోషల్ ఫాసిజం మరింత ప్రమాదకరంగా మారిందని తెలిపారు. మతసామరస్య శక్తులు, వామపక్షాల వైఫల్యం కూడా మతోన్మాద శక్తుల పెరుగుదలకు దోహదం చేసిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఇచ్చిన జాతీయ సమైక్యత, సమగ్రత పిలుపుతో ఆమె వెంట కొందరు నడిచారని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని హిందూ–ముస్లింల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తుంటే దాన్ని కౌంటర్ చేసే గొంతులు బలహీనంగా ఉండటం మతోన్మాదులకు బలంగా మారిందని తెలిపారు. మతోన్మాదుల ఎజెండాకు, చర్చలోకి దిగి, వాటికి సమాధానం చెప్పడంతోనే సరిపోతున్నదని తెలిపారు. సమాజంలో అందరూ కలిసి ఉండే అంశాలను మనమే చర్చకు పెట్టాలని కోరారు. ఇందు కోసం మతోన్మాదులు వదులుతున్న కథనాలకు (న్యారేటివ్స్‌కు) విరుగుడు కథనాలను (కౌంటర్ న్యారేటివ్స్) సిద్ధం చేసుకోవాలని సూచించారు.

మాజీ ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ మతోన్మాదులను ఓట్లపరంగా ఓడించే ఓటమి తాత్కాలికమేననీ, సైద్ధాంతికంగా ఓడించాలని సూచించారు. మతోన్మాద ప్రమాదంపై చేస్తున్న ప్రచారం తటస్థులు, మతోన్మాద అనుకూలురు వద్దకు వెళ్లే భాషను ఉపయోగించాలని సలహా ఇచ్చారు. ప్రజల సామాజిక, ఆర్థిక అంశాలు ముందుకొస్తే మత రాజకీయాలు వెనుకబాటు పడతాయని తెలిపారు. మైనార్టీ మతోన్మాదం మెజార్టీ మతోన్మాదం పెరగడానికి కారణమవుతున్నదనీ, అందుకే మైనార్టీ మతోన్మాదాన్ని కూడా ఏ మాత్రం ఉపేక్షించడం సరికాదని అభిప్రాయపడ్డారు. సెక్యులరిజాన్ని నిర్దిష్ట రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇందు కోసం నూతన ప్రచార శైలీ అవసరమని తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీ.జీ.నర్సింహారావు మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థికి తమ మద్దతు కోరితే తిరస్కరించినట్టు తెలిపారు. కేరళలో ముస్లింలీగ్, పీఎఫ్ఐ పార్టీలు చేసిన ఇలాంటి ప్రతిపాదనలను తిరస్కరించినట్టు చెప్పారు. సెక్యులరిజం పరిరక్షణ ఏ ఒక్క పార్టీ వల్లనో, వామపక్ష పార్టీలతోనే సాధ్యం కాదన్నారు. ఇందు కోసం విశాలమైన మతోన్మాద వ్యతిరేక వేదిక అవసరమని తెలిపారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జిల్లాల్లోనూ సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆయా జిల్లాల్లో వామపక్ష పార్టీలు చొరవ చూపించి వీటి నిర్వహణ చేపడతాయన్నారు. ప్రజల జీవన విధానంపై చర్చించేలా ఉమ్మడిగా ముందుకెళ్తామని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని (సెప్టెంబర్ 17) చర్చనీయాంశంగా చేయబోతున్నట్టు తెలిపారు. సదస్సులో కేజీ రామచందర్ (సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్), సాధినేని వెంకటేశ్వరరావు ( సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), ఏ.పాపయ్య (సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ), మురహరి (ఎస్‌యుసీఐ), జానకిరాములు (ఆర్ఎస్‌పీ), గాదగోని రవి (ఎంసీపీఐ), ఎం.రమేష్ రాజా (సీపీఐ ఎంఎల్ లిబరేషన్) తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల బదిలీలపై నిషేధం

- ఉత్తర్వులు విడుదల

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలోని ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. రాష్ట్రంలో గతనెల మూడో తేదీన ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. గత నెలాఖరు వరకు వివిధ శాఖల్లో ఉద్యోగుల బదిలీల ప్రక్రియ కొనసాగింది. అది పూర్తి కావడంతో తిరిగి ఉద్యోగుల బదిలీలపై నిషేధం విధిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రత్యేక కారణాలు కలిగిన కేసులను పరిశీలించి మినహాయింపు ఉంటుందని తెలిపారు. గురువారం నుంచి ఆరు నెలల వరకు ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధం వర్తిస్తుందని తెలిపింది. చాలా జాగ్రత్తగా అన్ని విషయాలనూ పరిశీలించిన తర్వాత ఈ కింద తెలిపిన వారికి తప్ప మిగతా ఉద్యోగులందరికీ నిషేధం వర్తిస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**నిషేధం వర్తించని ఉద్యోగులు**

- పదోన్నతులు పొందిన ఉద్యోగులను ఖాళీ పోస్టుల్లోకి మాత్రమే బదిలీ చేయాలి. ఏ ఒక్క ఉద్యోగినీ కదిలించకుండా పదోన్నతి ఇచ్చిన సందర్భంలో బదిలీ చేయాలి.
- పోస్టులు రద్దు చేసినపుడు, ఎవరైనా ఉద్యోగుల హోదా తగ్గించినపుడు, ఇతర శాఖల నుంచి బదిలీపై వచ్చినపుడు, డిప్యూటేషన్లు పొందిన వారు (ఫారిన్ సర్వీసులో వెళ్లిన వారు), క్రమశిక్షణా చర్యలు తీసుకున్న వారు, ఆరు నెలలకు మించిన దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిన వారు తిరిగి ఉద్యోగంలో చేరినపుడు ఖాళీ పోస్టులుంటేనే బదిలీ చేయాలి. పై సందర్భాల్లో మినహా ఏ ఉద్యోగినీ బదిలీ చేయడానికి వీల్లేదని రాష్ట్ర ప్రభుత్వం అన్ని శాఖల అధిపతులను ఆదేశించింది. పై పేర్కొన్న బదిలీలు చేసే అధికారం నియామకపు అధికారికే ఉంటుందని తెలిపింది. అటువంటి బదిలీలకు పోస్టింగులు ఇచ్చే సమయంలో ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని సూచించింది.
- 2024, ఆగస్టు ఒకటి నుంచి ఆరు నెలల వరకు ఉద్యోగుల బదిలీపై నిషేధం వర్తిస్తుంది. ఆ తర్వాత ఏవైనా కారణాలు, మినహాయింపులు చేయాలనుకుంటే ఆయా శాఖల ప్రత్యేక ముఖ్యకార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులు ప్రతి నెలా ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నివేదికలు ఇవ్వాల్సి ఉంటుంది.
- ఖాళీ ప్రదేశాల్లో పోస్టింగుల ద్వారా బదిలీ చేయాలనుకుంటే సాధారణ పరిపాలన శాఖ అనుమతి తీసుకోవాలని సూచించింది. బదిలీ అయ్యే ఉద్యోగి స్థానిక ప్రదేశంలో ఏడాది సర్వీస్ కచ్చితంగా చేసి ఉండాలని నిబంధన విధించింది.

## వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య..!

- విజయవాడ జాతీయ రహదారిపై బాధిత కుటుంబ సభ్యుల ధర్నా
- హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆగ్రహం
- పోలీసుస్టేషన్ ఎదుట ఉద్రిక్తత

నవతెలంగాణ–హయత్ నగర్

వరకట్న వేధింపులతో మహిళ ఆత్మహత్య చేసుకోగా.. విజయవాడ జాతీయ రహదారిపై బాధిత కుటుంబ సభ్యులు ధర్నా చేశారు. దాంతో పాటు తమకు న్యాయం చేయాలంటూ పోలీస్ స్టేషన్ ఎదుట బైటాయించారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లో బుధవారం జరిగింది హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, బాధిత కుటుం బసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..యాచారం మండలం తుర్మిడ్డా గ్రామానికి చెందిన ఇస్లావత్ సుజాత అలియాస్ దివ్య(22)కు హయత్‌నగర్ బంజారా కాలనీకి చెందిన శివతో ఏడాదిన్నర కిందట వివాహం జరిగింది. వారికి 5 నెలల పాప ఉన్నది. కొంతకాలంగా అదనపు కట్నం కోసం దివ్యను అత్తింట "వారు వేధిస్తున్నారు. దాంతో గత నెల(జులై) 30న ఆమె అత్తారింట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే, బుధవారం నిందితులను విచారిస్తున్న సమయంలో బాధిత కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కొందరు ఆవేశంలో నిందితులపై దాడికి యత్నించగా.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ ప్రయత్నంలో పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. ఎలాంటి అనుమతి లేకుండా జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.

# కార్పొరేట్ అనుకూల విధానాలు వీడాలి

## వ్యవసాయ రంగాన్ని కాపాడాలి

- సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు
- కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం




నవతెలంగాణ – ముషీరాబాద్

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడి, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్ టి.సాగర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రైతులను, వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసిందన్నారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని, రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని, పైగా ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్ర కన్వీనర్ పశ్య పద్మ మాట్లాడుతూ.. 14 వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలను పెంచామని ఆర్థిక మంత్రి ప్రకటించారు.. కానీ, స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించి, కొనుగోలుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ధరల స్థిరీకరణ నిధిలో కోత పెట్టారని తెలిపారు. ఎరువుల సబ్సిడీకి కేటాయించాల్సిన పద్దుకు కేంద్రం కోత విధించిందని.. కార్పొరేట్లకు లక్షల కోట్ల రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం.. వ్యవసాయ రంగానికి నిధులు కేటాయించేందుకు సిద్ధంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదని, సహకార రంగాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు పూనుకుంటు న్నదని విమర్శించారు.

కన్వీనర్ పి.ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆహార సబ్సిడీ, వడ్డీమాఫీ పథకానికి, వ్యవసాయ పరిశోధనలకు, పెరిగిన బడ్జెట్‌కు అనుగుణంగా నిధులు పెంచలేదని తెలిపారు. వడ్డీమాఫీ పథకానికి 2022–23 సంవత్సరంలో రూ.23,000 కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించిందని, రీసెర్చ్ కోసం 2022–23లో రూ.1836 కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారని చెప్పారు. రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెబుతున్నారని, పంటల బీమా పథకంలో కూడా నిధుల కోత పెట్టారని తెలిపారు. కన్వీనర్ మామిడాల బిక్షపతి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని బీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడే విధంగా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదన్నారు. రైతులకు పెన్షన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ చట్టానికి ఒక్క రూపాయి కూడా పెంచలేదని చెప్పారు.

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు మాట్లాడుతూ.. సాగునీటి ప్రాజెక్టుల్లో దేనికీ జాతీయ హోదా ఇవ్వలేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యే మోటార్లకు మీటర్లు పెడితే తప్పేముందని మాట్లాడుతున్నారంటే రైతులకు ఉచిత విద్యుత్‌ను వ్యతిరేకిస్తున్నారని స్పష్టమౌతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా కన్వీనర్లు విస్సా కిరణ్, కన్నెగంటి రవి, నాయకులు పి.జంగారెడ్డి, మూడ్ శోభన్, డి.బాల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు యం.ధర్మానాయక్, కోట రమేష్, శ్రీరాములు, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్, కాలుష్య సమస్యను పరిష్కరించాలి

## ఎంఎంటీఎస్ లోకల్ రైళ్లను, మెట్రో బోగీలను పెంచాలి

- సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్



నవతెలంగాణ – ముషీరాబాద్

ప్రజా రవాణాను రెట్టింపు చేయడంతోపాటు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, కాలుష్య సమస్య ను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ అన్నారు. నగరంలో ప్రజా రవాణా అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై బుధవారం హైదరాబాద్ గోల్కొండ చౌరస్తా వద్ద గల సీపీఐ(ఎం) నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ అదే స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వెనుకంజలో ఉందన్నారు. ప్రజలు నిత్యం ట్రాఫిక్, కాలుష్య సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు. రోడ్ల వెడల్పు, ఫ్లైఓవర్లు నిర్మించినప్పటికీ ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది తప్ప తగ్గడం లేదన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఏటా ప్రయివేటు వాహనాల సంఖ్య పెరుగుతోందని, ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకుపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. నగరంలో గతంలో 3800 బస్సులు ఉండేవని.. మూడేండ్ల లో వెయ్యి బస్సులు తగ్గించడంతో ప్రస్తుతం 2800కు తగ్గిపోయాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు స్కీంను స్వాగతిస్తున్నామని, అదే స్థాయిలో బస్సులను కూడా పెంచాలని సూచించారు. రవాణా నిపుణుల అంచనా ప్రకారం నగరంలో కనీసం 7000 బస్సులు అవసరం ఉన్నాయన్నారు. ఈ లెక్కన ఇప్పుడున్న 2800 బస్సులు ఏ మూలకు సరిపోతాయని ప్రశ్నించారు. బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.

నగరంలో మెట్రో రైళ్లలో జనం కిక్కిరిసిపోతున్నారని చెప్పారు. ఎల్ అండ్ టీ సంస్థ నిర్లక్ష్యం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో ప్రతిరోజూ 20 లక్షల మంది ప్రయాణించాల్సిన మెట్రోరైళ్లలో బోగీలు సరిపడినంత లేక కేవలం నాలుగున్నర లక్షల మందికే పరిమితమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం మెట్రో రైళ్లు మూడు బోగీలతో నడుస్తున్నాయని.. ఆరు బోగీలకు పెంచాలని కోరారు. అలాగే, ఎంఎంటీఎస్ రైళ్లను ప్రభుత్వాలు ప్రజలకు దూరం చేస్తున్నాయని తెలిపారు. రెండో దశలో ఆరు రూట్లలో ప్రాజెక్టు గతేడాది పూర్తయిందని, అయినా రెండో దశలో నిర్మించిన రూట్లలో నేటికీ రైళ్లను వెయ్యలేదన్నారు.

వేసిన కొద్ది రైళ్లు కూడా సమయం ప్రకారం నడవడం లేదన్నారు. ఎంఎంటీఎస్‌ను రెగ్యులర్‌గా నడపాలని, సమయపాలన పాటించాలని డిమాండ్ చేశారు. నగరంలో ప్రజా రవాణా అభివృద్ధి కోసం, బస్సులు, రైళ్ల పెంపుదల కోసం ఆగస్టు నెలలో సీపీఐ(ఎం) ప్రజాందోళన కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. సంతకాల సేకరణతో పాటు ప్రతి ఒక్కరూ ఇతర రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నగర నాయకులు శ్రీనివాసరావు, ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి దశరథ్, నాయకులు మహేందర్ తదితరులు ఉన్నారు.

## కేరళకు సంఘీభావం

### నిధుల కోసం ఏఐఎడబ్ల్యూయూ విజ్ఞప్తి

నవతెలంగాణ–న్యూఢిల్లీ బ్యూరో

వినాశకరమైన కొండచరియలు, ఆకస్మిక వరదలతో అల్లాడుతున్న కేరళ, వాయనాడ్ ప్రజలకు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐఎడబ్ల్యూయూ) సంఘీభావం తెలిపింది. ఈ మేరకు ఏఐఎడబ్ల్యూయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.విజయ రాఘవన్, బి.వెంకట్ ప్రకటన విడుదల చేశారు. కొండచరియలు విరిగిపడటంతో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, 200 మంది గాయపడడంతో వాయనాడ్ జిల్లా ప్రజల శోకంలో తాము పాలుపంచుకుంటున్నామని తెలిపారు. ప్రభావిత వ్యక్తులలో ఎక్కువ మంది గ్రామీణ కార్మికులు, చిన్న రైతులు, ముఖ్యంగా చెట్ల పెంపకంలో నిమగ్నమై ఉన్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. దేశమంతటా ఆపదలో ఉన్న ప్రజలకు సహాయం అందించిన చరిత్ర కేరళకు ఉందని, ముఖ్యమంత్రి సహాయ నిధికి నిధులను అందించాలని, ప్రజా విరాళాలను సమీకరించాలని ఏఐఎడబ్ల్యూయూ దేశంలోని అన్ని కమిటీలకు పిలుపునిచ్చింది. వాయనాడ్‌లో 3,069 మందికి ఆశ్రయం కల్పిస్తూ మొత్తం 45 సహాయ శిబిరాలను ఏర్పాటు చేశారని తెలిపింది. 2018 వరదల తరువాత కేరళలోని ఐక్యమైన, ప్రగతిశీల సమాజం విచ్ఛిన్నమైన జీవితాలను, జీవనోపాధిని పునర్నిర్మించగలదని తాము విశ్వసిస్తున్నామని పేర్కొంది.

# భవిష్యత్తు నగరంగా ముచ్చర్ల

- బతుకమ్మ చీరల కొనుగోళ్లలో అవినీతి • నేతన్నలకు చీరల బకాయిలు మేమే ఇచ్చాం • గచ్చిబౌలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ • క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం బీసీసీఐతో చర్చిస్తున్నాం: అసెంబ్లీలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

'ముచ్చర్లను ఫార్మాసిటీ అనే వాళ్లున్నరు. మేము మాత్రం ఫార్మా విలేజ్ అంటున్నాం. ముచ్చర్లలో నాలుగో నగరాన్ని నిర్మించబోతున్నాం. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుంది. అక్కడకు మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. వేల ఎకరాల్లో ఒకచోట ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుంద న్నారు. ఎల్బీనగర్‌లో ఒక్క సిరీస్ కంపెనీ వల్ల చుట్టుపక్కల భూములు విషతుల్యం అయ్యాయనీ, అందుకు ఆ పరిశ్రమను మూసేశారని గుర్తుచేశారు. ముచ్చర్లను అన్ని రంగాల హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. కేటీఆర్ 100శాతం ఆర్టిఫీషియల్, సున్నా శాతం ఇంటెలిజెన్స్ అని దెప్పిపొడిచారు. బుధవారం అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయ, రైతు, స్పోర్ట్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ, ఐటీ, ఇండస్ట్రీ, ఎనర్జీ, ధరణి పాలసీలను తీసుకొస్తామనీ, ప్రతిపక్షం విలువైన సూచనలు, సలహాలు చేస్తే స్వీకరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. కేటీఆర్ రెండు గంటల్లో ప్రతి విషయాన్ని రాజకీయ కోణం విషం చిమ్మడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం సూచనలు చేయలేదని విమర్శించారు. ఇలాచేస్తే వారిని ప్రజలు ప్రతిపక్షంలో కూడా ఉండనీయరని హెచ్చరించారు. 95 నుంచి 2004 వరకు చంద్రబాబు కొన్ని విధానాలు తీసు కొచ్చారనీ, 2004 తర్వాత వాటిని వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొనసాగించారని తెలిపారు. ఒకరిపై కోపంతో విధానాలను మార్చరనీ, మెరుగైన అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తారని చెప్పారు. ఫలితంగానే ఈరోజు హైదరాబాద్‌కు ఐటీ, మెట్రో, పరిశ్రమలు వచ్చాయనీ, ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందని అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్‌కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారనీ, సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో చొప్పిస్తున్నారని విమర్శించారు. పదేండ్లు పాలన చేసిన వారు పదినెలలు కూడా పూర్తిచేసుకోని తమ ప్రభుత్వంపై విమర్శలు చేయడం సహేతుకం కాదన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు ఎంఎంటీఎస్‌ను వేస్తామంటే రెండున్నర కిలోమీటర్లకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికీ తెలియాలన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా తామెప్పుడూ పాతబస్తీని ఇస్తాంబుల్, హుస్సేన్‌సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లుగా చేస్తామని చెప్పలేదని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీకి గురువారం ప్రారంభోత్సవం చేయబోతున్నామనీ, దానికి ప్రతిపక్ష సభ్యులు కూడా రావాలని ఆహ్వానించారు. ప్రపంచస్థాయి వైద్యం అందించేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామనీ, టూరిజం హబ్‌ను క్రియేట్ చేస్తామని చెప్పారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్‌లోని స్టేడియాలు ఇప్పుడు తాగుబోతుల అడ్డాగా మారడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నచిన్న దేశాలకు మెడల్స్ వస్తున్నాయనీ, వంద కోట్లకుపై జనాభా ఉన్న మనదేశానికి ఒక కాంస్యం వస్తే సంబరపడే పరిస్థితి రావడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిఖత్ జరీన్‌కు ఉద్యోగం ఇస్తామని చెప్పి ఇవ్వలేదని విమర్శించారు. ఆమెతోపాటు టీమిండియా బౌలర్ మహ్మద్ సిరాజ్‌కు గ్రూప్–1 ఉద్యోగాలిస్తామని చెప్పారు. గచ్చిబౌలిలో అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, కాంప్లెక్స్‌లను నెలకొల్పుతామని ప్రకటించారు. అధునాతన సౌకర్యాలతో క్రికెట్ స్టేడియాన్ని నిర్మించేందుకు బీసీసీఐతో చర్చలు జరుపుతున్నామనీ, గోల్ఫ్ కోర్టును కూడా నిర్మిస్తామని చెప్పారు. ఎన్నికలు అయిపోయాయనీ, మరో నాలుగున్నరేండ్ల పాటు నిర్మాణాత్మకమైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని కేటీఆర్‌కు సూచించారు. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొని వచ్చాననీ, తమ మంత్రి కోమటిరెడ్డి ఉదయం 9:30 గంటలకే వచ్చి కూర్చున్నా ప్రతిపక్షనేత కేసీఆర్ మాత్రం రాలేదని దెప్పిపొడిచారు. ప్రతిపక్ష నాయకుడు సభకు వచ్చి సహకరించాలని సూచించారు.

## 'ఫార్మాసిటీ'తో భూముల్ని కలుషితం చేయం

### సిరిసిల్ల నేతన్నలకు రూ.100 కోట్ల బకాయిలు చెల్లించాం: రేవంత్‌రెడ్డి

బతుకమ్మ చీరలను సిరిసిల్ల కార్మికులు నేశారా? సూరత్ నుంచి కమీషన్ల మీద కిలోల చొప్పున బతుకమ్మ చీరలను కొనుక్కొచ్చింది నిజం కాదా? ఇవేం చీరలంటూ ఆడబిడ్డలు తిరగబడ్డది వాస్తవం కాదా? అంటూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. బతుకమ్మ చీరల కొనుగోళ్ల విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు. నేత కార్మికులకు ఉపాధి కల్పించింది అబద్ధమన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని ఆరోపించారు. సిరిసిల్ల నేత కార్మికులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 270 కోట్ల బిల్లులను పెండింగ్‌లో పెట్టిందనీ, పొన్నం ప్రభాకర్ చెబితే తమ కాంగ్రెస్ ప్రభుత్వమే రూ.100 కోట్లను విడుదల చేసిందని తెలిపారు. సభలో మాట్లాడలేని అధికారుల పేర్లను చర్చకుపెట్టడం సహేతుకం కాదని కేటీఆర్‌కు సూచించారు.

## సీఎంతో ఉపాధ్యాయ సంఘాల నేతల భేటీ

### రేపు ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన టీచర్లతో సభ



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఉపాధ్యాయ సంఘాల నేతలు బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీలో సమావేశమయ్యారు. ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం సజావుగా చేపట్టినందుకు సీఎంకు వారు కృతజ్ఞతలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇటీవల ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో ఉపాధ్యాయ సంఘాల నేతల సమావేశాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వారు ప్రాథమికంగా చర్చించారు. రాష్ట్రంలో ఇటీవల పదోన్నతి పొందిన దాదాపు 30 వేల మంది ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో సభను నిర్వహిస్తారు. అందులో పెండింగ్ సమస్యల పరిష్కారానికి సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తారని తెలిసింది. నాలుగు డీఏల పెండింగ్, పీఆర్సీ అమలు, ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచిత్ విద్యుత్, 317 జీవో బాధితుల సమస్య, నూతన ఉపాధ్యాయుల నియామకం వంటి అంశాలపై స్పష్టత వచ్చే అవకాశముంటుంది.



# దూషణలు.. దుర్భాషలు

## ఆవేదనలు.. ఆక్రందనలు

- సవాళ్లు, ప్రతి సవాళ్ల పరంపర
- కవ్వింపు చర్యలకే పెద్దపీటేసిన అధికార, ప్రధాన ప్రతిపక్షాలు
- చర్చలు పక్కకు–భావోద్వేగాలు ముందుకు
- కొనసాగుతున్న బీఆర్ఎస్ అధినేత గైర్హాజరు

**ఇన్నాళ్లూ రాష్ట్రంలో కొనసాగిన పార్టీ ఫిరాయింపుల పరంపర సెగ... ఇప్పుడు శాసనసభను తాకింది. ఈ తతంగంపై నివురుగప్పిన నిప్పులా ఉన్న అధికార, ప్రధాన ప్రతిపక్షాలు అసెంబ్లీలో ఒక్కసారిగా విశ్వరూపాన్ని చూపాయి. ద్రవ్య వినిమయ బిల్లులపై చర్చలు, సంభాషణలు కాస్తా దూషణల దాకా దారితీసి, ఆ తర్వాత దుర్భాషల స్థాయికి వెళ్లాయి. 'మీరా మాకు చెప్పేది అంటే మీరా మాకు చెప్పేది...' అంటూ అధికార, ప్రతిపక్ష సభ్యులు ఒకరిపై మరొకరు కయ్యానికి కాలుదువ్వారు. ఈ రకంగా బుధవారం అసెంబ్లీలో చెలరేగిన మాటల మంటలు అటు మీడియా పాయింట్‌లోనూ, పాత్రికేయులతో ఇష్టాగోష్టిలోనూ కొనసాగాయి.**

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కాగానే స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చను చేపట్టారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నుంచి కే.తారక రామారావు చర్చను ప్రారంభించారు. రెండు గంటలకుపైగా మాట్లాడిన ఆయన ప్రభుత్వంపై సెటైర్ల మీద సెటైర్లు విసిరారు. అనేకాంశాలను ఏకరువు పెడుతూ అధికార పక్షాన్ని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించారు. సీఎం రేవంత్ తనకు మంచి మిత్రుడని చెబుతూనే 'తనదైన శైలి'లో ప్రభుత్వాన్ని ఆత్మరక్షణలో పడేసేందుకు ప్రయత్నించారు. ఆయన విమర్శలను సీఎం రేవంత్ చాకచక్యంగా తిప్పికొడుతూ ప్రధాన ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగారు. ఈ పరంపర ఇలా కొనసాగుతున్న కొనసాగుతున్న క్రమంలో కేటీఆర్ తన ప్రసంగాన్ని పూర్తి చేస్తూ ముచ్చర్ల ఫార్మాసిటీ, మూసీ సుందరీకరణ అంశాలను ముందుకు తెచ్చారు. వాటికి సంబంధించి తమ పార్టీ సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వం దృష్టికి తెచ్చిన అంశాలను పరిశీలించి, పరిష్కరించాలని ఆయన కోరారు.

సరిగ్గా ఇదే సమయంలో సీఎం రేవంత్... సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు సభలో కలకలం రేపాయి. అదే ఊపులో పార్టీ ఫిరాయింపుల అంశం తెరపైకి వచ్చింది. భావోద్వేగాలు చెలరేగాయి. అధికార పక్షం నుంచి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గతంలో సబితమ్మ వల్ల రాజకీయంగా తాము, తమతోపాటు కాంగ్రెస్ ఎంతగా నష్టపోయిందో చెబుతూ ఆవేదనతో కూడిన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మంత్రి సీతక్క సైతం సబిత మీద అసహనాన్ని వ్యక్తం చేశారు. '2004 నుంచి 2014 వరకూ కాంగ్రెస్ నుంచి మంత్రిగా ఉండి, హోం మంత్రి లాంటి పెద్ద పదవిని అనుభవించి, ఆ తర్వాత తన స్వలాభం కోసం పార్టీ మారిన సబిత... పార్టీ ఫిరాయింపులపై ఇటీవల గవర్నర్‌కు వినతిపత్రం ఇవ్వటం విడ్డూరంగా ఉంది...' అని సీతక్క విరుచుకుపడ్డారు. తాము కష్టమొచ్చినా, నష్టమొచ్చినా కాంగ్రెస్‌నే నమ్ముకుని ఉన్నామంటూ ఆమె గుర్తు చేశారు.

మరోవైపు తాను అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీకి సంబంధించి కొన్ని నియమ నిబంధనలను రూపొందించి అమలు చేసిన బీఆర్ఎస్... ఇప్పుడు వాటినే ఉల్లంఘించటం గమనార్హం. సభలోకి ప్లకార్డులు తీసుకురావద్దు, స్పీకర్ పోడియం వద్దకు వెళ్లొద్దు, వెల్ లోకి దూసుకురావద్దు, నినాదాలు చేయొద్దంటూ గతంలో చెప్పిన గులాబీ పార్టీ... ఇప్పుడు అదే పని చేస్తోందంటూ శాసనసభా వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో సభను వాయిదా వేసిన స్పీకర్ తిరిగి మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభించారు. అప్పుడు కూడా పరిస్థితిలో మార్పు లేకపోవటంతో గందరగోళం నడుమే ద్రవ్య వినిమయ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది.

ఈ మొత్తం ఎపిసోడ్‌లో అర్థవంతమైన చర్చలు, సమస్యలకు పరిష్కారాలు అనే అంశం పక్కపోవటం రాష్ట్రానికి తీవ్ర నష్టం. వివిధ అంశాల్లో ప్రజలకు దిశా నిర్దేశం చేస్తూ వారి పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన అధికార, ప్రతిపక్ష సభ్యులు వ్యక్తిగత ప్రతిష్టలు, బేషజాలకు పోవటం బాధాకరం. తమ తమ సభ్యులను రెచ్చగొడుతూ, అవతలి పక్షంపై కవ్వింపు చర్యలకు పాల్పడటం వల్ల వారు ఏం సాధించదలిచారో? తద్వారా వారు ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకున్నారో అర్థం కావటం లేదు. ఇలాంటి పరిస్థితి గురించి ఉమ్మడి రాష్ట్రంలో ఒక సీనియర్ ఐఏఎస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ నిర్వహణకు నిమిషానికి రూ.ఏడు వేలు ఖర్చవుతుందంటూ ఆయన అంచనా వేశారు. ఇదిప్పుడు రూ.10 వేలకు పెరిగి ఉండొచ్చు. అంత పెద్ద మొత్తంలో ప్రజాధనాన్ని ఖర్చు పెడుతున్నప్పుడు దానికి న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత అటు అధికార పక్షంతోపాటు ఇటు ప్రధాన ప్రతిపక్షంపై ఉంది. ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతా, విశ్వరూపం చూపెడతానంటూ బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు (ఈనెల 25) ప్రళయ గర్జన చేసిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్... అప్పటి నుంచి ఇప్పటిదాకా అసెంబ్లీ వైపు తొంగి చూడకపోవటం ఇక్కడ కొసమెరుపు.

# కోటశ్రీనివాస్ కోడి కూర కథలా..

## కేటీఆర్‌పై సీతక్క ఫైర్



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

పదేండ్ల బీఆర్ఎస్ పాలన కోట శ్రీనివాస్ కోడికూర కథలాగా ఉన్నదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) దెప్పిపొడిచారు. ఉద్యోగాల విషయంలో కేటీఆర్ మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు. పదేండ్లలో ఉద్యోగాలిస్తే ఉస్మానియా యూనివర్శిటీకి ఎందుకు వెళ్లలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేయడం, హామీలివ్వడం, దాటవేయడం గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరు అని విమర్శించారు. లక్షలాది మంది పేదలు ఇండ్లు లేక ఇబ్బంది పడుతున్నారనీ, వారికి ఎందుకు ఇండ్లు కట్టివ్వలేదని నిలదీశారు. తాము ప్రకటించిన పథకాలకు కొంత పెంచి ఇస్తామని చెప్పినా ప్రజలు బీఆర్ఎస్‌ను ఛీత్కరించారన్నారు. తమ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారనీ, బీఆర్ఎస్ వాళ్ళకి మాత్రం బాధ కలుగుతున్నదని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేసితీరుతామని స్పష్టం చేశారు. అబద్ధాలు చెప్పడంలో కేటీఆర్ దిట్ట అని విమర్శించారు. ఓవైపు ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటూ మరో వైపు ఆసరా పింఛన్ ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. అలాంటి వారు 5,600 మంది ఉన్నట్టు తేలిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కార్పొరేషన్ల చైర్మెన్లు కూడా పింఛన్ తీసుకున్నారని ఆరోపించారు. సాగు చేసుకుంటున్న రైతులకు ధరణిలో లేదని రైతు బంధు రాకుండా చేశారని విమర్శించారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులకు ఏదాది, పది నెలల జీతాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందనీ, ఇప్పుడు అదే కేటీఆర్ పెండింగ్ వేతనాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వారికి వేతనాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ధనిక రాష్ట్రం అంటూ అందర్నీ మోసం చేశారని విమర్శించారు.

# కుక్కలు, కోతులను నియంత్రించాలి

## మండలిలో రవీందర్‌రావు, జీవన్‌రెడ్డి డిమాండ్



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

రాష్ట్రంలో కుక్కలు, కోతులను నియంత్రించాలని శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యుడు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, కాంగ్రెస్ సభ్యుడు టి జీవన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. చిన్నపిల్లలు, మహిళలను కుక్కలు కరుస్తున్నాయనీ, పలువురు చనిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన కింద బుధవారం రవీందర్‌రావు మాట్లాడుతూ కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందన్నారు. కూరగాయల ధరలు పెరగడానికి కోతులు కారణమని చెప్పారు. వాటివల్ల కూరగాయలు, ఇతర పంటలు దెబ్బతింటున్నాయని అన్నారు. వాటిని ప్రభుత్వం నియంత్రించాలని కోరారు.

### పిచ్చికుక్కలను చంపొచ్చు : జీవన్‌రెడ్డి

కుక్కలను చంపొద్దన్న నిబంధన ఉందనీ, పిచ్చికుక్కలను చంపొచ్చని జీవన్‌రెడ్డి చెప్పారు. చిన్నపిల్లలు ఇంట్లో నుంచి బయటికి రావాలంటే భయపడుతున్నారని అన్నారు. మున్సిపాల్టీలు, గ్రామపంచాయతీలకు చెప్తే చర్యలు తీసుకోవడం లేదన్నారు. సమాజానికి, మానవాళికి కీడు చేసే పిచ్చికుక్కలను గుర్తించి, వాటిని చంపాలని డిమాండ్ చేశారు. పంట చేతికొచ్చే సమయానికి కోతుల బెడదతో రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వరి పొలాల మీద కూడా పడుతున్నాయని వివరించారు. కోతుల పునరుత్పత్తిని ఆపాలని సూచించారు. జిల్లాకో పునరుత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో కోతులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.

### దోమలను అరికట్టాలి : ఎంఎస్ ప్రభాకర్‌రావు

వర్షాకాలంలో దోమల బెడద తీవ్రంగా ఉండడంతో డెంగీ వ్యాధి వస్తున్నదని ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్‌రావు చెప్పారు. హైదరాబాద్‌లో డెంగీ కేసులు పెరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో దోమలను ప్రభుత్వం అరికట్టాలనీ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. కంటివెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలని బీఆర్ఎస్ సభ్యుడు యాదవరెడ్డి సూచించారు.

### మహిళలపై లైంగిక దాడులను అరికట్టాలి : సత్యవతి రాథోడ్

రాష్ట్రంలో మహిళలపై లైంగిక దాడులు జరుగుతున్నాయనీ, వాటిని అరికట్టాలని బీఆర్ఎస్ సభ్యురాలు సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. శాంతిభద్రతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించాలని కోరారు. విద్యారంగంపై ప్రభుత్వం దృష్టికేంద్రీకరించాలని బీఆర్ఎస్ సభ్యురాలు వాణీదేవి సూచించారు. విశ్వవిద్యాలయాలకు వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ముదిరాజులను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో కలపాలని బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు కోరారు. 46,317 జీవో బాధితుల సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ సభ్యుడు బల్మూర్ వెంకట్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల్లేకుంటే విద్యార్థులు ఎలా చేరుతారని బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి ప్రశ్నించారు. బీసీ కులగణన చేయాలని బీఆర్ఎస్ సభ్యుడు ఎల్ రమణ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు పెంచాలనీ, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోరారు. కాంగ్రెస్ సభ్యుడు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ మైనార్టీ గురుకులంలో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించారని చెప్పారు. ఆ కుటుంబాలు రోడ్డున పడ్డాయనీ, ఈ సమస్యను పరిష్కరించాలని సూచించారు. క్రీడారంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. పీఈటీ, పీడీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం మాట్లాడుతూ డీడీలు కట్టిన గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేయాలని కోరారు. గౌడన్నల తరహాలో గొల్లకుర్మలకు రూ.ఐదు లక్షల బీమా వర్తింపజేయాలని సూచించారు.



# సీఎం బేషరతుగా క్షమాపణ చెప్పాలి

నవతెలంగాణ–సిటీబ్యూరో

**ఎమ్మెల్యే కేటీఆర్**

ముఖ్యమంత్రి సిగ్గు.. బుద్ధి తెచ్చుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని, తమ మహిళా శాసనసభ్యులపై అకారణంగా సీఎం నోరు పారేసుకున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బుధవారం శాసనసభ వాయిదా అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. అక్కలను నమ్ముకుంటే బతుకు బస్టాండ్ అవుతుందని సీఎం నికృష్టంగా మాట్లాడారని, ఈ అవమానం కేవలం సబితక్కకు.. సునితక్కకు జరిగింది కాదు తెలంగాణ ఆడబిడ్డలందరికీ అవమానమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సీఎం స్థాయి వ్యక్తి మాట్లాడటం శోచనీయమన్నారు. నోరు జారితే ఎవరైనా వెనక్కి తీసుకుంటారు.. కానీ కండకావరంతో సీఎం ఆడబిడ్డలను అవమానించారన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఉసురు తగులుతుందన్నారు. తమ ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలు కష్టపడి ప్రజల మధ్యలో తిరిగి నేతలయ్యారని, ప్రజల దీవెనలు, కార్యకర్తల ఆశీర్వాదంతో గెలిచి వచ్చినవాళ్లని అన్నారు. ఏ మొహం పెట్టుకుని వచ్చినవని ఉపముఖ్యమంత్రి అనడం అన్యాయమన్నారు. ఆడబిడ్డల గురించి అంత ధైర్యంగా మాట్లాడే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. సీఎంను ఏకవచనంతో మాట్లాడామని.. అభ్యంతరం చెప్తే వెంటనే మార్చుకున్నామన్నారు. ఆడబిడ్డలను అడ్డగోలుగా మాట్లాడి పారిపోయిన ముఖ్యమంత్రి.. సిగ్గు, బుద్ధి, జ్ఞానం తెచ్చుకొని సంస్కరించుకోవాలని అన్నారు.

### దొంగలా అసెంబ్లీ నుంచి పారిపోయిన రేవంత్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

శాసనసభ నుంచి దొంగలా సీఎం రేవంత్‌రెడ్డి పారిపోయారని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాటలు బాధాకరమని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తాము పార్టీ మారలేదు.. పార్టీ నుంచి మెడ పట్టి గెంటేశారన్నారు. 2014లో టికెట్ ఇవ్వకపోయినా తాను పార్టీ అభివృద్ధికి పనిచేశానని చెప్పారు. సభలో మహిళలను కనీసం మాట్లాడనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### ఏ పార్టీలో ఉన్నా.. కమిట్‌మెంట్‌తో పనిచేశాం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

ఏ పార్టీలో ఉన్నా.. కమిట్‌మెంట్‌తో పనిచేశామని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. తనతోపాటు సబితా ఇంద్రారెడ్డి, డికె.అరుణను కాంగ్రెస్ పార్టీలో అవమానించి వెళ్లగొట్టారన్నారు. తాము బీఆర్ఎస్ పార్టీలో చేరి.. ఆ పార్టీ బీఫామ్‌పై ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వచ్చామన్నారు. సీతక్క ఏ పార్టీ నుంచి వచ్చారో ప్రజలకు తెలుసని అన్నారు. సభలో గురువారం సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తమకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

రాష్ట్రంలో పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క) చెప్పారు. బుధవారం అసెంబ్లీలో మీడియా ప్రతినిధులతో ఆమె చిట్‌చాట్ నిర్వ హించారు. సభలో ఎవరు ఏం మాట్లాడుతు న్నారు.. ఏం చేస్తున్నారు.. అనే దాన్ని ప్రజలు చూస్తున్నారన్నారు. తమ కుటుంబానికి ఉద్యమ చరిత్ర ఉందనీ, పోడు భూముల వ్యవహారంలో తన తండ్రి జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. ప్రశ్నించడం అడవి బిడ్డల రక్తంలోనే ఉంటుందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసమే పోడు పట్టాలను పంపిణీ చేసిందనీ, నేతలు ఫొటోల కోసం ఫోజులిచ్చారని విమర్శించారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అపార గౌరవం ఉండేదనీ, మారిన రాజకీయ సమీకరణాల వల్ల ఇవాళ సభలో చర్చ జరిగిందని చెప్పారు.

## మహిళలంటే సీఎంకు చాలా గౌరవం

### ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నవతెలంగాణ–సిటీబ్యూరో

మహిళలంటే ముఖ్యమంత్రికి చాలా గౌరవమని, కొత్త వాళ్లకు సభలో మాట్లాడే సమయం ఇచ్చారని ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. వెనకాల ఉన్న అక్కలు అంటే.. గుమ్మడికాయల దొంగలు భుజాలు తడుముకున్నట్టు బీఆర్ఎస్ నేతల తీరు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాబినెట్‌లో మహిళ లకు ప్రాధాన్యత ఇచ్చిందని, బీఆర్ఎస్ ఇవ్వలేద న్నారు. చరిత్రలో ఎవరూ చేయని విధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభలో చప్పట్లు కొడుతూ వ్యంగ్యంగా ప్రవర్తించారని విమర్శించారు.

# అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం రద్దు కావొచ్చు

- కేసీఆర్‌కు రాష్ట్రం పట్ల పట్టింపు లేదు • మోసానికి పర్యాయపదం సబితా ఇంద్రారెడ్డి • సునీతక్క కోసం 2018 ఎన్నికల్లో ప్రచారం చేశా • కొడిపల్లి, నర్సాపూర్‌లో నా మీద రెండు కేసులు పెట్టారు • గడిచిన పదేండ్లతో పోలిస్తే అసెంబ్లీని ప్రజాస్వామికంగా నడుపుతున్నాం : మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

"అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు. గతంలో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దయ్యాయి. మోసానికి పర్యాయపదం సబితా ఇంద్రారెడ్డి అని భట్టి విక్రమార్క చెప్పారు. సునీతక్క కోసం 2018 ఎన్నికల్లో ప్రచారానికి పోతే కొడిపల్లి, నర్సాపూర్‌లో నా మీద రెండు కేసులు పెట్టారు. అక్కల మాటలు నమ్మి మోసపోయానని కేటీఆర్‌కు చెప్పా. సభలో నేను వాళ్ల పేర్లు ప్రస్తావించలేదు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో బుధవారం జరిగిన పరిణామాలపై ఆయన విలేకరులతో చిట్ చాట్ నిర్వహించారు.

కాంగ్రెస్‌లోకి నన్ను రమ్మని చెప్పిన సబితక్క, నాకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల బాధ్యత తీసుకుంటానని చెప్పిన ఆమె నేను నామినేషన్ వేసేటప్పటికే వ్యతిరేక ప్రచారం మొదలుపెట్టారని విమర్శించారు. సునితక్క అధికార పార్టీలోకి వెళితే, వాళ్ల కోసం ప్రచారం చేసిన తమ్ముడి మీద కేసులు తీయాలా వద్దా? మహిళా కమిషన్ పదవి తీసుకుని, ఆ తర్వాత ఎమ్మెల్యే అయిపోతే సరిపోతుందా అంటూ ప్రశ్నించారు. సభలో నేను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంటరీ లేదని సీఎం పేర్కొన్నారు. సబితక్కకు అవమానం జరిగితే, కేసీఆర్, హరీశ్‌రావు అసెంబ్లీకి రాకుండా ఎటు పోయారని ప్రశ్నించారు. సభలో తమ పార్టీ సభ్యులను పట్టించుకోకుండా కేసీఆర్ పత్తా లేకుండా పోయారని ఎద్దేవా చేశారు. సభలో మాట్లాడేందుకు రాని ఆయనను ఫ్లోర్ లీడర్‌గా తొలగించాలని బీఆర్ఎస్ సభ్యులకు సూచించారు.

కేసీఆర్‌కు, రాష్ట్రం పట్ల పట్టింపు లేదని విమర్శించారు. గడిచిన పదేండ్లతో పోలిస్తే అసెంబ్లీని ప్రజాస్వామికంగా నడుపుతున్నామని సీఎం పేర్కొన్నారు. సభలో విపక్ష సభ్యులకే ఎక్కువ టైమిచ్చినట్టు తెలిపారు. ఇంత సుదీర్ఘ చర్చలు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నడూ జరగలేదనీ, ఒక్కో రోజే 17 గంటల పాటు సభ జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ లీడర్లు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి ముగ్గురే ఆరు గంటలు మాట్లాడగా, నేను, డిప్యూటీ సీఎం భట్టి, శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ముగ్గురం కలిసి అంతసేపు మాట్లాడలేదని సీఎం వివరించారు. బడ్జెట్ పైనా, పద్దుల పైనా, ద్రవ్య వినిమయ బిల్లుపైనా అందరికీ మాట్లాడే అవకాశమిచ్చామని తెలిపారు. సభలో బహిష్కరణలు, సస్పెన్షన్లు, మార్షల్స్ అవసరం రావద్దని చివరి వరకు ప్రయత్నిస్తామనీ, సందర్భం వస్తే స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని పేర్కొన్నారు. గద్వాల ఎమ్మెల్యే తిరిగి బీఆర్ఎస్‌లో చేరారని మీడియా అడిగిన ప్రశ్నకు టీ తాగేందుకు కలుసుకోవటం, పార్టీల్లో చేరడానికి సంబంధం లేదని తెలిపారు ఇటీవల పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వచ్చి నాతో కలిసి టీ తాగారనీ, అంత మాత్రాన మా పార్టీలో చేరినట్టు ఎలా అవుతుందని సీఎం ఎదురు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోనూ ఎమ్మెల్యేగా ఉన్నాననీ, కానీ ఇప్పుడు జరిగిన అసెంబ్లీ సమావేశాలు పూర్తి ప్రజాస్వామికంగా, బాధ్యతగా జరిగాయని సీఎం పేర్కొన్నారు. చర్చను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినా, తాము బాధ్యతగా వ్యవహరించామని చెప్పారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు



హైదరాబాద్ : రాష్ట్రంలో యువతని క్రీడల వైపు ప్రోత్సహించే విధంగా, ఉత్తమ క్రీడాకారులను తీర్చిద్దిదే క్రమంలో భాగంగా ముచ్చెర్ల లో స్పోర్ట్స్ హబ్, అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేడియం నిర్మాణంకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షణీయమని హెచ్ సి ఏ అధ్యక్షుడు అరిశనపల్లి జగన్ మోహన్ రావు అన్నారు. ఇటీవల హెచ్ సి ఏ చేసిన విజ్ఞప్తిని గౌరవించి 100 ఎకరాల్లో అంతర్జాతీయ క్రికెట్ మైదానాన్ని నిర్మిస్తామని, జిల్లాలలో క్రికెట్ మైదానాలను నిర్మిస్తామని తెలిపినందుకు రాష్ట్రంలోని క్రికెట్ అభిమానుల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అరిశనపల్లి జగన్ మోహన్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ క్రికెటర్ అన్షుమన్ గైక్వాడ్ కన్నుమూత

- బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, హెడ్ కోచ్

**ముంబయి:** టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్, హెడ్ కోచ్ అన్షుమన్ గైక్వాడ్ (71) కన్నుమూశారు. గత కొంతకాలంగా బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన బుధవారం తుదిశ్వాస విడిచారు. అన్షుమన్ గైక్వాడ్ 1974-87 మధ్య భారత జట్టు తరపున 40 టెస్టులు, 15 వన్డేలు ఆడాడు. అనంతరం టీమ్‌ఇండియాకు రెండుసార్లు ప్రధాన కోచ్‌గా పనిచేశాడు. 1997-99 మధ్య కాలంలో ఒకసారి కోచ్‌గా వ్యవహరించాడు.తర్వాత ఇతని కోచ్‌గా ఉన్న సమయంలోనే 2000 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ రన్నరప్‌గా నిలిచింది.గైక్వాడ్ మృతిపట్ల పలువురు క్రీడాకారులు, రాజకీయ నేతలు సంతాపం తెలిపారు.

## 3న దేశవ్యాప్త నిరసన

- సీపీఐ(ఎం)తో సహా వామపక్ష పార్టీల సంయుక్త ప్రకటన

### పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ మారణహోమానికి వ్యతిరేకంగా..

**న్యూఢిల్లీ :** పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ మారణహోమానికి వ్యతిరేకంగా ఈ నెల 3న దేశవ్యాప్తంగా నిరసనకు సిపిఎంతో సహా వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బుధవారం సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశాయి. సీపీఐ(ఎం), సీపీఐ, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ మరియు కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్)-లిబరేషన్ నాయకులు ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ నిరసనకు దేశంలో అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. అలాగే ఈ ప్రకటనలో ఐరాస తీర్మానాలను, ఐసీజే తీర్పులను ఇజ్రాయిల్ ఉల్లంగిస్తూ, అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమం, దురాగతాలకు వ్యతిరేకంగా తమ సంఘీభావాన్ని తెలియజేయాలని భారత ప్రజలకు పిలుపునిచ్చాయి. తక్షణ కాల్పుల విరమణ, 1967కి ముందు ఉన్న పాలస్తీనా, రాజధానిగా తూర్పు జెరూసలేంను గుర్తించాలని కోరాయి. అలాగే ఇజ్రాయిల్ నుంచి ఆయుధాలు, సైనిక పరికరాల దిగుమతి-ఎగుమతులపై తక్షణ సైనిక నిషేధాన్ని విధించాలని, అన్ని రకాల సైనిక సహకారాన్ని నిలిపివేయాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. అలాగే ఇజ్రాయిల్‌లో పారిశ్రామిక కార్యకలాపాల కోసం భారతీయ కార్మికుల సహకారం, తరలింపుపై వెంటనే ఆంక్షలు విధించాలని కోరాయి. అలాగే, దౌత్యపరమైన, ఆర్థిక ఆంక్షలతో సహా ఇజ్రాయెల్‌పై చట్టపరమైన ఆంక్షలు విధించాలని కోరాయి. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా ఐరాస ప్రత్యేక కమిటీని వేయాలని డిమాండ్ చేయాలని భారత ప్రభుత్వాన్ని కోరాయి. అలాగే ఇజ్రాయెల్‌కు సైనిక ఆయుధాలు, మందుగుండు సామగ్రి సరఫరా కోసం వివిధ భారతీయ కంపెనీలకు ఇచ్చిన అన్ని ఎగుమతి లైసెన్స్‌లు, అనుమతులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాయి. అలాగే ఇజ్రాయిల్ నుంచి అన్ని ఆయుధాల దిగుమతులను నిలిపివేయాలని కోరాయి. స్వాతంత్ర్యానికి ముందు నుంచి మన వారసత్వానికి అనుగుణంగా భారత ప్రభుత్వం నిర్వహించిన దౌత్య విధానాలను కొనసాగించాలని కోరాయి.

## రిజిస్ట్రేషన్ల శాఖలో భారీగా బదిలీలు

- 8 మంది జిల్లా రిజిస్ట్రార్లు, 56 మంది సబ్‌రిజిస్ట్రార్ల బదిలీ
- ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ బుద్ధప్రసాద్

**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో పలువురు అధికారులను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధప్రకాశ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎనిమిది జిల్లాలకు చెందిన రిజిస్ట్రార్లకు స్థానచలనం కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్ ఖమ్మం రిజిస్ట్రార్‌గా బదిలీ అయ్యారు. ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ సీహెచ్ అశోక్‌కుమార్ ఆదిలాబాద్‌కు బదిలీ అయ్యారు. వరంగల్ రిజిస్ట్రార్ హెచ్.రవి హైదరాబాద్ ఆడిట్‌కు, ఆదిలాబాద్ జిల్లా రిజిస్ట్రార్ ఫణిందర్ వరంగల్ ఆడిట్‌కు బదిలీ అయ్యారు. పటాన్‌చెరు రిజిస్ట్రార్ ఎం రవీందర్ రావు హైదరాబాద్ సౌత్‌కు,హైదరాబాద్ రిజిస్ట్రార్ వల్లి సుబ్బలక్ష్మి పటాన్‌చెరు రిజిస్ట్రార్‌గా బదిలీపై వెళ్లారు. రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ స్థితప్రజ్ఞ పటాన్‌చెరు రిజిస్ట్రార్‌గా, మేడ్చల్ మల్కాజ్‌గిరి రిజిస్ట్రార్ ఎం సంతోష్‌ను రంగారెడ్డికి బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కరీంనగర్ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ సుభాషిణిని వరంగల్ జిల్లారిజిస్ట్రార్‌గా, ఖమ్మం జిల్లా రిజిస్ట్రార్ ఎం.రవీందర్‌రావుకు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏడు జోన్లు, రెండు మల్టీజోన్ల పరిధిలోని గ్రేడ్-1, గ్రేడ్-2కు చెందిన 56 మంది సబ్ రిజిస్ట్రార్లకు స్థాన చలనం కల్పించారు. ప్రస్తుతం పని చేస్తున్న జిల్లాలో కాకుండా జోన్ పరిధిలోని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. పరిపాలనలో బాగంగానే సాధారణ బదిలీలు చేసినట్లు ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది.



# పతకాలపై ఆశలు రేపుతున్న లౌవ్లీనా, స్వప్నిల్

- బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్‌లోనూ గెలుపే..

**పారిస్ ఒలింపిక్స్**

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో ఐదోరోజు భారత్‌కు ఒక్క పతకం దక్కకున్నా.. మెరుగైన ఫలితాలు సాధించారు. షూటింగ్‌లో స్వప్నిల్ కుశాలే, మహిళల బాక్సింగ్‌లో లౌవ్లీనా బోర్గోహైన్ పతకాలకు చేరువయ్యారు. 50మీ. రైఫిల్ 3 ఈవెంట్‌లో స్వప్నిల్ ఫైనల్‌కు చేరగా.. బాక్సర్ లౌవ్లీనా బోర్గోహైన్ క్వార్టర్‌ఫైనల్‌కు చేరింది. టేబుల్ టెన్నిస్ మహిళల విభాగంలో శ్రీజ ఆకుల ముందంజ వేయగా.. మనికా బత్రా ఓటమిపాలైంది. ఇక బ్యాడ్మింటన్ విభాగంలో లక్ష్యసేన్ ఏకంగా 3వ ర్యాంక్ ఆటగాడు జొనాథన్ క్రిస్టీ(మలేషియా)పై సంచలన విజయం సాధించాడు. అలాగే పివి సింధు కూడా ప్రి క్వార్టర్స్‌కు చేరి పతకంపై ఆశలు రేపింది.

### షూటింగ్ ఫైనల్‌కు స్వప్నిల్

50మీ. రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో స్వప్నిల్ కుసాలే అదరగొట్టాడు. ఫైనల్‌కు చేరి విశ్వ క్రీడల షూటింగ్‌లో ఫైనల్ చేరిన ఐదో భారత షూటర్‌గా స్వప్నిల్ గుర్తింపు సాధించాడు. బుధవారం జరిగిన పురుషుల పోటీల్లో స్వప్నిల్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. నిలకడైన గురితో నీలింగ్ రౌండ్‌లో 198 పాయింట్లు, ప్రొన్ రౌండ్‌లో 197 పాయింట్లు సాధించి 7వ స్థానంలో నిలిచాడు. దాంతో, ఫైనల్‌కు దూసుకెళ్లి పతకంపై ఆశలు రేపాడు. నేడు ఫైనల్ రౌండ్ జరగనుంది. ఇదే విభాగంలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ నిరాశపరిచింది. 11వ స్థానంలో నిలిచాడు. టాప్-8 షూటర్స్ ఫైనల్లో పతకాలకు పోటీపడనున్న సంగతి తెలిసిందే.

### పతకానికి చేరువలో లౌవ్లీనా

టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన మహిళా బాక్సర్ లౌవ్లీనా బోర్గోహైన్ పారిస్ ఒలింపిక్స్‌లోనూ సత్తా చాటింది. బుధవారం జరిగిన మహిళల 75 కిలోల విభాగం బౌట్‌లో లౌవ్లీనా నార్వేకు చెందిన సున్నివా హెఫ్‌స్తాద్‌ను చిత్తుగా ఓడించింది. ఏకపక్షంగా సాగిన ఈ పోరులో ఫేవరెట్‌గా బరిలోకి దిగిన లౌవ్లీనా తొలి రౌండ్ నుంచి ప్రత్యర్థిపై విరుచుకుపడింది. ఆమె ధాటికి సున్నివా కోలుకోలేకపోయింది. దాంతో 5-0 పాయింట్లతో లౌవ్లీనాను అంపైర్లు విజేతగా ప్రకటించారు. దీంతో లౌవ్లీనా పతకానికి ఒక్క అడుగు దూరంలో నిలిచింది. క్వార్టర్‌ఫైనల్లో లీ కియాన్ (చైనా)తో తలపడనుంది. సెమీస్ చేరితే లౌవ్లీనాకు పతకం ఖాయం కానుంది. 54కిలోల విభాగం ప్రి క్వార్టర్స్‌లో ప్రీతి పవార్ ఓటమి పాలైంది. కొలంబియా ప్రత్యర్థి యేని మార్సిలా ఏరియస్ చేతిలో 2-3 పాయింట్ల తేడాతో ప్రీతి పరాజయం చవిచూసింది. పాన్ అమెరికా గేమ్స్ చాంపియన్, ప్రపంచ రజత పతక విజేత యేని బలమైన పంచ్‌లు విసిరింది. తొలి రౌండ్‌లో ప్రీతి 1-4 తేడాతో ఓటమి పాలైంది. కానీ ఆ తర్వాత మెరుగ్గా రాణించింది. ఆ తర్వాత కొలంబియా క్రీడాకారిణి పంచ్‌ల నుంచి తప్పించుకున్న ప్రీతి స్వల్ప తేడాతో బాక్సింగ్ మ్యాచ్‌ను చేజార్చుకుంది.

### ప్రి క్వార్టర్స్‌కు లక్ష్యసేన్, సింధు



బ్యాడ్మింటన్ ఆటగాళ్ల లక్ష్యసేన్, పివి సింధు ప్రి క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. బుధవారం జరిగిన గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్‌లో.. ప్రపంచ 3వ ర్యాంక్ ప్లేయర్ జొనాథన్ క్రిస్టీపై 21-18, 21-12తో విజయం సాధించాడు. తొలి గేమ్‌లో 2-8 తేడాతో వెనుకబడ్డా సేన్.. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకొన్నాడు. ప్రత్యర్థికి గట్టి పోటీ ఇచ్చి ఆ గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్ స్టార్టింగ్‌లో ఇద్దరి మధ్య నువ్వా-నేనా అన్నట్లుగా సాగింది. ఇండోనేషియాకు చెందిన జొనాథన్ ఆధిక్యం కోసం ప్రయత్నించినా.. సేన్ దూకుడుగా ఆడాడు. ప్రి క్వార్టర్స్‌లో భారత్‌కే చెందిన హెచ్.ఎస్. ప్రణయ్‌తో తలపడే అవకాశముంది. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు వరుసగా రెండో విజయాన్ని సొంతం చేసుకుంది. బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో సింధు 21-5, 21-10తో ఎస్టోనియాకు చెందిన కుబ్బాపై విజయం సాధించింది.



### ప్రి క్వార్టర్స్‌లో ఓడిన మనిక

టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి మనిక బత్రా ప్రి క్వార్టర్స్‌లో ఓటమిపాలైంది. బుధవారం జరిగిన ప్రి క్వార్టర్స్ పోటీలో మనిక 6-11, 9-11, 14-12, 7-11, 6-11తో జపాన్ క్రీడాకారిణి చేతిలో ఓటమిపాలైంది. అంతకుముందు ఫ్రాన్స్ క్రీడాకారిణి, 18వ సీడ్ ప్రిథికా పవడేపై 4-0తో జయకేతనం ఎగురవేసి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. ఇక సింగపూర్‌కు చెందిన జియాన్ జెంగ్‌ను శ్రీజ 4-2తో ఓడించి ప్రి క్వార్టర్స్‌కు చేరింది. హోరాహోరీగా సాగిన పోరులో శ్రీజ 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10తో ప్రత్యర్థిని మట్టికరిపించింది. స్థానిక క్రీడాకారిణి అయిన ఇక పురుషుల విభాగంలో సీనియర్ ఆటగాడు అచంత శరత్ కమల్ తొలి రౌండ్‌లోనే ఓటమి పాలయ్యాడు.



## టాప్-10లో జైస్వాల్‌కు చోటు

- రోహిత్, కోహ్లి కూడా..
- ఐసిసి టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

**దుబాయ్:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టెస్ట్ బ్యాటర్ల జాబితాలో యువ ఆటగాడు యశస్వి జైస్వాల్‌తోపాటు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి కూడా ఉన్నారు. ఐసిసి బుధవారం ప్రకటించిన జాబితాలో వీరు ముగ్గురూ టాప్-10లో చోటు దక్కించుకున్నారు. ఇక ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్ల మధ్య టెస్ట్ సిరీస్ ముగియడంతో తాజా టెస్ట్ ర్యాంకింగ్స్‌ను ఐసిసి విడుదల చేసింది. ఈ సిరీస్‌లో రాణించిన ఇంగ్లండ్ కెప్టెన్ జో రూట్ మరోసారి టాప్‌లో నిలిచాడు. ఈ క్రమంలో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్‌ను అధిగమించి మొదటి స్థానంలో ఉన్నాడు. ఇక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, పాకిస్తాన్ ఆటగాడు బాబర్ అజామ్ ఇటీవలికాలంలో ఒక్క టెస్ట్‌కూడా ఆడకుండానే టాప్-10లో చోటు దక్కించుకున్నారు. తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో జో రూట్ 872 రేటింగ్ పాయింట్లతో మొదటి స్థానంలో ఉండగా.. కేన్ విలియమ్సన్(859) రెండో స్థానంలో ఉన్నాడు. రోహిత్ శర్మ(751) 6వ ర్యాంక్, జైస్వాల్(740) 8వ ర్యాంక్, కోహ్లి(747) 10వ ర్యాంక్‌లో ఉన్నారు.. ఈ జాబితాలో యువ ఆటగాడు జైస్వాల్ ర్యాంకింగ్ కోహ్లి కంటే ముందు ఉండటం విశేషం.

**తాజా టాప్ 10 బ్యాటర్స్..**

1. జో రూట్ (ఇంగ్లాండ్-872పాయింట్లు)
2. కేన్ విలియమ్సన్ (న్యూజిలాండ్- 859పాయింట్లు)
3. బాబర్ అజం (పాకిస్తాన్ - 768పాయింట్లు)
4. డారిల్ మిచెల్ (న్యూజిలాండ్ - 768పాయింట్లు)
5. స్టీవ్ స్మిత్ (ఆస్ట్రేలియా - 757పాయింట్లు)
6. రోహిత్ శర్మ (ఇండియా - 751పాయింట్లు)
7. హ్యారీ బ్రూక్ (ఇంగ్లాండ్ - 749పాయింట్లు)
8. యశస్వి జైస్వాల్ (ఇండియా - 740పాయింట్లు)
9. దిముత్ కరుణరత్నే (శ్రీలంక - 739పాయింట్లు)
10. విరాట్ కోహ్లి (ఇండియా - 737పాయింట్లు)

# నవచిత్రం



తేజస్ కంచర్ల, కుష్బూ చౌదరి

## ఉరుకు.. పటేల

హీరో తేజస్ కంచర్ల చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికిఫైడ్' అనేది సినిమా ట్యాగ్‌లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. తాజాగా ఈ చిత్ర టీజర్‌ను హీరో అడివి శేష్ రిలీజ్ చేశారు.

హీరో తేజస్ కంచర్ల మాట్లాడుతూ, 'ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చారు. ఈనెల నుంచి పాటల్ని రిలీజ్ చేస్తాం. మా దర్శకుడు వివేక్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. కెమెరామెన్ సన్నీ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. కుష్బూ బాగా నటించారు' అని అన్నారు.

'మా నిర్మాతే మా చిత్రానికి ఒరిజినల్ పటేల. ఆ తరువాత హీరో తేజస్. మేం అంతా కలిసి మంచి చిత్రాన్ని తీశాం. నిర్మాత మాకేం కావాలో.. ఎంత కావాలో అంతా ఇచ్చారు' అని దర్శకుడు వివేక్ రెడ్డి అన్నారు.

హీరోయిన్ కుష్బూ చౌదరి మాట్లాడుతూ, 'టీజర్‌లో పూర్తి కథను చెప్పలేదు. సినిమా స్టోరీ చాలా బాగుంటుంది. మీకు వన్ పర్సెంటేజ్ మాత్రమే చూపించాం' అని తెలిపారు. 'ఇది మా మొదటి సినిమా. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ మీద మా అబ్బాయి తేజస్‌తో ఈ చిత్రాన్ని తీస్తున్నాం. వివేక్ మంచి కథను రాశారు. అందరూ ఆదరించండి' అని నిర్మాత బాల భాను అన్నారు. ఎడిటర్ శశాంక్ మాట్లాడుతూ, 'ఇంత మంచి సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్' అని చెప్పారు. 'బాల భాను తన తనయుడికి మంచి సినిమాను ఇవ్వబోతోన్నారు. ఇందులో మంచి పాటలున్నాయి. ప్రవీణ్ లక్కరాజు మంచి సంగీతాన్ని ఇచ్చారు' అని అన్నారు. ప్రవీణ్ లక్కరాజు మాట్లాడుతూ, 'యంగ్ టీంతో పని చేయడం ఆనందంగా ఉంది. ఈ సినిమా కోసం చాలా ట్రాక్స్ క్రియేట్ చేశాను. ఆర్‌ఆర్ బాగా వచ్చింది' అని అన్నారు.

## ఐదు జంటల సంఘర్షణ





ఎంఎస్‌వి సాగర్, శివాజీ

ఎంఎస్‌వి సాగర్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఆసక్తికరమైన చిత్రం 'కాలం రాసిన కథలు'. ఈ చిత్ర రిలీజ్ డేట్ పోస్టర్‌ని హీరో శివాజీ విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ, 'ఈ చిత్రం టైటిల్, కాన్సెప్ట్ చాలా బాగున్నాయి. ఈ చిత్రం కచ్చితంగా ఘన విజయం సాధిస్తుంది' అని అన్నారు.

"మచిలీపట్నం పెడన పరిసర ప్రాంతాల్లో ఈ చిత్ర సింహ భాగం చిత్రీకరణ జరిగింది. యూత్ ఫుల్ లవ్, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందిన మా చిత్రం ద్వారా చాలా మంది నూతన నటీనటులు పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. ముఖ్యంగా ఐదు జంటల మధ్య జరిగే అద్భుతమైన సంఘర్షణలతో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించే ట్విస్టులు ఈ సినిమాలో ఉన్నాయి. అంతే కాకుండా, సెకండ్ హాఫ్‌లో శివుడి మీద ఉండే సన్నివేశాలు ప్రేక్షకులను రక్తి కట్టిస్తాయి. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, సాంగ్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ చిత్రం ఈనెల 29న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది' అని దర్శక, నిర్మాత ఎంఎస్‌వి సాగర్ తెలిపారు.



## కాలేజీ కుర్రాడి ప్రయాణం

'మెరిసే మెరిసే' సినిమాతో దర్శకుడిగా సక్సెస్ అందుకున్న పవన్ కుమార్ కొత్తూరి 'యావరేజ్ స్టూడెంట్ నాని' అంటూ దర్శకుడిగా, హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. శ్రీ నీలకంఠ మహదేవ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై పవన్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు.

ఈ సినిమా ఈనెల 2న విడుదల కాబోతోంది. పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ కుమార్ కొత్తూరి మాట్లాడుతూ, 'కాలేజ్ కుర్రాడంటే జాలీగా ఉంటాడని అంతా అనుకుంటారు. కానీ అదే ఛాలెంజింగ్ ఫేజ్. పిల్లలు, తల్లిదండ్రుల పడే బాధ, ఆవేదనతోపాటు ఫాదర్ అండ్ సన్ రిలేషన్‌ను చూపించాను. కార్తీక్ మంచి ఆర్‌ఆర్ ఇచ్చాడు. సాజిష్ అద్భుతంగా చూపించారు. ఆడియెన్స్‌ను ఎంటర్టైన్ చేసేందుకు రాబోతున్నాం. అందరూ చూసి సక్సెస్ చేయండి' అని చెప్పారు.

## ఈ తరం నిజాయితీ ప్రేమకథ



కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మించారు. టాప్ ప్రొడక్షన్, డిస్ట్రిబ్యూషన్ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ ఈ చిత్రాన్ని ఈనెల 2నగ్రాండ్ గా విడుదల చేయనుంది. ఈ నేపథ్యంలో మూవీ యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

హీరో కృష్ణ వంశీ మాట్లాడుతూ, 'దిల్ రాజు చాలా సపోర్ట్ చేశారు. ఆయనకి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఇందులో నా పాత్ర పేరు సిద్ధు. తను రామచంద్రుడు లాంటి వాడే. చాలా ఇంట్రోవర్ట్. చాలా మంచి ఎమోషనల్ కోర్ ఉన్న సినిమా ఇది. ఆకాష్ చాలా హానెస్ట్‌గా తీశారు' అని అన్నారు. 'ఇది ఈ జనరేషన్ కథ. చాలా హానెస్ట్ లవ్ స్టోరీ. అందరికీ కనెక్ట్ అవుతుంది' అని దర్శక, నిర్మాతలు తెలిపారు.

## యూనిక్ పాయింట్..



అశ్విన్‌బాబు

గంగా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ మీద అప్సర్ దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా, దిగంగనా సూర్యవంశీ హీరోయిన్‌గా నటించిన చిత్రం 'శివం భజే'. ఈ చిత్రం నేడు (గురువారం) రిలీజ్ కానుంది.

సినిమా విడుదల సందర్భంగా హీరో అశ్విన్ బాబు మీడియాతో మాట్లాడుతూ, 'హిడింబ' తరువాత చాలా కథలు విన్నాను. ఏదో కొత్తగా ట్రై చేయాలని, యూనిక్ పాయింట్‌తో రావాలని అనుకున్నాను. ఆ టైంలోనే ఈ కథను విన్నాను. నాకు చాలా బాగా నచ్చింది. ఆడియెన్స్‌కి కూడా ఈ యూనిక్ పాయింట్ నచ్చుతుందని భావిస్తున్నాను. 'రాజు గారి గది, హిడింబలా' ఇందులోనూ కొత్త పాయింట్ ఉంటుంది. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో పాటు ఇందులో డివైన్ పాయింట్ కూడా ఉంది. ఈ చిత్రంలో పక్కింటి కుర్రాడిలా కనిపిస్తాను. ఎప్పుడేం జరుగుతుందో తెలియదు.. అంతా విధి.. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అనే టైపులో ఉండే పాత్ర. అలాంటి పాత్ర చుట్టూ రాసుకున్న కథ నాకు చాలా నచ్చింది. ముస్లిం వ్యక్తి అయినా కూడా అప్సర్ ఈ కథను రాసిన విధానం నాకు చాలా నచ్చింది. వికాస్ బడిస మ్యూజిక్, అప్సర్ రాసిన కథ, శివేంద్ర విజువల్స్ ఈ సినిమాకు ప్రధాన బలం. మా నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు' అని అన్నారు.

## భార్య కోసం..



రాజ్ తరుణ్ హీరోగా, ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'తిరగబడరసామీ'. మాల్వి మల్హోత్రా కథా నాయికగా నటించిన ఈ చిత్రాన్ని సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్ పై మల్కాపురం శివకుమార్ నిర్మించారు. ఈ చిత్రం ఈనెల 2న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సినిమా షో రీల్‌ని స్క్రీన్ చేశారు.

హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చింది. ఎంటర్‌టైన్మెంట్, ఎమోషన్స్ అన్నీ ఉన్న సినిమా ఇది. ఫ్యామిలీ అంతా కలిసి చూడదగ్గ మంచి ఎంటర్‌టైనర్. మా నిర్మాత శివకుమార్ ప్రాణం పెట్టి చేశారు' అని తెలిపారు. 'భార్యాభర్తల అనుబంధం గురించి సినిమాలో అద్భుతంగా చూపించాం. తన భార్యను కాపాడుకోవడానికి ఒక వ్యక్తి ఏవిధంగా పోరాటం చేశాడనే అంశాన్ని సినిమాలో చాలా అద్భుతంగా తెరకెక్కించాం' అని దర్శక, నిర్మాతలు అన్నారు.

## టికెట్ రేట్లు తగ్గించాం



అల్లు శిరీష్

అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బడ్డీ'. గాయత్రి భరద్వాజ్, ప్రిషా రాజేశ్ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, అధన జ్ఞానవేల్ రాజా నిర్మించగా, శామ్ ఆంటోన్ దర్శకత్వం వహించారు. నేహ జ్ఞానవేల్ రాజా కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన ఈ అడ్వెంచరస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈనెల 2న థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది.

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో అల్లు శిరీష్ మాట్లాడుతూ, 'ఈ సినిమా రిలీజ్ ముందు వేసిన షోస్‌కు పిల్లలు, పెద్దలు ఇలా..అందరి దగ్గర నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. మాస్ ఆడియెన్స్ కూడా మూవీని బాగా ఎంజాయ్ చేశారు. నేను ఇది ఎక్స్‌పెక్ట్ చేయలేదు. నేను కూడా వారితో కలిసే సినిమా చూశాను. టికెట్ రేట్స్ ఎక్కువ ఉండటం వల్ల చాలా మంది సెకండ్ వీక్ థియేటర్స్‌కు వెళ్తున్నారు. అందుకే ఈ సినిమాకు సింగిల్ స్క్రీన్ 99, మల్టీప్లెక్స్ 125 రూపాయల టికెట్ రేట్స్ పెట్టాం. దాదాపు 200 మంది ఎగ్జిబిటర్స్‌తో మాట్లాడి టికెట్ రేట్లు తగ్గించాం. అందుకు నిర్మాత జ్ఞానవేల్ రాజాకి థ్యాంక్స్' అని చెప్పారు.

## జై ఇండియా





బొమ్మకు మురళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఇండియా ఫైల్స్'. ఈ సినిమా నుండి 'జై ఇండియా..' సాంగ్‌ను చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది.

ఈ సినిమాలో రాజకీయ నేత అద్దంకి దయాకర్, సితార, ఇంద్రజ, సుమన్, శుభలేఖ సుధాకర్, హిమజ, రవి ప్రకాష్, జీవన్ కుమార్ వంటి నటీనటులు నటిస్తుండగా బొమ్మకు క్రియేషన్స్ బ్యానర్ పై ఈ సినిమాను బొమ్మకు మురళి స్వయంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్ర కార్యనిర్వాక నిర్మాత కనక దుర్గ నాగులపల్లి మాట్లాడుతూ, 'ఈ సాంగ్ వింటుంటే గూస్‌బమ్స్ వస్తున్నాయి. ఈ సినిమా కథ గద్దర్ 70 ఏళ్ల రీసెర్చ్. అందరూ నివ్వెర పోయేలా దయాకర్ నటించారు. మౌనశ్రీ మల్లిక్ చాలా గొప్ప సాహిత్యం అందించారు. కీరవాణి అందించిన సంగీతం ఈ సినిమాకు ప్రాణం. బొమ్మకు మురళి సమాజ మార్పు కోసం కన్న కల ఈ సినిమా' అని అన్నారు. 'మన దేశ సనాతన, ఇతిహాస ధర్మాలలో ఉన్న ప్రతి ఒక్క అంశాన్ని ఎటువంటి మార్పులు చేయకుండా ఈ సినిమాలో తీశారు' అని హీరో అద్దంకి దయాకర్ చెప్పారు.

దర్శక, నిర్మాత బొమ్మకు మురళి మాట్లాడుతూ, 'గద్దర్ ఇచ్చిన కథ ఇది. ఈ సినిమాలో మనిషి మనుగడ గురించి చెప్పా, మనిషి పుట్టుక నుండి ఇప్పటి వరకు మన జీవన విధానంలో జరిగిన మార్పులు, సనాతన ధర్మం మన మధ్య ఎలా నడుస్తుంది, మన జీవితాన్ని ఎలా నడిపిస్తుంది అనేది కథగా చెప్పా. కల్చరల్ డిఎన్‌ఏ అనే కాన్సెప్ట్‌తో, చట్టాలు మనల్ని కంట్రోల్‌లో పెట్టేలా ఎలా వచ్చాయి అని ఈ సినిమా కథ' అని తెలిపారు.

## కమలానగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

మార్నింగ్ వాక్‌లో భాగంగా హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని కమలానగర్‌లో బుధవారం కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల విధి నిర్వహణను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల విధుల నిర్వహణ పట్ల తరచూ కాలనీవాసులు ఫిర్యాదు చేస్తున్నారని చెప్పారు. కావున పారిశుద్ధ కార్మికులు విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శానిటేషన్ జవాన్ యాదయ్యకి సూచించారు. ఈ పర్యటనలో బీజేపీ సీనియర్ నాయకులు పాండల శ్రీను, కాలనీ ప్రధాన కార్యదర్శి సుబ్బా రావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణలో తెలుగు దేశం పార్టీ పునర్వైభవం కోసం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి తిరిగి వచ్చిన పొలిట్ బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిసిన సికింద్రాబాద్ పార్లమెంట్ టీడీపీ నాయకులు, ప్రధాన కార్యదర్శి నల్లెల కిషోర్. బోనాల సందర్భంగా ఎం.అరవింద్ కుమార్ గౌడ్‌ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో పీ.వంశీకృష్ణ, జీహెచ్. ప్రదీప్ గౌడ్, మేడిపల్లి శ్యామ్ సుందర్, ఎం. నర్సింహులు, భాను ప్రకాష్ తదితరులు.

నవతెలంగాణ-సిటీబ్యూరో



### రాచకొండ కమిషనరేట్‌లో

## పనిచేస్తున్న పలువురి పదవీ విరమణ

- ఘనంగా సత్కరించిన సీపీ సుధీర్‌బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాలల్లో పనిచేస్తున్న పలువురు పదవీ విరమణ పొందారు. బుధవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవీవిరమణ చేసినవారిని సీపీ సుధీర్‌బాబు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పదవీ విరమణ పొందిన వారిలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ పీ.ప్రదీప్ కుమార్, షీటీమ్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ జీ శ్రీనివాసులు, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ కె.వెంకట రావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ పీ.ఇందిర, చీఫ్ అకౌంట్స్ అధికారి సుగుణ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలతో యువత జీవితం అల్లకల్లోలం



ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, డాక్టర్ నాగేశ్వరీ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈనాటి కొంత మంది యువత పార్టీల వల్ల జీవితాలను అల్లకల్లోలం చేసుకుంటున్నారని ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు డా.హిప్నో పద్మా కమలాకర్, శ్వేత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వరీ రావు అన్నారు. వనస్థలిపురంలో జరిగిన లైంగికదాడి ఘటనపై డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ హాల్‌లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడుతూ యువత చాలా శక్తివంతులన్నారు. పార్టీలంటే రేపు మరింత సంతోషంగా జీవించేలా ఉండాలన్నారు. అయితే తెల్లవారుజామున 3,4 గంటల వరకు పార్టీలు చేసుకోవడం యువత గొప్ప అనుకుంటున్నారన్నారు. విజయాలకు పబ్, ఫామ్ హౌస్, హెూటల్‌లలో పార్టీ ఇస్తేనే గొప్ప అనుకునే స్థాయికి కొంత మంది యువత ఆలోచనలు ఉంటున్నాయన్నారు. తల్లి దండ్రులు వద్దు అంటే అరిచి గొడవ చేసి, మీ డబ్బులు ఇస్తున్నారా అని కొందరు ఎదురు తిరుగుతు న్నారన్నారు. దాని వల్ల మానసికంగా, శారీరకంగా ఎన్నో సమస్యల్ని భరించాల్సి ఉంటుందని చెప్పారు. జీవితం ఒక్కటే దానిని ఆనందంగా మార్చుకోవాలంటే అది మీ చేతల్లోనే ఉందని యువతకు సూచించారు. మంచి, చెడు బాగా తెలిసినప్పుడు ఎలా ఉండాలో మీరే ఆలోచించుకోవాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో తాగిన మత్తులో కూతురుపై తండ్రి లైంగికదాడికి పాల్పడిన కేసులు వింటున్నామని చెప్పారు. మద్యం మత్తులో మగాడు మృగంగా మారిపోతాడని.. ఆ సమయంలో వావి వరుసలు తెలియవన్నారు. యువతులు మద్యం తాగిన మగవాళ్ల మనసు ఎలా ఉంటుందో తెలుసుకోవాలని చెప్పారు. అందుకే మీ జీవితం మీ చేతుల్లోనే ఉందని.. దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా మీ మీదే ఉందని చెప్పారు. మన సంస్కృతిని తెలుసుకొని, అందులో విలువైన అంశాలను వెలికి తీసి జీవితాన్ని ఆనందమయం చేసుకోవాలని తెలిపారు. నేటి యువత తల్లి దండ్రులతో కేవలం 4.8 శాతం కాలాన్ని మాత్రమే గడుపుతున్నారని అన్నారు. మితిమీరిన వ్యామోహం (ఇన్ ఫాట్యుయేషన్), డెసిషన్ స్ట్రెస్, ఛాయిస్ లెక్కువ ఉండటంతో నెగెటివిజానికి ప్రభావితం అవుతున్నారని చెప్పారు. నేటి యువతరం ఎంత మంచి పనైనా చేయగలదు, ఎంత వినాశనాన్నినైనా తీసుకురాగలరన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాజా, జి.కృష్ణ వేణి, టి.శోభారాణి పాల్గొన్నారు.

## 'ఓజోన్ ఆస్పత్రిలో అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలు'



నవతెలంగాణ- సిటీబ్యూరో

మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఓజోన్ ఆస్పత్రిలో అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నామని సిఓఓ శ్రీనివాసరావు , మేనేజింగ్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ గుండె, మెదడు సంబంధిత వ్యాధులకు గురైన అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక వైద్య చికిత్స బృందం అందుబాటులో ఉందని తెలిపారు. ప్రస్తుతం వైద్యం అత్యంత ఖరీదైందని, సామాన్యులు వైద్యం చేయించుకోవాలంటే ఆస్తులు అమ్మిన కూడా సరిపోను పరిస్థితులు సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఇక మారుమూల ప్రాంతాల్లో జీవించే ప్రజలకు అత్యంత ఖరీదైన వైద్యం పొందే సదుపాయం లేనట్టే, సాధారణంగా చిన్నాచితక పనులు చేసుకునే అనారోగ్య సమస్యలకు గురైన సందర్భంలో ఆ నిరుపేదలకు వైద్యం కలగానే మారిపోయిందని అన్నారు. వైద్యం చేయించుకునే స్తోమత లేక ఎన్నో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజల నుండి పట్టణాల వరకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో ఓజోన్ ఆస్పత్రి అంతర్జాతీయ స్థాయిలో వైద్య సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అత్యంత ప్రాణాంతకమైనటువంటి గుండె, లివర్ ఫంక్షన్ తదితర ప్రాణాంతకమైనటువంటి జబ్బులకు సామాన్యులకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలనే సంకల్పంతో మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. కార్డియాక్, న్యూరో డిపార్ట్మెంట్లో పేరు ప్రఖ్యాతలు గాంచిన వైద్య బృందంచే గుండె, మెదడు సంబంధిత వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన డాక్టర్లు సంజీవరావు, డాక్టర్ వైపి రాజు, డాక్టర్ శిరీష్ రెడ్డిలు ఎన్నో వేలకు పైగా ఆపరేషన్లు చేసి సక్సెస్ అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ వైవి రాజశేఖర్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ కృష్ణమాచారి, జనరల్ ఫిజీషియన్ మాతృ ఫిజీషియన్ సాయి శ్రీనివాస్, న్యూరో ఫిజీషియన్ రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు మహిళలు అదృశ్యం



నవతెలంగాణ - నాగోల్

ఇద్దరు మహిళలు అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మమతా నగర్ కాలనీ సాయి శ్రేష్ఠ ఎన్క్లేవ్‌లో నివాసముంటున్న పాము సాంబలక్ష్మి..మంగళవారం ఉదయం పది గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటికి వెళ్లింది. ఎంతకీ ఇంటికి తిరిగి రాకపోవడంతో పరిసర ప్రాంతాలలో ఆమె ఆచూకి కోసం వెతికారు. కానీ ఆమె ఆచూకి లభించలేదు. ఆమెకు ఏడు సంవత్సరాల నుండి మానసిక స్థితి భాగలేదు. వెంటనే ఆమె భర్త ఎన్నం రామ్మూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



అదేవిధంగా సాయి నగర్ కాలనీలో రోడ్ నెంబర్ 3లో నివాస ముంటున్న తండాలపల్లి లక్ష్మమ్మ..మంగళవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న చెత్తను వేయడానికి బయటకు వెళ్లింది. ఎంతకీ తిరిగిరాలేదు. ఆమె సెల్ ఫోన్‌కు కాల్ చేస్తే స్విచ్‌ఆఫ్‌లో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మమ్మ ఖైరతాబాద్‌లోని దక్కన్ గ్రామీణ బ్యాంకులో అటెండర్‌గా పని చేస్తు ంది. స్వగ్రామమైన నల్లగొండ జిల్లా మరి గూడెం మండలం పల్లి గ్రామంలో తన వ్యవసాయ విషయంలో చిన్న గొడవ జరిగిందని ఆమె భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు కేసులను నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు నాగోల్ ఎస్హెచ్ఓ సుధీర్ కృష్ణ తెలిపారు.

## కీర్తన అనాథ ఆశ్రమంలో విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ - హస్తినాపురం

కీర్తన అనాథ ఆశ్రమంలో నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హస్తినాపురం సెంట్రల్ కాలనీలోని సాగర్ రోడ్డు లో ఉన్న నాగార్జున మాంటిస్సోరి, ఐఐటీ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు.. విఠల్ రెడ్డి జన్మదినం సంద ర్భంగా బుధవారం కీర్తన అనాథ ఆశ్రమానికి ఆరు క్వింటాళ్ల బియ్యం, రెండు క్వింటాళ్ల పప్పు లను అందజేశారు. విద్యార్థుల నుంచి సేకరి ంచిన వస్తువులతో పాటు యాజమాన్యం కొంత డబ్బును ఆశ్రమానికి అందజేశారు. తర్వాత పాఠశాలలో అన్నదానం చేశారు. అనంతరం నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని కోరారు. బాలికలకు సమాజంపై అవగాహన కల్పించి, ఉన్నత విలువలు కలిగిన పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. తమ విద్యాసంస్థలో పిల్లల వ్యక్తిత్వ వికాసానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్ పర్సన్ జి. రజనీ విఠల్ రెడ్డి, సి.ఎ.ఓ.ఎ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కె.విజయ్ కుమార్ రావు, ఇంచార్జి సవిత, పుష్పలత, అరుణ, దివ్య, ప్రియాంక, ఉషశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నార్త్ ఎక్స్ టెన్షన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా



కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని నార్త్ ఎక్స్ టెన్షన్ కాలనీ సమస్యలను పరిష్కరిస్తా అని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. ఈ మేరకు నార్త్ ఎక్స్ టెన్షన్ కాలనీ నూతన కార్యవర్గం బుధవారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెను శాలువాతో ఘనంగా సత్కరించారు. తర్వాత కాలనీలో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన కాలనీ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్పొరేటర్‌ను కలసిన వారిలో నూతన అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ పర్వత్ కుమార్ యాదవ్, కోశాధికారి కొండల్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, భరత్ రెడ్డి, తులసి రామ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలు అరికట్టవచ్చు

- మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మున్ని

నవతెలంగాణ-హయత్ నగర్

రోడ్లపైన ప్రయాణం చేసేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటిస్తే.. ప్రమాదాలను అరికట్టవచ్చు అని ఇబ్రహీంపట్నం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ మున్ని అన్నారు. బుధవారం హయత్నగర్ 1 డిపోలో జరిగిన ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు సభకు ఆమె హాజరై మాట్లాడారు. ఎలాంటి ప్రమాదాలు చేయని డ్రైవర్‌లను అభినందిస్తూ.. వారితో భద్రత సూక్తులు ప్రమాణం చేయించారు. డిప్యూటీ రీజినల్ మేనేజర్ సుచరిత మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి గాను హయత్‌నగర్ 1 డిపో జీరో ప్యాటల్ ఆక్సిడెంట్ డిపోగా ఉన్నందుకు డ్రైవర్‌లను అభినందించారు. ఆర్టీసీ డ్రైవర్ నిబద్ధతతో, జాగ్రత్తగా బస్సులు నడిపి, ప్రయాణికులను వారి వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేర్చుటలో ముందు ఉన్నారని కొనియాడారు. అందుకే మా సంస్థ ఎన్నో రికార్డులు సాధించిందని గుర్తుచేశారు. ప్రతి ఒక్క ఉద్యోగి మద్యపానం సేవించకుండా, సెల్ ఫోన్ వాడకుండా డ్రైవింగ్ చేయాలని కోరారు. అనంతరం సంస్థలో ఎండీ ప్రవేశపెట్టిన లక్షే లక్ష్యం సాధనలో ఉద్యోగులకు మానసిక ఉల్లాసం కోసం నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో



మేనేజర్ విజయ్, సహాయ మేనేజర్ విజయకుమారి, మైస నరేష్, జంగయ్య ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి



- బీఆర్ఎస్ మీర్‌పేట్ అధ్యక్షుడు కామేష్

నవతెలంగాణ - మీర్ పేట్

అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేసి, యావత్తు మహిళలకు క్షమాపణ చెప్పాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మీర్‌పేట్‌లో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని మహిళ అని చూడకుండా నిండు సభలో అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని, వ్యక్తిగత విమర్శలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు అన్న కనీస గౌరవం ఇవ్వకుండా అవమానకరమైన వ్యాఖ్యలు చేయడం, రేవంత్ రెడ్డి మహిళలపై ఉన్న అహంకారాన్ని ప్రదర్శించారని పేర్కొన్నారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, కార్పొరేటర్లు ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు నాగరాజు, నాయకులు దీప్ లాల్ చౌహన్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, వీరురెడ్డి, సిద్దాల బీరప్ప, విజయ లక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మీర్‌పేట్



అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్తు మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్ పూర్ సునీత బాల్ రాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలో మాజీ మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. గౌరవం లేకుండా, మహిళా అని చూడకుండా ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిని నిండు సభలో అవమానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## స్వయం ఉపాధితో యువత రాణించాలి

### కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, సీఐ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ - చంపాపేట్

ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని రాణించాలని కార్పొరేటర్ శ్వేతా మధుకర్ రెడ్డి, సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ ఆవరణలో ఆర్టీసీ కాలనీ సామ నరసింహా రెడ్డి గార్డెన్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన చాయి సుట్ట బార్‌ను బుధవారం మహేందర్ రెడ్డి, అనిల్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసి నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన వెరైటీలను అందించి ప్రజల మన్ననలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులతో ఉప్పల శ్రీనివాస్ గుప్త




నవతెలంగాణ- నాగోల్

రాజకీయంగా వెనుకబడిన ఆర్యవైశ్య జాతిని మేల్కొలిపి, వివిధ రాష్ట్రాల్లో నామినేటెడ్ పదవులు దక్కించుకొనేలా ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) తీర్మానించింది. ఆలిండియా అధ్యక్షుడు అశోక్ అగర్వాల్ అధ్యక్షతన న్యూఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజేతలుగా నిలిచిన పలువురు వైశ్యనాయకులను ఘనంగా సన్మానించారు. దాదాపు 37మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులుగా వివిధ పార్టీల నుంచి ప్రాతినిథ్యం వహిస్తుండగా, స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి గెలుపొందిన వారిని సైతం ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. రాజకీయాలకతీతంగా వైశ్యజాతి ప్రజా ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన వైశ్యజాతి బిడ్డల చదువులకు, వారి అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. అంతేకాకుండా ఆర్యవైశ్యులకు రాజకీయంగా ప్రాధాన్యత దక్కేలా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైన వారు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ నాయకులు సురేందర్ గుప్తా, రాజీవ్ మిట్టల్, కక్కిరాల రమేష్, సదరన్ ట్రావెల్స్ ఎండీ కృష్ణ మోహన్, 28 రాష్ట్రాల ఐవీఎఫ్ అధ్యక్షులు, ఐవీఎఫ్ ఫౌండర్ మెంబర్స్, వివిధ రాష్ట్రాల నుంచి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కార్పొరేటర్



నవతెలంగాణ-హయత్‌నగర్

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ బిగ్ బజార్ రోడ్డు సాయిబాబా ఆలయ సమీపంలోని శ్రీ చైతన్య స్కూల్ నిర్వహించిన గ్రీన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం స్కూల్ యాజమాన్యం, విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరీ బాధ్యత అని అన్నారు. వర్షాకాలంలో ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యత వహించి మొక్కలు నాటి, వాటిని సంరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. విద్యార్థులు మంచి లక్ష్యంతో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని సూచించారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అనుపమ, ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులుపాతూరి శ్రీధర్‌గౌడ్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com


## బోడుప్పల్ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన మేయర్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బృందం బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిసి వినతి పత్రం అందచేశారు. బోడుప్పల్‌లో కొంత కాలంగా ఉన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయామని మేయర్ తెలిపారు. త్వరలోనే సాధ్యసాధ్యాలను పరిశిలించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు మేయర్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్లు కిరణ్ కుమార్ రెడ్డి, పద్మారెడ్డి, నరసింహ్మా పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసులకు సన్మానం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన పి.ప్రదీప్ కుమార్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జి.శ్రీనివాసులు సబ్ ఇన్‌స్పెక్టర్ షీటీం, కె.వెంకటరావు అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌లను సీపీ సుధీర్ బాబు బుధవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. ఇన్ని రోజులు పోలీసుశాఖలో క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, సుగుణ, చీఫ్ అకౌంట్స్ అధికారి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



- మేయర్ అజయ్ యాదవ్
- సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని 24వ డివిజన్‌లో రూ.40 లక్షల నిధులతో జ్యోతి నగర్ నుంచి చిలుకా నగర్ వెళ్లే మార్గంలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ మేయర్ కొత్త శ్రవంతి కిషోర్ గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుర్రాల రమాదేవి వెంకటేష్ యాదవ్, డీఈ చిరంజీవి, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా ఎర్ర పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన



- పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్‌లో అంగరంగ వైభవంగా ఎర్ర పోచమ్మ అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్‌గా గెలిచినందుకే పక్షపాత ధోరణి : కౌన్సిలర్

నవతెలంగాణ-ఘట్కేసర్

కౌన్సిలర్‌గా ఇండింపెండెంట్‌గా గెలిచినందుకు పక్షపాత ధోరణి చూపడం సరికాదని 12వ వార్డు కౌన్సిలర్ పద్మారావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో నిధుల కేటాయింపుతో పాటు అజెండా తయారీలో చైర్ పర్సన్, కమిషనర్‌లు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. తన వార్డుకు నిధుల కేటాయింపులో తీవ్ర వివక్షత చూపుతుండడంతో బుధవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించి నిరసన తెలిపారు. 12వ వార్డులో డ్రయినేజీ అవుట్ లెట్ సమ్యసపై ఏండ్ల నుంచి కౌన్సిల్ సమావేశం పెట్టినా నిధులు కేటాయించడం లేదని వాపోయారు. మాధవ రెడ్డి బ్రిడ్జి నుంచి లక్కి వైన్స్ వరకు హెచ్‌ఎండీఏ వెంచర్లలో రోడ్డుకు ప్రత్యేక నిధులు తేవడానికి మున్సిపాలిటీ తీర్మానం చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాని పేర్కొన్నారు. తాను ఇండిపెండెంట్ కౌన్సిలర్ అయినందునే నిధుల కేటాయింపులో చైర్ పర్సన్ వివక్షత చూపుతూ వస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా దళిత వాడపై వివక్షత ను వీడి వార్డులో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. లేదంటే ఆందోళనకు సిద్ధమని హెచ్చరించారు.

## వృద్ధులు, వికలాంగుల గోడు పట్టించుకోండి



నవతెలంగాణ-అల్వాల్

ఆసరా పెన్షన్ కోసం అల్వాల్ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌కు వస్తే గత మూడు రోజులుగా సర్వర్లు పనిచేయడం లేదని బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ సురేష్ ఆరోపించారు. బుధవారం అల్వాల్ పట్టణంలోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ కార్యాలయం ఎదుట వృద్ధులు, వికలాంగులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆసరా పెన్షన్ లబ్ధిదారులు పెన్షన్ కోసం సెంట్రల్ బ్యాక్ ఆఫ్ ఇండియా అల్వాల్ బ్రాంచ్‌కు వస్తే మూడు రోజులుగా సర్వర్ డౌన్ అయ్యిందని చెబుతున్నారని తెలిపారు. దీంతో వారు బ్యాంకు చుట్టు మూడు రోజులుగా తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ కోసం బస్తీలు, గల్లీల నుంచి రూ. 100 ఆటో చార్జీలు పెట్టుకొని వస్తున్నామని పేర్కొన్నారు. తీరా ఇక్కడకు వచ్చాక బ్యాంక్ అధికారులు సర్వర్ పని పనిచేయడం లేదని చెప్పుతున్నారని తెలిపారు. బ్యాంకు అధికారులు ఇప్పటికైనా వెంటనే సర్వర్‌లను బాగు చేయించి పెన్షన్ ఇవ్వాలని కోరుతున్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పోచమ్మ గుడి వద్ద రోడ్డు ఆక్రమించి అక్రమంగా ఏర్పాటు చేసిన షెడ్లను అధికారులు భారీ బందోబస్తు నడుమ కూల్చివేశారు. బుధవారం ఏసీపీ గిరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు కుల్చివేతలు చేపట్టారు. షెడ్లను ఏర్పాటు చేసిన వారు కూల్చివేతలను అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

## మృతుల కుటుంబాలకు శ్రీదేవి పరామర్శ



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీకి చెందిన జింకల మల్లేష్ సతీమణి జింకల శారద, వెంకటరెడ్డి నగర్‌కు చెందిన ఒదల శంకరయ్య మృతి చెందారు. విషయం తెలుసుకున్న చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మృతులకు నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# 'సంక్షేమ హాస్టల్స్' సమస్యలు పరిష్కరించండి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ
- ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ అధికారులకు వినతి





నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ, కళాశాల, గురుకుల హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం కలెక్టరేట్‌లోని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కేశ రాం, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసు సూపరింటెండెంట్ రవీందర్, ఎస్టీ వెల్ఫేర్ ఆఫీసు ఏవో పద్మజను కలిసి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.కార్తీక్, రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. అద్దె భవనాల్లో హాస్టల్స్ బిల్డింగ్స్ నడుపుతూ కనీస మౌలిక సదుపాయాలు కూడా లేని దుస్థితి కనిపిస్తుందన్నారు. కళాశాలల్లో హాస్టల్స్ విద్యార్థులకు కాస్మోటిక్, దుప్పట్లు, గిన్నెలు, గిలాసలు, కంప్యూటర్స్, ఆట వస్తువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒక్క వార్డెన్‌కి రెండు నుంచి మూడు హాస్టల్స్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారనీ, ఖాళీగా ఉన్న వార్డెన్, వర్కర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. 2023 మెస్ మెనూ కాకుండా 2024 మెస్ మెనూ విడుదల చేయాలని కోరారు. ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. పేద, బడుగు, బలహీన విద్యార్థులు ఉండే సంక్షేమ హాస్టళ్లలో మెస్, కాస్మోటిగ్ చార్జీలు పెంచకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రభుత్వ అధికారుల జీతాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు ఇప్పటి వరకు దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. వర్షాకాలంలో కావడంతో వెంటనే విద్యార్థులకు దోమలు కుట్టకుండా దోమతెర లాంటివి ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్, చార్జీలను వెంటనే విడుదల చేయాలనీ, గతంలో పెరిగిన మెస్ చార్జీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు, యూనిఫామ్స్, స్పోర్ట్స్ యూనిఫామ్స్, నోట్ పుస్తకాలు ఇవ్వలేదనీ, వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హాస్టళ్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే గురుకుల హాస్టల్స్ విద్యార్థులకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. అద్దె భవనాల్లో ఉన్న గురుకుల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలనీ, జిల్లాలో ఉన్న గురుకుల హాస్టల్స్‌ను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షణ చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ విద్యార్థులకు మరుగుదొడ్ల నుంచి మొదలు భోజనం వరకు అన్ని సమస్యలే ఉన్నాయని తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేస్తూ అనుగుణంగా నాణ్యమైన భోజనం పెట్టే విధంగా తీర్మానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. వినతిపత్రాలు అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, నాయకులు సుబ్బు, ఉన్నారు.

## ఇండ్ల స్థలాల పోరాటానికి సిద్ధం కావాలి



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

ఎన్.బాల మల్లేష్

నవతెలంగాణ-మల్కాజిగిరి,నేరేడ్‌మెట్

ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించేలా సీపీఐ శ్రేణులు భూ పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్ అన్నారు. బుధవారం సీపీఐ నాయకులు కాసర్ల నాగరాజు అధ్యక్షతన మల్కాజిగిరి మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని వినాయక్ నగర్ పార్టీ ఆఫీసులో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్.బాలమల్లేష్ మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సొంత ఇండ్లు లేని పేదలు వేలాది మంది ఉన్నారని తెలిపారు. కిరాయిలు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటాలు నిర్వహించేందుకు సీపీఐ శ్రేణులు, పేద ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇంటికి జీరో కరెంటు బిల్లు, రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తున్నదని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. మహిళలకు నెలకు రూ.2500, పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం చేస్తామని మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి డీజీ సాయిల్ గౌడ్ మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని, పేదలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

అనంతరం సీపీఐ మండల కార్యదర్శిగా టి. యాదయ్య గౌడ్, మండల సహాయ కార్యదర్శులుగా కె.అశోక్ కుమార్, కాసర్ల నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మరో 21 మందిని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశరథ్, రొయ్యల కృష్ణమూర్తి, మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు కే.అశోక్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల నరసింహులు, ఎస్.వెంకట్ రెడ్డి, ఆల్వాల్ మండల కార్యదర్శి కె. సహదేవ్, నాయకులు పి. చంద్రయ్య, మహిళా సమైక్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.లక్ష్మి, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు రొయ్యల గిరిజ, కౌన్సిల్ సభ్యులు జె. రాములు, బి.యాదగిరి, ఎ.నిరంజన్ గౌడ్, ఆర్.వెంకటేష్ ఎం.లింగం ఎండీ.యూసుఫ్ ఎస్ కే.అజిత్, జే.వెంకటరమణ జి.రాములు, కే.ప్రభాకర్, వి.భూమయ్య, సిహెచ్. ఆనందరావు, పాల్గొన్నారు.

## స్వచ్ఛ తూంకుంటనే ధ్యేయం : కమిషనర్

- వన మహోత్సవం పై ప్రత్యేక సమావేశం



నవతెలంగాణ-హైదరాబాద్‌డెస్క్

తూంకుంటను స్వచ్ఛగా చేయడమే తమ ధ్యేయమని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ అన్నారు. బుధవారం తూంకుంట పురపాలక సంఘ కార్యాలయంలో వన మహోత్సవంపై కమిషనర్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కలు నాటేందుకు ప్రణాళికలు, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు ,శానిటేషన్ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## బోనాల పండుగపై అధికారులతో సమీక్ష



నవతెలంగాణ-ఉప్పల్

బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ వివిధ శాఖల జీహెచ్ఎంసీ అధికారులతో కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బోనాల పండుగకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారు రోడ్ల పైన గుంతలు లేకుండా బీటీ పేచులు వేయాలన్నారు. శానిటేషన్ విభాగం వారు అన్ని ఆలయాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వాలని, బ్లీచింగ్ ఫౌడర్‌ను చల్లి గుడి పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంటమాలజీ విభాగం వారు ఆలయ పరిసర ప్రాంతాల్లో స్ప్రేయింగ్ చేయాలని ఆదేశించారు.

వాటర్ వర్క్స్ విభాగం అధికారులు ప్రజలకు మంచినీటి లోటు లేకుండా సమయానుసారం నీటి సరఫరా చేయాలన్నా రు. ఆలయాలకు వెళ్లేదారిలో లీకేజీలు లేకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. హార్టికల్చర్ డిపార్టుమెంట్ సిబ్బం ది ఆలయాలకు వెళ్లే దారిలో చెట్ల కొమ్మలను గుర్తించి పండగలోపు తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమం లో వాటర్ వర్క్స్‌డీజీఎం రజనీకాంత్ రెడ్డి, ఏఈ రవీందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్, శానిటేషన్ విభాగం డీఈ చందన, శానిటేషన్ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి,ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి, సిబ్బంది అజయ్, శేఖర్, బాలు, కేదార్ తదితరులున్నారు.

## సెయింట్ జోసెఫ్ బేథాని నవజీవన్ స్కూల్‌కు ఇంటర్నేషనల్ అవార్డు : అందజేసిన కార్పొరేటర్



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని సెయింట్ జోసెఫ్ బేథాని నవజీవన్ విద్యాలయం గోల్డెన్ స్కూల్ అవార్డు, బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు, బెస్ట్ టాలెంటెడ్ సైన్స్ ఎక్సలెన్సీ అవార్డు సొంతం చేసుకున్నది. బుధవారం నవజీవన్ పాఠశాలలో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ వేడుకకు చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులకు అవార్డ్సను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఇంటర్నేషనల్ స్థాయిలో ఐదు అవార్డ్స్ సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవార్డులు మరెన్నో సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు.

## 'దర్బారు బార్'లో దుర్మార్గపు పనులు

- తనిఖీల్లో బయటపడిన కుళ్లిన ఆహార పదార్థాలు
- గడువు దాటిన వస్తువులను నిల్వ ఉంచిన వైనం
- నోటీసులు ఇస్తామన్న ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్





నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 'దర్బారు బార్ అండ్ రెస్టారెంట్' దుర్మార్గపు చర్యలు బుధవారం అధికారుల తనిఖీలలో బట్టబయలయ్యాయి. జాతీయ వినియోగదారుల ఫోరం ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు రెస్టారెంట్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో కుళ్లిన ఆహార పదార్థాలను నిల్వ చేసినట్టు అధికారులు గుర్తించారు. గడువు దాటిన వస్తువులను కూడా నిల్వ చేసి కస్టమర్లకు సరఫరా అందిస్తున్నారని తెలిపారు. అనంతరం రెస్టారెంట్‌లో అనుమానాస్పద ఆహార పదార్థాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపుతున్నామని అధికారులు తెలిపారు.

### నోటీసులు జారీ చేస్తాం

- పాల ధర్మేంద్ర, జిల్లా ఇన్‌చార్జి, ఫుడ్ సేఫ్టీ అధికారి

వినియోగదారుల ఫోరం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని 'దర్బారు బార్ అండ్ రెస్టారెంట్'లో బుధవారం తనిఖీ లు నిర్వహించాం. అందులో కొన్ని కుళ్లిన ఆహార పదార్థాలను నిల్వ చేశారు. కొన్ని గడువు ముగిసిన వస్తువులు కూడా నిల్వ చేశారు. నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించాం. ల్యాబ్ రిపోర్ట్ వచ్చిన అనంతరం ఖచ్చితమైన చర్యలు ఉంటాయి. ఆహార పదార్థాల నిల్వ, అపరిశుభ్ర పరిసరాలపై నోటీసులు జారీ చేస్తాం. అని తెలిపారు.

## యువత వ్యాపారంలో ముందుండాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

యువత వ్యాపార రంగంలో ముందుండి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మండలంలోని చౌదరిగూడ గ్రామపంచాయతీ జోడిమెట్లలో బుధవారం అథెంటిక్ బెంజిన్ వేఫిల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఘట్కేసర్ సహకార బ్యాంక్ చైర్మెన్ సింగిరెడ్డి రాంరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్రి రాజేష్‌లను నిర్వాహకులు గోపు బాలరాజు యాదవ్, గోపు శివ యాదవ్‌లు శాలువా కప్పి, పూల బొకే అందజేసి సన్మానించారు. రి

ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మెన్ అనంతరెడ్డి, డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, నాయకులు పల్లె బాబురావు, బండ్లగూడ నాగేష్, అనిల్ గౌడ్, నర్సింగరావు, గోపు లక్ష్మయ్య, వైరు పండు దయానంద్, విగ్నేష్, గోపు ఐలయ్య, లంబ సత్యనారాయణ, భాస్కర్, సంజీవ, వాసుదేవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద రహిత డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలి



- ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రమాద రహిత డ్రైవర్లను స్ఫూర్తిగా తీసుకోవాలని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్ సూచించారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ప్రమాద రహిత వారోత్సవాల ముగింపు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రమాదాలు చేయకుండా సురక్షితంగా బస్సు నడిపిన సీనియర్ డ్రైవర్లు ఎం. యాదయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లులను శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 30ఏండ్లకు పైగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ఎలాంటి యాక్సిడెంట్లు చేయకపోవడం అభినందనీయమన్నారు. వారి నుంచి ఇతర డ్రైవర్లు బస్సు ఎలా నడపాలో నేర్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ప్రతి డ్రైవర్ తన వెనుక 50 మంది ప్రయాణికుల ప్రాణాలుంటాయని మరవొద్దన్నారు. అప్రమత్తతతో డ్రైవింగ్ చేయాలన్నారు. డిపో మేనేజర్ కవిత మాట్లాడుతూ గతేడాది కంటే ఈ ఏడాది ప్రమాదాలు తగ్గా యన్నారు. కండక్టర్లు, డ్రైవర్లు ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాల న్నారు.

### దొంగను పట్టుకొని కొట్టేసిన డబ్బులు ఇప్పించిన ఉద్యోగులకు సన్మానం

బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ బ్యాగ్ నుండి రూ.2 లక్షలు కొట్టేసిన దొంగను చాకచక్యంగా పట్టుకుని డబ్బులను ఇప్పించిన కండక్టర్ రవి, డ్రైవర్ గోపిలను ఈ సందర్భంగా శాలువలతో సన్మానించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్లు ఆనందరావు, సాయి సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిండెంట్ సత్యన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com

# ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఒక స్ర్కాప్ షాప్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చసుకుంది. భార్య వివరాల మేరకు..జీవన ఉపాధి కోసం 14 సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి, సూరారం సాయిబాబా నగర్‌లోని హమీద్ బస్తీలో సుబ్బారావు (60),చంద్రకాంతం నివాసం ఉంటున్నారు. ఓ స్ర్కాప్ షాప్‌లో భార్యాభర్తలు పనిచేస్తున్నారు. రోజు మాదిరిగానే మంగళవారం నైట్ డ్యూటీకి వెళ్ళిన తన భర్త సుబ్బారావు బుధవారం ఎంతకీ ఇంటికి రాకపోవడంతో ఆ స్ర్కాప్ షాప్ వద్దకు వెళ్లి కిటికీలో నుంచి చూడగా లోపల తన భర్త ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఉన్నట్లు గ్రహించి, స్ర్కాప్ షాప్ యజమానికి ఫోన్ చేసి పోలీసుల సహాయంతో క్రిందకు దించారు. తన భర్త గత కొంతకాలంగా అనారోగ్యంతో భయపడుతుండేవాడని, ఆరోగ్యం బాగు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై, షాప్‌లో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సూరారం పోలీసులు తెలిపారు.



హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న పలువురు పదవీవిరమణ పొందారు. బుధవారం వారిని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ జె.పరిమళహన నూతన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు యస్.శంకర్‌రెడ్డితోపాటు ఆ సంఘం సభ్యులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సిటీబ్యూరో

# రెండు రోజుల్లోనే సిమెంట్ పోయి.. ఇసుక తెలిన రోడ్డు..



● నాణ్యతా లోపమే కారణమంటున్న స్థానికులు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రోడ్డు పై కాంక్రీట్ వెహికల్‌తో వేసిన పాచ్ వర్క్‌లో రెండు రోజుల్లోనే, సిమెంట్ కొట్టుకుపోయి ఇసుక తేలి మళ్ళీ మొదటి కొచ్చిన రోడ్డు దుస్థితి... కూకట్‌పల్లి సర్కిల్, ఆల్విన్ కాలని ఫేస్ వన్ బస్ స్టాప్ వద్ద, జగద్గిరిగుట్ట నుంచి ఆల్విన్ కాలని వైపు పైప్ లైన్ కొరకు తవ్విన రోడ్డు పై రెండు రోజుల కిందట గుంతలు పూడ్చడానికి వేసిన పాచ్ వర్క్ లో, కాంక్రీట్ వెహికల్‌తో వేసిన సీసీ రోడ్డు, రెండు రోజుల్లోనే సిమెంట్ మొత్తం పోయి ఇసుక తేలింది. దీంతో రోడ్డు గుంతల మయమై.. వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. పాచ్ వర్క్ మెటీరియల్ మిశ్రమంలో నాణ్యతా లోపం వల్లే, ఇసుక తేలి రోడ్డు పాడైపోయిందని స్థానికులు వాపోతున్నారు.

సంబంధిత అధికారులు రోడ్డు పాచ్ వర్క్ జరిగేటప్పుడు మెటీరియల్ మిశ్రమాన్ని పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇంత త్వరగా రోడ్డు పాడైపోయేది కాదని.. ఇందుకు అధికారుల నిర్లక్ష్యమే కారణమని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా పనులు చేయించెప్పుడు నాణ్యతను పరిశీలించి చేయిస్తే ప్రజా ధనం వృధా కాదు అని, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటారని స్థానికులు అన్నారు. కాబట్టి ఇలాంటి పనుల పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

# పేద విద్యార్థులకు బ్యాగులు, పెన్నులు పంపిణీ



● ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తమ సొంత నిధులతో పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ కార్పోరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలసి ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం బాలానగర్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని 170 విద్యార్థులకు కిట్లను పంపిణీ చేశారు. గత సంవత్సరం మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలలోనూ కొనసాగి స్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా డివిజన్ పరిధి లోని బస్తీలు, కాలనీలలో అభివృద్ధిని కాంక్షిస్తూ అత్యధిక నిధులు వెచ్చించి, నియోజకవర్గంలోని డివిజన్లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. ప్రధానంగా వర్షాకాలంలో నాలాల పరివాహక ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా సంబంధిత కార్పొరేటర్లకు, అధికారులకు సమాచారం అందజేస్తే నష్టపరిహారం జరగకుండా తక్షణమే తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి ఖాజా, అబ్దుల్ అజీజ్, ఎం.కె. నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులపై.. వివక్ష చూపుతున్న ప్రభుత్వాలు



● ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం
● భవన నిర్మాణ కార్మికులకు వసతులు కల్పించాలని నిరసన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల వివక్ష చూపుతున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే.ఏసురత్నం ఆరోపించారు. ఈ మేరకు బుధవారం జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మికు లను తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏ ఐటీయూసీ) లాస్ట్ బస్ స్టాప్ కార్మిక అడ్డా వద్ద యూని యన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు, కూలీలతో కలిసి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ పలుమార్లు నగరంలోని (టంగు టూరి అంజయ్య భవన్) కార్మిక శాఖ ప్రధాన కార్యాల యంలో భవన నిర్మాణ కార్మికులకు శాశ్వత అడ్డా ప్రభుత్వం నిర్మించాలని, మౌలిక సదుపాయాలు అయినటువంటి మూత్రశాలలు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్మికులకు ఐదు రూపాయల భోజనం సదుపాయం కల్పించాలని సంబంధిత అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేసిన అధికారులు సైతం పట్టించుకున్న పాపానపోవడం లేదని వారి పనితీరుపై మండిపడ్డారు. జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్‌లో ఉదయం సాయంత్రం వేళల్లో నిత్యం ట్రాఫిక్ సమస్యలతో ప్రమాదవశాత్తు మరణించిన సంఘటనలు, వ్యాపార సముదాయాల (మడిగల) యాజమానులతో గొడవలు అయిన సంఘటనలు కూడా ఉన్నాయన్నారు. ప్రస్తుతం హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో రాంకీ డంపింగ్ యార్డ్ పక్కనున్న ప్రభుత్వ స్థలంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా చేసుకొని అక్కడి నుంచి పనులు చేసుకోవాల్సిందిగా కార్మికులకు సూచించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా శాశ్వత భవన నిర్మాణంతో పాటు,వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాధరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నాగప్ప, జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు రాములు, సామ్యూల్, ముసలయ్య, యాదగిరి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అప్లికేషన్‌పై పోలీసు యంత్రాంగానికి శిక్షణ..



● బాలానగర్ సబ్ డివిజన్ జోన్ డీసీపీ సురేష్ కుమార్

నవతెలంగాణ-బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బాలానగర్ సబ్ డివిజన్ డీసీపీ కె. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో.. బాలానగర్ స్టేషన్ కార్యాలయంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అప్లికేషన్ పై బాలానగర్ జోన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్ఐలు, టెక్నీకల్ సిబ్బంది, స్టేషన్ రైటర్‌లకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిపుణుల ద్వారా టెక్నికల్ అవగాహనను మెరుగు పరచడానికి ప్రత్యేక చొరవ తీసుకుని ట్రైనింగ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది అందరికి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరికి టెక్నికల్ విద్య ఎంతో అవసరం, దానిని దృష్టిలో పెట్టుకుని బాలానగర్ జోన్‌లో అధికారులకు లేటెస్ట్ టెక్నాలజీలపై ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసి అందరికి శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. కేసులన దర్యాప్తులను వేగవంతం చేసి, నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి నేరస్తులకు శిక్ష పడడానికి కలెక్ట్ చేయవలసిన ఎవిడెన్స్‌పై ఈ శిక్షణ ద్వారా నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. డీసీపీ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ట్రైనింగ్‌ను ఏర్పాటు చేసినందుకు ట్రైనింగ్‌లో పాల్గొన్న సిబ్బంది డీసీపీకి, సీపీకి కృతజ్ఞతలు తెలిపారు.



మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో డ్రయినేజీ లీకవడంతో, మురుగు నీరు ఇండ్లలోకి చేరుతుంది అని స్థానికుల తెలియచేయడంతో.. కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ వెంటనే స్పందించారు. ఆ ప్రాంతాన్ని సందర్శించి, హైద్రాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సీవరేజ్ బోర్డు అధికారులను అప్రమత్తం చేసి, సమస్యను వెంటనే పరిష్కరింపజేశారు. అవసరం అయితే అక్కడ నూతన మ్యాన్ హెూల్ ఒకటి నిర్మించి, సమస్య పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ఆయన సూచించారు.
నవతెలంగాణ-కూకట్‌పల్లి

# అర్హులకు రుణాలందించాలి

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్దిదారులకు రుణాలందించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో బుధవారం జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులు డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేతి వత్తుల వారికి పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా అంతరించిపోతున్న హస్త కళలకు జీవం పోసినట్టు అవుతుందన్నారు. ఈ స్కీంలో దరఖాస్తు చేసుకునే లబ్దిదారులు ఆధార్, రేషన్ కార్డులు జత చేసి గ్రామ పంచాయతీలో దరఖాస్తు చేసుకుంటే, వాటిని జిల్లా స్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు కార్డులు అందజేస్తామని చెప్పారు. గుర్తింపు కార్డు పొందిన వారికి అవసరమైన ఉపకరణాలు పీఎం విశ్వకర్మ స్కీం ద్వారా మొదటి విడతగా రూ.50వేలు, రెండు, మూడు విడతల్లో రూ.లక్ష, రూ.2 లక్షలు అందజేస్తారని తెలిపారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగుపరచుకోవాలన్నారు. పట్టణ ప్రాంతమైన జిల్లాలో యువతకు ఉన్నత విద్య కోసం ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్యా ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్‌కు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్ లోన్‌లు, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పరిశ్రమలు, డీఆర్‌డీఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు ఉపాధి యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్దిదారులకు మంజూరు చేయాలని సూచించారు. చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను విస్తరించుకోవడానికి అవగాహన కలిగిస్తూ విరివిగా రుణాలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు నిర్ణిత గడువులోగా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకులో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూసుకోవాలనీ, తిరస్కరణకు గురైన వాటిని పరిశీలించి తగు రీతిలో బ్యాంకులకు పంపాలని అధికారులకు సూచించారు. నెలకోసారి లేదా రెండు నెలలకోసారి తప్పనిసరిగా బ్యాంకర్స్ బెనిఫిషరీ మీటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహనా కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. రెండో దశ రైతు రుణమాఫీ పూర్తయినందున బ్యాంకర్లు పంటరుణాల్లో పునరుద్ధరణ వేగవంతం చేయాలన్నారు. అనంతరం వివిధ ప్రభుత్వ ప్రయోజిత పథకాల పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్బీఐ ఏజీఎం శ్రీలక్ష్మి శ్రావ్య, కెనరా బ్యాంకు డీజీఎం, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్, ఆర్బీఐ అధికారి పల్లవి, నాబార్డ్ డీడీఎం పి.అఖిల్, కష్ణకాంత్ రాయ్, జీఎండీఐసీ రవీందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, జిల్లా వ్యవసాయాధికారిణి మేరీ రేఖ, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి, అయా బ్యాంకుల మేనేజర్లు, ఆర్బీఐ, నాబార్డుతోపాటు జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో జీవితఖైదు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇండ్లు అమ్మకం లావాదేవీల్లో తలెత్తిన వివాదంలో ఓ తమ్ముడు, అన్నని హత్య చేసిన ఉదంతంలో నిందితుడు రవీందర్‌ను దోషిగా నిర్ధారిస్తూ కూకట్‌పల్లిలోని 6వ ఏడీజే కోర్టు బుధవారం తీర్పు ఇచ్చింది. దోషికి జీవిత ఖైదు విధించడంతో పాటు రూ.5 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి జస్టిస్ సి.పావని తీర్పునిచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగపూరి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. 28/155 సుభాష్ చంద్రబోస్ నగర్, మయూరి నగర్, మియాపూర్.. లక్మన్,లక్ష్మి దంపతులకు ముగ్గురు కుమారులు. 2018లో ఇల్లు రూ. 15,75,000 అమ్మకానికి పెట్టగా రూ. 4లక్షలు అడ్వాన్స్ ఇవ్వడంతో తండ్రికి ఉన్న అప్పులు కట్టేశాడు. ఈ విషయం పెద్ద కొడుకు రాందాస్‌కు తెలిసింది. అప్పటికే అతను పెండ్లి చేసుకుని, వేరే కాపురం పెట్టాడు. ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బులో భాగం కావాలని, రోజు అన్న వదిన వచ్చి రోజు గొడవ చేసేవాళ్ళు. అలా ఒక వారం గోడవలు జరిగాయి. 7.10.2018లో అన్నని తమ్ముడు రవీందర్, మద్యం షాప్‌నకు తీసుకెళ్లి ఫుల్‌గా తాగించాడు. అనంతరం ఇంటికి తీసుకువెళ్ళి, అందరూ నిద్రిస్తున్న సమయంలో అన్నను గొంతు కోసి చంపేశాడు. అదే రోజు మియాపూర్ పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లి లొంగిపోయాడు. మియాపూర్ ఇన్‌స్పెక్టర్ దుర్గా రామలింగ ప్రసాద్ అదే రోజు కేసు ఫైల్ చేసి చార్జ్‌షీట్ వేయగా సాక్షాధారాలు పరిశీలించిన అనంతరం దోషికి జడ్జి జీవిత ఖైదు విధించింది.

# జేఎన్‌టీయూ డిప్యూటీ రిజిస్ట్రార్ బాపూజీ పదవి విరమణ



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీలో డిప్యూటీ రిజిస్టార్ బాపూజీ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఆయా డిపార్ట్‌మెంట్‌ల డైరెక్టర్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.జి.వి. నర్సింహా రెడ్డి, ప్రొఫెసర్లు, ఉద్యోగస్తులు,రెక్టర్ డిఆర్ కె విజయకుమార్ రెడ్డి, డాకె.వెంకటేశ్వర రావులు పాల్గొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ ఎంత ఎదిగినా, వదిలి ఉండే స్వభావంతో అందరితో కలసి మెలిసి ఉంటూ.. తన బాధ్యతలను, ఉద్యోగ ధర్మాన్ని ఎప్పుడూ మరువకుండా పని చేశారన్నారు. ఉన్నత స్థాయిలో పదవి విరమణ చేయడం గొప్ప సంతోషమన్నారు. బాపూజీ యూనివర్సిటీ లో పలు విభాగాల్లో పని చేసి, సౌమ్యత అంకిత భావంతో పేరు తెచ్చుకున్నారన్నారు.

**ప్రొఫెసర్ లక్ష్మణ్ రావుకు పదవి విరమణ వీడ్కోలు..**

జేఎన్‌టీయూ యూనివర్సిటీ యుజీసీ సెమినార్ హాల్‌లో ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు పదవి విరమణ వీడ్కోలు సభ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్.కె.విజయ కుమార్ రెడ్డి పాల్గొని ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూనివర్సిటీలోని అన్ని డిపార్ట్‌మెంట్‌ల అధికారులు, ఆయా డిపార్ట్‌మెంట్‌ల డైరెక్టర్, కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నర్సింహా రెడ్డి, ప్రొఫెసర్లు, మాజీ జేఎన్‌టీయూ ప్రొఫెసర్స్, ఉద్యోగస్తులు, విద్యార్థులు, వారి బంధువులు, తల్లిదండ్రులు, స్నేహితులు పాల్గొని ఆయనను శాలువాలతో సన్మానించారు. రెక్టర్ డాక్టర్ విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు 32 సంవత్సరాలు పాటు వివిధ హెూదాల్లో అంకితభావంతో సేవలు అందించారన్నారు. ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు తెలంగాణా నీతి ఆయోగ్ విభాగం, క్యాబినెట్ సబ్ కమిటీ రోడ్ సేఫ్టీ విభాగంలో సేవలు అందించారు అని పేర్కొన్నారు. నేషనల్ రూరల్ రోడ్ డెవలప్‌మెంట్ విభాగంలో సభ్యులుగా ఉండి పలు సేవలు అందించారన్నారు. ప్రొఫెసర్ లక్ష్మణ్ రావు తెలంగాణా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు పొందారన్నారు. జేఎన్‌టీయూ యూనివర్సిటీలో చీఫ్ ఇంజనీర్‌గా, పలు విభాగాల్లో ఉన్నత పదవుల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందించారన్నారు.



# ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారికి శిక్షపడేలా చేస్తా..



● తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారికి శిక్షపడేలా చేస్తామని తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. బుధవారం కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. కార్పొరేషన్ చైర్మెన్ ఫిష్ మార్కెట్ లోపల తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ బయట వారు కొంత మంది డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది.. దీన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వమన్నారు. వారం రోజుల్లో న్యాయబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్‌పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య సంజీవరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్ప రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసీ సంఘం మేడ్చల్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షురాలుగా హన్సిక రెడ్డి..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బుధవారం నాడు హైదరాబాదులోని ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి నివాసంలో, ఓసీ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఓసీ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కందనూరు వెంకటసుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ఓసీ సంఘంలోని అనుబంధ విభాగమైన విద్యార్థి విభాగానికి, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలుగా హాన్సిక రెడ్డి ని నియమించి నియామక పత్రాన్ని ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కందనూరు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ, భారత ప్రధాని మోడీ తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశంలోని ప్రతి కుటుంబానికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన భారత ప్రధాని మోడీకి దేశంలో అగ్రవర్ణ పేదలు అందరూ కృతజ్ఞతగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం అధ్యక్షురాలు హన్సిక రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో వెలువడే ప్రతి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌లో ఓసీ అభ్యర్థులకు దరఖాస్తు రుసుం లేకుండా ఉచితంగా దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించాలన్నారు. అదే విధంగా ఓసీలకు ఐదు సంవత్సరాలు వయోపరిమితి తగ్గించాలని, ఆమె తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి ఓసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ, కె.వి.సురేష్ కుమార్ రాయలసీమ ఐటీ విభాగం అధ్యక్షుడు, రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్తా...



● మాధవరం రంగారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్‌లోని పటేల్ కుంట పార్క్‌లో, ఓపెన్ జిమ్ పరికరాలు డామేజ్ అయిన వార్త పై మాధవరం రంగారావు స్పందించారు. బుధవారం రోజున పార్క్‌లోని జిమ్ పరికరాలు, అలాగే పార్క్‌లో ఉన్న పెండింగ్ పనులు, చేయవలసిన అభివృద్ధి పనుల గురించి పరిశీలించి త్వరలోనే అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు, జిమ్ పరికరాలను మరమ్మతు చేయిస్తామని తెలిపారు. పటేల్ కుంట వాకర్స్ సభ్యులను కలిసి పార్క్ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తానని తెలిపారు. అలాగే అనుపమ హాస్పిటల్ బ్యాక్ సైడ్ సీవరేజి పనులను స్థానిక కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సమస్యలన్నిటిని కార్పొరేటర్ ద్వారా అధికారులకు వివరించి పరిష్కరిస్తామని అన్నారు.

# విఖ్యాత గాయని చిత్రకు స్వర నీరాజనం




నవతెలంగాణ-కల్చరల్

ఏ శ్వాసలో జేరితే గాలి గంధర్వ మవుతున్నదో విఖ్యాత గాయని చిత్ర పాడిన సినీ పాటను మానస ఆచార్య వేదిక పై మధురం గా ఆలపించి శ్రోతల ప్రశంస అందుకున్నారు. శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదికపై ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థ కళా నిలయం నిర్వహణలో చిత్ర ,61 వ జన్మ దిన సందర్భంలో ఆమె పాటలతో గాయనీ గాయకులు స్వర నీరాజనం అర్పించారు. ఈ సందర్భంలో జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణు గోపాలా చారి పాల్గొన్నారు. మానస ఆచార్య మెలోడీ క్వీన్ పురస్కారంతో సత్కరించి మాట్లాడారు. మాత భాష తెలుగు కానప్పటికీ ఎన్నో తెలుగు గీతాలు పాడి న్యాయం చేసారు అన్నారు. మానస స్వరంలో చిత్ర ఛాయలు స్పష్టంగా వున్నాయని అభినందించారు. సంఘ సేవకుడు వీర భోగ వసంత రాయలు తదితరులు పాల్గొనగా సంస్థ కార్యదర్శి సురేందర్ స్వాగతం పలికారు.

నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com




## గద్దర్ అవార్డులపై సినీ పరిశ్రమ స్పందించాలి : వెన్నల గద్దర్



**నవతెలంగాణ-బంజారాహిల్స్**

గద్దర్ అవార్డుల ప్రదానం విషయంలో సినీరంగం స్పందించకపోవటంపై గద్దర్ కుమార్తె డా.జీ.వి. వెన్నెల గద్దర్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం ఆమె మాట్లాడుతూ గద్దర్ అవార్డులను స్వీకరిస్తామని స్పందించిన సినీనటుడు చిరంజీవి, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజలకు కృతజ్ఞతలు చెప్పారు. అలాగే గద్దర్ అవార్డులు ప్రకటించిన సీఎం రేవంత్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. గద్దర్ సినీ పరిశ్రమకు చెందిన రచయితల సంఘంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో సభ్యులని, గత 45 సంవత్సరాలు సినీ పరిశ్రమతో సంబంధముందన్నారు. "మన భూమి " చిత్రం ద్వారా నటుడిగా గాయకునిగా చిత్రసీమకు పరిచయమయ్యారని తెలిపారు. గద్దర్ అవార్డులకు సంబంధించి సినీ పరిశ్రమ పెద్దలు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ నిర్మాతల మండలి చొరవ చూపాలని కోరారు.

## గాంధీ ఆస్పత్రి కొత్త సూపరింటెండెంట్‌కు అభినందనలు



**నవతెలంగాణ-బేగంపేట్**

గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ గా పని చేసిన ప్రొఫెసర్ రాజారావు యాదాద్రి భువనగిరి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి బదిలీ కావడంతో ఆయన స్థానంలో ప్రభుత్వం ఇటీవల కొత్త సూపరిం టెండెంట్ గా డా. రాజ కుమారి నియమించింది. బుధవారం గాంధీ ఆస్పత్రిలో నూతన సూపరిం టెండెంట్ డా. రాజ కుమారిని బీజేపీ నాయకులు మర్రి పురురవ రెడ్డి అభినందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆస్పత్రి మార్చురీ నుంచి తరచు గా ఉత్పన్నమయే దుర్వాసన సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, అలాగే రోగుల సంబంధికుల వాహనాల పార్కింగ్ సమస్యతో పాటు ఆస్పత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన చికిత్స అందించేందుకు కృషి చేయాలని సూచించారు. బీజేపీ నాయకులు గుంటి సత్యనారాయణ, చంద్రపాల్ రెడ్డి, వికాస్, మాంచాల గోపి, స్వామి, పిట్ల శ్రీనివాస్, పార్శి పరమేశ్, సగత్ వాళ్ళ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు పెంచాలి

- జాజుల లింగంగౌడ్



**నవతెలంగాణ-ఓయూ**

రాహుల్ గాంధీ కులగణన జరగాలని పార్లమెంట్‌లో కొట్లాడుతుంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను స్కిప్ చేద్దామని చూడడం ఎంతవరకు సబబు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కులగణను చేయకుండా స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికల నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఉన్న సోయి రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు లేవకపోవడం చాలా బాధాకర మని అన్నారు. ఓట్ల కోసం ఎన్నికల ముందు హామీలు ఇచ్చి మాట మార్చడం పార్టీలకు అలవాటైందని అన్నారు. ఈ విషయమై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నోరు మెదకపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కోరారు.



## మాలతి మృతదేహానికి మాజీ మేయర్ నివాళి

**నవతెలంగాణ-ఓయూ**

బీజేపీ నేత రజక కృష్ణ భార్య మాలతి మృతదేహానికి మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి బుధవారం నివాళులు అర్పించారు. జిల్లా కార్యదర్శి మల్లి కంటి వీరన్న, రజక సెల్ స్టేట్ కన్వీనర్ కొన్ని సంపత్, బీజేవైఎం నాయకులు చరణ్ రాజ్, టెంపుల్ సాయి, కిరణ్ గౌడ్, కే దార్, రాజేష్, సెబ్బు బాయ్, రాజ్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ ఖేర జన్మదిన వేడుకలు

**నవతెలంగాణ-బేగంపేట**

సీడబ్ల్యూసీ సభ్యులు, ఏఐసీసీ మీడియా, ప్రచార విభాగం చైర్మెన్ పవన్ ఖేర జన్మదిన వేడుకలు సనత్ నగర్ నియోజకవర్గంలోని అమీర్‌పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు నరేష్, మొసిన్,ల్యాన్, సుయ, అతీక్, శ్రీకాంత్, లక్ష్మీ, మస్తాన్, శ్రావణి, విజయ్, క్యుమ, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

# సెక్యూరిటీ గార్డులకు వేతనాలు చెల్లించాలి

- నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం. వెంకటేష్



**నవతెలంగాణ-బంజారాహిల్స్**

నిమ్స్ హాస్పిటల్‌లో క్యాపిటల్ సెక్యూరిటీ సంస్థ కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు బకాయి ఉన్న రెండు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని నిమ్స్ కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు ఎం.వెంకటేష్ డిమాండ్ చేశారు. హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు సెక్యూరిటీ గార్డులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని, పేస్లిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం సెక్యూరిటీ గార్డులు విధులు బహిష్కరించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ సత్య నారాయణ సెక్యూరిటీ గార్డుల దగ్గరికి వచ్చి డైరెక్టర్‌తో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భగా ఎం.వెంకటేష్ మాట్లాడుతూ నిమ్స్ హాస్పిటల్‌లో సెక్యూరిటీ సర్వీసు నిర్వహించడానికి కార్తికేయ, క్యాపిటల్ రెండు సెక్యూరిటీ ఏజెన్సీలు ఉన్నాయని తెలిపారు.కార్తికేయ సంస్థ కింద పనిచేస్తున్న వారికి 2023 జూలై 19 నుంచి రూ 15,600 వేతనంగా ఇస్తున్నారని, క్యాపిటల్ సెక్యూరిటీ సంస్థ కింద పనిచేస్తున్న వారికి ఇప్పటికీ రూ 13,500 మాత్రమే నెల వేతనంగా ఇస్తున్నారని చెప్పారు. ఒకే దగ్గర పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు వేతనాల్లో తేడాలు ఎందుకని ప్రశ్నించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా పట్టించుకోకపోవడం చాలా దారుణం అన్నారు. నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ దగ్గర నుంచి కాంట్రాక్ట్ వర్కర్ల వరకు అందరికీ ప్రతినెలా ఒకటవ తేదీ నుంచి 5వ తేదీ లోపు వేతనాలు వస్తున్నాయని కానీ సెక్యూరిటీ గార్డులకు రెండు నెలలుగా వేతనాలు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. వేతనాలు సమయానికి రాకపోవడం మూలంగా ఇటీవల జరిగిన బోనాల పండుగకు సెక్యూరిటీ గార్డుల కుటుంబాలు చాలా ఇబ్బందులు పడ్డాయని తెలిపారు. కిరాయి ఇండ్లలో ఉన్న కొంతమందిని ఇల్లు ఖాళీ చేయించారన్నారు. తినడానికి ఏమీ లేని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. చాలీచాలని వేతనాలతో బతుకుతున్న సెక్యూరిటీ గార్డులకు సమయానికి వేతనం కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న క్యాపిటల్ సెక్యూరిటీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్యాపిటల్ సెక్యూరిటీ సంస్థ తో పాటు,శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సంస్థ కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులందరికీ ప్రతినెలా 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, పే స్లిప్‌లు ఇవ్వాలని, చట్ట ప్రకారం ఈఎల్, సీఎల్, పండుగ సెలవులు ఇవ్వాలని కోరారు. క్యాపిటల్ సెక్యూరిటీ సంస్థ కింద పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు 2023 జూలై 19 నుంచి తక్కువగా ఇచ్చిన వేతనాన్ని ఏరియర్స్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## లైంగికదాడికి పాల్పడిన డ్రైవర్ అరెస్ట్

- ఇద్దరు డ్రైవర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బస్సుల్లో ఒంటరిగా ప్రయాణించే మహిళలు జాగ్రత్తలు తీసుకోవాలి : ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి

**నవతెలంగాణ-ఓయూ**

రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బస్సులో లైంగికదాడి ఘటనకు సంబంధించి నిందితుడిని 24 గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి వివరాలు వెల్లడించారు.

తెలంగాణలోని నిర్మల్ నుంచి ఏపీలోని ప్రకాశం జిల్లాకు సోమవారం సాయంత్రం బయల్దేరిన హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన స్లీపర్ బస్సు (ఏఆర్01పీ7053)లో బాధిత మహిళ తన 8 ఏండ్ల కూతురితో ప్రయాణిస్తోంది. ఆ బస్సులో డ్రైవర్లుగా ఈర్ల కృష్ణ బాబు, రామగిరి సిద్దయ్య ఉన్నారు బస్సు రాత్రి మెదక్ జిల్లా చేగుంట సమీపంలో భోజనం కోసం ఆపి ఆ తర్వాత మళ్లీ బయల్దేరింది. తిరిగి బస్సు ప్రారంభమయ్యే సమయంలో బస్సు డ్రైవర్ కృష్ణ బాధితురాలి దగ్గరకు వచ్చి బెర్త్ నెంబర్ 5, 6కు వెళ్లాలని సూచించడంతో ఒకే బెర్త్‌లో తన కూతురితో కలిసి పడుకోవడం ఇబ్బందిగా ఉంటుందని తనకు వేరే బెర్త్ కేటాయిస్తున్నారని భావించి ఆమె బెర్త్ మారింది. అక్కడ ఆమె తన కూతురితో కలిసి పడుకోగా డ్రైవర్ కృష్ణ అక్కడకు వచ్చి బెడ్ షీట్ బలవంతంగా ఆమె నోట్లో కుక్కి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాధితురాలి కేకలు వేయడంతో కృష్ణ మరో డ్రైవర్ సిద్దయ్య సహాయంతో పరారయ్యాడు. తోటి ప్రయాణీకుల సహాయంతో బాధితురాలు 100 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసింది. పోలీసులు వచ్చి తార్నాక సమీపంలో బస్సును నిలిపి, బాధితురాలిని వైద్యపరీక్షల కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు మంగళవారం రాత్రి రంగారెడ్డి జిల్లా యాచారం పీఎస్ పరిధిలో ఏ1 నిందితుడు కృష్ణ బాబును అదుపులోకి తీసుకున్నారు. అతనికి సహకరించిన మరొక డ్రైవర్ సిద్దయ్య ను ఎ2గా అదుపులోకి తీసుకున్నారు. నిందితులిద్దరిని రిమాండ్‌కు తరలించారు. బాధితురాలి భర్త ఏడేండ్ల క్రితం మరణించాడు.

తార్నాకలో అదే సమయంలో ఓయూ పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండడంతో నిమిషాల వ్యవధిలో బస్సును చేధించినట్టు డీసీపీ చెప్పారు. అర్ధ రాత్రి వేళ బస్సుల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్న మహిళలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ,కొందరి మాయ మాటలు నమ్మకుండా జాగ్రత్తగా ఉండాలని డీసీపీ సూచించారు. ఏసీపీ గ్యార జగన్, సీఐ ఎన్. రాజేందర్ పాల్గొన్నారు.

## జీఓ నెంబర్ 46ను రద్దు చేయాలంటూ నిరుద్యోగుల ధర్నా

**నవతెలంగాణ-సిటీబ్యూరో**



జీఓ నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ దిల్ సుఖ్ నగర్ ( రాజీవ్ చౌక్ ) మెట్రో స్టేషన్ వద్ద నిరుద్యోగులు ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు ఒక్కసారిగా రోడ్డు పైకి రావడంతో భారీ గా ట్రాఫిక్ జామ్ నెలకొంది.



బ్రాహ్మణ బస్తీలో స్థానికుల ఫిర్యాదు మేరకు సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ బుధవారం పర్యటించారు. స్థానికులు డ్రయినేజీ ఓవర్ ఫ్లో అవుతుందని తెలుపగా ఆమె పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే లో ప్రెజర్ వాటర్ వస్తున్నదని, వాటర్ పొల్యూషన్ వస్తున్నదని స్థానికులు తెలిపారు. వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రియాంకతో కార్పొరేటర్ ఫోన్‌లో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకొని సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే నూతన సీసీ రోడ్డు వేయాలని స్థానికులు కోరగా జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్‌ను ప్రపోజల్స్ పెట్టాలని ఆదేశించారు. మేడిబావి శాఖ పార్కును సందర్శించారు. ఓపెన్ జిమ్ పనులను పరిశీలించారు. **నవతెలంగాణ-ఓయూ**

## ఓయూలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేయాలి



- ఓయూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్

**నవతెలంగాణ-ఓయూ**

ఉస్మానియా యూనివర్సిటీలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఓయూ నుంచి ఇందిరా పార్క్ దగ్గర జరిగే రాష్ట్ర వ్యాప్త ధర్నాకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ యూనియన్(సీఐటీయూ) అధ్యక్షులు టి.మహేందర్ మాట్లాడుతూ ఓయూ ఉద్యోగులు దాదాపు 30 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలతో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. సంవత్సారాలు గడుస్తున్నా వీరిని ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఓయూ లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు యూనివర్శిటీ ద్వారా వేతనాలు ఇవ్వకుండా ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు అనే దళారి వ్యవస్థను తీసుకొచ్చారని.. కార్మికులకు వేతనాలు సమయానికి రాక,వేతనాలు మూడు సంవత్సరాలు గడిచినా పెరగకపోవడం వల్ల తీవ్ర అన్యాయానికి గురవుతున్నరని తెలిపారు. ఔట్ సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి యూనివర్సిటీ ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల,ప్రజా ,కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని విమర్శించారు. కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత పెరిగి దోపిడీకి హద్దే లేకుండా పోతున్నదని అన్నారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు లేబర్ కోడ్ లతో బానిసత్వంలోకి నెట్టేటువంటి ప్రమాదం ఉందని అన్నారు. ప్రజల సమస్యలను రోజురోజుకు తీవ్రతరం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, ఉపాధ్యక్షులు. శ్రీను, నాయకులు యాదమ్మ, సుగ్గుణ, రాణి, రేణుక, లక్ష్మి, వెంకటమ్మ, ప్రమీల, సునీత, ఈశ్వరయ్య, వీరేశం,సుధాకర్ ,లక్ష్మి, ప్రమిల,,అనిత, పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ అభివృద్ధికి రూ. 200 కోట్లు విడుదల చేయాలి



- లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్

**నవతెలంగాణ-బేగంపేట**

సికింద్రాబాద్ అభివృద్ధికి తక్షణమే ప్రభుత్వం రూ. 200 కోట్ల నిధులు విడుదల చేయాలని లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. బుద్ధభవన్ జంక్షన్ వద్ద ఉన్న సికింద్రాబాద్ 200 సంవత్సరాల వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన స్తుపా నికి బుధవారం లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2006 జూన్ నెల లో అప్పటి ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డి సికింద్రాబాద్ నగరం ఏర్పడి 200 సంవత్సరాలు పూర్తి అయినా సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరై సికింద్రాబాద్‌కు రూ. 200 కోట్ల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారని తెలి పారు. అయితే అనంతరం జరిగిన ప్రమాదంలో రాజశేఖర్ రెడ్డి మరణించారన్నారు. ఈ వేడుకలు జరిగి దాదాపు 18 ఏండ్లు పూర్తి కావస్తున్నా ఇంత వరకు ఏ ప్రభుత్వాలు కూడా చిల్లి గవ్వ విడుదల చేయలేదని అన్నారు. ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో హైదరాబాద్ నగరానికి 10వేల కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం అందులో నుంచి సికింద్రాబాద్‌కు 200 కోట్లు కేటాయించి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని కోరారు. నిధుల కేటాయింపులో సికింద్రాబాద్ కు అన్యాయం జరుగుతున్నదని, అందుకే ప్రత్యేక జిల్లా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన వైఎస్ జయంతి వేడుకల్లో వారి ఆశయాలకు అనుగుణగంగా నడుచుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారాని కావున ఆయన ఆశయాలకు అనుగుణంగా వైఎస్ సికింద్రాబాద్ కు ప్రకటించిన రూ. 200 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని అమలు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 2006లో స్థానిక కార్పొరేటర్ గా పాల్గొన్న అంతేల్లి మల్లికార్జున్ గౌడ్, బాలరాజ్ యాదవ్, మిట్టపల్లి బాబురావు,జగ్గయ్య శైలందర్, జగదీశ్వర్ గౌడ్, వాటర్ వర్క్స్ రిటైర్డ్ ఇంజనీర్ శ్రీ సంగం జగదీశ్వర్,సికింద్రాబాద్ నియోజకవర్గం కన్వీనర్ కొండల్ వెంకటేశ్వర్ రావు, ముషీరాబాద్ కన్వీనర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పార్కులు ఆహ్లాదానికి నెలవుగా ఉండాలి

- జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**నవతెలంగాణ- జూబ్లీహిల్స్**

పార్కులు పచ్చదనంతో ఆహ్లాదానికి నెలవుగా ఉండాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకోసం పచ్చదనం పెంపునకు మరింత కృషి జరగాలన్నారు. యూసుఫ్ గూడ వెంగళరావు నగర్ డివిజన్‌లోని సర్కిల్ 19లో గల కృష్ణకాంత్ పార్కు, యూసుఫ్ గూడ బస్తీ, బోరబండ, ఆర్కే కాలనీ, కల్యాణ్ నగర్‌లలో అధికారులతో కలిసి ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణకాంత్ పార్కు ఎంతో చారిత్రాత్మకమైనదని దాని ప్రత్యేకతను కాపాడుకుంటూ మరింతగా పచ్చదనంతో ఉట్టిపడేలా చర్యలు చేపట్టాలన్నారు. పార్కులోపల ఎటువంటి చెత్త సహా గ్రీన్ వేస్ట్ లేకుండా చూడాలని, చెట్లను సంరక్షణకు నిరంతరం చర్యలు తీసుకుంటూ నూతన మొక్కలను నాటాలని ఆదేశించారు. వాకింగ్ సహా కుటుంబంతో సేద దీరేందుకు వచ్చే ప్రజానీకం పార్కులోపలి పచ్చదనంతో ఎంతో ఆహ్లాదాన్ని పొందేలా తీర్చిదిద్దాలన్నారు. కాలనీలలో పారిశుధ్య పనులను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, వ్యర్థాలను ఎప్పటికపుడు తొలగించాలని సూచించారు. రహదారులపై వరద నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని, గుంతలను ఎప్పటికపుడు పూడ్చివేయాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో అంటు వ్యాధులు ప్రబలకుండా ఎంటమాలజీ ఆధ్వర్యంలో తగు నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ఆయన వెంట డీసీ సేవా ఇస్లావత్, ఈఈ రాజ్ కుమార్, డీఈ రాజు, అనీల్‌కుమార్, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కృష్ణకాంత్ పార్కును సీపీఐ(ఎం) నాయకుల బృందం మంగళవారం సందర్శించిన సంగతి తెలిసిందే. పార్కులో వాకర్స్‌కు నీస సౌకర్యాలు కల్పించాలని వారు కోరారు.

## ఈఎంఆర్సీకి టెక్నికల్ అసిస్టెంట్ శ్రీలత సేవలు ఎనలేనివి



- డైరెక్టర్ రఘుపతి

**నవతెలంగాణ-ఓయూ**

గత 37 సంవత్సరాలుగా ఓయూ ఈఎంఆర్సీకి టెక్నికల్ అసిస్టెంట్ కాకని శ్రీలత చేసిన సేవలు ఎనలేనివని ఓయూ ఈఎంఆర్సీ డైరెక్టర్ రఘుపతి అన్నారు. బుధవారం ఓయూ ఈఎంఆర్సీలో టెక్నికల్ అసిస్టెంట్‌గా సేవలు అందిస్తున్న శ్రీలత పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఆమె సేవలు ఉద్దేశించి ప్రసంగించారు. శ్రీలతకు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రీలత మాట్లాడుతూ తన సగం జీవితం ఈ సెంటర్ లో గడిపానని, ఇక్కడ అధికారులు ఉద్యోగులు అందించిన సహాయ సహకారాలు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. వృత్తి పరమైన జీవితాన్ని ఎంతో ఆస్వాదించినట్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రిటైర్ అగ్రికల్చర్ వర్సిటీ ప్రొపెసర్ కృష్ణయ్య , ప్రొ.జగదీశ్వర్ రావు , ఓయూ ,ఇఫ్లూ ఈ యం ఆర్సీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీలత ను ఘనంగా సన్మానించారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం సమిష్టి కృషి అవసరం





- హైదరాబాద్ నగర ప్రజానాట్యమండలి కమిటీ

**నవతెలంగాణ-బంజారాహిల్స్**

డ్రగ్స్ మత్తు పదార్థ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఒక్కరి ఇద్దరితో ఈ సాధ్యం కాదని సమిష్టి కృషితో డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా సమాజాన్ని మేలుకొలుపుదమనే అంశంపై ప్రజానాట్యమండలి హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్‌ను సినీ హీరో డాక్టర్ మాదాల రవి, ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ అంజనమ్మ ప్రారంభోత్సవం సందర్భంగా వ్యాఖ్యానించారు. ఫిలింనగర్ రౌండ్ టేబుల్ హై స్కూల్‌లో బుధవారం డ్రగ్స్, మత్తు పదార్థాల ప్రమాదాన్ని వివరించే ఫోటో ఎగ్జిబిషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ప్రజానాట్యమండలి నగర ఉపాధ్యక్షులు రఘు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అతిథులుగా హాజరైన సినీ హీరో రవి, ఎస్సై అంజనమ్మలు మాట్లాడుతూ సమాజంలో యువత మారుతున్న పాశ్చాత్య సాంస్కృతికి అలవాటు పడుతూ చెడు అలవాట్లకు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజంలో ఉన్నంత స్థాయికి యువత ఎదగాలని కోరారు. మన ఇంటి పక్కల రోడ్లమీద డ్రగ్స్ గంజాయి వాడుతున్నారని తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

ప్రజానాట్యమండలి ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ .మారన్న మాట్లాడుతూ... డ్రగ్స్ మత్తు పదార్థాలు వాడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్న యువతకు అవగాహన రావాలని ఈ ఎగ్జిబిషన్ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఆగస్టు నెలలో కళారూపాలతో మరో కార్యక్రమం చేయడం అనేది జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్.వి. ప్రజానాట్యమండలి నగర నాయకులు నాయుడు,భరత్లు ఫిలింనగర్ రౌండ్ టేబుల్ హై స్కూల్ హెచ్ఎం జీవన్ ప్రకాష్,టీచర్స్ శ్రీనివాస్, అనిత పాల్గొన్నారు.

## ఓయూలో సీఎం దిష్టిబొమ్మ దహనం

- బీఆర్ఎస్‌వీ నాయకులు అరెస్ట్

**నవతెలంగాణ-ఓయూ**



అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వీ నేతలు బుధవారం సాయంత్రం ఓయూలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. దాంతో విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు. అంతకుముందు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మాట్లాడుతూ రోజురోజుకూ శాసనసభ సంస్కృతి గాడితప్పే విధంగా ముఖ్యమంత్రి ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.సీనియర్ శాసనసభ్యురాలు మీద మాట్లాడినటువంటి తీరు ముఖ్యమంత్రి దురహంకారానికి నిదర్శనమన్నారు. నిండు సభలో ఆడబిడ్డకు అవమానం అన్నారు. కాంగ్రెస్ పార్టీ సబితమ్మకు అన్యాయం చేసిందని, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఆమె మీద కేసులు పెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ రేవంత్‌ను పార్టీలోకి తీసుకొచ్చి వర్కింగ్ ప్రెసిడెంట్ ని చేసిందని, ఆ కుటుంబం ఇంటికి రెండుమూడు టికెట్లిచ్చి, వారి కుటుంబానికి ఒక్కటే ఇచ్చి అవమానించిందని తెలిపారు. ఇచ్చిన హామీలపైన గొంతెత్తితే వ్యక్తిగతంగా, అసభ్యకరంగా మాట్లాడడం తెలంగాణ శాసనసభకు అగౌరవం అన్నారు. తక్షణమే ప్రజలసాక్షిగా సబిత ఇంద్రారెడ్డి కి సీఎం క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షిగా వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, నాగేందర్, అవినాష్, శ్రీకాంత్, రామకృష్ణ, పవన్, సాయి, రాహుల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
13
హైదరాబాద్
HMDA
గురువారం | ఆగస్టు 01, 2024 | www.navatelangana.com

# సినారె విశ్వంభర కావ్యం ఆధునిక సాహిత్యంలో సుస్థిరం..



**నవతెలంగాణ-కల్చరల్**

సినారె రచించిన విశ్వంభర కావ్యం ఆధునిక సాహిత్యంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని ప్రముఖ సాహితీవేత్త రమణ వెలమ కన్ని అన్నారు. శ్రీ త్యాగరాయ గాన సభలోని గుండవరపు హనుమంత రావు కళా వేదిక పై గాన సభ నిర్వహణలో విఖ్యాత కవి డాక్టర్ సి నారాయణ రెడ్డి జయంతి ఉత్సవం నిర్వహించారు. ప్రధాన వక్తగా రమణ వెలమకన్ని మాట్లాడుతూ విశ్వంభర కావ్యం కథ వస్తువు మానవుడు అని ఆదిమ మానవుడు నుంచి ఆధునిక మానవుడుగా మారిన పరిణామ క్రమం వివరిస్తున్నదని తెలిపారు. సినారె తన కుమార్తెలకు గంగ యమున సరస్వతి కృష్ణ నదుల పేర్లు పెట్టటం వెనుక జీవ జలాలు పై అయన కున్న ప్రేమ తెలుపుతుందని వివరించారు. అధ్యక్షత వహించిన గాన సభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ సినారె కు గాన సభతో ఐదు దశాబ్దాల అనుబంధం వుందని గుర్తు చేశారు. తమ తండ్రి కళా సుబ్బారావును అమితంగా అభిమానించే వారని ఏ చిన్న కార్యక్రమానికి ఇనా చిన్న పెద్ద హాల్స్‌తో నిమిత్తం లేకుండా గాన సభకు వచ్చేవారని అది అయన సహృదయతకు నిదర్శనం అన్నారు. వేదిక పై సమాజ సేవకుడు నైషధం సత్యనారాయణ మూర్తి గాయని సీత నత్య గురువు అపర్ణ పాల్గొన్నారు.

# నగరంలో ఉత్తరప్రదేశ్ మేయర్లు..

**జీహెచ్ఎంసీ బెస్ట్ ప్రాక్టీసెస్, పట్టణ వరద నిర్వహణ, క్రమబద్ధీకరణ, సాంకేతిక పద్ధతులపై అధ్యయనం**




**నవతెలంగాణ-సిటీబ్యూరో**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్, పట్టణ వరద నిర్వహణ క్రమబద్ధీకరణ పద్ధతులు, విపత్తుల నిర్వహణకు చేపట్టిన చర్యలు భేషుగ్గా ఉన్నాయని యూపీ మేయర్లు అన్నారు. జీహెచ్ఎంసీ బెస్ట్ ప్రాక్టీసెస్, నాలా అభివద్ధి కార్యక్రమం ద్వారా పట్టణ వరద నిర్వహణ క్రమబద్ధీకరణకు వినియోగిస్తున్న సాంకేతిక పద్ధతులపై అధ్యయం కోసం మేయర్లు బుధవారం నగరానికి వచ్చారు. రెండు రోజుల పాటు అధ్యయనం చేసేందుకు ఉత్తర్ ప్రదేశ్‌లోని కాన్పూర్, లక్నో, గోరక్ పూర్, అయోధ్య పట్టణాలకు సంభందించిన మేయర్లు నగరానికి చేరుకున్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి జీహెచ్ఎంసీ బెస్ట్ ప్రాక్టీసెస్‌పై వివిధ పథకాల అమలు వారికి వివరించారు. ప్రతి బుధవారం మేయర్ అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అందులో అన్ని నిర్ణయాలు తీసుకుంటామని వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 150 డివిజన్లలో పరిస్థితులు కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోరక్ పూర్ మేయర్ మంగ్లేష్ కుమార్, శ్రీవాత్సవ, కాన్పూర్ మేయర్ ప్రమీల పాండే, లక్నో మేయర్ సుష్మా కరక్ వాల్, అయోధ్య మేయర్ గిరీష్ పాటి త్రిపాఠి, జీహెచ్ఎంజీ ఎన్. ఈ కోటేశ్వరరావుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం




- తరలివచ్చిన వందలాది మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు
- అడ్డుకున్న పోలీసులు, తోపులాట, అరెస్టులు
- మధ్యాహ్న భోజన పథకం ప్రయివేటు పరం చేసే ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలి
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి

**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల బుధవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతకు దారి తీసింది. ఏఐటీయుసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వందలాది మంది వంట కార్మికులు హైదరాబాద్, హిమాయత్ నగర్‌లోని ఎన్. సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద ధర్నా నిర్వహించి అక్కడి నుంచి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు ర్యాలీగా బయలుదేరగా, హిమాయత్ నగర్ "వై" జంక్షన్ వద్ద పోలీసులు భారీగా మోహరించి వారిని అడ్డుకున్నారు. దాంతో పోలీసులకు ఆందోళనకారులకు తీవ్ర వాగ్వా దం, తోపులాట జరిగింది. పోలీసులు వారిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. అంతకుముందు జరిగిన ధర్నా కార్యక్రమానికి హాజరైన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు వంటలు చేసి పెడుతున్న కార్మికులకు బిల్లులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని మండిపడ్డారు. అప్పులు తెచ్చి వంటలు వండి పెట్టిన వర్కర్స్ అప్పుల పాలై దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు నెలకు రూ.10 వేల వేతనం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోనిమధ్యాహ్న భోజన పథకం ప్రయి వేటు పరం చేసే ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవా లని డిమాండ్ చేశారు. అనంతరం అఖిల భారత మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షురాలు డా.బి.వి.విజయలక్ష్మీ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులను అరె స్టు చేయడం చాలా అన్యాయమన్నారు. ఏఐటీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు వంట సరుకులు కోడిగుడ్లతో సహ అన్నీ ప్రభుత్వమే సరఫరా చేయాలని, మెనూ చార్జీలు తరగతితో సంబంధం లేకుండా ప్రతీ విద్యార్థికి రూ.25 చెల్లించాలని, అలాగే ఈఎస్ఐ, పిఎఫ్, యూనీఫాం సదుపా యం కలిపించి, ప్రమాదాలు జరిగినప్పుడు పరిహారాలు, భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్య క్షురాలు డి.కమలారెడ్డి, రాష్ట్ర అధ్యక్షురాలు పి.ప్రేంపావణి, ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ పూసాల రమేష్, యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు కొరిమి సుగుణ, టి.చక్రపాణి, కుంటాల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు మాధవికి నివాళి



**నవతెలంగాణ-కల్చరల్**

మానవ హక్కుల వేదిక నాయకురాలు ప్రొఫెసర్ మాధవి అనారోగ్యంతో 28వ తేదీన చిక్కడపల్లిలోని స్వగృహంలో మరణించారు. ఆమెకు ఒక కొడుకు ఒక కూతురు. భర్త అంబేద్కర్ ఓపెన్ యూని వర్సిటీలో ఉద్యోగం చేస్తారు. కార్మిక హక్కు ల కోసం, మానవ హక్కుల కోసం, మహిళా హక్కుల కోసం, ఆహార భద్రతకు సంబం ధించి, ఉపాధి హామీ పథకం అమలు లోపాలపైన పరిశోధనలతో పాటు పోరా టంలో భాగస్వామ్యం అయ్యారు. మదుస్వభావి ప్రేమపూర్వకంగా హక్కుల ఉద్యమంలో పనిచేసే వారి పట్ల కన్సండ్ ఉండేది. మానవ హక్కుల సంఘం లో నాయకురాలుగా కార్యకర్తగా పనిచేశారు. అనేక ఉద్యమాల్లో భాగస్వామ్యం అయ్యారు. ఈరోజు అంత్యక్రియల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు జీవన్ కుమార్ ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎల్ పద్మ ఆదిలాబాద్ ఆదివాసి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఆత్రం సుగుణ, సామాజిక కార్యకర్త కే.సజయ ఐఎఫ్‌టీమే నాయకులు అరుణ సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ఎం.హనుమేష్, పీవీఎల్ రాష్ట్ర అధ్యక్షులు కేఎస్ ప్రదీప్, రమా మేల్కోటే, ఎస్ఎం కృష్ణ, కుప్పిలి పద్మ, పిఓ డబ్ల్యు నాయకులు జి.ఝాన్సీ అందేమంగా అనసూయ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాధవి బీడీ కార్మికుల పైన వారి సమస్యల పైన ప్రత్యేక స్టడీ నిర్వహించి, వారి సమస్యల పరిష్కా రానికి ప్రయత్నించారని నిజామాబాద్‌లో జరిగిన బీడీ కార్మికుల రాష్ట్ర మహా సభలో ప్రారంభ ఉపన్యాసకులుగా అదేవిధంగా హైదరాబాదులో కార్మిక సంఘాలు నిర్వహించిన సభలలో ఉపన్యాసకురాలుగా పాల్గొని కార్మిక హక్కులకు అతి దగ్గరలో ఉండి మద్దతుదారుగా కొనసాగడం ఈరోజు వారిని కోల్పోవడం తీవ్ర లోటని అన్నారు. ఎ క్కడ మానవ హక్కుల ఉల్లంఘన జరిగిన అక్కడ తన గొంతు వినిపించేవారని మహిళా హక్కుల ఉల్లంఘన జరిగిన చోట భాగస్వామి అయ్యే వారనీ పలువురు నివాళి అర్పించారు ప్రొఫెసర్ కోదండరాం ప్రొఫె సర్ మణాళిని పీఓడబ్ల్యూ సంధ్య వసంత లక్ష్మి తదితర ప్రముఖులు మాధవి భౌతిక కాయాన్ని సందర్శించారు. బన్సీ లాల్ పెట్‌లో అంత్యక్రియలు నిర్వహించారు.

---

**IN THE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL.METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR**
**O.S.NO.187/2023**

BETWEEN :
Indian OverseasBANK, Vanasthalipuram Branch
AND
1. Sakshi Tent House, Rep. by its Proprietor
2. K.Motilal Naik
3. Smt.Ramavath Jani

Take Notice that the Plaintiff Bank have filed the said suit against you for recovery of Rs. 6,21,311/- with interest at 10.90% p.a. thereon from 01-02-2023 till the date of total realization of dues with interest. The suit is posted to 05-08-2024 for your appearance before the Hon'ble court and if you fail to appear in person or through an advocate on 05-08-2024 at 10.30 AM before the above court, you will be set ex-parte and the suit will be decided in your absence.

**//BY ORDER OF THE COURT//**
**Y.M.KANTAIAH**
Advocate
H.No.8-1-18/49/2, Kranthinagar, Karmanghat, Hyderabad - 500 0079
**Cell No:9441697962**

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.S.No.334 of 2024**

**Between :**
1.G.Damodar S/o.Late Narsimloo @ Narasimhulu, aged about 57yrs, Occ:Business, R/o.H.No.13-2-475, Rahmpura, Pruanpool, Asif Nagar, Hyderabad-500006.
2.G.Ashok Kumar S/o.Late Narsimloo @ Narasimhulu, aged about 55yrs, Occ: Business,
3.G.Surya Kumar S/o.Late Narsimloo@ Narasimhulu, aged about 53yrs, Occ: Business, No.2 & 3 are R/o.H.No.13-6-705, Banjawadi, Karwan, Asif Nagar, Hyderabad-500006.
4.G.Santhosh Kumar S/o.Late Narsimloo @ Narasimhulu, aged about 51yrs, Occ:Pvt.Employee, R/o.H.No.4-412, Shiva Sai Nagar Colony, Meerpet, Balapur Mandal, Ranga Reddy District-500097.
...Plaintiffs
AND
1.Mallampeta Ramchander S/o.M. Sattaiah, aged about 52yrs., Occ: Business, R/o. Building No.129, H.No.2, Rajeev Gruhakalpa, Suraram Colony, Hyderabad 500055, Telangana
2.All Concerned ...Defendants

**NOTICE**

Take notice that the Plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Smt.S.Durga Rani D/o late Narsimloo @ Narasimhulu who died on 29-07-2023. The above suit is posted on 23-08-2024. If any person or persons having any objection/ interest in respect of the claims made by the Plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be adjudicated in due process of Law.

**SCHEDULE-A OF THE PROPERTY**

All that the Residential House vide H.No.4-412, on Plot No.39 Part, in Sy.No.59,60,62, Block No.2, situated at Shiva Sai Nagar Colony, Meerpet, Balapur Mandal, Ranga Reddy District, and bounded by: North : Plot No.38, South:40" wide Road, East:Plot No.40, West : Plot No.39 Part

**SCHEDULE-B OF THE PROPERTY**

All that Residential House vide H. No.13-6-705, situated at Kather Bowli, Marathi Basthi, Presently Banjawadi, KarwanSahu, Hyderabad,and bounded by: North: House of Venkaiah, South:House of Somaiah, East: Lane & House of Ramchander, West : House of Heroji Rao

**SCHEDULE-C OF THE PROPERTY**

All that the Residential House vide H.No.5-212, on Plot No.212. in Sy. No.60/Part, situated at Rameshwaram Banda, Patancheru Mandal, Sanga Reddy District and bounded by: North : Plot No.213, South : Plot No.211, East : 30" wide Road, West : Neighbour's Land

**SCHEDULE-D OF THE PROPERTY**

All that the Open Plot No.8 in Sy.No.34/P, 35/P admeasuring 200 Sq.Yards or 167.22Sq.mtrs., situated at Munaganoor Village and Gram Panchayat, Hayath Nagar Revenue Mandal , Ranga Reddy District, and bounded by: North : Land of Laxmamma, South : 25" wide Road, East : Plot No.9, West : Plot No.7

**SCHEDULE-E OF THE PROPERTY**

All that the Open Plot No.(Unit No. QD-1498 (North Part), in Sy.No.30, admeasuring 120 Sq.Yards or 100 .33Sq.mtrs., situated at Dream City-II(Sagar Block), Rainguda Village, Ibrahimpatnam Mandal , Ranga Reddy District, and bounded by: North : Public Area, South : Unit No.QD-1498 (South Part), East :40"wide Road, West:Unit No.QD-1486 (Part)

**SCHEDULE-F OF THE PROPERTY**

All that the Open Plot No.28 admeasuring 120 Sq.Yards and Plot No.29 admeasuring 80 Sq. Yards, Total admieasuring 200 Sq.Yardsor 167.2Sq.mtrs., in Sy. No.161 Part, situated at " SRI SAI ENCLAVE" Kudanpally Village, GodumakuntaGramapanchayath, Keesara Mandal, Ranga Reddy District,and bounded by:
North : Plot No.29 (North Part)
South : Plot No.27, East : Plot No.17 & 16, West : 25" wide Road

**// BY ORDER OF THE HON'BLE COURT//**
**K.NARSING RAOJI**
**R.ANJANEYULU**
**Advocates**
Office: H.Np. 5-179/1/16/A/1, Plot No.84, Vigneshwara Nilayam, StreetNo.1, Shivaji Nagar Colony, Meerpet, Balapur Mandal, Ranga Reddy District, T.G-500097.
CELL: 9848217676

---

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR**
**O.S.NO. 369 OF 2023**

**BETWEEN:**
M/s.South Indian Bank Ltd. ...Plaintiff
AND
Mr.Nerlakanti Upender ...Defendant

To,
Mr.Nerlakanti Upender (DEFENDANT) S/o Shankaraiah Nerlakanti aged 37yrs, Occ:Self Employed R/o H.No.12-2-172/3, Mallikarjuna Nagar, Bandlaguda, Saroonagar, Ranga Reddy District, Telangana 500074

Whereas the above-named Plaintiff has filed the above suit for Recovery of Rs.4,41,141.68/- against you and you are hereby directed to appear either in person or through an advocate duly instructed **on 07-08-2024** before the above court **at 10.30 A.M** in the forenoon to show cause against the above suit, failing which the said suit will be heard and determined in your absence.

**//BY ORDER OF THE COURT//**
**M.SUNIL KUMAR**
**Advocate**
Off:#52,52,SMR SAR TAJ PLAZA, Jupiter Colony Sikh Road, Secunderabad-500009
Mobile:9246504190

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT: CHEVELLA, RANGA REDDY**
**O.S.NO.126 of 2022**

**Between:**
Shabad Anjamma & Others ...Plaintiffs
VS
Shabad Gandaiah & Others ...Defendants

**NOTICE/SUMMONS**

To.
1.Gundala Vinay Kumar S/o late Indira, aged about 33 yrs,
2.Gundada Puja D/o late Papaiah, Aged about 63 yrs, Both R/o H.No. 1-19, Near Shivalayam, Bandla guda Jagir, Don Bosco Nagar, Rajendra nagar (M), R.R.Dist.
3.M.A.Razaq Khan S/o MohdAbdul Aziz khan,
4.Mohd.Abdul Wahab khan S/o Mohd. Abdul Aziz Khan.Agedabout 85yrs, Both R/o G2,B-Block, Matru sree apartments, Hyderguda, Hyd.
5.Mudigonda Narahari S/o Late Mudigonda Kistaiah, H.No.3-23, Himayathnagar, Moinabad Mandal, R.R.Dist.
6.Shamshad Hussain S/o Mustafa Hussain, Aged about 83yrs, Occ: Doctor, R/o H.No.6-107, in Sy.No. 152/2, Himayathnagar Village, Moinabad Mandal. R.R.Dist.
7.Behjat Hussain S/oDr.Shamshad Hussain, aged 57 yrs. Occ: Doctor
8.Rabaab fathima W/o Behjat Hussain Both R/o H.No.No.6-107, in Sy.No.152/2, Himayathnagar Village, Moinabad Mandal,R.R.Dist
9.Nabeel Hussain S/o Iftekar Hussain, Aged about 50yrs, R/o H.No.6-2-338, Hill Colony, Khairatabad, Hyd.
10.Farhat Hussain W/o Mateen Hussain, Aged about 46yrs, Occ: house wife, R/o H.No.11-5-404/5. Red Hills, Hyd,
11.Neeta Sanghai W/o Anil Sanghai, Aged about 48 yrs, R/o B8-3-294, Yellareddyguda, Ameerpet, Hyd.500 073.
12.Azgar Hussain S/o MD.Altaf Hussain, Aged about 48 yrs. R/o Plot.No.165, Suryanagar colony, Tolichowky, Hyd,
13.Vijay Kishore Doddavaram S/o Narayana Rao, Aged about 46 yrs,
14.Sujatha Kumara Swamy W/o Vijay Kishore Doddavaram, Aged about 44yrs, Occ: Profession, Both Defendant No.32 & 33 R/o Flat No.305, Alphine heights, Rajbavan Road, Somajiguda, Hyd.
15.Farhat Yasmeen W/o Siraj Ahmed Taher, Aged about 62yrs R/o Plot No.64, Sy.No.138, Kismatpur Village, Rajendra nagar Mandal, R.R.Dist.
16.Syed Abbas Hussain S/o Syed MD Maqdoom Hussain, Aged about 57yrs, Occ: Business, R/o H.No.8-2-619/1,Road No.11, Banjara hills, Hyd.
17.Kuthuru Srinivas S/o Kuthuru Balaiah, Aged about 49yrs, R/o H.No.5-6-36, Sangeeth nagar, Kukatpally, R.R.Dist.

Sir/Madam,
Please take notice/summons that the above named plaintiffs have filed the above suit for partition and separate possession in respect of plaint schedule described suit land bearing in Sy.No.152/A (in sub division No.152/1 Ac.05-06 gts., 152 /2/3 Ac.01-00 gts., 152/6 Ac.02-10 gts., 152/7/1 Ac.01-01 gts., 152/7/2 Ac.01-00 gts., 152/8 Ac.02-20 gts., 152/A Ac.0-05 gts., 152/E Ac.0-05 gts., 152/U Ac.0-17 gts., 152/UU Ac.0-10 gts., 152/UU1 Ac.05-00 gts., 152/UU2/1 Ac.02-21 gts., 152/UU2/2 Ac.01-00 gts., 152/UU3 Ac.02-20 gts., 152/UU4 Ac.02-10 gts., 152/UU5/1/1 Ac.0-15.8 gts., 152/UU5/1/2 Ac.03-00 gts., 152/ UU5/2 Ac.0-17.2 gts., 152/UU6 Ac.0-11 gts., 152/UU7 Ac.0-10 gts., 152/UU8 Ac.0-10 gts., 152/UU9/1 Ac.0-01 gts., 152/UU9/2 Ac.05-00 gts., 152/Ye Ac.0-10 gts., 152/1 Ac.0-10 gts., 152/0 Ac.0-11 gts., 152/1 Ac.05-06 gts.,) total admeasuring AC.37-21 Gts., situated at Himayathnagar Village, Moinabad Mandal, R.R.Dist.
In the above case you are the Defendant No.10 to 14, 24 and 26 to 36 consecutively and the above case is posted on 17-09-2024 for your appearance.
Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court **at 10-30 AM on 17-09-2024.** Otherwise the matter will be decided in exparte.

**(By order of the Court)**
**Sd/-**
**S.Gnaneshwar Goud,**
**Advocate**
1-36, Himayathnagar, Moinabad Mandal, R.R.Dist. 500075,
Cell No.6303481425, 9985522509

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL, JUNIOR CIVIL JUDGE CUM-IX ADDL. M.M. RANGA REDDY DISTRICT AT: KUKATPALLY**
**I.A.No.25 of 2023**
**In**
**O.S.No.114 of 2023**

**BETWEEN:**
J.Ramulu and Another ...Plaintiffs
AND
The State of Andhra Pradesh Rep by its Executive Engineer and 2 Others ...Defendants

To,
J.Yadagiri S/o Ramulu
Age: 51yrs, Occ: Business, R/o H. No.404/D, Jayabheri, Orange Country, Nanakramguda. Near Kapil Towers, Fin. District, Gachibowli, Hyd-500032.
Also, at: R/o Krinss Villas, 1009, Near Keystone International School. Pride Honda Service Center, Nanakramguda. Hyd-500075

Sir
Please take notice that the above Petitioner has filed under Order 39 Rule 1 & 2 of CPC and the same is now stands posted on 06-08-2024 for your appearance and Counter affidavit if any. Please make it convenient to present either in person or through Counsel before the above Hon'ble court **at 10-30 a.m. on 06-08-2024**. If you fail to appear on the above date the matter will be heard exparte..

**// By Order of the court //**
**Sd/-**
**D.Madhava Rao.**
**Advocate**
DMR LAW CHAMBERS #41. Ishaq Colony. Wellington Road, AOC Center. Secunderabad 15.
Ph: 9676736767.

---

**IN THE COURT OF THE HON'BLE II ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD**
**O.S.No.423 of 2021**

**Between:**
N.S.Sambi Reddy ...Plaintiff
And
P.Giridhar Gopal ...Defendant

To,
Kalidindi Swathi Sri, D/o.Kalidindi Venkata Kasi Vishwanatha Raju, aged about 24 yrs, Occ:Business, R/o.H.No: 8-3-222/B/7/39, B-88, Madhura Nagar, S.R.Nagar, VTC Ameerpet, Hyderabad

Please take notice that the Plaintiff has filed O.S.No 423 of 2021, suit for Specific performance, against P.Giridhar Gopal i.e defendant herein, before Hon'ble II ADDL CHIEF JUDGE:CITY CIVIL COURT: AT: HYDERABAD, while the suit is pending you have purchased the suit schedule property, by knowing the same the plaintiff filed implead petition to implead you as a proposed respondent /defendant, vide I.A.No 357 of 2023 in O.S.No 423 of 2021, Hon&'ble court directed you to appear **on 13-8-2024, at 10.30 AM** before the above mentioned Hon'ble Court failing which the matter will be decided exparte by the Hon'ble Court according to Law.

**(By Order of the Court)**
**B.Siva Prasad**
**Sudershan Rao**
**N.R.Parashuram**
**Advocates**
Flat No:202, Sai Darshan Apartments P.V.N Colony, Malkajgiri Hyderabad.
Mob.9391137379

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY**
**O.S.No.1492 of 2022**

**Between:**
Surya Infra, represented by its proprietor Suryanarayana Murthy Medisetti ....Plaintiff
AND
M/s.A.R.Projects & others ...Defendants

**NOTICE**

To
1.M/s.A.R.Projects, Rep by its Managing Partner, Sri.D.S.Mohan Reddy, Occ: Business,O/o. B-507, Vajra's Sree Nivasam, Raghavendra Colony, Kondapur, Hyderabad, Telangana-500084
2.Sri.D.S.Mohan Reddy Occ: Managing Partner, M/s.A.R. Projects, O/o. B-507, Vajra's Sree Nivasam, Raghavendra Colony, Kondapur, Hyderabad, Telangana-500084 ...Defendant No.1 & 2

Please take notice that the above-named Plaintiff filed the above said suit against you for Recovery of Money before the above Hon'ble I Addl Junior Civil Judge Court, R.R. District at Kukatpally and the said suit is posted **on 20-08-2024 at 10.30 A.M.** for your appearance and answer.
Therefore, you are hereby requested you to appear in the above said suit proceedings either in person or through an advocate **on 20-08-2024at 10.30 A.M.,** before the above Hon'ble Court otherwise the matter will be decided in your absence as per law.

**// BY ORDER OF HON'BLE COURT //**
**Counsel for the Plaintiff**
**M/s.ANIL KUMAR UPPALAA**
**Advocate**
O/o.H.No.32-566, H.A.L. ColonyG.R. Road, Shapurnagar Hyderabad-500 055
Cell No. 8801762300

---

**IN THE COURT OF THE HON'BLE PRL DISTRICT JUDGE, M.M.DISTRICT-CUM-SPECIAL TRIBUNAL UNDER A.P.LAND GRABBING (P) ACT AT: MALKAJIGIRI**
**I.ANO.581 OF 2020**
**IN**
**L.G.O.P.No.2 OF 2020**

**BETWEEN:**
G.Laxmi and Others. ....Petitioners/Petitioners
AND
Smt.Aruna Bai and Others .....Respondents/Respondents

TO,
D.6.P.Sai Kumar S/o.P.Atuma Ram Aged 57yrs Occ: Business R/o H.No.1-8-213, Chikadipally, Hyd
D.7.Smt Sujatha D/o A.Muralidhar Aged 57yrs Occ:R/o H.No.3-5-559 99, Vittalvadi, Narayanaguda, Hyd

Please take notice that the above case is filed Suit for declaration of title and recover of possession the petition schedule property against defendants and the same is posted for your appearance **on 20-08-2024 at 10.30 A.M** failing which the matter will be decided on the material available.

**(By the order of Hon'ble court)**
**G.Chandrasekhar REDDY**
**GCS.Redy**
**Advocate**
Plot no.42/A Road no.1 Green Park Colony, Karmangath Hyderabad

---

**IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE - CUM- VII AMM: At: HAYATHNAGAR**
**O.S.NO. 531 OF 2024**

**BETWEEN:**
Smt.B.Saritha and others ...Plaintiffs
AND
Smt.P.Renuka and Others ...Defendants

To,
ALL CONCERNED

The general public hereby take notice that the above O.S. No. 531 of 2024 filed by the Plaintiffs to declare them as legal heirs of Late Sri. Bende Shivashanker, S/o.B. Rajarathnam. Who ever having any objections or claims over the said issue may appear before the above said court **on 11.08.2024 at 10:30 AM** either in person or through an advocate, otherwise the matter will be decided according to law treated that no objections received.

**SCHEDULE OF PROPERTY**

All that the part and parcel of Plot No.238, Dreamlines East, in Sy.No. 293/10 part, adm.300 Sq.yds. or 250.925 Sq.Mtrs., out of 600 Sq. yds or 501.85 Sq.Mtrs., situated at Bandaravirala Village and Gram panchayath, formerly under Hayathnagar Mandal, present under Abdullapurmet Mandal, Ranga Reddy District, with in registration sub-district Sub-Registrar of Abdullapurmet and which is bounded by; NORTH: 30' Wide Road SOUTH: Plot No. 224 EAST: Plot No. 239 WEST 30' Wide Road

**//BY ORDER OF COURT//**
**KOTLA CHANDRA SHEKAR**
**ADVOCATE**
Plot No.12 S/p, RoadNo.4, Adityanagar, Hayathanagar, R.R.Dist, 501 505.
Cell:94909 38736

---

**IN THE COURT OF THE HON'BLE XXV ADDITIONAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
**O.S.NO.323 OF 2024**

**Between:**
Chilkuri Vikas Kiran And others ...PLAINTIFFS
AND
The Tahsildar, Musheerabad Mandal And others
D-2 ALL CONCERNED ...DEFENDANTS

**NOTICE**

The Plaintiffs had filed the above suit to declare them are the successors and possessors of Suit Schedule A & B Properties and to declare them as Legal Heirs of Chilkuri Christopher Paul S/o late Chilkuri Nathaniel who died on 25-02-2020 i.e., SUIT SCHEDULE-A PROPERTY All that part and parcel of House bearing No.1-1-9/9/B, admeasuring 282 square yards or 235.75 square meters, in Survey No.69, situated at Jawahar Nagar, Near Martoma Church, RTC X Roads, Bakaram, Hyderabad-20 and bounded on North: 25' Wide Road, South: 8' Wide Lane, East: Plot belongs to Ch. Keerthi Kumari, West: 25' Wide Road and SUIT SCHEDULE-B PROPERTY All that part and parcel of House bearing No.1-1-7-8, admeasuring 130 square yards, in Survey No.69, situated at Jawahar Nagar, Near Martoma Church, RTC X Roads, Bakaram, Hyderabad 500 020, and bounded on North: 25' Wide Road, South: 8' Wide Lane, East: Plot belongs to Ch. Keerthi Kumari and West: 25' Wide Road. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted **to 30.08.2024 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

**[BY ORDER OF THE COURT]**
**Sd/-**
**M.RAVI PRAKASH,**
**Advocate,**
Office at Srinagar Colony, Ameerpet, Hyderabad

---

**IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE-CUM-IX ADDL. M.M. RANGA REDDY DISTRICT AT: KUKATPALLY**
**O.S.No.114 of 2023**

**Between:**
J.Ramulu and Another ...Plaintiffs
AND
The State of Andhra Pradesh Rep by its Executive Engineer and 2 Others ...Defendants

To,
J.Yadagiri S/o Ramulu
Age: 51yrs. Oce: Business, R/o H.No.404/D. Jayabheri. Orange Country. Nanakramguda. Near Kapil Towers.Fin.District, Gachibowli, Hyd - 500032.
Also, at: R/o Krinss Villas, 1009, Near Keystone International School, Pride Honda Service Center. Nanakramguda. Hyd 500075.

Sir/Madam
Please take notice that the above Plaintiff has filed a Suit for Injunction and the same is now stands posted on 06-08-2024 for your appearance and Written Statement if any. Please make it convenient to present either in person or through Counsel before the above Hon'ble court **at 10-30 a.m. on 06-08-2024**. If you fail to appear on the above date the matter will be heard exparte.

**// By Order of the court //**
**Sd/-**
**D.Madhava Rao.**
**Advocate**
DMR LAW CHAMBERS #41. Ishaq Colony. Wellington Road, AOC Center. Secunderabad 15.
Ph: 9676736767.

---

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT: HYDERABAD**
**O.S.NO. 1577 OF 2024**

**Between:**
Pola Lakshmi Kiranmayi and others ...Plaintiffs
AND
The Greater Hyderabad Municipal Corporation and Anr. ...Defendants

To,
All Concern,

Please be informed that, the above named the PLAINTIFFS have instituted a suit against the The Greater Hyderabad Municipal Corporation and all the concern parties for Declaring the Plaintiffs as owner and possessor of Terrance and First Floor in House bearing Municipal No. 16-2-754/A/22, in Plot No. 22, admeasuring 982 Sq.Ft., with an undivided share of land admeasuring 84 Sq.Yds., out of total land admeasuring 253 Sq.Yds., situated at Gaddiannaram, Hyderabad (Hereinafter referred as Suit Schedule Property) and to further declare the Plaintiffs and as the legal heir of Late Pola Lakshmi Narayana. The said suit is posted to 06.08.2024, any party concerned with the present suit may file their Written Statement & Counters and appear before the Hon'ble Court. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent or advocate if any concern with the litigation before the abovementioned court **at 10-30 A.M on 06.08.2024.** Otherwise, the matter will take its due course.

**(BY ORDER OF THE COURT)**
**J.Swatej**
**Advocate**
O/o.3-12-74/16, Vijaya Nilayam, Mansoorabad, L.B.Nagar, Hyderabad - 500068

---

**IN THE COURT OF THE HON'BLE CHIEF JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD**
**I.A.No.1013 OF 2024**
**IN**
**AS.Sr.No.6075 OF 2024**

**BETWEEN:**
Zameer Ahmad and other
...Appellants/Plaintiffs No.1, 3 to 6
AND
Kum Divya Rani and others
...Respondent/Plaintiff No.2

**NOTICE**

Kum Divya Rani, D/o.Sri Shashank Kumar, Age: 31yrs, R/o Pent House, 6th Floor, H.No.10-2-350, Prasanka Prasanka Classic, Classic, Asif Nagar, Hyderabad.

As per the instructions of my clients Mr.Zameer Ahmad and others, I am hereby issuing following notice
That my clients have filed First Appeal aggrieved by the Judgment and Decree dated 16-11-2023 passed in OS No.2157 of 2019 on the file of Hen'ble IX Junior Civil Judge, City Civil Court at Hyderabad, along with Condone Delay Petition, whereas the Hon'ble Court Ordered to issue notice through paper publication and posted the matter on 13-08-2024 for hearing and appearance.
Hence, take Notice and appear in the above matter before the Hon'ble Court either in person or through your counsel, otherwise the matter will be heard ex-parte.

**//BY ORDER OF THE COURT//**
**M.A.K. MUKHEED**
**MOHD. ASIF, VAKALATUNNISA**
**Advocates**
Flat No.201, 2nd Floor, MaaGayathri Plaza, Beside Indian Bank, Barkatpura, Hyderabad
Cell: 9848933601

## ప్రజల పత్రిక నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు



ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల పక్ష పాతిగా పేరొందిన నవ తెలంగాణ పత్రిక 9 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా పత్రిక యాజమాన్యానికి , సిబ్బందికి, జర్నలిస్టులకు నవతెలంగాణ కుటుంబ సభ్యులు శుభా కాంక్షలు... నవతెలంగాణ పత్రిక ఇంకా లోతైన విశ్లేషణలతో ముం దుకు వెళ్లాలి. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారాధిగా నవతెలంగాణ తన పాత్రను మరింతగా ముందుకు తీసుకెళ్లాలని కోరుకుంటున్నాము.

**తోటకూర వజ్రేష్ యాదవ్, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు**

## ప్రజల కష్టాలు తెలిసిన ప్రతిక నవతెలంగాణ

**జక్క వెంకట్ రెడ్డి, మేయర్ పీర్జాదిగూడ కార్పోరేషన్**



నేడు మీడియా ఒక వర్గానికే పరిమితమైన వేళ రాష్ట్రంలోని కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతై నిలిచింది నవతెలంగాణ తెలుగు దినపత్రిక. అనేక ఆటంకాలను ధైర్యంగా ఎదుర్కోని సిబ్బందే యాజమాన్యంగా భావించే పత్రిక నవతెలంగాణ పత్రిక 9 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నవతెలంగాణ కుటుంబ సభ్యులకు హర్దిక శుభాకాంక్షలు.

## ప్రజా సమస్యలపై దూర దృష్టి ఉన్న పత్రిక నవతెలంగాణ

**తుంగతుర్తి రవి, కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ కార్పోరేషన్ అధ్యక్షులు**



ప్రజా సమస్యల పరిష్కారంలో ఎవరి ప్రలోభాలకు లోంగకుండా సమస్యల పరిష్కారానికి దూర దృష్టితో అలోచించి ప్రజలను చైతన్యం చేయడంలో నవతెలంగాణ తెలుగు దిన పత్రిక పాత్ర అమోఘమైంది. సమాజీక న్యాయంతో అందరికి అన్ని రకాల హక్కులు అందాలంటూ తనదైన శైలిలో వార్త కథనాలు అందించే పత్రిక నవ తెలంగాణ నేడు తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బంది కి, జర్నలిస్టులకు హర్దిక శుభాకాంక్షలు.



నవతెలంగాణ తెలుగు దినపత్రిక తొమ్మిది సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని.. పదో వసంతంలోకి అడుగుపెడుతుండటంతో నవతెలంగాణ యాజమాన్యానికి, ఉద్యోగులకు, సిబ్బందికి, శ్రేయోభిలాషులకు నా ప్రత్యేక శుభాకాంక్షలు. అభినందనలు. నిజాన్ని నిర్భయంగా చెబుతూ.. ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని మనసారా కోరుకుంటు న్నాను. నవతెలంగాణ దినపత్రిక అంచెలంచెలుగా మరింత ఎదగాలని ఆకాంక్షిస్తూ..
పదోవ వారికోత్సవ శుభాకాంక్షలు.

**అనుదీప్ దురిశెట్టి, కలెక్టర్, హైదరాబాద్ జిల్లా**

## అన్ని వర్గాల ప్రతిక నవతెలంగాణ



ఈ రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై తనదైన శైలిలో గళాన్ని వినిపించే పత్రిక నవతెలంగాణ కులం, మతం, వర్గం అనే తేదాలు లేకుండా సామాజిక దృష్టితో అన్ని వర్గాల చైతన్యం కోసం నిరంతరం పరితపించే నవతెలంగాణ పత్రికకు తొమ్మిదో వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**మంద సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బోడుప్పల్ నగర పాలక సంస్థ**

## నవతెలంగాణకు శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లో ఆటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారాధిగా ఉంటు నిరంతరం ప్రజా సమ స్యల పరిష్కారంలో ముందుం టున్న నవతెలంగాణ తెలుగు దిన పత్రిక విజయవంతంగా 9 సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా నవ తెలంగాణ తెలుగు దిన ప్రతిక కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు. భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడిని కొనసాగించాలని కోరుకుంటున్నాము.

**తోటకూర అజయ్ యాదవ్, మేయర్ బోడుప్పల్ కార్పోరేషన్**



అంబర్‌పేట బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్ధార్థ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫలహారం బండి తొట్టెల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ వెంకటేశ్, సీనియర్ నాయకులు ఎర్రబోలు నరసింహారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

## నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే పత్రిక నవ తెలంగాణ దినపత్రిక



నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే పత్రిక నవ తెలంగాణ దినపత్రిక. ఆ పత్రిక ప్రకటన కర్తలకు పాఠకులకు మరింత దగ్గర అవ్వాలని ఆశిస్తూ 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**డా.జీ. రామేశ్వర్ రావు, డైరెక్టర్, ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా.**

## ముషీరాబాద్ టీఐ-3 మేనేజర్‌గా నరసింహా పదవీ విరమణ



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ముషీరాబాద్ డిపోలో టీఐ-3 మేనేజర్‌గా పదవీ నిర్వ హిస్తున్న నిసా నరసింహా గౌడ్ బుధవారం ముషీరాబాద్ డిపోలో కుటుంబ సభ్యులు బంధుమిత్రుల నడుమ తన పద వి విరమణ గావించారు. 1987లో బర్కత్‌పూర డిపోలో కండక్టర్‌గా తన ప్రస్థానం ప్రారంభించి అంచలంచెలుగా ఎదుగుతూ 2013లో ఏడీసీగా పదోన్నతి పొంది ముషీరాబా ద్ డిపోలో టీఐ-3 స్టేషన్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ గావించారు. 38 సంవత్సరాలుగా ఆర్టీసీకి సేవలందిస్తూ కార్మికుల సంక్షేమా నికి నిరంతరం కృషి చేసి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చారు. ఈ సందర్భంగా నిసా నరసింహా గౌడ్ మాట్లాడుతూ.. ఆర్టీసీకి సేవ చేయడం అనేది ఎంతో సంతోషకరం ఇస్తుందన్నారు. ఆర్టీసీని వీడి వెళుతున్నందుకు బాధగా ఉన్న రాజకీయాల్లో ప్రవేశించి ప్రజలకు సేవ చేయడానికి పూర్తి సమయం కేటాయించడాని కి ప్రజల్లోకి వెళ్లడానికి సంతోషంగా ఉందన్నారు. తన పదవి విరమణలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## రవాణా కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- ఆటో డ్రైవర్ల ఆందోళనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందేం దుకు అసంఘటిత రంగంలో ఉన్న రవాణా కార్మికులకు కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మేరకు తక్షణమే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలనీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు డిమాండ్ చేశారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆటో రిక్షా డ్రైవర్స్ యూని యన్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో బుధవారం ఇందిరా పార్క్, ధర్నా చౌక్‌లో ఆటో డ్రైవర్లతో భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు కె. జములయ్య అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ 2014 సంవత్సరం నుంచి ఆటో మీటర్ చార్జీలు పెంచకుండా, ఆటో డ్రైవర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరిం చకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని విమర్శిం చారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యా వసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆటో, క్యాబ్ మీటర్ ఛార్జీలు పెంచాలని, పెరిగిన జనా భాకు అనుగుణంగా ప్రయాణ సౌకర్యం కోసం కొత్త ఆటో పర్మిట్లను జారీచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మహిళల ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయా ణం వల్ల ఆటో, క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపో తున్నారని, వారిని ప్రభుత్వమే ఆదుకోవాల న్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి రూ. 12 వేలు ఆర్థిక సహాయం అందజేసే కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంక టేశం మాట్లాడుతూ. ఆటో మీటర్ చార్జీలు వెంట నే పెంచి, అక్రమంగా రోడ్లపై తిరుగుతున్న ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలను నిషేధించాలని అలాగే గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్తగా 20 ఆటో పేర్మిట్లను జారీ చేయాలని, స్కూల్ ఆటో, వ్యాన్‌లపై ఆర్టీఏ, ట్రాఫిక్ పోలీసుల దాడులను ఆపాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జముల య్య మాట్లాడుతూ.. 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా రూ. 10 లక్షలు ఇచ్చి, సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని, మహాలక్ష్మి పథకం ద్వారా నష్ట పోతున్న ఆటో డ్రైవర్లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్సు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి. ఇమ్రాన్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్య దర్శి కమతం యాదగిరి, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రావు, రాష్ట్ర కార్యదర్శులు సామల భాస్కర్, శోభన్, సాయిలు, హరి సింగ్ నాయక్, క్యాబ్స్ యూనియన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ గౌడ్, యూనియన్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యద ర్శి సిహెచ్. జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 'మొదటి త్రైమాసిక ఫలితాలను ప్రకటించిన బ్యాంక్ ఆఫ్ బరోడా'

**నవతెలంగాణ-హిమాయత్ నగర్**

ఆర్థిక సంవత్సరం 2024-25 గాను మొదటి త్రైమాసిక ఫలితాలను బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రకటించింది. ఈ మేరకు బుధవారం హిమాయత్ నగర్ లోని బ్రాంచీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బ్యాంక్ ఆఫ్ బరోడా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ ఛాయానీ మాట్లాడుతూ రూ.4,458 కోట్ల నికర లాభంతో రూ.11.05 కోట్ల డిపాజిట్లతో 9332 ప్రొవిజన్ కవరేజ్ రేషియోతో బ్యాంకు పట్టిష్టంగా ఉందని తెలిపారు. ఆస్తులపై రాబడి స్థిరంగా ఉందన్నారు. గ్లోబల్ మార్జిన్ నికర వడ్డీ 3.18గా ఉం దని చెప్పారు. దేశవ్యాప్తంగా 8,266 బ్రాంచ్‌లు, 10,419 ఏటీఎం సెంటర్ల తో బ్యాంకు విరాజిల్లుతుందన్నారు. 17 దేశాల్లో 84 బ్యాంకులతో విస్తరించామ న్నారు. గ్లోబల్ డిపాజిట్స్ 8.9 శాతం, డొమెస్టిక్ డిపాజిట్స్ 5.3 శాతం ఉందని వివరించారు. ఖాతాదారులకు విస్తృత మై న సేవలు అందిస్తూ బ్యాంక్ ఆఫ్ బరో డా అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు.

## 'సమాజ్ వాదీ పార్టీ దేశంలో అతిపెద్ద మూడో జాతీయ రాజకీయ పార్టీ'

- సమాజ్ వాదీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సింహాద్రి



**నవతెలంగాణ-హిమాయత్‌నగర్**

దేశంలో అతిపెద్ద మూడవ జాతీయ రాజకీయ పార్టీగా సమాజ్ వాదీ పార్టీ ఎదగడం ఎంతో గొప్ప విషయమని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రొఫెసర్ ఎస్.సింహాద్రి అన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమాజ్ వాదీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ రాష్ట్రంలో తమ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్‌తో కలిసి రాష్ట్రంలో ముందుకెళ్తామన్నారు. దేశంలో కులగణన ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ కేవలం సిద్ధాంతాలు, మతత త్వం గురించి మాత్రమే ఎన్నికల్లో ప్రచారం చేసిం దని, రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్రలకు పాల్పడు తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డా.నిమ్మతోట వెంకటేశ్వర్లుతో పాటు అనేక మంది సమాజ్ వాదీ పార్టీలో చేరారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కల బాబు గౌడ్, కోశాధికారి స్వరూపరాణి, కార్యదర్శి శ్రీహరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన అంశంలో పార్టీలు పూటకో మాట..

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ



**నవతెలంగాణ-ముషీరాబాద్**

కులగణన అంశంలో బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో సహా అన్ని రాజకీయ పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు డిమాండ్ చేస్తూ అధికారంలోకి రాగానే అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విద్యానగర్ బీసీ భవన్‌లో కుల గణన అంశంపై బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎర్ర సత్యనారాయణ హాజరై మాట్లా డుతూ.. కులాల లేని వారే కులగణన కోరుతున్నారనే బీజేపీ వాదనను, కులగణన ద్వారా బీసీ రిజర్వేషన్లు పెంపు అంశాన్ని దాట వేద్దామనే జానారెడ్డి వ్యాఖ్యలను ఏజీ అడిషనల్ ఏజీ పోస్టులలో బీసీల నియామకం అంశంలో తనకి ఏమాత్రం ఇంటరెస్ట్ లేదనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యాలను అగ్రకుల అహంకార రాజ్యాంగ ధిక్కరణ వ్యాఖ్యలుగా తెలంగాణ బీసీ సంఘం భావి స్తుందన్నారు. గతంలో బీజేపీ, బీఆర్ఎస్‌లో 2010-11 సంవత్సరాలలో కుల గణన డిమాండ్లకు ఉద్యమ సహకారం ఇచ్చి పార్లమెంటులో రాజ్ నాథ్ సింగ్ సైతం ప్రస్తావించి అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరా లలో అందుకు పూర్తి విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆయ న తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ కుల గణనకు ఉద్యమిస్తున్న ఈ తరుణంలో ఈ అంశంలో నిజాయితీ ఉంటే కుల గణన బీసీ రిజర్వేషన్ల జనాభా తమాషా పెంపు జరిగితే షెడ్యూలు 9లో పెట్టించేందుకు సహక రిస్తారని ప్రశ్నించారు. ఈ సమావేశంలో రాజ్ కుమార్, జీలపల్లి అంజి, వేముల రామకృష్ణ, హరికృష్ణ, ప్రీతం తదితరులు పాల్గొన్నారు.

## 'సకురా సైన్స్' రాష్ట్ర స్థాయి పరీక్షకు మల్లిఖార్జున్



**నవతెలంగాణ-సిటీబ్యూరో**

జపాన్‌లో నవంబర్ 10నుంచి 16వరకు నిర్వహించనున్న సకురా సైన్స్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తాజాగా విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహిం చారు. అర్హత కలిగిన 43మంది జిల్లాలోని కేజీబీవీ, మోడల్ స్కూల్, రెసిడెన్షియ ల్ పాఠశాలల్లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న, 10వ తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో రాష్ట్ర గురుకుల విద్యాలయా ల సంస్థ బాయ్స్ బోరబండ హైదరాబాద్ విద్యార్థి వై. మల్లిఖార్జున్ ప్రతిభ చాటి ఎంపికైనట్టు డీఈవో రోహిణి, డీఎస్వో ధర్మేంద్‌రావ్ తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 33 మంది విద్యార్థులను ఎంపిక చేసి, రాష్ట్రస్థాయిలో స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐదుగురిని నవంబర్ లో ప్రభుత్వం జపాన్‌కు పంపించనుంది. ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి స్క్రీనింగ్ పరీక్షలో మల్లిఖార్జున్ విజయం సాధించాలని డీఈవో రోహిణి, డీఎస్వో ధర్మేం దర్ రావ్, హెడ్‌మాస్టర్ జి.రమణమ్మ, గైడ్ టీచర్ డి.సురేష్ ఆకాంక్షించారు.

## విద్య రంగానికి బడ్జెట్‌లో 30 శాతం నిధులకు పోరాడాలి

- పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు
- మాజీమంత్రి తన్నీరు హరీశ్‌రావుకు వినతి



**నవతెలంగాణ-ముషీరాబాద్**

ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్‌షిపులు విద్య రంగానికి బడ్జెట్‌లో 30 శాతం కేటాయించాలని, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, విశ్వవిద్యాలయాల్లో శాశ్వత వైస్ ఛాన్సలర్ నియమించాలని పీడీఎస్‌యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ను తమ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజులు మాట్లాడుతూ.. విద్యా, వైద్య రంగాలు అభివృద్ధి చెందినప్పుడే మానవ సమాజం ఆరోగ్య వంతంగా ఉంటుందని ఇది దేశ అభివృద్ధి పురోగమనంలో కీలకపాత్ర వహిస్తుందని తెలిపారు. ప్రధానంగా విద్యా రంగా నికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం, మౌలిక వసతు లు కల్పించకపోవడం, అవసరమైన స్థాయిలో బోధన సిబ్బం దిని నియమించకపోవడం, తదితర సమస్యలను పరిష్కరిం చకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తూ వహిస్తున్నారన్నారు. విద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రస్తుతం కేటాయించిన నిధులు 2292 కోట్లు అంటే 7.31% మాత్రమే. ఈ నిధులు ఏమాత్రం సరిపోవు అందువలన 30 శాతం నిధులు కేటాయించాల్సిన అవసరముందన్నారు. విద్యా సంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంలోనూ కనీస సౌకర్యా లు కల్పించడంలో తగిన శ్రద్ధ చూపాలని విశ్వవిద్యాలయాలు ప్రజాస్వామ్య వాతావరణం, విద్య ప్రమాణాలు విలువలు పెంపొందడానికి శాశ్వత వైస్ ఛాన్సలర్లను నియమించాలని కోరారు. ఈ సమస్యలపై హరీష్ రావు సానుకూలంగా స్పం దించారని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి ప్రణయ్, మంద నవీన్, రాష్ట్ర నాయకులు తీగల శ్యామ్, యశ్వంత్ లు పాల్గొన్నారు.

## ప్రకృతి సంపదను కాపాడేందుకు కృషి చేయాలి




- చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ డా.ఎలూసింగ్ మేరు

**నవతెలంగాణ-ధూల్‌పేట్**

పర్యావరణ పరిరక్షణ, ప్రకృతి సంపదను కాపాడేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ డాక్టర్. ఎలూసింగ్ మేరు పిలుపునిచ్చారు. నెహ్రూ జూలాజికల్ పార్కులో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం, అంత ర్జాతీయ పులుల దినోత్సవం పురస్కరించుకొని జులై 25న విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. మంగళవారం జరిగిన అవార్డుల ప్రదా నోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు మెమెంటోలను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైన వృక్ష సంపదతో పాటు అన్ని జాతుల జంతు జాలంతో వన్యప్రాణుల సంరక్షణలో ముందుందని తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, కవాల్ టైగర్ రిజర్వ్ అనే రెండు టైగర్ రిజర్వులకు ఆతిథ్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. టైగర్ సెన్సెస్ ప్రకారం మన దేశంలో పులుల సంఖ్య పెరిగిందన్నారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ పులుల సంరక్షణ, పెంపకంలో కీలక పాత్ర పోషిస్తుందని వ్యాఖ్యానిం చారు. తార అనే ఆడ తెల్లపులి ఈ ఏడాది జూన్ 9న రెండు చిన్న పిల్ల లకు (ఆడ, మగ )జన్మనిచ్చిందన్నారు. వీటి పేర్లను జూ పార్క్ జిమెయిల్‌కు పంపవలసిందిగా ప్రజలను కోరడం జరిగిందన్నారు. జూ పార్క్ క్యూరేటర్ సునీల్ ఎస్. హిరేమత్ మాట్లాడు తూ.. పర్యావరణ పరిరక్షణ మనం దరి బాధ్యత అన్నారు. వర్షాన్ని కూడా లెక్కచేయ కుండా 38 ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు చెందిన 682 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నార న్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలందరికీ జూ అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యూరేటర్ ఎ. నాగ మణి, డైరెక్టర్ వెట్ డాక్టర్ ఎం.ఏ. హకీమ్, జూ అధికా రులు సతీష్ బాబు, అమృతమ్మ, లక్ష్మణ్, అనిత, మాధవి లత, డాక్టర్. లక్ష్మీనారాయణ, డాక్టర్. బాబురావు, పిఆర్ ఎ హని ఫుల్లా, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇచ్చిన పదోన్నతులను రద్దు చేయాలి



- ఎస్జీటీ టీచర్ బూర శ్రీనివాస్

**నవతెలంగాణ-అంబర్‌పేట**

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎస్జీటీ టీచర్లు కూతాడి వనిత, గగులోతు ప్రసాద్ రావులకు పదోన్నతులు కల్పించారని ఎస్జీటీ టీచర్, వికలాంగుడు బూర శ్రీనివాస్ ఆరోపించారు. అక్రమంగా ఇచ్చిన పదోన్నతులను ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ న్యూస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోస్టర్ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ఇద్దరికి పదోన్నతులు కల్పించరన్నారు. హైకోర్టు పదోన్నతి ఇవ్వాలని ఇచ్చిన ఉత్తర్వు లను హైదరాబాద్ డీఈఓ రోహిణి తుంగలో తొక్కారని ఆరోపించారు. న్యాయంగా నాకు రావాల్సిన పదోన్నతి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు అమలు చేయక, సర్వీస్ నిబంధనలు పాటించకుండా తనకు అన్యాయం చేశారని ఆరోపించారు. దివ్యాంగుడు అయిన తనకే ఇలాంటి పరిస్థితి ఎదురైతే మిగతా వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి వెంట నే స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఆపరేటర్ నుంచి అసిస్టెంట్ ఎడిటర్‌గా..

నేర్చుకోవాలనే తపన ముఖ్యం. ఓర్పూ, నేర్పూ ఎదుటివారి నుంచి నేర్చుకోవాలనే నమ్రతా చాలా అవసరం. ప్రజల పట్ల నిబద్ధత కలిగి ఉండాలి. ప్రజాప్రయోజనాలకు హాని కలిగే విధంగా ఏ ఒక్క జర్నలిస్టూ రాయొద్దని నా సూచన.

నవతెలంగాణ 2015-2024 ANNIVERSARY CELEBRATIONS



**తండ్రే ఆమె రోల్‌మోడల్..! తండ్రి చెప్పినట్టే డిగ్రీ పరీక్షలు చివరిరోజే హైదరాబాద్ వచ్చేశారు. పని నేర్చుకునేందుకు ప్రజాశక్తి కార్యాలయానికి వెళ్లారు. ప్రజాశక్తి ప్రజల పత్రిక. కష్టజీవుల శ్రేయోభిలాషి అని బలమైన నమ్మకం కలిగింది. తనను తాను తీర్చిదిద్దుకునేందుకు పునాది పడింది. ఆమే జి.రాజకుమారి. ప్రజాశక్తిలో టెలీప్రింటర్ ఆపరేటర్‌గా ప్రవేశించి అసిస్టెంట్ ఎడిటర్ హోదాలో రిటైర్ అయ్యారు. రాష్ట్ర విభజన అనంతరం నవతెలంగాణతో కూడా కలిసి మొత్తం 39 ఏండ్లు పని చేశారు. నవతెలంగాణ 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి, నవతెలంగాణతో పెనవేసుకున్న ఆమె అనుభవాలు పంచుకునేందుకు మానవి ఆమెను పలకరించింది.**

**? మీ బాల్యం.. చదువు ఎలా సాగింది?**

అమ్మ ద్రౌపది. నాన్న గుండాబత్తుల ఆంజనేయులు. నాన్న కమ్యూనిస్టు. మచిలీపట్నం మొదటి ఎమ్మెల్యే. ఒక కమ్యూనిస్టుగా నిత్యం పేదల మధ్యే ఉండేవారు. ఇంటికొచ్చిన తరువాత పేదలు మాతో వారి సమస్యలు చెబుతుండేవారు. ఆ ప్రభావం నాపై ఉంది. నాన్నలాగే పని చేయాలనిపించింది. మేం ముగ్గురు అక్క చెల్లెళ్లం. ఒక తమ్ముడు. పెంపకంలో ఆడా మగా తేడా చూపలేదు. అమ్మ ఆరోగ్యం బావుండేది కాదు. పెద్దక్క క్రిష్ణకుమారి మా అందరి మంచి చెడ్డలు చూస్తుండేది. మా హోమ్ వర్క్ చూడడం, ఆటపాటలూ... అన్నింట్లో ప్రోత్సహించేది. కాలేజీ చదువుకొచ్చే సరికి టైప్ రైటింగ్ తెలుగు, ఇంగ్లీష్ హయ్యర్, హిందీ ప్రవేశిక వరకూ పూర్తి చేశా.

**? ప్రజాశక్తిలో చేరాలనే ఆలోచన ఎలా వచ్చింది?**

మా ఇంటికి ప్రజాశక్తి వీక్లీ, అంతకుముందు జనశక్తి వచ్చేది. మా పెద్దక్క సోవియట్ భూమి చదివేది. మాతో చదివించేది. 1981లో ప్రజాశక్తి డైలీ కావడం, అప్పుడే నా డిగ్రీ పూర్తవడం, నేను హైదరాబాద్ రావడం వరుసగా జరిగిపోయాయి. ఇక్కడకు రాగానే ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని ప్రజాశక్తి ఆఫీసుకు వెళ్లడం, టెలీ ప్రింటర్ ఆపరేటర్‌గా నా వర్క్ ప్రజాశక్తితో మొదలయింది.

**? పత్రికలో పని ఎలా ఉండేది?**

ఇక్కడ పత్రిక ప్రత్యేకత గురించి చెప్పాలి. ప్రజాశక్తి ప్రజల పత్రిక. కష్టజీవుల పత్రిక. అందుకనుగుణంగానే యావత్తు యంత్రాంగం సమిష్టిగా పనిచేయాల్సి ఉంటుంది. ఆఫీసులో కుటుంబ వాతావరణం ఉండేది. ఒక ప్రాజెక్ట్ చేయాల్సి వచ్చినప్పుడు ఉమ్మడిగా చర్చించి పని విభజన చేసుకునేవాళ్లం. చివరకు ఆఫీసు కూడా బాయ్ నుంచి ఎడిటర్ వరకూ శుభ్రం చేసుకునేవాళ్లం. మనది పురుషాధిక్య సమాజం. పురుషులు ఎక్కువమంది పనిచేసేచోట ఒక మహిళగా అక్కడ పనిచేయడం ప్రజల పత్రిక కావడంవల్లే సులువైంది. వారిలో సమభావం వల్ల సంస్థ ఒక పని అప్పగించేటప్పుడు మహిళా, పురుషుడా, తక్కువపనా, ఎక్కువపనా అని చూడలేదు. తమతో సమానంగా చూడటం, భద్రతా, ఆరోగ్యం అంశాల్లో శ్రద్ధా.. రాత్రి వరకూ పనిచేయాల్సిన రంగం.. అయినా ఏ రోజూ అభద్రతా భావానికి లోనుకావాల్సిన పరిస్థితి రాలేదు.

**? పత్రిక నుంచి నేర్చుకున్నది?**

బాధ్యులు బాధ్యతలు అప్పచెప్పడమూ అలాగే ఉండేది. పనిలో వారు సహకరిస్తూ ప్రోత్సహించడం, ఇండిపెండెంట్ రెస్పాన్సిబిలిటీస్ అప్పగించడం, పర్యవేక్షించడం, మెలకువలు నేర్పడం రోజువారీ ప్రక్రియ. ఇలా పూలదండలో దారంలా సమిష్టిగా పని నడిచేది. ఈ ప్రాసెస్ అంతా ఒక ఉత్తమ జర్నలిస్టుగా నన్ను నేను మలుచుకోవడానికి బాగా తోడ్పడింది. పత్రికలో పని పరస్పర సంబంధం ఉంటుంది. సకాలంలో పత్రిక రావడానికి ఇది చాలా అవసరం. సమయం, సందర్భం, ఆచరణ మేళవించడం కీలకం. అప్పుడే కదా సత్ఫలితాలొస్తాయి. ఈ రూపంలో ప్రజాశక్తి, నవతెలంగాణ రెండూ అనేక అవకాశాలు నాకు కల్పించాయి. నేను ఏ మేరకు న్యాయం చేయగలిగాను, ఏ మేరకు వారి అంచనాకు తగిన విధంగా అందుకోగలిగానో తెలియదు.

**? ఎలాంటి అవకాశాలు కల్పించాయి?**

అన్నిరకాల బాధ్యతలకూ అవకాశం కల్పించాయి. ఒక టెలీప్రింటర్ ఆపరేటర్‌గా ప్రవేశించి అసిస్టెంట్ ఎడిటర్ స్థాయికి చేరుకున్నాను. రిపోర్టింగ్, డెస్క్ ఇన్‌ఛార్జిగా, మొఫషిల్ ఎడిటర్, ఫీచర్స్ చూశాను. కొన్ని సందర్భాల్లో ఫీల్డ్ అవకాశం కల్పించింది. జర్నలిజం కళాశాలలో కోచింగ్ ఇచ్చే అవకాశం దక్కింది. ఆ తరువాత కాలంలో ఎడిట్‌పేజీ బాధ్యతలు అప్పచెప్పారు. అలా జర్నలిజంలో 'అ' నుండి 'క్ష' వరకూ నేర్చుకున్నది ప్రజాశక్తిలోనే.

**? పెండ్లి తర్వాత వృత్తి జీవితానికి ఆటంకాలు రాలేదా?**

కాలేదు. అయితే సమన్వయం చేసుకునేందుకు శ్రమించాల్సి వచ్చింది. ఎస్.వీరయ్యగారితో వివాహమైంది. అప్పట్లో ఆయన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. బాబును నాతో ఆఫీసుకు తీసుకెళ్లేదాన్ని. వాడి కోసం ఆఫీసులోనే ఊయల కట్టాను. నాతోటి ఉద్యోగులు కూడా బాబును చక్కగా చూసుకునేవారు. ఆ తర్వాత మా ఆడపడుచు చూసుకుంది. అలా ఇంట్లో కూడా మంచి వాతావరణం ఉండేది. అత్తయ్య, మామయ్య అయితే తమ బిడ్డలాగే నన్నూ చూసారు.

**? నేటి తరం జర్నలిస్టులకు మీ సూచన?**

నేర్చుకోవాలనే తపన ముఖ్యం. ఓర్పూ, నేర్పూ ఎదుటివారి నుంచి నేర్చుకోవాలనే నమ్రతా చాలా అవసరం. ప్రజల పట్ల నిబద్ధత కలిగి ఉండాలి. ప్రజా ప్రయోజనాలకు హాని కలిగే విధంగా ఏ ఒక్క జర్నలిస్టూ రాయొద్దని నా సూచన. పనిలో నిత్యం అప్రమత్తంగా ఉండాలి. ఏ పనీ కూడా ఇది బరువేమో..మన వల్ల కాదేమో అనే సంకోచం ఉండొద్దు. మనం కూడా చేయగలం... అని భావిస్తే కచ్చితంగా ఆ పని సులువే అవుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఉద్యోగంగా కాకుండా ఉద్యమంలా భావించాలి.. ఆచరించాలి. ■



## ఫిట్‌గా ఉండాలంటే...

చాలామంది ఆరోగ్యంగా ఉండాలని ఫిజికల్‌గా ఫిట్‌గా ఉండాలని కోరుకుంటారు. కానీ అందుకు కావలసిన జీవన విధానాన్ని మాత్రం అనుసరించరు. ఫలితంగా అనారోగ్యం బారిన పడతారు. ఆరోగ్యం కోసం ఏం చేసినా అది షార్ట్ టర్మ్ మాత్రమే చేస్తారు. కొద్ది రోజులు జిమ్ చేయడం, కొద్ది రోజులు యోగా చేయడం, కొద్దిరోజులు డైట్ ఫాలో అవడం... ఇలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి.

ఆరోగ్యంగా ఉండాలంటే, శారీరకంగా ఫిట్‌గా ఉండాలంటే క్రమబద్ధమైన జీవన విధానం ఉండాలనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఆరోగ్యం కోసం ఎటువంటి షార్ట్ కట్ లు ఉండవు. కచ్చితంగా ఎప్పుడు పాటించవలసిన నియమాలే ఉంటాయి. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు ప్రతిరోజూ కనీసం అరగంట నుండి గంట సేపు వ్యాయామం చేయాలి.

క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలి. సమయం ప్రకారం ఆహారాన్ని తినాలి. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ, ఏది పడితే అది తినడం మంచిది కాదు. సమయం ప్రకారం మంచి పౌష్టికాహారాన్ని తినాలి. అన్ని పోషకాలు ఉన్న ఆహారంపై అవగాహన ఉండాలి. అలాంటి ఆహారమే తీసుకోవాలి.

కచ్చితంగా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. శరీరానికి కావలసిన ఆహారాన్ని ఇచ్చి, కావలసినంత విశ్రాంతినిచ్చి అవసరమైనంత శ్రమ చేసినప్పుడే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. ఫిజికల్ గా ఫిట్ గా ఉండడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆరోగ్యంగాను, ఫిట్ గాను ఉండాలి అనుకునేవారు జిమ్ లని, ఏరోబిక్స్ అని పరుగులు పెట్టకుండా ప్రతిరోజు వ్యాయామం చేయడాన్ని అలవర్చుకోవాలి.

ఏది చేసినా అది జీవితంలో భాగం కావాలి. ఇక వ్యాయామం చేయలేము అనేవారు తప్పనిసరిగా రోజుకు పదివేల అడుగులు నడిచి తీరాలి. ఈ పని ఎవరైతే చేస్తారో వారు తప్పనిసరిగా బరువు తగ్గుతారు. ఆరోగ్యంగా ఉంటారు. ఫిజికల్ గానూ ఉంటారు.

# బురద...శిధిలాల మధ్యే...

**వాయనాడ్‌లో అంతకంతకూ పెరుగుతున్న మృతులు**

**ఇప్పటివరకు 250 మంది చనిపోయారని ప్రభుత్వం ప్రకటన**

**వాయనాడ్ :** కేరళ రాష్ట్రం ప్రకృతి కోలుకోనివిధంగా దెబ్బతీసింది. బురద,శిధిలాల మధ్యే పలు ప్రాంతాల్లో విలయం కనిపిస్తోంది. వాయనాడ్ జిల్లాలో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 250 మంది చనిపోయినట్టు కేరళ వైద్యారోగ్య శాఖ ప్రకటించింది. గాయపడిన వాళ్లలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపింది. వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు భారీ వర్షంలోనే సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. రక్షించిన వాళ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వాయనాడ్‌తో పాటు మరో ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు.

**బురద, శిథిలాలతో నిండిపోయిన చూరాల్‌మలా గ్రామం**

కేరళలోని వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో పలు గ్రామాలను పెద్ద ఎత్తున వరద నీరు చుట్టుముట్టి పెను విధ్వంసాన్ని సృష్టించింది. దీని ధాటికి చూరాల్‌మలా గ్రామం దాదాపుగా నామరూపాలు లేకుండా పోయింది. నివాస గృహాలు, దుకాణాలు నేలమట్టమయ్యాయి. ఎక్కడ చూసినా బురద, శిథిలాలే కన్పిస్తున్నాయి. కార్లు, ద్విచక్ర వాహనాలు బురదలో కూరుకుపోయాయి. మెప్పాడి పంచాయతీ పరిధిలోని కొండ ప్రాంతాల నుండి వచ్చిపడిన వరదల కారణంగా రాత్రికి రాత్రే చూరాల్‌మలా గ్రామ స్వరూపమే మారిపోయింది. ముండక్కిలో మొదలైన విధ్వంసం గ్రామాన్ని అతలాకుతలం చేసింది. ఎరువార్ఘుఞ్జీ నది తన గతిని మార్చుకొని గ్రామం మధ్య నుండి ప్రవహించింది. ఈ నదీ ప్రవాహానికి అంతా కొట్టుకుపోయింది. ఓ ప్లాంటేషన్‌లో పనిచేస్తున్న కార్మికుల ఆవాసాలు కూడా నీటిలో కలిసిపోయాయి.

గ్రామంలోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాల బాగా దెబ్బతిన్నది. పాతిక మంది విద్యార్థుల ఆచూకీ తెలియడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. వారి ఆచూకీ కోసం తల్లిదండ్రులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తున్నానని ఆయన చెప్పారు. ముండక్కి చేరుకునేందుకు ప్రయత్నించిన సహాయక సిబ్బంది చూరాల్‌మలా గ్రామంలోనే కొన్ని గంటల పాటు ఆగిపోవాల్సి వచ్చింది. ముండక్కిని కలిపే బ్రిడ్జి దెబ్బతినడంతో వారు అక్కడికి వెళ్లలేకపోయారు. ఇది కొండచరియలు విరిగిపడే ప్రాంతం కాదని, ఇలాంటి విషాద ఘటన జరుగుతుందని తాను ఎన్నడూ ఊహించలేదని గ్రామానికి చెందిన అలికోయా తెలిపారు. అనేక మంది గ్రామస్థులు వరద ఉధృతిలో కొట్టుకుపోయారు. వారిలో పలువురి మృతదేహాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో లభ్యమయ్యాయి.

ముండక్కిలోని ఓ కొండపై ఉన్న చిన్న చరియ ఆదివారం విరిగిపడింది. ఈ ఘటనలో నిరాశ్రయులైన వారి కోసం చూరాల్‌మలాలోని పాఠశాలలో సహాయ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సోమవారం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో వారిని మరో సురక్షిత ప్రాంతానికి తరలించారు. దీంతో మంగళవారం తెల్లవారుజామున విరిగిపడిన కొండచరియల నుంచి వారు బయటపడగలిగారు. విధ్వంసం బారి నుండి ప్రాణాలతో బయటపడిన డోలీ అనే మహిళ తన ఐదుగురు బంధువులను కోల్పోయి రోధిస్తోంది. ముడక్కి నుండి ప్రజలను అధికారులు ముందుగా ఖాళీ చేసి ఉంటే ప్రాణనష్టాన్ని కొంతమేర నివారించగలిగేవారని ఆమె తెలిపారు. 'సోమవారం ఉదయం నేను, నా భర్త సుల్తాన్ బతేరీ పట్టణానికి వెళ్లాము. లేకుంటే మేము కూడా శిథిలాల కింద పడి చనిపోయే వారం' అని చెప్పారు.

## వాయనాడ్‌ను ఆదుకుందాం : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో

కేరళలోని వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో బాధిత కుటుంబాలకు ఈ ఆపద సమయంలో సంఘీభావం తెలియ జేయడం, సహాయక చర్యలకు మద్దతును అందించడం చాలా అవసరమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఉదారంగా విరాళం ఇవ్వడం ద్వారా సంఘీభావాన్ని తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు పొలిట్‌బ్యూరో బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడడం వల్ల 250 మంది ప్రాణాలు కోల్పోయారని, 200 మంది గాయపడ్డారని తెలిపింది. సహా యక చర్యలను వేగవంతం చేయడానికి, బాధిత కుటుంబాలకు పునరావాసం, సహాయం చేయడం కోసం కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని పొలిట్‌బ్యూరో తెలిపింది. ఈ సహాయక చర్యల్లో సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు కూడా విరివిగా పాల్గొంటున్నాయని తెలిపింది. బాధితులకు సహాయం చేయడం కోసం వాయనాడ్ రిలీఫ్ ఫండ్ పేరుతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసినట్టు తెలిపింది. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ కార్యాలయం (ఎ.కె. గోపాలన్ భవన్, 27-29 భాయి విర్ సింగ్ మార్గ్, న్యూఢిల్లీ-110 001) వద్ద ఈ నిధి ఏర్పాటు చేసినట్టు తెలిపింది. ఈ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ కూడా విజ్ఞప్తి చేసింది. ఈ నిధి యొక్క బ్యాంక్ ఖాతా వివరాలను త్వరలో బహిరంగ పరుస్తామని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో తన ప్రకటనలో తెలిపింది.

# గంటకు 13 నేరాలు

**గుజరాత్‌లో రెచ్చిపోతున్న సైబర్ మోసగాళ్లు**

**హ్యాకింగ్‌కు గురైన హోం మంత్రి, సూరత్ సీపీ ఫేస్‌బుక్ ఖాతాలు**

**అహ్మదాబాద్ :** ప్రధాని నరేంద్ర మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో సైబర్ నేరాలు పెచ్చుమీరి పోతున్నాయి. ప్రతి గంటకు 13 నేరాలు నమోదవుతున్నాయి. సోమవారం రాత్రి సాక్షాత్తూ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వి, సూరత్ పోలీస్ కమిషనర్ అనుపమ్ గెహ్లాట్ ఫేస్‌బుక్ ఖాతాలు హ్యాకింగ్‌కు గురయ్యాయి. దీనిని బట్టి ఆ రాష్ట్రంలో సైబర్ నేరాలు ఏ స్థాయికి చేరాయో అర్థమవుతుంది. రాష్ట్రంలో గత సంవత్సరం 1,21,701 సైబర్ మోసాల కేసులు నమోదయ్యాయి. ప్రతి రోజూ 333 కేసులు వెలుగు చూస్తున్నాయి. ఈ నేరాల కారణంగా గత సంవత్సరం రాష్ట్రం రూ.650 కోట్ల మేర ఆర్థికంగా నష్టపోయింది. ఇరువురు ప్రముఖుల ఫేస్‌బుక్ ఖాతాలు హ్యాక్ కావడంతో రాష్ట్ర సైబర్ నేరాల విభాగం రంగంలోకి దిగింది. విచారణ ప్రారంభించింది. హోం మంత్రి సంఘ్వి సామాజిక మాధ్యమంలో స్పందిస్తూ 'నా పేరుతో ఓ ఫేస్‌బుక్ ఐడీ చక్కర్లు కొడుతోంది. మోసగాడి నుండి మీకు ఏదైనా సందేశం వచ్చినా లేదా అభ్యర్థన వచ్చినా స్పందించవద్దు. వెంటనే ఫిర్యాదు చేయండి' అని కోరారు. రాష్ట్రంలో గత సంవత్సరం సైబర్ నేరాలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదుల్లో ఇప్పటికీ 49,220 అపరిష్కృతంగానే ఉన్నాయి. దీనికితోడు సైబర్ మోసగాళ్లు గుజరాత్ పౌరులను మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. కాగా ఫేస్‌బుక్ ఖాతాల హ్యాకింగ్‌పై కాంగ్రెస్ ప్రతినిధి హిరేన్ బంకర్ స్పందిస్తూ గుజరాత్ ప్రభుత్వంపై విమర్శలు సంధించారు. డిజిటల్ బందిపోట్ల దాడి నుండి హోం మంత్రికే రక్షణ లేకపోతే రాష్ట్రంలోని సాధారణ పౌరులకు భద్రత ఎలా ఉంటుందని ప్రశ్నించారు. వనరుల కొరత కారణంగానే ఆన్‌లైన్ కుంభకోణాలు, ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని అంటూ గుజరాత్‌లో కేవలం 14 సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు.

దేశంలో కూడా సైబర్ నేరాలు పెరుగుతూనే ఉన్నాయి. గత సంవత్సరం 11,28,265 కేసులు నమోదయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లో అత్యధికంగా 1,97,547 కేసులు, మహారాష్ట్రలో 1,25,153 కేసులు నమోదు కాగా గుజరాత్ మూడో స్థానంలో ఉంది.

# గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు సహా పలువురు ప్రముఖులు గవర్నర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

**గవర్నర్‌కు స్వాగతం పలికిన సీఎం**

శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ నూతన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. బుధవారం త్రిపుర నుంచి హైదరాబాద్ చేరుకున్న నూతన గవర్నర్‌కు సీఎంతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్, త్రివిధ దళాలల అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ రావు, ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయంలో సాయుధ దళాల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు.



**జిష్ణుదేవ్ వర్మ వ్యక్తిగతం**

"జిష్ణుదేవ్ వర్మ 2018 నుంచి 2023 వరకూ త్రిపుర రాష్ట్ర డిప్యూటీ సీఎంగా పని చేశారు. గతంలో బ్యాడ్మింటన్ అసోషియేషన్ ఆఫ్ ఇండియాకు అధ్యక్షులుగా సేవలందించారు. త్రిపుర రాజ కుటుంబానికి చెందిన ఆయన 1990లో బీజేపీలో చేరారు. అప్పటి నుంచి ఆ పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ వచ్చారు. త్రిపుర ప్రభుత్వంలో విద్యుత్, గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్, ఆర్థిక, ప్రణాళిక, సైన్స్అండ్ టెక్నాలజీ, పర్యావరణ శాఖల మంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. ఈ క్రమంలో ఆయనకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారు గవర్నర్ పదవిని కట్టబెట్టింది"

# పార్లమెంట్‌లో కులం కలకలం

## అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలతో పెను దుమారం

- భగ్గుమన్న ప్రతిపక్షాలు
- లోక్‌సభలో ఆందోళన...సభ వాయిదా
- ప్రధాని మోడీపై ప్రివిలేజ్ నోటీస్
- ఆయన వ్యాఖ్యలు రాజ్యాంగ వ్యతిరేకం : ప్రతిపక్షం

**నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో**

పార్లమెంట్‌లో 'కులం' కలకలం సృష్టించింది. బీజేపీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ బుధవారం లోక్‌సభలో బడ్జెట్‌పై జరిగిన చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ఉద్దేశించి తమది ఏ కులమో కూడా తెలియని వారు కుల గణనను కోరుతున్నారని చేసిన వ్యాఖ్యలు పెనుదుమారం రేపాయి. దీనిపై ప్రతిపక్షాలు భగ్గుమన్నాయి. లోక్‌సభలో ప్రతిపక్ష ఇండియా బ్లాక్ సభ్యులు ఆందోళన చేపట్టారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ కులం గురించి చేసిన వ్యాఖ్యల పట్ల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రశ్నోత్తరాల సమయంలో లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపీలు నినాదాలు హోరెత్తించారు. అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలను రికార్డ్ నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర మంత్రికి సిగ్గు ఉందా' అని ప్రశ్నించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేశారు.

శివసేన (యూబీటీ) నేత అనిల్ దేశాయ్ మాట్లాడుతూ పార్లమెంట్‌లో ముందుకొచ్చిన కులం అంశం రాజ్యాంగబద్ధంగా అభ్యంతరకరమైనదని అన్నారు. అనురాగ్ ఠాకూర్ వ్యాఖ్యలపై నిరసనలు సహజమైనవేనని పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం లేని వారు సైతం ఇలాంటి అంశాలు పార్లమెంట్‌లో ఎందుకు ప్రస్తావనకు వస్తున్నాయని విస్మయం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఒకరి మతం, కులం గురించి మరొకరు ప్రశ్నలు లేవనెత్తడం ఆందోళన రేకెత్తిస్తోందని పేర్కొన్నారు.

లోక్‌సభలో బీజేపీ నేతలు కులాల ప్రస్తావన తీసుకురావడంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే విస్మయం వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో కులాల ప్రస్తావన సరైంది కాదని, రాహుల్ గాంధీని అవమానించేందుకే అనురాగ్ ఠాకూర్ మాట్లాడారని, ఇది సరి కాదని చెప్పారు. ఎంతోమంది సీనియర్ బీజేపీ నేతలు కులాంతర వివాహాలు చేసుకున్నారని, ఈ విషయం వారు గుర్తెరగాలని అన్నారు. ముందు మీరు అద్దంలో చూసుకుని ఇతరుల గురించి మాట్లాడాలని బీజేపీ నేతలకు ఖర్గే హితవు పలికారు. అనురాగ్ ఠాకూర్ అపరిపక్వతతో మాట్లాడితే దాన్ని ప్రధాని మోడీ ట్వీట్ చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. పలువురు బీజేపీ నేతలు కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్నారు, వారు ప్రతి ఒక్కరి కులం గురించి అడుగుతారా..? ఇది తప్పని, దీన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని ఖర్గే పేర్కొన్నారు. ప్రధాని మోడీ ట్వీట్‌ను కూడా తాను ఖండిస్తున్నానని చెప్పారు. ఎక్కడ మాట్లాడాలి, దేన్ని సమర్థించాలనేది ప్రధాని మోడీ తెలుసుకోవాలని హితవు పలికారు. ఈ విషయం పక్కనపెట్టి సెంటిమెంట్లను రగిలించేందుకు ప్రధాని మోడీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్‌లో దీన్ని అనుమతించరాదని ఖర్గే స్పష్టం చేశారు. "సామాజిక, ఆర్థిక కుల గణన అనేది ఈ దేశంలోని 80 శాతం మంది ప్రజల డిమాండ్. బీజేపీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు 80 శాతం ప్రజలను అవమానించడమే" అని ప్రియాంక గాంధీ ఎక్స్‌లో ఒక పోస్ట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ జనాభాలో 80 శాతం మందిని ఇప్పుడు పార్లమెంటులో అవమానిస్తారా? అని ఆమె ప్రశ్నించారు.

**కులగణన ప్రాతిపదికన 'దేశాన్ని విభజించడానికే' : కిరణ్ రిజిజు**

కులం గురించి అడగడంలో తప్పు లేదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. రాహుల్‌గాంధీ కుల గణన ప్రాతిపదికన "దేశాన్ని విభజించడానికి" ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. ప్రజలను విభజించే ప్రయత్నాల్లో విజయం సాధించేందుకు కాంగ్రెస్‌ను బీజేపీ అనుమతించబోదని అన్నారు. 'కులం' వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జయంత్ చౌదరి మాట్లాడుతూ "నవ భారతదేశం ఒక కొత్త కలను చూసింది. ప్రతిదానిని కులంతో ముడిపెట్టడం సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తులు మాత్రమే చేయగలరు" అని అన్నారు.

**ప్రధాని మోడీపై ప్రివిలేజ్ నోటీస్**

లోక్‌సభలో కులాల గొడవ నేపథ్యంలో కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రసంగానికి ప్రధాని మోడీ మద్దతిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్‌ను ఇచ్చింది. కాంగ్రెస్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ఈ మేరకు బుధవారం ఫిర్యాదు చేశారు. లోక్‌సభలో అనురాగ్ ఠాకూర్ ప్రసంగాన్ని ప్రధాని మోడీ ప్రశంసించారు. ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'నా యంగ్, ఎనర్జిటిక్ సహోద్యోగి అనురాగ్ ఠాకూర్ చేసిన ఈ ప్రసంగాన్ని తప్పక వినాలి. వాస్తవాలు, హాస్యంతో కలగలిసిన ఇది 'ఇండియా' ఫోరం డర్టీ రాజకీయాలను బట్టబయలు చేస్తుంది' అని అందులో పేర్కొన్నారు. మరోవైపు లోక్‌సభకు సంబంధించిన వివాదాస్పద వీడియో క్లిప్‌ను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో షేర్ చేయడంపై కాంగ్రెస్ మండిపడింది. ఇది అత్యంత దుర్వినియోగం, రాజ్యాంగ విరుద్ధమని విమర్శించింది. ప్రధాని మోడీ పార్లమెంటరీ ప్రత్యేకాధికారాలను తీవ్రంగా ఉల్లంఘించారని ఆరోపించింది. దీంతో మోడీకి వ్యతిరేకంగా ప్రత్యేక అధికార తీర్మానాన్ని తీసుకొచ్చింది. పంజాబ్ మాజీ సీఎం, జలంధర్ ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ ఈ మేరకు ప్రధాని మోడీపై లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ఫిర్యాదు చేశారు.

నవతెలంగాణ

# వార్షికోత్సవం

ప్రత్యేక అనుబంధం

హైదరాబాద్ | గురువారం

01 ఆగస్టు - 2024

16

ADVT FEATURE


## నవతెలంగాణకు హార్దిక శుభాకాంక్షలు



నవతెలంగాణ దినపత్రిక 9 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకుని, 10వ వసంతంలో అడుగు పెడుతుండడంతో నవ తెలంగాణ యాజమాన్యానికి, శ్రేయోభిలాషులకు నా ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు. ఒక నిబద్ధతతో వార్తను వార్తగా ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ఎన్నో ఉన్నత మైన ప్రమాణాలను నవతెలం గాణ పాటిస్తుంది. ప్రెస్ అంటేనే ఫోర్త్ ఎస్టేట్ అని మనం ఫ్రెంచ్ రెవెల్యూషన్ నుంచి చదువుకున్నాం. అప్పటి నుంచి సమాజంలో ప్రెస్ అనేది ఓ ఇంపార్టెంట్ రోల్‌ను ప్లే చేస్తోంది. నవతెలంగాణ ప్రతి విలేకరితోకూడా ఎంతో ఆత్మీయ బంధం ఉంటుంది. ప్రజలను చైతన్య పరుస్తూనే తన ధర్మాన్ని పాటిస్తు న్నారు. జర్నలిజంలో ప్రొఫెషనలిజంతోపాటు మానవీయ కోణంలో వార్తా కథనాలను ప్రచురిస్తారు. అధికారులతో సైతం మంచి సంబంధాలను కొనసాగిస్తారు. నవతెలంగాణ విజయవంతంగా ముందుకెళ్లాలని కోరుకుంటున్నాను.

– రాచకొండ సీపీ సీధీర్ బాబు ఐపీఎస్.

## పేదల పక్షాన పోరాడే నవతెలంగాణ...



విజయవంతంగా 9 వసంతాలు పూర్తి చేసుకుని 10వ వసంతంలోకి అడుగుపెడుతున్న నవతెలంగాణ దినపత్రికకు హార్థిక శుభాకాంక్షలు. పేదల, కార్మికుల, కర్షక, బడుగుబలహీనుల పక్షాణా నిలబడి ఈ 9సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకోవడంలో ఎంతో కృషి ఉంది. పేదల పక్షాన నిలబడి వారి సమస్యలను నవతెలంగాణ దినపత్రిక ద్వారా అధికారులకు, ప్రభుత్వానికి, సమాజం దృష్టి తీసుకు రావడం, తద్వార సమస్యలను పరిష్కరించే విధంగా వారు ప్రయత్నం చేయడం ఎంతో హర్షించ తగ్గ విషయం. నిర్భయంగా, నిజాన్ని నిస్పక్ష పాతంగా చాటుతున్న నవతెలంగాణ దినపత్రిక ముందుముందు ఎన్నో వసంతాలు పూర్తి చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.

– ఏవీ రంగనాథ్ ఐపీఎస్, ఇవీడీఎం కమిషనర్.

## ప్రజా గొంతుకగా నిలుస్తున్న నవతెలంగాణ



సమాజ మార్పు కోసం ప్రగతిశీల భావాలతో ముందుకు సాగుతూ.. ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడుతూ.. పదో వసంతంలోకి ప్రవేశిస్తున్న నవతెలంగాణకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ, పాలక ప్రభుత్వ విధానాలను నిషితంగా విమర్శిస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక నవతెలంగాణ.

ఎం.శ్రీనివాస్, కార్యదర్శి,
సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ

## నవతెలంగాణ ప్రజల పత్రిక



'నవతెలంగాణ దినపత్రిక' ప్రజల పక్షాన నిలుస్తుంది. ప్రజలు, కార్మిక వర్గాలు వారి సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న ఉద్యమాలను ప్రచురిస్తూ, అటు ప్రజలు, ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తుంది. పాలక ప్రభుత్వం లోని మంచి, చెడులను సమాజానికి వివరిస్తుంది. నిజాలను నిర్భయంగా చెబుతూ ప్రజా గొంతుకగా నిలుస్తున్న ఏకైక పత్రిక నవతెలంగాణ దినపత్రిక. ప్రజా పక్షం వహిస్తూ, పాలక ప్రభుత్వ విధానాలను నిషితంగా విమర్శిస్తూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న ఏకైక దినపత్రిక. ఈ పత్రిక ప్రజలందరిదీ. అరింత అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షిస్తూ, 9వ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం.

– సీపీఐ(ఎం) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం




Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.



## ఇండస్ మెడికేర్ పరిశ్రమలో సీఐటీయూ జయకేతనం

- నాలుగు ఓట్లతో జె.మల్లికార్జున్ గెలుపు
- కార్మికులందరూ సమానమే.. : మల్లికార్జున్

నవతెలంగాణ-మనోహరాబాద్

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రామాయపల్లిలోని ఇండస్ మెడికేర్ కంపెనీలో బుధవారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ జయకేతనం ఎగురవేసింది. పరిశ్రమలో మొత్తం 46 ఓట్లు ఉండగా.. సీఐటీయూ తరపున నిలబడిన యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిశ్రమ అధ్యక్షులు జె.మల్లికార్జున్‌కు 25 ఓట్లు, ఐఎన్‌టీయూసీ తరపున నిలబడిన చిట్కుల్ మహిపాల్‌రెడ్డికి 21 ఓట్లు వచ్చాయి. దాంతో 4 ఓట్ల తేడాతో మల్లికార్జున్ గెలుపొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమన్నారు. గెలిచినా, ఓడినా కార్మికుల పక్షానే నిలబడతా నన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు ఉంటాయని.. ఎన్నికల అనంతరం పరిశ్రమలోని కార్మికులందరూ సమానమేనన్నారు. ఎన్నికల సందర్భంగా తాము ఇచ్చిన ప్రతి హామీనీ సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ విజయాన్ని కార్మికులకే అంకితం చేస్తున్నట్టు తెలిపారు. సీఐటీయూ విజయకేతనం ఎగరవేయడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మల్లికార్జున్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.మహేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏ.మల్లేష్, పరిశ్రమ యూనియన్ నాయకులు బాలేష్, తిరుపతి, గురుమూర్తి, ఉపేందర్, రమేష్, గోవింద్, సత్యనారాయణ, ధృశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వేతనాల చెల్లింపునకు అంగీకారం

- లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా : సీపీఐ(ఎం) నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిజామాబాద్ జిల్లా లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో బుధవారం చర్చలు జరిగాయి. రెండ్రోజుల్లో రెండు నెలల వేతనాలు చెల్లించేందుకు సంబంధిత కాంట్రాక్టర్ అంగీకరించినట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్, యూనియన్ నాయకులతో చర్చల సందర్భంగా సమ్మె కాలపు వేతనాన్ని సైతం చెల్లిస్తామన్న హామీ మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు తెలిపారు.

మూడు నెలల బకాయి వేతనాల కోసం భవిష్యత్‌లో తీసుకునే నిర్ణయం మేరకు పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలిపారు. మళ్లీ వచ్చే నెల 13న చర్చలు నిర్వహించేందుకు నిర్ణయించినట్టు చెప్పారు. ఈ చర్చల్లో కాంట్రాక్టర్ తరపున ప్రతినిధి రాజ్‌కుమార్, రాజేష్, ఇరిగేషన్ అధికారులు ఈఈ రాజ్‌కుమార్, కార్మికుల యూనియన్ అధ్యక్షులు రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు గణేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్‌లో మిగిలిన సీట్లు 10,567

- ప్రత్యేకవిడతలో 19,043 మందికి సీట్ల కేటాయింపు
- సెల్ఫ్‌రిపోర్టింగ్ గడువు నేడే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ, ఉద్యానవన, వెటర్నరీ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్ ప్రత్యేక విడత కౌన్సెలింగ్‌లో బుధవారం సాంకేతిక విద్యాశాఖ సీట్లు కేటాయించింది. ఈ మేరకు పాలిసెట్ ప్రవేశాల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన ఒక ప్రకటన విడుదల చేశారు. 114 పాలిటెక్నిక్ కాలేజీల్లో 29,610 సీట్లున్నాయని తెలిపారు. 19,043 (64.3 శాతం) మందికి సీట్లు కేటాయించామని వివరించారు. 10,567 (35.7 శాతం) సీట్లు మిగిలాయని పేర్కొన్నారు. 57 ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీల్లో 13,692 సీట్లుంటే, 10,711 (78.2 శాతం) మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. 2,981 (21.8 శాతం) సీట్లు మిగిలాయని వివరించారు. 57 ప్రయివేటు పాలిటెక్నిక్ కాలేజీల్లో 15,918 సీట్లుండగా, 8,332 (52.3 శాతం) మందికి సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. 7,586 (47.7 శాతం) సీట్లు మిగిలాయని తెలిపారు. ఫీజు చెల్లింపునకు, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసేందుకు గడువు గురువారం వరకే ఉందని పేర్కొన్నారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. అభ్యర్థులు సెంట్రలైజ్డ్ ఇంటర్నల్ స్లైడింగ్ (కాలేజీలో కేంద్రీకృత అంతర్గత స్లైడింగ్)కు ఈనెల ఐదు, ఆరు తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు చేయాలని సూచించారు. దీనికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందని వివరించారు. ఇతర వివరాల కోసం https://tgpolycet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

## కవిత, కేజ్రీవాల్, సిసోడియా జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టై తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ మాజీ మంత్రి మనీశ్ సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని రౌస్ ఎవెన్యూ (ట్రయల్) కోర్టు మరోసారి పొడిగించింది. లిక్కర్ స్కాం మనీలాండరింగ్ కేసులో ఈడీ, సీబీఐ కేసులో గతంలో విధించిన కస్టడీ బుధవారంతో ముగిసింది. దీంతో కవితను తీహార్ జైలు అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ట్రయల్ కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ముందు హాజరు పరిచారు. ఆమెతో పాటు ఇదే కేసులో తీహార్ జైల్‌లో ఉన్న ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాలను సైతం వర్చువల్ మోడ్‌లో కోర్టు ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కేంద్ర దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐ తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ... కవిత, కేజ్రీవాల్, మనీశ్ సిసోడియాల జ్యుడీషియల్ కస్టడీని పొడిగించాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. కేసు కీలక దశలో ఉన్నందున నిందితులు బయటకు వస్తే సాక్ష్యాలను ప్రభావితం చేయడం, ఆధారాలను తారుమారు చేసే అవకాశం ఉందని కోర్టుకు నివేదించారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం సీబీఐ కేసులో ఆగస్టు 9 వరకు, ఈడీ కేసులో ఆగస్టు 13 వరకు ముగ్గురి జ్యుడీషియల్ కస్టడీ పొడిగిస్తున్నట్టు వెల్లడించింది.

## ఎయిడెడ్ విద్యాసంస్థలను స్వాధీనం చేసుకోవాలి

- ప్రభుత్వానికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాఠశాలల నుంచి డిగ్రీ కాలేజీల వరకు ఎయిడెడ్ విద్యాసంస్థలు గొప్ప పాత్రను పోషిస్తున్నాయని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చెప్పారు. మాడపాటి హనుమంతరావు, వివేకానంద, కీస్ హైస్కూల్‌తోపాటు ఏవీ కాలేజీ, వీవీ కాలేజీ వంటి ప్రముఖ విద్యాసంస్థలుగా ఉన్నాయని వివరించారు. బుధవారం శాసనమండలి సమావేశంలో ప్రత్యేక ప్రస్తావన కింద ఈ అంశాన్ని ఆయన లేవనెత్తారు. 20 ఏండ్లుగా వాటిలో ఉపాధ్యాయ, అధ్యాపక నియామకాల్లేకపోవడం వల్ల చాలా విద్యాసంస్థలు మూతపడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎయిడెడ్ విద్యాసంస్థలపై ప్రభుత్వం కమిటీని వేసి అన్ని అంశాలనూ అధ్యయనం చేయాలని కోరారు. ఆ భూములను కొందరు దాతలు విరాళంగా ఇచ్చారని గుర్తు చేశారు. ఎయిడెడ్ విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సూచించారు. కొన్నింటినీ విలీనం చేసుకోవాలని కోరారు.

**మోడల్, కేజీబీవీ, గురుకులాల సిబ్బందికి ఆరోగ్య కార్డులివ్వాలి**

రాష్ట్రంలో 3.69 లక్షల మంది ఉద్యోగులు, 2.87 లక్షల మంది పెన్షనర్లున్నారని నర్సిరెడ్డి చెప్పారు. వారికి ఆరోగ్య కార్డులను ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, ఐదు రకాల గురుకులాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఇతర సిబ్బందికి ఆరోగ్య కార్డులను ఇవ్వలేదని వివరించారు. వారికి ఆరోగ్యకార్డులిచ్చి నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# 'ఫైనాన్స్' వేధింపులు

- ఈఎంఐలు కట్టలేక వీధిన పడుతున్న కుటుంబాలు
- మొదట్లో అప్పు ఇస్తమని బుజ్జగింపులు
- ఈఎంఐ ఆలస్యమైతే బెదిరింపులు
- అసలు కంటే వడ్డే అధికం
- పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
- ఫైనాన్స్ సంస్థల వేధింపులు ఆపాలి: సీపీఐ(ఎం)



'అప్పు కట్టకపోతే ఇల్లు జప్తు చేస్తం. ఊర్లో దండోరా వేయిస్తం. ఇంటి ముందు టెంట్ వేస్తం. ఇంటికి తాళమేస్తం. మీరు చావండి బతకండి.. మాకేంటీ..? మీరెవరికైనా ఫిర్యాదు కండి. సీఎంను తీసుకొచ్చినా ఏమీ కాదు. అప్పు కట్టి తీరాల్సిందే' ఇదీ.. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల వడ్డీ వ్యాపార వసూళ్ల దందా తీరు. ఆర్థిక సమస్యలు, కుటుంబ అవసరాలరీత్యా ఇబ్బంది పడుతున్న వాళ్లను గుర్తించడం.. తక్కువ వడ్డీకే ఎలాంటి ష్యూరిటీలు లేకపోయినా సులభ వాయిదాల్లో అప్పు తీర్చే అవకాశం కల్పిస్తమంటూ మెసేజ్‌లు.. తియ్యటి మాటలతో కరిగిపోవాల్సిందే.. ఆర్థిక ఇబ్బందులతో అప్పుకు అంగీకరించామో..! ఇక బలి పశువులైనట్టే. ఎంత కట్టినా అప్పు తీరదు. ఏదైనా ఇబ్బందొచ్చి ఈఎంఐ ఆగితే ఫైనాన్స్ కంపెనీ జులుం షురూ.. కలెక్షన్ ఇన్‌చార్జీల వేధింపులు తాళలేని బాధితులు వీధిన పడుతున్నారు.

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన తుడుం రాజు, శ్రావణి దంపతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆటో డ్రైవర్‌గా కుటుంబాన్ని నెట్టుకొస్తున్న రాజు తనకున్న ఇంటిని ష్యూరిటీగా పెట్టి ఎపీఎస్‌ఎఫ్‌ఎస్ ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.3 లక్షలు తీసుకున్నాడు. వడ్డీ అసలు తీర్చేందుకు 5 సంవత్సరాల పాటు ఈఎంఐలు చెల్లించేలా ఒప్పందం జరిగింది.. ప్రతి నెలా రూ.8957 చొప్పున ఈఎంఐ చెల్లించాలి. క్రమం తప్పకుండా ఈఎంఐలు చెల్లిస్తూ వచ్చారు. రూ.2 లక్షల వరకు అప్పు తీర్చారు. ఇటీవల రాజుకు అనారోగ్య సమస్య తలెత్తి ఆటో నడపలేక ఆస్పత్రి పాలయ్యాడు. మూడు ఈఎంఐలు కట్టలేదు. భార్య శ్రావణి సైతం ప్రయివేట్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. భార్యాభర్తలకు వచ్చే ఆదాయంతో ఇద్దరు పిల్లల్ని పోషిస్తూ వస్తున్న క్రమంలో ఆరోగ్య సమస్య రావడంతో ఫైనాన్స్‌లో తీసుకున్న అప్పు ఈఎంఐలు కట్టడంలో ఇబ్బందులెదురయ్యాయి. దీంతో సదరు ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు రోజూ పోన్లు చేసి ఒత్తిడి చేశారు. కొంత సమయం ఇస్తే పెండింగ్ వాయిదాలు చెల్లిస్తామని భార్యాభర్తలిద్దరూ బతిమిలాడినా ససేమిరా అంగీకరించలేదు. అప్పు కట్టకపోతే గురువారం ఇంటికి తాళం వేస్తామని బెదిరించినట్టు వాపోయారు. రేపటి లోగా అప్పు చెల్లించకపోతే ఇంటిని స్వాధీనం చేసుకుంటామని హుకుం జారీ చేసినట్టు కన్నీరు పెట్టుకున్నారు. పేమెంట్ చేయకపోతే ఇంటికి పెయింట్ వేసి విక్రయిస్తామంటూ జులుం ప్రదర్శించారని.. స్కూల్‌కు వెళ్లిన ఇద్దరు పిల్లలు ఇంటికి వచ్చేలోపు ఇంటికి తాళం వేస్తే తమ పరిస్థితి ఏంటని రాజు, శ్రావణి ఆందోళన చెందుతున్నారు. ఫైనాన్స్ వాళ్ల వేధింపులకు తోడు ఇంటికి తాళం వేస్తే ఊర్లో ఎదురవ్వబోయే అవమానాలను తల్చుకుని ఏడుస్తూ సీపీఐ(ఎం), డీవైఎఫ్ఐ నాయకుల్ని కలిసి సహాయం కోరారు. దీంతో సంగారెడ్డి ఎస్పీ, డీఎస్పీని కలిసి ఎపీఎస్‌ఎఫ్‌ఎస్ సంస్థ వేధింపుల గురించి ఫిర్యాదు చేశారు. ఇది ఒక్క రాజు, శ్రావణి ఎదుర్కొంటున్న సమస్యనే కాదు. ఆర్థిక ఇబ్బందులతో ఫైనాన్స్ అప్పుల పాలైన అనేక మంది సమస్య

**మాఫీయాగా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు**

నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు పుట్టగొడుల్లా పుట్టుకొస్తున్నాయి. ఎక్కడో ఓ చిన్న కార్యాలయం పెట్టి ఊరూరా కంపెనీ ప్రతినిధుల్ని తిప్పుతున్నారు. ఫోన్ నెంబర్లు సేకరించి అప్పులు అంటగడుతున్నారు. అప్పు పుట్టడం తేలిక అంటూ అనేక షరతులతో కూడిన డ్యాక్యుమెంట్స్‌పై సంతకాలు తీసుకుంటారు. ఆ పత్రాల్లో ఎలాంటి షరతులు విధించారో అప్పు తీసుకునే వారికి తెల్పరు. తెల్సినా ప్రశ్నిస్తే.. అప్పు ఇవ్వరనే భయంతో సంతకాలు పెట్టిస్తూ అప్పు పొందేలా చేస్తున్నారు. ఈఎంఐ వసూలు చేసే సమయంలో అసలు సినిమా చూపిస్తున్నారు. ఏదైనా ఇబ్బంది వచ్చి వాయిదాలు కట్టలేకపోతే ఆరు నెలల వరకు ఎలాంటి నోటీసులూ జారీ చేయకూడదు. కానీ...! ఒక్క వాయిదా ఆగిపోతే మాఫీలా ఇంటి మీద పడి వేధింపులకు పాల్పడుతున్నారు.

**ఇంటికి తాళం వేస్తామంటుండ్రు: రాజు, శ్రావణి**

ఎపీఎస్‌ఎఫ్‌ఎస్ సంస్థలో రూ.3 లక్షల అప్పు తీసుకున్నం. ఇప్పటికే రూ.2 లక్షల వరకు చెల్లించాం. ఆరోగ్య సమస్యతో ఈఎంఐలు చెల్లించలేదు. ఆస్పత్రిపాలై ఆటో నడపలేదు. సమయమిస్తే ఈఎంఐలు చెల్లిస్తామని వేడుకున్నా వినట్లేదు. ఇంటికి తాళం వేసి వేలం వేస్తమని బెదిరించారు. దిక్కుతోచని పరిస్థితిలో పోలీసులకు ఫిర్యాదు చేశాం. మాకు కొంత సమయమిస్తే తీసుకున్న అప్పు చెల్లిస్తం.

**ఫైనాన్స్ వేధింపులు ఆపాలి: సీపీఐ(ఎం)**

ఎపీఎస్‌ఎఫ్‌ఎస్ ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు తుడుం రాజు, శ్రావణి దంపతుల్ని వేధింపులకు గురి చేయడం ఆపాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు ఎం.యాదగిరి, డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శులు అనిల్, అశోక్ డిమాండ్ చేశారు. ఈ విషయంలో వారు ఎస్పీ, డీఎస్పీలను కలిసి ఫిర్యాదు చేశారు. అధిక వడ్డీలకు అప్పులిచ్చి ఒకటి రెండు వాయిదాలు చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని, వేలం వేసి స్వాధీనం చేసుకుంటామని బెదిరించడం సరైంది కాదన్నారు. సమయమిస్తే అప్పు చెల్లిస్తామని బాధితులు చెప్పినా వినకుండా ఇంటిని ఖాళీ చేయాలనడం తగదన్నారు. అధిక వడ్డీ వసూలు చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

# జనగణన నిర్వహించాలనే ధ్యాస ఉందా?

## మోడీ సర్కార్‌ను ప్రశ్నించిన సోనియాగాంధీ

- విభజన రాజకీయలను ప్రజలు తిరస్కరించినా మార్పు రాలేదు
- అనుకూలంగా పరిస్థితులు అతి విశ్వాసం పనికి రాదు : ఎంపీలకు సోనియా దిశానిర్దేశం
- సీపీపీ భేటీలో కేరళ మృతులకు సంతాపం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

జనగణన నిర్వహించాలనే ధ్యాస కేంద్ర ప్రభుత్వానికి ఉందా? అని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రశ్నించారు. దేశంలోని జనాభాను లెక్కించే ప్రక్రియ 2021లో జరగాల్సి ఉండగా, ఇంతవరకూ కేంద్ర ప్రభుత్వం జనగణన చేపట్టలేదని, అసలు ఆ ఉద్దేశమే ఉన్నట్టు కనిపించడం లేదని విమర్శించారు. జనాభా లెక్కల సేకరణలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో దేశంలో జనాభా ఎంతో తెలియకుండా పోతుందన్నారు. దీనితో పాటు జాతీయ ఆహార భద్రతా చట్టం కింద 12 కోట్ల మంది, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వారు ఎలాంటి ప్రయోజనాలకు నోచుకోలేదని పేర్కొన్నారు. బుధవారం నాడిక్కడ పాత పార్లమెంట్ భవన్‌లోని సెంట్రల్ హాల్‌లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆమెతో పాటు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు హాజరయ్యారు. సోనియాగాంధీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేరళలోని వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతులకు సంతాపం తెలియజేశారు. నేతలంతా లేచి నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం బుధవారం పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై కాంగ్రెస్ నేతలు చర్చించారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ మాట్లాడుతూ వాయనాడ్ ఘటన హృదయాలను కలిచి వేస్తున్నదని వ్యాఖ్యానించారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులకు అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు.

**ప్రజలు తిరస్కరించినా మోడీ సర్కార్‌లో మార్పు రాలేదు**

విభజన రాజకీయాలను ప్రజలు తిరస్కరించినా మోడీ ప్రభుత్వంలో ఎలాంటి మార్పూ రాలేదని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎదురుదెబ్బ తర్వాత మోడీ సర్కార్ పాఠాలు నేర్చుకుంటుందని అనుకున్నామన్నారు. కానీ ఇప్పటికీ వారు సమాజాన్ని వర్గాలవారీగా విభజించి భయం, శత్రుత్వ వాతావరణాన్ని వ్యాప్తి చేసే విధానానికి కట్టుబడి ఉన్నారని విమర్శించారు. కొన్ని వారాలుగా ఒక్క జమ్మూ ప్రాంతంలోనే కనీసం 11 ఉగ్రదాడులు జరిగాయన్నారు. ఈ దాడుల్లో ఎంతో మంది భద్రతా సిబ్బంది, పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ఈ ఘటనలపై జమ్మూ కశ్మీర్‌లో అన్నీ బాగానే ఉన్నాయని మోడీ ప్రభుత్వం చేస్తున్న వాదనలను అపహాస్యం చేస్తున్నాయన్నారు. మణిపూర్‌లో పరిస్థితులు ఇప్పుడే మెరుగుపడే సూచనలు కనిపించడం లేదన్నారు. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రపంచ వ్యాప్తంగా పర్యటిస్తారు. కానీ, జాతి హింసకు గురై అల్లర్లతో అతలాకుతలమైన మణిపూర్‌కు వెళ్లేందుకు ఆసక్తి చూపరు. ఆ రాష్ట్రానికి వెళ్లి సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు చొరవ తీసుకోవడానికి మోడీ నిరాకరిస్తున్నారు' అని అన్నారు.

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రైతులు, యువత డిమాండ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. కీలకమైన అనేక రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవని అన్నారు. నిరుద్యోగిత, ద్రవ్యోల్బణంతో కోట్లాది మంది ప్రజానీకం అతలాకుతలమవుతోందని, ఆ విషయం బడ్జెట్‌లో పట్టించు కోలేదని విమర్శించారు. అదేవిధంగా కాన్వర్ యాత్రపై సరైన సమయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకుందన్నారు. విద్య విషయంలో ఎన్డీఏ సర్కారు తీరును ఆమె తప్పుపట్టారు. గడిచిన పదేండ్లుగా ఎన్డీఏ సర్కారు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా దేశంలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నమైందని విమర్శించారు. అక్రమాలు, అవినీతితో విద్యార్థుల భవిష్యత్తును అగమ్యగోచరం చేశారని మండిపడ్డారు.

దేశ ప్రజలు కాంగ్రెస్ పట్ల సానుకూలంగా ఉన్నారని అన్నారు. పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నప్పటికీ అతి విశ్వాసం పనికిరాదని పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. రానున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం కావాలని నేతలకు సూచించారు. 'రానున్న కొన్ని నెలల్లో నాలుగు రాష్ట్రాల (మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్, జమ్మూ కశ్మీర్) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పరిస్థితులు మనకు అనుకూలంగానే ఉన్నాయి. అయినా, మనం ఆత్మసంతృప్తి చెందకూడదు. అతిగా ఆత్మ విశ్వాసంతో ఉండకూడదు. కష్టపడి పనిచేస్తే ఫలితాలు మనకు అనుకూలంగా వస్తాయి. లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ అదే ఊపును కొనసాగిస్తూ.. మంచి పనితీరును కనబరిచినట్టైతే జాతీయ రాజకీయాల్లో మార్పులు తీసుకురాగలం. నేతలంతా కలసికట్టుగా పనిచేయాలి' అని సోనియా పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ వాయనాడ్‌కు వెళ్తారని, పరిస్థితిని పరిశీలిస్తారని అన్నారు.

# 29లోగా బీ కేటగిరీ సీట్ల భర్తీ

- ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులను స్వీకరించాలి
- ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు నోటిఫికేషన్ ఇవ్వాలి
- మెరిట్ ప్రకారమే అభ్యర్థులకు సీట్లివ్వాలి
- మార్గదర్శకాలు విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రయివేటు (మైనార్టీ, నాన్‌మైనార్టీ) ఇంజినీరింగ్ కాలేజీల్లో బీ కేటగిరీ సీట్లను ఈనెల 29లోగా భర్తీ చేయాలని యాజమాన్యాలను ఉన్నత విద్యామండలి ఆదేశించింది. అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌తోపాటు ఆఫ్‌లైన్‌లోనూ దరఖాస్తులను స్వీకరించాలని కోరింది. మూడు దినపత్రికల్లో (ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ) ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు బీ కేటగిరీ సీట్ల భర్తీకి ప్రత్యేకంగా నోటిఫికేషన్ ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ బుధవారం మార్గదర్శకాలను విడుదల చేశారు. వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రతిరోజూ కాలేజీలోని నోటీసు బోర్డులో, వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలని తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో 45 శాతం (రిజర్వుడు కేటగిరీ వారికి 40 శాతం) మార్కులొచ్చిన విద్యార్థులకు దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో 70 శాతం సీట్లు కన్వీనర్ కోటాలో, 30 శాతం సీట్లు బీ కేటగిరీలో భర్తీ అవుతాయని వివరించారు. ఇందులో నాన్ రెసిడెంట్ ఇండియన్ (ఎన్ఆర్ఐ) కోటా కింద 15 శాతం, యాజమాన్య కోటా కింద 15 శాతం సీట్లు భర్తీ చేయాలని పేర్కొన్నారు. బీ కేటగిరీలోని సీట్ల వివరాలను బ్రాంచ్‌ల వారీగా ప్రకటించాలని ఆదేశించారు. జేఈఈ మెయిన్స్, ఎప్‌సెట్ ర్యాంకుల ఆధారంగా విద్యార్థులకు ఎంపిక చేయాలని వివరించారు. ఇంకా సీట్లు మిగిలితే ఇంటర్‌లో మార్కుల ఆధారంగా సీట్లివ్వాలని తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి మెరిట్ ప్రకారమే సీట్లు భర్తీ చేయాలని కోరారు. బ్రాంచ్ వారీగా మెరిట్ జాబితాను ప్రకటించాలని సూచించారు. భర్తీ చేసిన వివరాలను ఉన్నత విద్యామండలికి వచ్చేనెల పదో తేదీలోగా పంపించాలని సూచించారు.

**ప్రయివేటు కాలేజీల్లో సీట్ల భర్తీ పూర్తి**

ఇప్పటికే కొన్ని ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు సీట్ల భర్తీ ప్రక్రియను పూర్తి చేసినట్టు తెలిసింది. డిమాండ్ ఉన్న కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) అనుబంధ బ్రాంచ్‌ల్లో విద్యార్థులు చేరినట్టు సమాచారం. కాలేజీని బట్టి రూ.పది లక్షల నుంచి రూ.18 లక్షల వరకు డొనేషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థులు, తల్లిదండ్రుల మధ్య బేరసారాలు పూర్తయినట్టు సమాచారం. సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్, డేటాసైన్స్, సైబర్ సెక్యూరిటీ, సీఎస్ఈ ఐవోటీ, ఐటీ వంటి కోర్సులకు డిమాండ్ ఉన్నది. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎక్కువ మంది విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని కాలేజీ యాజమాన్యాలు సీట్లు అమ్మినట్టు తెలిసింది. ఉన్నత విద్యామండలి మార్గదర్శకాలను బట్టి పత్రికల్లో నోటిఫికేషన్లు ఇవ్వడం, విద్యార్థుల దరఖాస్తులను స్వీకరించడం నామమాత్రమేనని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే సీట్లు కేటాయించిన విద్యార్థుల జాబితాను నిబంధనల ప్రకారం ఉన్నత విద్యామండలికి పంపిస్తాయి.

## సభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ డ్రామా

- బీజేపీ సభ్యులకు అవకాశమివ్వకపోవడం అప్రజాస్వామికం : ఏలేటి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శాసనసభలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పొలిటికల్ డ్రామా ఆడాయని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ద్రవ్యవినిమయ బిల్లుపై సభలో బీజేపీ సభ్యులకు మాట్లాడే అవకాశాన్ని సభాపతి ఇవ్వకపోవడం అప్రజాస్వామికమని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుదలను చూసి కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకున్నదని విమర్శించారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో సమానంగా బీజేపీకి ఎంపీ సీట్లు వచ్చాయనీ, బీఆర్ఎస్‌కు ఒక్కటీ రాలేదని చెప్పారు. అధికార పార్టీ స్కెచ్‌లో భాగంగానే బీఆర్ఎస్ సభ్యులు సభను పక్కదోవ పట్టించారని ఆరోపించారు. సభను నడుపుతున్న తీరు అప్రజాస్వామికంగా ఉందని చెప్పారు.

## ఇంటర్ ప్రవేశాల గడువు 20 వరకు పొడిగింపు

- ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల గడువును ఈనెల 20వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 20 వరకు ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలు పొందేందుకు అవకాశముందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలను పొందాలని సూచించారు. అనుబంధ గుర్తింపు ఉన్న జూనియర్ కాలేజీల్లోనే చేరాలని విద్యార్థులు, తల్లిదండ్రులను కోరారు. ఆ కాలేజీల జాబితాను ఖఝఖ్‌ంఎఱఅవ.ఎస్త్రప్త.ప్రశీజ.ఱఅ లేదా "ప్రఎఱఅవ.ఎస్త్రప్త.ప్రశీజ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని వివరించారు. గుర్తింపు లేని కాలేజీల్లో చేరొద్దని సూచించారు.

## గత బడ్జెట్‌కు ఇది కొనసాగింపే

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గత మధ్యంతర బడ్జెట్‌కు ఇది కొనసాగింపేనని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. బుధవారం రాజ్యసభలో కేంద్ర బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆమె సమాధానం ఇచ్చారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు ఈ ఐదేండ్ల కాలం అత్యంత కీలకమని అన్నారు. 2014 నుంచి సబ్ కా సాథ్, సబ్ కా విశ్వాస్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ఆ దిశగానే ఈ బడ్జెట్‌ను కూడా రూపొందించామని చెప్పారు. బడ్జెట్‌పై విస్తృత చర్చ జరిగిందని, 83 మంది సభ్యులు బడ్జెట్‌పై జరిగిన చర్చలో పాలుపంచుకున్నారని తెలిపారు. ఈ బడ్జెట్ గతంలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌కు కొనసాగింపేనని అన్నారు. వృద్ధి, ఉపాధి కల్పన, సంక్షేమం, మూలధన వ్యయం, పెట్టుబడులే ప్రాధాన్యాలుగా బడ్జెట్‌లో ఆయా రంగాలకు పెద్దపీట వేశామని వెల్లడించారు. ఆర్థిక స్థిరీక రణనూ పరిగణనలోకి తీసుకున్నామని తెలిపారు. 2025-26 నాటికి ద్రవ్యలోటును జీడీపీలో 4.5 శాతం దిగువకు తీసుకొస్తామని 2021లో సభలో తాను హామీ ఇచ్చానని ఆ దిశగానే ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఐఎంఎఫ్ గణాంకాల ప్రకారం అంతర్జాతీయ వృద్ధిలో భారత్ వాటా 16 శాతంగా ఉందని, అది మరింత పెరగనుందని ఆమె భరోసా ఇచ్చారు. తయారీ రంగం వృద్ధికి బడ్జెట్‌లో పలు ఊతమిచ్చే చర్యలు చేపట్టామని చెప్పారు. దేశం నుంచి మొబైల్ ఫోన్ల తయారీ భారీగా పెరిగిందని తెలిపారు.

## ఇంజినీరింగ్‌లో 94.20 శాతం సీట్ల కేటాయింపు

- సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 98.12 శాతం సీట్లు భర్తీ
- ఇంకా మిగిలిన సీట్లు 5,019
- సెల్ఫ్ రిపోర్టింగ్ గడువు 2
- తుదివిడత కౌన్సెలింగ్ తర్వాతే ఒరిజినల్ ధ్రువపత్రాలివ్వాలి : ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ శ్రీదేవసేన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంజినీరింగ్ ప్రథమ సంవత్సరానికిగాను 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎప్‌సెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా సాంకేతిక విద్యాశాఖ బుధవారం సీట్లు కేటాయించింది. 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లున్నాయి. 81,490 (94.20 శాతం) సీట్లు కేటాయించారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో ఇంకా 5,019 (5.80 శాతం) సీట్లు మిగిలాయి. ఇంజినీరింగ్ రెండో విడత కౌన్సెలింగ్‌లోనూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) అనుబంధ కోర్సుల్లో చేరేందుకు అభ్యర్థులు మొగ్గు చూపారు. సీఎస్ఈ అనుబంధ కోర్సుల్లో 61,329 సీట్లుంటే, 60,173 (98.12 శాతం) మందికి సీట్లు కేటాయించారు. 1,156 (1.88 శాతం) సీట్లు మిగిలాయి. ఈ మేరకు ఎప్‌సెట్ ప్రవేశాల కమిటీ కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 175 ఇంజినీరింగ్ కాలేజీల్లో 86,509 సీట్లున్నాయని వివరించారు. వాటిలో రెండో విడతలో 81,490 సీట్లు కేటాయించామని పేర్కొన్నారు. రెండోవిడతలో కొత్తగా సీట్లు కేటాయించిన విద్యార్థులు 2,788 మంది, స్లైడింగ్ చేసుకున్న వారు 22,848 మంది ఉన్నారని తెలిపారు. ఇంజినీరింగ్ విద్యలో 47 కోర్సులు అందుబాటులో ఉన్నాయనీ, వాటిలో 22 కోర్సుల్లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయని వివరించారు. రాష్ట్రంలో ఏడు యూనివర్సిటీ, 80 ప్రయివేటు ఇంజినీరింగ్ కాలేజీలు కలిపి మొత్తం 87 కాలేజీల్లో వంద శాతం ప్రవేశాలను కల్పించామని తెలిపారు. తక్కువ వెబ్‌ఆప్షన్లను నమోదు చేయడం వల్ల 9,084 మంది అభ్యర్థులకు సీట్లు కేటాయిం చలేదని వివరించారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులు (ఈడబ్ల్యూఎస్) కోటా కింద 6,476 మందికి సీట్లు కేటాయించామని తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల రెండో తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని సూచించారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేయకుంటే ఆ సీట్లు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ ప్రవేశాలకు తుది విడత కౌన్సెలింగ్ తర్వాత ఈనెల 16,17 తేదీల్లో అభ్యర్థుల ఒరిజినల్ ధ్రువపత్రాలను కేటాయించిన కాలేజీల్లో సమర్పించాలని కోరారు. ఇతర వివరాల కోసం www.://tgeapcet.nic.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

**బిల్డింగ్ సర్వీసెస్ ఇంజినీరింగ్‌లో 15 శాతం సీట్లు భర్తీ**

కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సీఎస్ఈ) అనుబంధ కోర్సుల్లో 61,329 సీట్లుంటే, 60,173 (98.12 శాతం) మందికి సీట్లు కేటాయించారు. వాటిలో 1,156 సీట్లు మిగిలాయి. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ అనుబంధ కోర్సుల్లో 16,573 సీట్లుంటే, 14,895 (89.88 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 1,678 సీట్లు మిగిలాయి. సివిల్, మెకానికల్ అనుబంధ కోర్సుల్లో 7,429 సీట్లుండగా, 5,591 (75.26 శాతం) సీట్లు భర్తీ అయ్యాయి. ఇంకా 1,838 సీట్లు మిగిలాయి. ఇతర ఇంజినీరిగ్ కోర్సుల్లో 1,178 సీట్లుంటే, 831 (70.54 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 347 సీట్లు మిగిలాయి. ఇంజినీరింగ్‌లో 47 కోర్సులుంటే 22లో వంద శాతం సీట్లు భర్తీ అయ్యాయి. బిల్డింగ్ సర్వీసెస్ ఇంజినీరింగ్ కోర్సులో 65 సీట్లుంటే, 10 (15.38 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 55 సీట్లు మిగిలాయి. ప్లానింగ్ కోర్సులో 44 సీట్లుండగా, ఎనిమిది (18.18 శాతం) మందికి సీట్లు కేటాయించారు. ఇంకా 36 సీట్లు మిగిలాయి.

## సీఎంను కలిసిన ప్రముఖులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం పలువురు ప్రముఖులు కలిశారు. ఆగస్టు 20 నుంచి 22వ తేదీ వరకు మంత్రాలయంలో జరిగే రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మంత్రాలయం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామీజీ ఆహ్వానం పలికారు. ఆయనతోపాటు ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, చిట్టెం పర్ణికారెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి తదితరులు కూడా సీఎంను కలిశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ నిపుణుడు పద్మశ్రీ సుభాష్ పాలేకర్ కూడా సీఎంను కలిశారు. ఈ సందర్భంగా సహజ వ్యవసాయ విధానాలు, వాటిపై రైతులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గో ఆధారిత, సహజ వ్యవసాయ విధానాలపై తాను రాసిన పుస్తకాన్ని పాలేకర్ సీఎంకు అందజేశారు.

బిజినెస్

## బీమా పథకాలపై జీఎస్టీ వద్దు

- 18 శాతం పన్ను సమంజసం కాదు
- వైద్య బీమా విస్తృతికి అడ్డంకి : మంత్రి సీతారామన్‌కు గడ్కరీ లేఖ



**నాగ్‌పూర్ :** జీవిత, వైద్య బీమా పథకాలపై వస్తు సేవల పన్ను (జీఎస్టీ)ను రద్దు చేయాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌కు మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. బీమా ప్రీమియంలపై వసూలు చేస్తున్న జీఎస్టీని తొలగించాలని ఆయన లేఖలో సూచించారు. నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నుంచి వచ్చిన మెమోరాండం ప్రకారం లేఖ రాస్తున్నట్లు గడ్కరీ తెలిపారు. కుటుంబానికి రక్షణ కల్పించడానికి, ప్రమాదాల సమయంలో సహాయంగా నిలిచే బీమాపై పన్నును యూనియన్ వ్యతిరేకిస్తోందని గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ అనేది సమంజసం కాదన్నారు. బీమా అనేది సామాజిక అవసరం అని తెలిపారు. కాబట్టి జీవిత, వైద్య బీమా పథకాల ప్రీమియంలపై పన్నును ఉపసంహరించుకోవాలని కోరారు.

"జీవిత, ఆరోగ్య బీమా ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీని తొలగించాలని ఉద్యోగ సంఘాలు అభ్యరిస్తున్నాయి. వాటిపై 18 శాతం జీఎస్టీ ఉంది. జీవిత బీమాపై ప్రీమియంపై పన్ను విధించడమనేది జీవితంలోని అనిశ్చితిపై పన్ను వేయడమే. కుటుంబానికి రక్షణ ఇచ్చేందుకు తీసుకునే ఈ బీమాపై పన్ను ఉండకూడదని భావన. అంతేకాదు సామాజికంగా ఎంతో అవసరమైన వైద్య బీమా ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ ఆ రంగం వృద్ధికి అడ్డంకి. ఈ నేపథ్యంలోనే యూనియన్లు జీఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాయి." అని గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు.

జీవిత, ఆరోగ్య బీమా పాలసీలు ప్రస్తుతం ఒక తప్పనిసరి అవసరంగా మారిపోయాయి. మరోవైపు కరోనా తర్వాత ఆరోగ్య బీమా ప్రీమియం ఏటా 10-15 శాతం వరకూ పెరిగిపోతోంది. ఈ పరిస్థితుల్లో చాలామంది వాటి భారాన్ని మోయలేక పాలసీలను పునరుద్ధరించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో బీమాపై విధిస్తున్న 18 శాతం జీఎస్టీని తగ్గించాలని అటు పాలసీదారులు, ఇటు పరిశ్రమ వర్గాలూ ఎప్పటినుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. దీన్ని 5 శాతానికి కుదించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

## కీలక రంగాల మందగింపు



**న్యూఢిల్లీ :** పారిశ్రామికోత్పత్తిలో అత్యంత కీలకమైన 8 కీలక రంగాల ఉత్పత్తి మందగించింది. ప్రస్తుత ఏడాది జూన్‌లో 4శాతానికి పరిమితమై 20 నెలల కనిష్టానికి పడిపోయింది. బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, స్టీల్, సిమెంట్, విద్యుత్ రంగాలు 2023 జూన్‌లో 8.4 శాతం వృద్ధిని కనబర్చాయి. ఈ కీలక రంగాలు గడిచిన జూన్ నెలలో భారీగా తగ్గడంతో 2022 అక్టోబర్ నాటి 0.7 శాతం కనిష్ట స్థాయికి పడిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన సమయంలో కీలక రంగాల ఉత్పత్తి 5.7 శాతానికి పరిమితమయ్యింది. గతేడాది ఇదే సమయంలో 6 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. ఈ ఎనిమిది రంగాలు మొత్తం పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో 40.27 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

గడిచిన జూన్‌లో ముడి చమురు, రిఫైనరీ ఉత్పత్తుల ఉత్పత్తి వరుసగా ఏకంగా మైనస్ 2.6 శాతం, మైనస్ 1.5 శాతానికి పడిపోయాయి. సహజ వాయువు, ఎరువులు, స్టీల్ రంగాలు వరుసగా 3.3 శాతం, 2.4 శాతం, 2.7 శాతం, 1.9 శాతం చొప్పున మందగించాయి. కేవలం బొగ్గు, విద్యుత్ ఉత్పత్తి రంగాలు మాత్రమే 14.8 శాతం, 7.7 శాతం చొప్పున సానుకూల వృద్ధిని నమోదు చేశాయి.

## బ్యాంక్‌లు రూ.2,331 కోట్ల బాదుడు

- కనీస నిల్వలులేని ఖాతాలపై వసూళ్లు

**న్యూఢిల్లీ :** కనీస నిల్వలు పాటించని ఖాతాదారులపై బ్యాంక్‌లు జరిమానా పేరుతో భారీగా వసూళ్లు చేశాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) మినహా పదకొండు ప్రభుత్వ రంగ బ్యాంకులు 2023-24 ఆర్థిక సంవత్సరంలో



పొదుపు ఖాతాల్లో కనీస నిల్వను నిర్వహించడంలో విఫలమైనందుకు ఖాతాదారుల నుంచి రూ.2,331 కోట్లు వసూలు చేశాయి. 2022-23లోని రూ. 1,855.43 కోట్లతో పోల్చితే.. ఈ చార్జీల వసూళ్లలో 25.63 శాతం పెరిగింది. ఈ బ్యాంకులు గత మూడేండ్లలో కనీస నిల్వను నిర్వహించనందుకు ఖాతాదారుల నుంచి రూ.5,614 కోట్లు వసూలు చేశాయి. బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ మాత్రం 2019-20 నుంచి కనీస బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయని ఖాతాదారులపై జరిమానా విధించడాన్ని నిలిపివేసింది. 2022-23లో పీఎన్‌బీ గరిష్టంగా రూ.633.4 కోట్లు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.386.51 కోట్లు, ఇండియన్ బ్యాంక్ రూ.369.16 కోట్లు చొప్పున వసూలు చేశాయి. ప్రయివేటు రంగ బ్యాంకులు విధించే చార్జీలను పరిగణనలోకి తీసుకుంటే కనీస నిల్వల్లో తగ్గుదలపై జరిమానాలు ఎక్కువగా ఉంటాయి. అన్ని ప్రయివేటు బ్యాంకులు తమ ఖాతాల్లో కనీస నిల్వలు ఉంచడంలో విఫలమైతే ఖాతాదారుల నుంచి భారీ మొత్తాలను వసూలు చేస్తున్నాయి.

## ప్రభూదాస్ లిల్లాధర్ ఇక పీఎల్ కాపిటల్

**ముంబయి :** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ ప్రభుదాస్ లిల్లాధర్ గ్రూపు తన 80వ వార్షికోత్సవం సందర్భంగా తన బ్రాండ్ పేరును పీఎల్ కాపిటల్‌గా మార్చుకుంది. ఈ కొత్త బ్రాండ్‌ను కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పీఎల్ గ్రూప్ విలువలైన సమగ్రత, విశ్వాసం,




ప్రామాణిక స్వదేశీ స్ఫూర్తిని, భారతీయ సంస్కృతిని ప్రతిబింబించాలన్నారు. భవిష్యత్తు దిశగా ఇప్పుడు 3.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ నుంచి 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు మారడంపై దృష్టి పెట్టాలన్నారు.

## ఇంటెల్‌లో ఉద్యోగులకు ఉద్వాసన..!

**న్యూయార్క్ :** ప్రముఖ టెక్ కంపెనీ ఇంటెల్ తమ ఉద్యోగులపై వేటు వేసే యోచనలో ఉంది. దీనికి సంబంధించి ప్రస్తుత వారంలోనే ప్రకటన వెలుపడే అవకాశాలున్నాయని రిపోర్టులు వస్తున్నాయి. వ్యయాలు తగ్గించుకోవడంతో పాటు మార్కెట్ వాటాను పెంచుకొనే చర్యల్లో భాగంగా పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించనుందని సమాచారం. ఇంటెల్ సాంకేతికతను మరింత మెరుగుపరచడానికి, సెమీ కండక్టర్ పరిశ్రమలో కంపెనీని అగ్రగామిగా నిలిపేందుకు చేయాల్సిన ఆర్అండ్‌డీపై భారీగా ఖర్చు చేయాలని ఆ కంపెనీ నిర్ణయించింది. ఈ క్రమంలో ఖర్చులు తగ్గించుకోవడం కోసం సిబ్బందిపై వేటు వేయనుందని తెలుస్తోంది. 2023లో 5 శాతం మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది. ఈ కంపెనీకి ఇండియాలోని హైదరాబాద్, బెంగళూరులో 13 వేల మంది ఉద్యోగులు ఉన్నారు.

## మారుతి సుజుకి లాభాల్లో 47 శాతం వృద్ధి

**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. 2024-25 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 47 శాతం వృద్ధితో రూ.3,650 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ. 2,485.1 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.32,326.7 కోట్లుగా ఉన్న ఆదాయం.. గడిచిన క్యూ1లో 9.9 శాతం పెరిగి రూ.35,531 కోట్లకు చేరింది.

# నదులు విషతుల్యం



### కలుషితం చేస్తున్న భారత నగరాలు

- వ్యర్థాల సేకరణ, నిర్వహణలో పేలవ తీరే ప్రధాన కారణం
- వ్యర్థాల చేరికతో ప్రపంచ సమస్యగా మారుతున్న తీరు
- మునిసిపల్ ఘన వ్యర్థాల వాటాలో భారత్ వాటా పది శాతం
- తాజా అధ్యయనంలో వెల్లడి
- జల, పర్యావరణ నిపుణుల ఆందోళన

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా అత్యంత అరుదుగా కొన్ని దేశాల్లోనే అనేక నదులు ఉంటాయి. అందులో భారత్ ఒకటి. దేశంలో ఉన్న ఈ నదులు సాగు, తాగు నీటికి చాలా కీలకమైనవి. ఒక్కమాటలో చెప్పాలంటే దేశ ప్రజలందరికీ ఇవి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక జీవనాధారం వంటివి. అయితే, భారత్ వంటి దేశంలో ఇంతటి ప్రాముఖ్యతను కలిగి ఉండి అవసరాలను తీర్చే నదులు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. వ్యర్థ పదార్థాలు చేరి కలుషితమవుతున్నాయి. ముఖ్యంగా, నగరాల నుంచి వచ్చి చేరా కలుషిత పదర్థాలు నదులను జీవం లేకుండా చేస్తున్నాయి. విషతుల్యంగా మార్చేస్తున్నాయి. అయితే, జల వాతావరణంలో వ్యర్థాల లీకేజీని అంచనా వేసే ఒక కొత్త అధ్యయనం మాత్రం ఈ విషయంలో భారత్‌ను హెచ్చరిస్తున్నది. ఈ ప్రపంచ సమస్యకు భారత్ ముందు వరుసలో నిలిచే ప్రమాదమున్నదనీ, శుద్ధి చేయని మునిసిపల్ ఘన వ్యర్థాలు కారణమని పేర్కొన్నది.

భారత్‌లో దశాబ్దాలుగా కొనసాగుతున్న చెత్త వేర్పాటు పద్ధతులు నదుల కాలుష్యానికి కారణమవుతున్నాయని అధ్యయనంతో పాటు పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది మంది ప్రజలు తమ మనుగడ కోసం భారత్‌లోని నదీ వ్యవస్థలపై ఆధారపడి ఉన్నారు. వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ప్రకారం.. భారత్‌లోని నదులు ప్రపంచ జనాభాలో 18 శాతం ప్రత్యేకమైన జల జంతువులు, మొక్కలకు ఆలవాలంగా ఉన్నాయి. కానీ భారత్‌లోని 603 నదులలో సగానికిపైగా కలుషితం కాబోతున్నాయని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్(సీపీసీబీ) 2022లో తెలిపింది. ఈ కాలుష్యం ప్రజారోగ్యానికి, జీవవైవిధ్యానికి ముప్పు కలిగించటమే కాకుండా, నీటి వనరులలోకి వ్యర్థాలు లీకేజీతో ప్రపంచ సమస్యగా పరిణమించనున్నదని హెచ్చరించింది.

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ అనాలిసిస్ పరిశోధకుల కొత్త అధ్యయనం ప్రకారం.. భారత్ నుంచి మునిసిపల్ ఘన వ్యర్థాలు ప్రపంచ నదులకు 10 శాతం వ్యర్థాల లీకేజీకి కారణమయ్యాయి. ఇది 2018 వరకు అమలులో ఉన్న విధాన చర్యల సర్దుబాటుకు దారి తీసింది.భారత్‌లో చెత్త నిర్వహణలో ఉన్న వ్యర్థాల రేటు ఎక్కువగా ఉన్నదని అనేక అధ్యయనాలు కనుగొన్నాయని సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ రీసెర్చ్ అసోసియేట్ సెంటర్ శౌతిక్ బోస్ అన్నారు.

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఒక్క గంగా నది ప్రక్షాళనకే రూ.13,000 కోట్లు వెచ్చించింది. అయితే ఈ ప్రయత్నాలు పెద్దగా ఫలించలేదని తెలుస్తున్నది. క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా 2019 అంచనా ప్రకారం.. గంగానది వెంబడి ఉన్న 70 శాతం కంటే ఎక్కువ పట్టణాలు తమ వ్యర్థాలను నేరుగా నదిలోకి విసర్జిస్తున్నాయనీ, వాటికి సరైన మున్సిపల్ వేస్ట్ ప్లాంట్లు లేకపోవటమే ఇందుకు కారణంగా వెల్లడైంది. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు లేకపోవటం, వ్యర్థాలను పారవేసే విధానాలు సరిగా లేకపోవటంతో 38,000 మిలియన్ లీటర్ల కంటే ఎక్కువ వ్యర్థ జలాలు భారత నదుల్లోకి చేరుతున్నాయని జల, పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ అప్లైడ్ సిస్టమ్స్ అనాలిసిస్ అధ్యయనం ప్రకారం.. ప్రస్తుతం ప్రపంచంలోని చెల్లాచెదురుగా ఉన్న మునిసిపల్ వ్యర్థాలలో భారతదేశం 17 శాతం వాటాను కలిగి ఉన్నది. వ్యర్థాల నిర్వహణ వ్యవస్థ సరిగ్గా లేకపోవటంతో నదులలోకి వ్యర్థాలు లీకేజీలో భారత్ వాటా పెరుగుతుండటం ఆందోళనకరం.

### నగరాల నుంచి ఘన వ్యర్థాలు

భారత్‌లో మునిసిపల్ ఘన వ్యర్థాల నుంచి నదుల్లోకి లీకేజీలు అనేది పెద్ద సమస్యగా మారింది. 2020లో 78 మిలియన్ టన్నుల చెల్లాచెదురుగా ఉన్న మునిసిపల్ వ్యర్థాలు నదుల్లోకి ప్రవేశించాయని అధ్యయనం అంచనా వేసింది. భారత్, ఆఫ్రికా, చైనా, దక్షిణాసియా, లాటిన్ అమెరికా, కరేబియన్‌లు కలిసి ఇందులో 80 శాతం వాటా కలిగి ఉన్నాయి. భారత్ వాటా 10 శాతంగా ఉన్నది. లీకేజీలో ఎక్కువ భాగం, అంటే 70 శాతం పట్టణ ప్రాంతాల నుంచి, మిగతాది గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నది. దాదాపు 35 మిలియన్ టన్నుల మునిసిపల్ ఘన వ్యర్థాలు 2040లో జల వాతావరణంలో కలిసే ప్రమాదమున్నది. 2040లో జల వాతావరణంలో 95 శాతం మునిసిపల్ ఘన వ్యర్థాల లీకేజీ దక్షిణాసియా, చైనా, ఆఫ్రికా, ఎల్‌సీఏఎం, భారత్‌లో జరిగే అవకాశమున్నది. 2025లో జల వనరులకు దగ్గరగా (1 కి.మీ. వరకు) నివసిస్తున్న గ్రామీణ జనాభా పెరుగుదల కారణంగా భారత్, చైనా నదుల్లోకి వ్యర్థ లీకేజీ అధికమయ్యే అవకాశాలున్నాయని అధ్యయనం వివరించింది.

### భారత్‌లో మునిసిపల్ వ్యర్థాలు

భారత్ రోజుకు 1,52,245 మెట్రిక్ టన్నుల మునిసిపల్ ఘన వ్యర్థాలను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో 75 శాతం ప్రాసెస్ చేయబడుతుందని భారత ప్రభుత్వం తెలిపింది. మునిసిపల్ ఘన వ్యర్థాలు సాధారణంగా గృహ, వాణిజ్య, బయోమెడికల్, నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను కలిగి ఉంటాయి. భారత్‌లోని మునిసిపల్ సాలిడ్ వేస్ట్‌లో అధిక భాగం బయోడిగ్రేడబుల్ కాంపోనెంట్‌లను కలిగి ఉన్నది. "మొత్తం వ్యర్థాల నిర్వహణ విషయానికొస్తే.. వ్యర్థాల మూలాల విభజనను నిర్ధారించటానికి సామర్థ్యం పెంపుదల, అవగాహన కోసం పట్టణ స్థానిక సంస్థలు పెట్టే పెట్టుబడి వ్యర్థ పదార్థాల నిర్వహణలో అత్యంత ప్రాథమిక దశ. ఇది వేస్ట్-టు-ఎనర్జీ ప్లాంట్ల వంటి సాంకేతిక పరిష్కారాలకు అనుకూలంగా ఉండటాన్ని తరచుగా విస్మరిస్తున్నది" అని పరిశోధకులు అన్నారు.

## ఒక్క కొత్త ఉద్యోగమిచ్చినా..

# రాజకీయ సన్యాసం తీసుకుంటా

- అశోక్‌నగర్ వెళ్లి నిరుద్యోగులను అడుగుదాం పదండి
- ఓట్లముందు అభయహస్తం..ఇప్పుడు శూన్యహస్తం
- ఇచ్చిన హామీలను విస్మరించిన ప్రభుత్వం ఇది : కేటీఆర్




**నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్**

'రాష్ట్రంలో కొత్తగా 30 వేల ఉద్యోగాలు ఎక్కడిచ్చారు? అశోక్‌నగర్‌కు వెళ్దాం పదండి. అక్కడ ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ యువకులను అడుగుదాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క కొత్త ఉద్యోగమిచ్చినట్టు ఒక్క యువకుడు చెప్పినా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. రాజకీయ సన్యాసం తీసుకుంటా. సవాల్‌కు సిద్ధమేనా? కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అబద్ధాలను గోబెల్స్ చూసి ఉండి ఉంటే కచ్చితంగా వీరి దగ్గరకు ట్యూషన్‌కు వచ్చేవారేమో' అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై బీఆర్ఎస్ సభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ఎదురుదాడికి దిగారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు రూ.3,85,340 కోట్లు మాత్రమేనని స్పష్టం చేశారు. ఆరున్నర లక్షల కోట్ల అప్పు అనేది తప్పు అన్నారు. బుధవారం అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓట్లముందు ప్రచారం చేసిన అభయహస్తం ఇప్పుడు శూన్య హస్తంగా మారిందని విమర్శించారు. ఏదో పురావస్తు తవ్వకాలు చేపట్టి వెలికితీసినట్టుగా బీఆర్ఎస్ ప్రభుత్వంపై మాట్లాడటం తగదన్నారు. తెలంగాణ వస్తే కరెంటు ఉండదనీ, అభివృద్ధి కుంటుపడుతుందని కొందరంటే, శాంతిభద్రతలు క్షీణిస్తాయని మరికొందరన్నారని విమర్శించారు. కొంత మంది నక్సల్స్ రాజ్యం వస్తుందని చెప్పారన్నారు. ఇవన్నీ ఏవీ జరగలేదనీ, తెలంగాణ అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ అబద్ధాలు చెబుతున్నదని ప్రభుత్వం ముద్రించిన సోషియో ఎకనామీ పుస్తకంలోని గణాంకాలే ఎత్తిచూపుతున్నాయన్నారు. ఏ రాష్ట్రానికైనా ఆస్తులను బట్టే అప్పులు పుడుతాయని చెప్పారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పది నెలలుగా జీతాలు లేవని ప్రస్తావించారు. ఆరు గ్యారెంటీలకు మంగళం పాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్‌క్యాలెండర్ ఏమయ్యాయని నిలదీశారు. రాష్ట్రంలో కొలువుల జాతర కాదు..అబద్ధాల జాతర నడుస్తున్నదని విమర్శించారు. చేస్తామని చెప్పి మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వంపై చార్జిషీట్ వేయాలనీ, రికవరీ చేయాలని అన్నారు. నిరుద్యోగులపై లాఠీచార్జీలు చేయించడం, అరెస్టులు చేయించడం దారుణమన్నారు. రైతుబంధుకు కోతపెట్టడం సరిగాదన్నారు. గతంలో 20,30 ఎకరాలున్న రైతులు కూడా పట్టణాలకొచ్చి పనిచేసుకునేవారనీ, అందరికీ న్యాయం చేయాలనే రైతుబంధు తీసుకొచ్చామని చెప్పారు. రైతు బంధు పథకంలో రూ.24 వేల కోట్ల అవినీతి జరిగిందని ప్రచారం చేయడం తగదన్నారు. రైతుబంధుకు సహాయం పెంచాలనీ, 26 లక్షల మంది కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలని కోరారు. ఫసల్‌బీమా యోజన పథకం బాగాలేదని మోడీ సొంతరాష్ట్రమైన గుజరాత్ ప్రభుత్వమే చేరలేదనీ, అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా చేరుతుందని ప్రశ్నించారు. దానివల్ల రాష్ట్రానికే నష్టమని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేస్తేనే రూ.16 వేల కోట్లు అవసరం అయ్యాయనీ, ఇప్పుడు రూ.12 వేల కోట్లతో రూ.1.5 లక్షల రుణమాఫీ ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. తమ ప్రభుత్వం మీద కక్షతో నేత కార్మికుల పథకాలకు ఆపడం సరిగాదని చెప్పారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని కోరారు. ముదిరాజులను బీసీ-ఏలో చేర్చాలనీ, బీసీ కులగణన చేప ట్టాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు రూ.12 లక్షలు ఇవ్వాలని సూచించారు. మహిళలు, బీసీలు, రైతులు, యువ తకు, మైనార్టీలు, ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీ లను రాష్ట్ర ప్రభు త్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. స్కిల్ యూని వర్సిటీని స్వాగ తిస్తు న్నామని చెప్పారు. ముచ్చర్ల ఫార్మాసిటీపై న్యాయసలహాలు తీసు కుని ముందుకెళ్లాలని సూచించారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలి
- మెరుపు వేగంతో పీడీఎస్‌యూ-పీవైఎల్ అసెంబ్లీ ముట్టడి
- నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలనీ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం పీడీఎస్‌యూ-పీవైఎల్ మెరుపు వేగంతో అసెంబ్లీ ముట్టడికి యత్నించాయి. గన్‌పార్క్ వద్దకు చేరుకుని నినాదాలు చేశారు. పోలీసులు పెద్దఎత్తున మోహరించడంతో నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు పి మహేష్, పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఇందూరి సాగర్, ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చదువులు పూర్తయినా విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని విమర్శించారు. ఎలాంటి ఆలస్యం లేకుండా వెంటనే జాబ్‌క్యాలెండర్‌ను ప్రకటించాలని కోరారు. విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామంటూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినా బడ్జెట్‌లో మాత్రం 7.31 శాతం కేటాయించడం సిగ్గుచేటని విమర్శించారు. కేవలం రూ.21 వేల కోట్లు కేటాయించడం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడమేనని అన్నారు. సరిపోయినన్ని నిధులు కేటాయించకుండా విద్యాకమిషన్‌ను నియమించినా ప్రయోజనం లేదన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కిరణ్, డి శ్రీకాంత్, రాజేశ్వర్, గడ్డం శ్యామ్, మస్తాన్, పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## పతంజలి ఉత్పత్తుల సస్పెన్షన్‌పై నిర్ణయం తీసుకోండి : సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ :** బాబా రాందేవ్ పతంజలి లిమిటెడ్‌కు చెందిన 14 హెర్బల్ ఉత్పత్తుల సస్పెన్షన్‌పై నిర్ణయం తీసుకోవాలని భారత అత్యున్నత న్యాయస్థానం ఉత్తరాఖండ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని తెలిపింది. సదరు ఉత్పత్తులు తిరిగి షాపుల అమ్మకానికి వచ్చాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) న్యాయవాది చేసిన ఆరోపణల నేపథ్యంలో జస్టిస్ హిమా కోహ్లీ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అంశాన్ని పరిశీలించేందుకు ఏర్పాటైన కమిటీ సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం జులై 1న సస్పెన్షన్ ఆర్డర్‌ను రద్దు చేసిందని పతంజలి సంస్థ కోర్టు వివరించింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం జులై 8న పతంజలికి తాజా నోటీసు జారీ చేసింది. ఈ సమస్య అప్పటి నుంచి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నది.

# అధికారంలో ఉన్నట్టుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**నవతెలంగాణ-సిటీబ్యూరో**

అసెంబ్లీలో ద్రవ్య బిల్లు ఆమోదించే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తాము ఇంకా అధికారంలో ఉన్నట్టు ప్రవరిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. బుధవారం శాసనసభ వాయిదా అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. సభలో ఇచ్చిన సమయం వినియోగించుకోకుండా అసభ్యంగా ప్రవర్తించారని, పదేండ్లు అధికారంలో ఉండి ఏ ఒక్క వర్గానికీ న్యాయం చేయలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో ఏకకాలంలో సీఎం రుణమాఫీ చేస్తుంటే జీర్ణించుకోలేక ఇలా ప్రవర్తిస్తున్నారన్నారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ చీల్చి చెండాడుతానంటూ ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాలేదన్నారు. ప్రతిపక్ష హోదా నిర్వహించ లేని పార్టీ మీదని, గతంలో తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నిస్తే తమ ఎమ్మెల్యేలను సభ నుంచి బహిష్కరించిన చరిత్ర మీదని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలనుద్దేశించి అన్నారు. తెలంగాణ ప్రజల తీర్పును బీఆర్ఎస్ నాయకులు ఇంకా ఆమోదించడం లేదని, ఏదో రకంగా సర్కారుని బద్నాం చేయాలనే చూస్తున్నారని విమర్శించారు.

### ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు : ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి

సభలో స్పీకర్, ముఖ్యమంత్రి మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గందరగోళం సృష్టించి.. అప్రజాస్వామికంగా వ్యవహరించారని ఎమ్మెల్యే మధుసూధన్ రెడ్డి అన్నారు. వారిని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. పదేండ్లు ప్రజాసంపద దుర్వినియోగం చేసి పందికొక్కులా తిన్నారని ఆరోపించారు.

### రేవంత్‌రెడ్డిని సీఎంగా చూడటం ఓర్వలేక : ఎమ్మెల్యే కె.శంకరయ్య

రేవంత్‌రెడ్డి సీఎంగా ఉండడాన్ని ఓర్వలేక పోతున్నారని, సభ సజావుగా నడవకుండా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే కె.శంకరయ్య అన్నారు. విలువలు లేని కేటీఆర్.. గడిచిన వారి పాలన గురించి మాట్లాడటం తప్ప ప్రజా సంక్షేమం కోసం మాట్లాడటం లేదన్నారు. మహిళలు అంటే తమకు గౌరవమని, వారిని చేరదీసి మంత్రి పదవులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనన్నారు. ద్రవ్య వినిమయ బిల్లుపై మాట్లాడకుండా సభను గందరగోళానికి గురిచేసిన కేటీఆర్‌కు ప్రజలు పుట్టగతులు లేకుండా చేస్తారని అన్నారు.

### కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడి హోదా ఎందుకు? : ఎమ్మెల్యే బాలు నాయక్

అసెంబ్లీకి హాజరుకానీ కేసీఆర్‌కు ప్రతిపక్ష నాయకుడిగా హోదా ఎందుకని ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇంట్లో పడుకొని.. కావాలని శాసనసభలో వారి సభ్యులను రెచ్చగొడుతు న్నారన్నారు. ప్రతిపక్ష పార్టీ బాధ్యతగా వ్యవహరించని తీరును ప్రజలు గమనిస్తున్నారని, ఆనాడు మహిళా గవర్నర్ పట్ల తమరు అగౌరవంగా వ్యవహరించిన విషయం మార్చిపోయారా అని ప్రశ్నించారు.

### బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు క్షమాపణలు చెప్పాలి : ఎమ్మెల్యే వేముల వీరేశం

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, గడిచిన పదేండ్లలో ప్రతిపక్ష పార్టీల పట్ల అనుసరించిన తీరు ప్రజలకు తెలుసని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ప్రతిపక్ష నేతల హక్కులు కాలరాసే విధంగా వ్యవహరించారని గుర్తు చేశారు. అహంకారానికి, ప్రజాస్వామ్యానికి మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి అక్కడ ఉండి బెల్ కొడితే.. ఇక్కడ వీళ్లు రెచ్చిపోతున్నారని, ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని సభ సజావుగా జరిగేలా చూడాలన్నారు.

### డ్రామా కంపెనీకి తెర లేపారు : ఎమ్మెల్యే విజయ రమణారావు

అసలు నాయకుడు ఫాంహౌస్‌లో ఉండి.. డ్రామా కంపెనీకి తెర లేపారని ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. గతంలో పార్లమెంటు ఎన్నికల్లో సబితా ఇంద్రారెడ్డి తనకు చేసిన ద్రోహం గురించి ముఖ్యమంత్రి చెప్పారని, కేవలం మంత్రి పదవి కోసం కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి వెళ్లిపోయారని అన్నారు. దళితుడు సీఎల్పీ లీడర్ అయితే అండగా ఉండకుండా వెన్నుపోటు పొడిచారని తెలిపారు. రుణమాఫీ చేస్తామంటూ పదేండ్ల కాలం వెళ్లదీశారు.. ఒకేసారి కాకుండా ఐదు విడతలుగా చేయడంతో అవి వడ్డీలకే సరిపోలేదని తెలిపారు.

### సభను తప్పుదోవ పట్టించేందుకు వక్రీకరణ : ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

కుట్రపూరితంగా సభను తప్పుదోవ పట్టించేందుకు సీఎం మాటలను వక్రీకరిస్తున్నారని, పేరు పెట్టి ఎవరినీ నిందించలేదని అన్నారు. మంత్రి సీతక్కపై మీరు అసభ్యంగా మాట్లాడినప్పుడు తాము ఇలా ప్రవర్తించలేదని.. రచ్చ చేయలేదని గుర్తుచేశారు. పదేండ్ల కాలంలో తమ ఎమ్మెల్యేల పట్ల నానా రాద్ధాంతం చేసినా పద్ధతిగా వ్యవహరించామన్నారు.

### కేటీఆర్‌కు రెండు గంటల సమయమిచ్చాం : ఎమ్మెల్యే మట్టా రాగమయి

ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కేవాళ్లమైతే.. కేటీఆర్‌కి రెండు గంటలు సమయం ఇచ్చే వారిమే కాదని, తాము ప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ప్రజలకు సేవ చేయాలని మొదటిసారిగా వచ్చిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చూసి ఏం నేర్చుకోవాలని ప్రశ్నించారు. స్పీకర్, సీఎంకు ప్రతిపక్ష నేతలు గౌరవం ఇవ్వడం లేదన్నారు.

### మిల్లుల్లో వడ్లను పందికొక్కుల్లా తిన్నారు : ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

మిల్లుల్లో దాచిన వడ్లను బీఆర్ఎస్ నాయకులు పందికొక్కుల్లా తిన్నారని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి విమర్శించారు. గతంలో తమ నాయకుడు సంపత్ కుమార్‌ని అసెంబ్లీ నుంచి 11 నెలలు సస్పెండ్ చేశారని, తాము చేయలేమా? కానీ తాము గౌరవం ఇస్తున్నాం కాబట్టి అలా చేయలేదన్నారు. మాజీ మంత్రులు గంగుల కమలాకర్, జగదీశ్‌రెడ్డి సభను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నం చేశారన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానన్న తమ ముఖ్యమంత్రికి మహిళల పట్ల ఎంతో గౌరవం ఉందని చెప్పారు.

### తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం: విప్ రామచంద్రుడు నాయక్

సభను ఏ విధంగా తప్పుదోవ పట్టించాలనే బీఆర్ఎస్ వారు చూస్తున్నారని ప్రభుత్వ విప్ రామచంద్రుడు నాయక్ అన్నారు. సభ నుంచి సస్పెండ్ కావాలని బీఆర్ఎస్ నేతలు నిరసన చేపట్టారని, కానీ సీఎం అందరికీ అవకాశమివ్వాలని సస్పెండ్ చేయలేదని అన్నారు.

### మిమ్మల్ని చూసి నేర్చుకోవాలా? : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మహిళలను ఎలా గౌరవించాలి అనేది మిమ్మల్ని చూసి నేర్చుకోవాలా అని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రశ్నించారు. సొంత చెల్లెమ్మ అని ఆనాడు వైఎస్ఆర్.. సబితా ఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇచ్చారని గుర్తుచేశారు. సునీతా లక్ష్మారెడ్డి ప్రచారం కోసం రెండు కేసులు తమ ముఖ్యమంత్రి ఎదుర్కొన్నారన్నారు.

### మంత్రివర్గంలో మహిళలకు స్థానమివ్వని చరిత్ర మీది : ఎమ్మెల్యే మందుల సామేల్

మంత్రివర్గంలో మహిళలకు స్థానం ఇవ్వని చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. కూతురికి ఇచ్చిన ప్రాధాన్యత మహిళా సభ్యులకు ఇవ్వలేదన్నారు. ప్రశ్నిస్తే సభ నుంచి సస్పెండ్ చేశారని, టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చినప్పుడే మీ పతనం ప్రారంభమైందని అన్నారు. అసెంబ్లీలో మహిళలను కింద కూర్చోబెట్టి డ్రామా చేస్తున్నారన్నారు.